సంపుటము-I
నెం. 4

22 మార్చి, 1996,
శుక్రవారము,
(శక సం 1918,
చైత్ర - 3)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజీ. నెం.
1.	వాయిదా తీర్మానం గురించి.	.. 457
2.	ప్రశ్నలు - వాగ్రూపక సమాధానములు.	.. 458
3.	స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూపక సమాధానములు.	. 491
4.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము - 1)	. 492
5.	జీరో అవర్.	.. 492
6.	అర్జీల సమర్పణ.	.. 500
7.	రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు.	. 501
	1. వొద్దుటూరు మిల్క్‌ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గురించి.	.. 501

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

1996.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పలసూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి		శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి		శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు		శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
		శ్రీ బి. సుబ్బారావు
ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ		శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
		శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎం.హెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ అహమ్మద్ అతావుల్లా
		శ్రీమతి బి. అంజనీబాయి
		శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఎన్. సువర్ణరాజు
		శ్రీ ఖాజా మొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ లెక్కూర్ రెహమాన్ అన్సారీ
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
చీఫ్ రిపోర్టర్		శ్రీ పి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఆరవ సమావేశము : నాల్గవ రోజు)

శుక్రవారము, 22 మార్చి, 1996.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

వాయిదా తీర్మానం గురించి

Sri P. Janardhan Reddy (Khairatabad):- Speaker Sir, We have given one adjournment motion.

Mr. Speaker:- Yes, I have received one notice of adjournment motion given by Sri P. Janardhan Reddy and others regarding illegal and forcible occupation of 310 acres of land by the Minister for Revenue and his relatives inspite of court orders, which has already been discussed in the earlier session of the House. Hence, it has been disallowed.

(At this stage Sri P. Janardhan Reddy, Sri K. Bapi Raju, Sri Gade Venkat Reddy, Sri D. Nagender stood at their respective seats and tried to speak)

I am not allowing. You can raise the matter during zero hour. Now, I will go to the question hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దయచేసి ఒక మాట వినండి. ఇంతకు ముందు సమావేశములలో న్యాయ విచారణకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. రెవిన్యూ మినిస్టర్ ఈ భూ కబ్జాలో ...

* An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Speaker:- Today, we have lot of business to transact. Please co-operate with the Chair. You give me notice, I will look into the matter.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాశానని రెవిన్యూ మంత్రిగారు చెప్పడం జరిగింది.

Mr. Speaker:- This is not good. Everyday you are giving one adjournment motion and obstructing the proceedings of the House for half-an-hour or one hour. You give me notice, definitely I will consider your matter. As tomorrow is the only working day left, we have to transact lot of business. Please co-operate with the Chair.

(Interruptions)

You are not supposed to compel the Chair. I will consider your matter.

(Interruptions)

I don't allow even the Minister for Revenue to answer.

ప్రశ్నలు – వాగ్మూల సమాధానములు

లక్ష్మీపరస్వతి పేపరు మిల్లుకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో వచ్చిన నష్టం

31–

*1355–సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), వి. అబ్బయ్య (ఎల్లందు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాదుజిల్లాలోని లక్ష్మీసరస్వతి పేపరు మిల్లుకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలికి రూ. 1.69 కోట్ల మేర నష్టం వచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పేపరు మిల్లునుండి సదరు సొమ్మును రాబట్టుటకు ఇంతవరకు తీసికొన్న చర్యలేమి?

ముఖ్యమంత్రి తరఫున వినుతరావ నీటి పారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మలనాగేశ్వర రావు):– (అ) (ఆ) అవునండి· నీల వద్ద గల మైసర్సు లక్ష్మీసరస్వతి పేపరు మిల్లుకు సంబంధించిన విద్యుత్ వినియోగచార్జీల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు రూ· 1·69 కోట్ల మేరకు ఆదాయంలో నష్టం వచ్చింది· ఈ బకాయిలు 1990, మార్చి నుండి, 1993, ఆగస్టు వరకు గల కాలానికి సంబంధించినవిగావి· ఆర్·ఆర్· చట్టం క్రింద బకాయిపడ్డ మొత్తాన్ని రాబట్టవలసిందిగా 13–1–94 తేదీన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ సభ్య–కార్యదర్శి నిజామాబాదు కలెక్టరుకు లేఖ వ్రాసారు· ఈ లోగా పారిశ్రామిక, ఆర్థిక సహాయ పునర్నిర్మాణ మండలి 4–10–1995న కంపెనీని ఖాయిలా యూనిటుగా రిజిస్టరు చేసింది· సదరు మండలి ముసాయిదా పునరావాస పథకాన్ని కూడ మంజూరు చేసింది వివరాలు యిలా వున్నాయి:

(అ) 85 శాతం కనీస చార్జీల మాఫీ:

(ఆ) మిగిలిన బకాయిలను 16 త్రైమాసిక లేదా 48 నెలవారీ వాయిదాలలో అమోదించడం·

నిజామాబాదు కలెక్టరు 12–9–1995 తేదీ గల తమ లేఖలో పేపరు మిల్లు మూడు నెలల్లో తిరిగి ప్రారంభం కాబోతున్నదనీ, మిల్లును తిరిగి ప్రారంభించిన తరువాత బకాయిలు అన్నిటిని చెల్లించగలమని యాజమాన్యం తెలియచేసినట్లు నివేదిక పంపారు· ఈ విషయం విద్యుత్ సంస్థ పరిశీలనలో వుంది·

శ్రీ ఎం· ఆంజనేయులు:– అధ్యక్షా, మైసర్స్ లక్ష్మీ సరస్వతి పేపరు మిల్లుని బి·ఐ·ఎఫ్·ఆర్· వారికి రెఫర్ చేయడం జరిగిందని మంత్రిగారు తెలియజేశారు· ఈ సంస్థ, రాష్ట్ర విద్యుత్ సంస్థకు 1989 నుంచి 1992 వరకు కోటి రూపాయలకు పైగా బాకీ పడింది· మన రాష్ట్ర విద్యుత్ సంస్థ అసలే చాలా ఆర్థిక ఇబ్బందులలో ఉంది· అయినప్పటికీ ఈ పర్టిక్యులర్ కేసులో ఎందుకనో కాని విద్యుత్ శాఖ వారు ఈ సంస్థపై ప్రేమాభిమానాలు ఎక్కువ చూపిస్తూ కోటి నలభై లక్షల రూపాయలు బాకీ ఉన్నప్పటికీ, కేవలం ఒక లక్ష రూపాయలు పే చేస్తే వారికి సప్లయి ఇవ్వడం జరిగింది· కడతామన్న ఇన్‌స్టాల్‌మెంట్స్ వారు కట్టకుండా పోతే 1993 వ సంవత్సరంలో ఆ సంస్థకి విద్యుత్ సరఫరా నిలిపి వేశారు· 1994వ సంవత్సరంలో రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద ఆ బకాయిలు వసూలు చేయించమని నిర్ణయించగా ఎం·ఆర్·ఓ·గారు నోటీస్‌లు ఆ సంస్థకు జారీ చేశారు· నేను మీ ద్వారా అడగదలచుకొంది ఏమంటే ఈ సంస్థ పట్ల రాష్ట్ర విద్యుత్ సంస్థకి ఎందుకింత ఉదారమైన అదరాభిమానములు కలిగినాయి· ఓవర్ టేకింగ్ జరిగితే ముందు కట్టేశేయండి తరువాత చూద్దామని వారు ఇతర కేసులలో ఉంటూ ఉంటారు· ఈ సంస్థపైన ఇంకా ఏమైనా ఎలక్ట్రిసిటీ థెఫ్ట్ కేసులు రిడిస్టరై ఉన్నాయా?

ఇప్పటికే రెండు శాతం పెనాల్టీ, 18 శాతం ఇన్‌టర్స్ట్ నిబంధనల ప్రకారం చేస్తే సుమారు మూడు కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థకి బకాయి పడ్డ మాట వాస్తవమా?

ఆ సంస్థకి, విద్యుచ్ఛక్తి బోర్డు లేఖానము చేసి డిస్‌కనెక్ట్ చేసిన తరవాత ఆరు రోజులలో దానిని రెజ్యూమ్ చేసి మళ్లీ కనెక్షన్ ఇప్పించడానికి కల కారణమేమిటి? దీనికి సంబంధించి ఉదార నైఖరి అవలంభించడానికి కారకులైన అధికారులు ఎవరు? వారిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఏమైనా ప్రతిపాదిస్తుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, 1992–93 మధ్య కాలంలో జరిగిన బకాయిల గురించి విద్యుత్ సంస్థ 14 సార్లు వాయిదాలు మంజూరు చేయడం జరిగింది. 1988లో బి.ఐ.ఎఫ్.ఆర్.కి ఇవ్వడం మూలంగా, ఆ పరిశ్రమ మనుగడ కోసం ఆ బకాయిలు రాబట్టడానికి ఆ సంస్థకు 14 సార్లు వాయిదాలు ఇచ్చిన మాట వాస్తవమే. అయితే 24.6.92న, 18.12.92న మరియు 23–4–1993న డిస్‌కనెక్ట్ చేయడం జరిగింది ఇలా డిస్‌కనెక్ట్ చేసిన ప్రతిసారీ యాజమాన్యం అక్కడ ఉన్న కార్మికుల పునరావాసం కోసం, స్క్యాక్వరీని నడపడం కోసం ఇన్‌స్టాల్‌మెంట్స్ కొద్ది కొద్దిగా కట్టు కొంటూ ఆ సంస్థని నడిపిన మాట వాస్తవం. అయినా సరే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ బాకీలను ఏ రకంగానైనా వసూలు చేయమని జిల్లా కలెక్టర్ సీజామాబాద్ వారిని కోరడం జరిగింది. వారు రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద విద్యుత్ సరఫరాని ఆ సంస్థకి నిలిపి వేయడం జరిగింది. ఇప్పటి వరకు పవర్ కనెక్షన్ ఇవ్వలేదు. విద్యుత్ సరఫరాని ఆ సంస్థకు ఇవ్వమని బి.ఐ.ఎఫ్.ఆర్. ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. బి.ఐ.ఎఫ్.ఆర్. కమిటీ సలహాలు తీసుకొని ఆ మేరకు మేము విద్యుచ్ఛక్తి బోర్డుకి, జిల్లా కలెక్టర్‌కి లెటర్స్ వ్రాయడం జరిగింది. ఇది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

8.40 ఉ. శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ద్వారా మరిన్ని వివరాలు వస్తున్నాయి. అయితే నేనడుగుతున్నాను, ఈ సంస్థ యజమాని ఎవరు? ఎందుకు యింత అసాధారణమైనటువంటి ప్రేమ ఎలక్ట్రిసిటీ బోర్డువారు వారిపై ప్రదర్శించారు? రైతులు ఇన్ టైములో బిల్లులు పే చేయలేకపోతే ఫ్యూజులు లాగివేస్తారు. మామూలు వ్యక్తులు డొమెస్టిక్ పర్పస్‌కోసం మిడిల్ క్లాస్, లోయర్ మిడిల్ క్లాస్ వారు ఎవరైనా బిల్లులు పే చేయలేకపోతే ఈ ఎలక్ట్రిసిటీ బోర్డు వారు కనెక్షన్స్ వీకేస్తారు. మరి ఈనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టాలలో నడుస్తోంది దానిని స్ట్రెంతెన్ చేయాలని మనం అనుకుంటూ వుంటే, ఇటువంటివారు సంవత్సరాల తరబడి బిల్లులు పేచేయకుండా వుండి కోటి 69 లక్షల రూపాయలు బిల్లు అక్యుమిలేట్ అయివున్నా, ఒక లక్ష రూపాయలు పేమెంట్ చేయగానే కనెక్షన్ యిస్తారా? Who is responsible? Who has given that order? I want to know who is the owner of this paper mill. I want to know why this Government is so complaisant.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఇందాకనే సమాధానంలో చెప్పాను. ఇది 1990–93 మధ్యలో జరిగిన విషయం. ఈ బకాయికి సంబంధించి అనాటి బోర్డు అధికారులు కానీ, అదేవిధంగా ప్రభుత్వంలో వున్నటువంటి పెద్దలు కానీ తెచ్చిన ఒత్తిడిమేరకు ఈ బోర్డు వాయిదా పద్ధతిని ప్రకటించింది. దానిని ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే

వారి నుండి బకాయిలు వసూలు చేయాలనే వుద్దేశ్యంతో కరెంటు డిస్కనెక్షన్ చేయడం జరిగింది. అయితే అది బి.ఐ.ఎఫ్.ఆర్.లో వుండటం ద్వారా ఆర్.ఆర్. యాక్ట్ ద్వారా ...

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– డైరెక్టరు ఎవరు? యిదే విధంగా రైతులకు, పేదలకూ యిస్తారా? ఇంజనీరు ఎవరు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఈ కంపెనీ లిమిటెడ్ కంపెనీ క్రింద వుంది.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– పేరు చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారు?

(అంతరాయం)

ఈ విషయం 1990–93లో జరిగినప్పటికీ దురదృష్టవశాత్తూ యిప్పుడు బయటకు వచ్చింది. 1989 నుంచి ఎక్యూములేట్ అయితే 1990–93లో కోటీ 69 లక్షల రూపాయల బకాయి బయటకు వచ్చిన తరువాత యిక పేరు చెప్పడానికి భయం ఎందుకు? లిమిటెడ్ కంపెనీ అయినా డైరెక్టరన్నవారు వుంటారు కదా? అతనెవరు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– చాలా పేర్లు వున్నాయి. నేను పేర్లు మీకు పంపుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– కోటీ 69 లక్షల రూపాయల బకాయి వచ్చేవరకూ మీరు యింత ఫేవరటిజం ఎందుకు చేశారు? పేద వారికి యితరులకు యిలా ఊరుకుంటామని మీరు ఈ ఫోర్స్ మీద డిస్కనెక్ట్ చేయమని చెప్పండి. Who is the owner of that paper mill? అసలెవరు ఒత్తిడి తెచ్చారు? I want to know who is the Managing Director of that mill?

Sri Vanka Satyanarayana (Penugonda):- Speaker Sir, Point of Order.

Mr. Speaker:- During question hour there is no Point of Order.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇది మాజీ మంత్రి శ్రీ నరసింహారెడ్డిగారి బంధువు లకు సంబంధించిన యూనిట్· అనాడు అంటే 1990–93లో మేనేజింగ్ డైరెక్టర్ ·····

శ్రీ పి· నాగేశ్వరరావు:– అసలు మేనేజింగ్ డైరెక్టర్ ఎవరు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వీజ్ టేక్ యువర్ సీట్స్· వారు అడిగిన దానికి సమాధానం చెప్పండి· పేరు అడుగుతున్నారు·

(అంతరాయం)

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):– వారు పేరు అడిగితే మాజీ మంత్రి అని ఎందుకు మెన్షన్ చేయాలి?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మంత్రిగారిని మీ ద్వారా అడిగేది ఏమిటంటే, వారు యిప్పుడు దాని ఎం·డి· ఎవరని అడిగారు· దానికి వారు మంత్రిగారి పేరు ఎందుకు చెప్పాలి? వారి చుట్టాలు అంటున్నారు· మీకు చుట్టాలు లేరా? ఎంతో మంది వ్యాపారం చేసేవారు వున్నారు· వాళ్లంతా ఎన్నో వ్యాపారాలు చేస్తున్నారు· నా మనవి ఏమిటంటే 1992, 93లో ఎలక్ట్రికల్ టీల్ కట్టలేదు· ఇండస్ట్రీ సిక్ యూనిట్ కనుక టీల్ పే చేయక పోయారు· అప్పుడు ఇన్‌స్టాల్‌మెంట్స్ ···

(అంతరాయం)

48 సెలవారీ వాయిదాలు అసలు ఎప్పుడు యిచ్చారు? ఎవరి టైములో యిచ్చారు? 85 శాతం మినిమం ఛార్జీలు అంటే ఎంత వేశారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఆ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత రామిరెడ్డి దానికి 1992 నుంచీ విద్యుచ్ఛక్తి సంస్థ 14 సార్లు వాయిదాలు యిచ్చింది· 28·11·95న విద్యుచ్ఛక్తి కనెక్షన్స్‌ను పునరుద్ధరించవలసిందిగా ఆ కంపెనీ యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరింది· అయితే ఈ విషయమై బోర్డు వారిని తీర్మానాన్ని పంపించవలసిందిగా ప్రభుత్వం కోరింది· అది వచ్చిన తరువాతనే ఏ నిర్ణయం అయినా తీసుకోవడం జరుగుతుంది· ఇంక వారికి కనెక్షన్స్ యివ్వలేదు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– బోర్డు ఈ తీర్మానాన్ని ఏ గవర్నమెంటు వుండగా చేసింది? మాజీ మంత్రి అని చెప్పడం కాదు·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అవకాశం యివ్వవలసిందిగా వారు 27–1–1991న కోరారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మాజీ మంత్రిగారి పేరు చెప్పడం కాదు· మేరు మీ ప్రభుత్వం లంచం తీసుకుని వారికి అవకాశం యిచ్చారు· కోటానుకోట్ల రూపాయలు ····

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇంతవరకు ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ అందులో ఎంత రాయితే అనేది రాయలేదు· కానీ బోర్డు వారి నుంచి తీర్మానం వచ్చిన తరువాత గానీ ఏ నిర్ణయం తీసుకోబడదు· అది ఎలక్ట్రిసిటీ బోర్డులో పెండింగులో వుంది·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మా గవర్నమెంటు వారు యిచ్చారా? మరి మీ గవర్నమెంటు యిచ్చారా? మాజీ మంత్రి ···

మిస్టర్ స్పీకర్:– మీకు అవకాశం యిచ్చాను· మీరు ఆల్‌రెడీ మాట్లాడారు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):– ఉన్నమాటంటే ఉలుకెందుకు అన్నట్లుగా, నేను సమాధానం చెప్పడం కాదు· కారణం ఏదైనా సరే విషయం పూర్తిగా తేలాలి· అంత కాలం బకాయిలు తీర్చడానికి ఎందుకు వాయిదా పెట్టిందీ తేల్చాలి· సరాసరి పేరు చెబితే బాగుంటుంది· అయితే ఈ పాపం అంతా గత ప్రభుత్వం హయాంలో జరిగింది అంటే అప్పుడు సిద్ధిపోతున్నారా? అందుకే నా వినతి ఏమంటే యదార్థాలు బయటకు రావాలంటే మంత్రిగారు ఒక సభా సంఘాన్ని వేయాలి· నేనేదో రిమార్క్స్ పాస్ చేయడం కాదు· గతంలో జరిగిన పాపాలకు డబ్బులు తీసుకున్నారు అనడం కాదు· అసలంత తాత్సారం ఎందుకు జరిగిందీ? సంగతేమిటన్నది తేలాల్సి వుంది·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– బి·ఐ·ఎఫ్·ఆర్·లో సత్యప్రసాద్ అనే అతను ఈ ఫ్యాక్టరీ తీసుకున్నారు· అతను బోర్డు దగ్గరకు వచ్చి బకాయిలు మొత్తం చెల్లిస్తాము డిస్కనెక్షను తీసి వేసి కనెక్షన్ యివ్వమని అడిగారు· ఇది రాయలసీమ పేపర్ బోర్డ్ తీసుకున్న సత్యప్రసాద్ తీసుకున్నారు· కాబట్టి దీనికి వాయిదా పద్ధతిన కానీ లేక ప్రభుత్వం పరిశీలన చేసిన మేరకు గానీ కోటీ 69 లక్షల రూపాయల మొత్తం వసూలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది· అతను కూడా ఎలక్ట్రిసిటీ బోర్డు వద్దకు వచ్చి, ప్రభుత్వం ముందుకు వచ్చి బాధ్యతతో బకాయి తీరుస్తానని చెప్పారు·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– ఇందులో మంత్రిగారి జవాబు ఎలావుందంటే, ఏదో విధంగా గత ప్రభుత్వంపై ఆరోపణ చేయడానికి పకడ్బందీగా జవాబు యిస్తున్నట్లుగా వుంది· ఏదైనా స్పష్టంగా జవాబు చెప్పాలి· 4–10–95 నాడు కంపెనీ ఖాయిలా యూనిట్‌గా

8·50 ఉ· రిడిస్ట్రర్ చేసింది· ఖాయిలా పడిన యూనిట్‌గా రిజిష్టర్ చేసి దీంట్లో ఉన్న బకాయిలు వసూలు చేయకుండా ఇందులో గోల్‌మాల్ జరిగి దీంట్లో ఎదో కొంత ముట్టిన తరువాత దీనిని మళ్లీ రికనెక్షన్ చేయడం అనేది స్పష్టంగా తెలుస్తున్నది· ఎప్పుడూ కూడా మా ప్రభుత్వంపైన ఆరోపణలు వచ్చినప్పుడు మేము ఒప్పుకొంటు దాని విషయంలో పూర్తిగా విచారణ జరిపించమని కోరినాము· ఈ రకంగా అడిగింది ఒకటి, చెప్పేది ఒకటి చెప్పే పద్ధతి మంచిది కాదు అని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను· స్పష్టంగా చెప్పమనండి ఇందులో ఏదో డబ్బు తీసుకొని దీనిని రికనక్షన్ చేశారు· మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే నిర్ణయం తీసుకోబడ్డది· ఈ విధంగా ఎందుకు చేశారో వివరాలు చెప్పండి· ఎంతముట్టితే దీనికి ఈ విధంగా నీర్ణయాలు తీసుకొన్నారు? రోషెడ్యూలు చేయడానికి ఏమి అవసరం వచ్చింది? సభ ముందు పూర్తి వివరాలు ఉంచకుండా తప్పుడు సమాచారం సభకు ఇస్తే మంచిది కాదు·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, దీంట్లో ఒక్క మాటా కూడా అవాస్తవం లేదు· 1990–93 మధ్యలో వచ్చినటువంటి బకాయిలు అని చెప్పడం జరిగింది· దీని మీద తీసుకొనేటటువంటి యాక్షన్ చెప్పడం జరిగింది· ఇప్పటివరకు ప్రభుత్వం దానికి కనెక్షన్ ఇవ్వడం జరగలేదు· సత్యప్రసాద్ అనే అతను బి·ఐ·ఎఫ్·ఆర్·లో ఈ ఫ్యాక్టరీని హోండోవర్ చేసుకొని ఇప్పుడు కడతానని ప్రభుత్వానికి లెటరు ఇవ్వడం జరిగింది· అది బోర్డు పరిశీలనలో ఉంది· అది పరిశీలించిన తరువాతనే దీనికి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది·

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, ఇప్పుడు కోటి రూపాయలు పెండిలుకు బకాయిలకు హామీ ఇచ్చారని అంటున్నారు· వారు హామీ ఏ రూపంలో ఇచ్చారో? మాట రూపంలోనా లేకపోతే ఏమన్నా బ్యాంకు గ్యారింటీ రూపంలో ఇచ్చారా? ఏ గ్యారెంటీ లేకుండా ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో చెప్పాలి· దఫదఫాలుగా 3 నెలలకు ఒకసారి మేము ఇస్తామని వాళ్లు ఇచ్చారని చెప్పారు· అది 48 నెలవారి వాయిదాల్లో ఇస్తామన్నారు· ఇప్పటికెనా ఏమైనా చెల్లించారా? చెల్లించబడలేదా? ఆ వివరాలు చెబుతారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, వాళ్లు ఇచ్చినటువంటి అభ్యర్థనను ఇంకా ప్రభుత్వం ఆమోదించలేదు· ఆమోదించిన తరువాత వాళ్లకి పెట్టిన కండిషన్స్ ప్రకారం ఒక కోటి 69 లక్షల రూపాయలు వసూలు పద్ధతిలోనే మేము ఎగ్రిమెంటుకు పోతాము·

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, ఎలా ఇచ్చారు? What is the guarantee Sir? What sort of guarantee they have given to the Government? Please say..

శ్రీ పి· అబ్బయ్య:– అధ్యక్షా, రాష్ట్ర విద్యుత్ మండలిలో కోట్లాది రూపాయలు నష్టం జరిగింది· కనక్షన్ తీసివేశామని చెబుతున్నారు· అట్లాగే బి·ఐ·ఎఫ్·ఆర్·కు రిఫర్ చేశామని చెబుతున్నారు· ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పుడైనా ఎలాంటి చర్యలు తీసుకొంటుంది? విద్యుత్ దుర్వినియోగం జరిగినా బకాయిలు సరిగా

వసూలు చేయడానికి మంత్రిగారు తీసుకొన్న చర్యలు స్పష్టంగా చెప్పడం లేదు· ఇది రిలేటివ్ వారోయిన మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· గ్రామాల్లో పబ్లిసిటీకి సక్రమంగా పంపిణీ చేయాలని అనుకొంటున్నాము· గ్రామాలలో 24 గంటలు కెట్ను వెలుగుతున్నాయి· దానిని అపడానికి ఏమి చర్యలు తీసుకొంటారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా వివరాలు అన్నీ చెప్పడం జరిగింది· బకాయిలు ఒక్క పైసా కూడ ప్రభుత్వం వదలి పెట్టదు· ఇప్పుడు చేప్పినటువంటి పార్టీ ద్వారా ఒక కోటి 69 లక్షల రూపాయలు వసూలు చేసేదానికి సిద్ధంగా ఉంది· ఆ తమిళ్ తీర్మానం రాగానే ఆ కండిషన్ను ఆమోదించి ఆ డబ్బును వసూలు చేస్తాము· గ్రామాల్లో కెట్ను వెలుగుతున్న సంగతి గౌరవసభ్యులు చెప్పారు· వాళ్ళ అందరికి బోర్డు ద్వారా ఆదేశాలు ఇవ్వడం జరిగింది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా చాలా ముఖ్యమైన ప్రశ్నండీ· ఒక కోటి 69 లక్షల రూపాయల వడ్డీతో సహా రెండు కోట్ల రూపాయలండీ· ప్రభుత్వానికి డబ్బు ఇప్పిస్తాము· This is something fishy Sir.

Mr. Speaker:- You demand something.

Sri P. Nageswara Rao:- I want to establish it. 1992లో అనాటికి ఒక కోటి 40 లక్షల రూపాయలు బకాయి పడ్డారు· మార్చి 24వ తారీఖున డిస్ కనెక్షన్ చేశారు· 30 తారీఖున లక్ష రూపాయలు కడితే కనక్షన్ ఇచ్చారు· ఎవరు ఇచ్చారు కనెక్షన్? Who has taken that responsibility? Who has passed that Resolution? ఎంత పర్సంటేజీ కడితే రీకనెక్షన్ ఇచ్చారు? మన ఫోను డిస్కనక్టు అయితే 100 రూపాయలు అదనంగా కట్టిస్తారు· ఈ బోర్డులో అనాడు పరిపాలకులు, అధికారులు ఎవర్నైతే they must be responsible. Is it not a fact? 6 రోజుల లోపల ఒక లక్ష రూపాయలు కడితే రీకనక్షన్ ఇచ్చింది ఎవరు? Who is the Superintending Engineer? Who is the Executive Engineer? Who was the Chairman at that time? In the mean-while the Collector, Nizamabad reported vide letter dt. 12.9.95 that the paper mill is going to be re-opened within three months and that the management informed that they would clear-off all the dues after reopening. ఇప్పుడు ఏ నెలలో ఉన్నామండీ? సెప్టెంబరులో – మూడు నెలలు అడిగారు· కలెక్టరుగారు అదే ప్రేమతోనే లెటరు వ్రాసారు· మూడు నెలలు అయినది, 6 నెలలు అయినది ఈ కలెక్టరుగారి లెటరుకు ఏమి విలువ ఉన్నదండీ? దీని మీద ఏమైనా చర్య తీసుకొన్నారా? ఏమైనా డబ్బు కట్టారా? మూడు నెలల్లో కడతామని అన్నారు· దీనికి సమాధానం చెప్పండి· అందుకని ఇది fishy deal. There is something involved. I can prove it. I don't want to name. మీరు సభా సంఘాన్ని వేయండి···· Then only the truth will comeout·

విద్యుచ్ఛక్తి బోర్డులోని అన్ని అవకతవకలు బయట పడాల్సిందే. ఇది మామూలుగా వదలి పెట్టే సమస్య కాదు. మంత్రిగారు ధైర్యం ఉంటే ఒప్పుకోమనండి. మేము వసూలు చేస్తామని అనకండి. మీకు వసూలుచేయడానికి చేత కాదు. కలెక్టరుగారు రాసిన లెటర్‌కు మీరు ఆన్సర్ చేయడానికి సిద్ధంగా లేరు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు కొన్ని ఇండస్ట్రీస్ నష్టాలు వచ్చినప్పుడు కరెంటు బిల్లులు కట్టకుండా, లేకపోతే కావాలని కొన్ని యాజమాన్యాలు అట్లా డిలే చేస్తే చిట్టచివరకు ప్రభుత్వం కాని విద్యుచ్ఛక్తి బోర్డు కాని చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అదేవిధంగా ఈ ఇండస్ట్రీ కూడా 1990 మార్చి నుండి 1993 ఆగస్టు వరకు విద్యుచ్ఛక్తి బిల్లు కట్టకపోతే 13-1-1994 ఆర్.ఆర్. యాక్టు క్రింద బకాయిలు మొత్తం రాబట్టడానికి 13-1-94 విద్యుచ్ఛక్తి బోర్డు సెక్రటరీ లెటరు వ్రాయడం జరిగింది. తరువాత 4-10-95 ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బి.ఐ.ఎఫ్.ఆర్.కు పోవడం జరిగింది. ఈ మంత్రిగారు సెటిల్‌మెంటులో 85 శాతం మినిమమ్ ధార్మ్ మాఫీ చేశామని చెప్పడం జరిగింది. నిజామాబాద్ కలెక్టరు 12-9-95 తేదీన గల తమ లేఖలో – పేపర్ మిల్లు 3 నెలల్లో తిరిగి ప్రారంభం కాబడుతుందని మిల్లు తిరిగి ప్రారంభించిన తరువాత బకాయిలు అన్నిటిని వెల్లించగలమని యాజమాన్యం తెలియచేసినట్లు నివేదిక పంపారు. నరసింహా రెడ్డిగారు మట్టాలు ఎవరైతే ఉన్నారో వారు ఫ్యాక్టరీని అమ్మడం జరిగింది. అమ్మి వేసిన తరువాత ముఖ్యమంత్రిగారి సన్నిహితుడు ఆ ఫ్యాక్టరీని తీసుకోవడం జరిగింది. అందుకే అన్నీ కన్‌సెషన్స్ ఇవ్వడం జరిగింది. మీరు దయచేసి అన్నీ నిజనిజాలు బయటపడాలంటే హౌస్ కమిటీ వేయండి. ఎవరో వచ్చి మంత్రిగారి ప్రక్కన కూర్చొని మాజీ మంత్రి నరసింహారెడ్డి బంధువులు అని చెప్పితే, నరసింహారెడ్డిగారి బంధువులో, ముఖ్యమంత్రిగారి బంధువులో తేలాలి అంటే ఇటువంటివి అన్నీ చంద్రబాబునాయుడుగారు వచ్చిన ఆరు నెలల్లో ఇట్లా చాలా ఇవ్వడం జరిగింది. కోట్లాది రూపాయలు తీసుకొని ఎలక్ట్రిసిటీ బోర్డులో ఇట్లా చేయడం జరుగుతూ ఉన్నది. దీని మీద హౌస్ కమిటీ వేయండి మేము నిరూపిస్తాము.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, ఈ పరిశ్రమ నిజామాబాద్ జిల్లాలో ఉన్నది. ఈ చర్య కాని లేకపోతే ఈ ప్లెసలు వసూలు చేసే కార్యక్రమాన్ని చూస్తూ ఉంటే ఒక విధంగా బాధకూడా కల్గుతుంది. కట్టుకోవలసిన సమయంలో కట్టుకోకుండా రాయితీలు ఇచ్చి సిక్ అయిపోయిన తరువాత అక్కడకు ఎవరూ వచ్చి పలుకరించే నాధుడు లేక, మోటారు ఎత్తుకెళ్లే దెములో మనం ఇక్కడ ఆర్గ్యుమెంటు చేస్తూ ఉన్నాము.

9.00 ఉ. అసలు ఇటువంటి వాటి మూలంగా రికవరీ చేయవలసిన పిరీడ్‌లో ఎగ్జంప్షన్స్ ఇచ్చుకొనేటటువంటి విధానానికి స్వస్తి చెప్పే విధానం ఏమిటి అసలు? ఆ విధానానికి మనము ఏమి చేస్తున్నాము? అసలు ఇవ్వడానికి కారణం ఏమిటి? అటువంటి అధికారుల మీద చర్యలు ఏమి తీసుకుంటున్నాము అనేది స్పష్టముగా ఈ సందర్భముగా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అటువంటి వారి మీద ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? అటువంటి దానికి మీరు ఏ విధానం చేయబోతున్నారో చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇది ఏ కాలములో బకాయి పడిందో చెప్పాము· అక్కడ ఫ్యాక్టరీ సిక్ అయిందని చెప్పాము· ఇప్పుడు ఆ సిక్ అయిన దానిని బిఐఎఫ్ఆర్ ఫలానా వ్యక్తికి అప్పచెప్పిందని చెప్పాము· అతను వచ్చి బోర్డును అభ్యర్థించడం జరిగింది· కనక్షన్ ఇవ్వమని· అది బోర్డు పరిశీలనలో ఉంది· ఇంకా కనక్షన్ ఇవ్వలేదు· ఆ బోర్డు పరిశీలన అయిన తరువాత కనక్షన్ ఇచ్చే ఏర్పాటు ఈ డబ్బులు వసూలు చేసే పద్ధతిని అవలంబించిన తరువాత మాత్రమే ఈ సిక్ యూనిట్‌కి కనక్షన్ ఇవ్వడం జరుగుతుంది·

Mr. Speaker:- About House Committee what do you say?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇందులో ఒక్క పైసా దుర్వినియోగం లేదు· ఆ బకాయిలు ఉన్న మాట వాస్తవం· ఆ బకాయిలు కడతానని చెప్పి ఒక పార్టీ వచ్చింది కాబట్టి ఆ ఫ్యాక్టరీని రివైవ్ చేయాలనే ఉద్దేశముతో బిఐఎఫ్ఆర్ కండిషన్స్‌కి అనుమతి పొందిన ఈ ఫ్యాక్టరీ రీ–ఓపెన్ చేసి అక్కడ కార్మికులను కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది· ఆ పైసలు వసూలు చేయవలసిన అవసరం కూడా ఈ ప్రభుత్వం మీద ఉంది·

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Already half-an-hour is over.

శ్రీ పి· నాగేశ్వరరావు:– రెండు కోట్లు వస్తే హాఫెనవర్ ఖర్చు అయితే ఏమిటి·

Mr. Speaker:- You have demanded House Committee. He has not agreed to.

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఈ కలక్టర్ పిక్చర్‌లోకి ఎందుకు వచ్చారు? నేను అడిగిన దానికి డైరక్ట్ సమాధానం ఇవ్వడం లేదు· Why this Collector has written this letter? ఈ ఆరు నెలల్లో ఎందుకని కలక్టర్ హామీ ప్రకారం చేయలేదు? లేకపోతే కలక్టర్‌ను అయినా రాజీనామా చేయించండి· ఇందులో సమ్‌థింగ్ ఫిషీ డీల్ ఉంది· మిమ్ములను అనలేదు· I can prove it beyond doubt. ఎందుకంటే లక్ష రూపాయలు కడితే రీకనక్షన్ ఇస్తే, కోటి నలభై లక్షలు ఉంటే ఎప్పుడయినా ఎవరయినా విన్నామా? అశోకగజపతిరాజుగారిని అడగండి· ఎవర్నైనా బీల్లు బకాయి పడితే 30 శాతం, 40 శాతం, 50 శాతం రికమండేషన్స్‌కి వెడతాము మేము: కోటి నలభై లక్షలకు లక్ష రూపాయలు కడితే రీకనక్షన్ ఇచ్చారు· Now, the Collector is recommending Why the Collector has come into the picture? ఆ కలక్టర్ మాటకు విలువ ఏమి ఉంది? అందుకని ఐ కెన్ ప్రూవ్· నేమ్స్ ఇప్పుడు వద్దు· దియాండ్ డౌట్ ఫిషీ చాలా ఉంది· మీరు సిద్ధపడితే ఈ గవర్నమెంట్‌కి చిత్తశుద్ధి ఉంటే, ఉందని అంటున్నారు కదా, ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ అంటున్నారు· Come out. We want to prove it. ఎవరు కల్‌ప్రిట్స్ అయితే వారిని ఇది చేద్దురు గాని· అధికారులనే, మిమ్ములను అనడం లేదు మేము·

శ్రీ కె· బాపిరాజు (అత్తిలి):– ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పారు· మరొక సభ్యుడు అడిగినప్పుడు పూర్వం చెప్పామని చెప్పి రిపీట్ చేశారు· నేను అడిగేది ఏమిటంటే ఇటువంటి సిక్ యూనిట్స్ ఎన్ని ఉన్నాయి? ఇటువంటిది ఏమ్మైనా ఒక పాలసీగా అందరికి స్టేట్‌వైడ్‌గా ఎగ్జిండ్ చేయడానికి ప్రతిపాదన ఏమ్మైనా ఉందా? ఆ రీతిగా వస్తే ఆక్షేపణ ఉండదు గాని ఇండివిడ్యుయల్స్‌కి అయితే ఆక్షేపణ వస్తుంది· అలాగ చేయడానికి తమరి ద్వారా ఒక అస్యూరెన్స్ ఇవ్వగలుగుతారా మంత్రిగారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– నాగేశ్వరరావుగారు అడిగినట్లుగా కలక్టర్ లెటర్ వ్రాసిన తరువాత మేము ఆర్·ఆర్·ఆక్ట్ కింద వసూలు చేయమని చెప్పి కలక్టర్‌కి లెటర్ వ్రాయడం జరిగింది· కలక్టర్‌గారు ఆ ఫ్యాక్టరీకి లెటర్ వ్రాయడం ద్వారా వారు ఇచ్చిన సమాధానాన్ని ప్రభుత్వానికి పంపించారు· అది అయిన తరువాత బిఐఎఫ్ఆర్ ఈ సత్యప్రసాద్‌కి అమ్మడం జరిగింది· దాని ద్వారా వచ్చినటువంటి ప్రతిపాదన ఇప్పుడు బోర్డు పరిశీలనలో ఉంది·

శ్రీ కె· బాపిరాజు:– బాపిరాజుది అక్కరలేదా?

Mr. Speaker:– They are demanding House Committee. They have to be replied.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇందులో ఒక్క రూపాయి కూడా మిస్‌యూజ్ లేదు· ఒక్క రూపాయి వదలిపెట్టే ప్రశ్న లేదు· ఒకరిని ఎవరినీ రక్షించవలసిన అవసరం లేదు· ఇది ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి పైసా వసూలు చేయడం జరుగుతుంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· బాపిరాజు:– తమరి ద్వారా క్లియర్‌గా అడిగాను ...

Mr. Speaker:– You have demanded House Committee.

Sri K. Bapiraju:– He did not answer it. Probably, he could not have understood it. What my request to the Minister is whether the House Committee .... హౌస్ కమిటీకి ఎలాగు నిర్ణయం చేసుకుంటారు· నేను అనేది నష్టపోయిన వాటికి ఏఓ ఏ పాలసీ మేటర్, రాష్ట్రములో ఇటువంటి సిక్ యూనిట్స్ ఎన్ని ఉన్నాయి, వారందరికి ఇటువంటిది వర్తిస్తుందా? లేకపోతే ప్రత్యేకంగా ఒక ఇండివిడ్యుయల్‌కి ఇచ్చింది అనే ఆరోపణ వస్తుంది కాబట్టి దానిని ఎవాయిడ్ చేయడం కోసం ఒక పాలసీ మేటర్‌గా సిక్ యూనిట్స్‌ని అన్నిటిని ఐడెంటిఫై చేసి ఇటువంటి పాలసీని మీరు పెట్టగలుగుతారా? అటువంటి ప్రతిపాదన ఏమ్మైనా ఉందా అని నేను క్లియర్‌గా అడిగాను· వంటివిలోడు అప్పిచెప్పినట్లు క్లియర్‌గా అడిగాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇప్పుడు బి·ఐ·ఎఫ్·ఆర్‌లో రిజిస్టర్ అయిన కంపెనీలు 10 ఉన్నాయి· ఈ మొత్తం రూ· 40 కోట్లకు సంబంధించిన ఎమౌంట్ రాబట్టవలసిన అవసరం ఉంది· బి·ఐ·ఎఫ్·ఆర్· కండిషన్స్ ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది·

(Sri P. Nageswara Rao on his legs with a report in his hands)

Mr. Speaker:- What is your documentary evidence?

Sri P. Nageswara Rao:- It has got limited powers మేము ఏమీ ఆధారరహితంగా ఇది చేయడం లేదు· ఇది మన టేబుల్ మీద పెట్టిన బుక్ Report of the comptroller and Auditor General of India for the year ending 31.3.94. There is a finding in it. బిఐఎఫ్ఆర్ అయితే సబా కమిటీ వేయకూడదా? We have got every right. "Undue favour shown by the Board in not dis-connecting the power supply for non-payment of bills during 1990-91 was the cuase for looking up of Rs. 169.77 lakhs". This is the finding. Why are they shielding? చూడండి ఇది· మీరు నెక్స్ట్ క్వశ్చన్ అంటున్నారు· In the name of BIFR, they cannot. ఒక్కవేళ వారు ఫేవర్ చేస్తారని, ఈ గవర్నమెంటు – మన బోర్డుకు రావలసిన డబ్బులు, మనకు నష్టం జరుగుతూ ఉంది కాబట్టి they must get it. మేము ఫ్రూవ్ చేస్తామని చెపుతున్నాము· ఎవరు ఈ ఫేవర్ చేశారు? There is a finding by the Comptroller and Auditor General of India. ఈ బుక్ ఇక్కడ సప్లయి చేశారు· You don't want to take any action. I want to have a specific answer. బిఐఎఫ్ఆర్‌కి రిఫర్ అయింది అంటే మాకు బిఐఎఫ్ఆర్ గురించి తెలియదా?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, that report has been given by the Comptroller and Auditor General of India. There has been somethig in the previous Government. This is the case relating to electricity bills and dues. Undue favour was shown for various reasons by the previous Government. That is a different issue. We are not going into that. If each and every electricity bill that has not been paid has to be gone into, it would be very difficult. If a House Committee has to enquire into, the issue should be specific. as it is, we have various House Committees. There will be no problem if another House Committee is constituted. There must be some purpose. This is what I am trying to say. This Government is

not shielding anybody. This is going according to the recommendations of the BIFR. We are not deviating from any procedure. We are not showing any undue-favour to anybody.

9·10 ఉ· శ్రీ పి· నాగేశ్వరరావు:– అన్‌డ్యూ ఫేవర్ లేకపోతే· Undue favour was shown by the Board at that time. We want the Government to fix some responsibility. Who was the responsible officer at that time. Irresponsible officer has to be punished. అన్సర్ చూడండి· కలక్టర్ ద్వారా పాడిటివ్ ఆన్సర్ ఇచ్చారు· I want to know it. I am not concerned about it. I am very much particular that the responsible officer who has been shielding is still continuing in the Board. We have no confidence in the Board. why he should be protected?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఆర్·ఆర్· యాక్టు క్రింద వసూలు చేయమని కలక్టరుకు చెప్పారు కాబట్టి కలక్టరు ప్రభుత్వానికి సమాధానాన్ని పంపించారు· కలక్టరు సమాచారాన్ని పంపిన తరవాత బి·ఐ·ఎఫ్·ఆర్· దీనిని కొత్త వ్యక్తికి అమ్మడం జరిగింది· అతను వచ్చి నేను బోర్డుకు మొత్తం డబ్బులు కట్టి ఫ్యాక్టరీని హ్యాండోవర్ చేసుకొంటానని చెపుతున్నారు· ఆ అంశం బోర్డు పరిశీలనలో ఉంది· ఒక కోటీ 69 లక్షలు వసూలు చేసుకొనే పద్ధతిలోనే ఈ ప్రభుత్వం ఎగ్రిమెంట్‌కు పోతున్నది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ··· You have to look into the matter. The culprits should not go unpunished. Let the Government agree for a House Committee. We will prove why undue favour has been shown and who is that responsible officer. Even-today he is continuing in the Board.

Mr. Speaker:– I will look into the matter. The PUC is also just like a House Committee. We will entrust this job to that Committee. I will ask the PUC Chairman to look into the matter and submit an early report. I will refer it to the PUC.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఇది ఏ ప్రభుత్వ హయాములో జరిగినా డబ్బులు తీసుకొని వేశారని స్పెసిఫిక్‌గా ఆరోపణ వస్తున్న సందర్భంలో విచారణ చేయవలసిన అవసరం ఉంది· ఎందుకంటే 1 కోటి 69 లక్షలు అంటే చిన్న మొత్తం కాదు· పేదవారు చిన్న మొత్తం బాకీపడితే కరెంట్ కనెక్షన్ కట్

చేస్తారు· నా నియోజకవర్గంలో చిన్న ఉదాహరణ ఉపుతాను· లైన్ వేయకుండా, కంబాలు వేయకుండా కరెంట్ కనక్షన్ ఇచ్చామని చెప్పి బిల్లు పంపి బిల్లు చెల్లించలేదని నోటీసు పంపి ఎలక్ట్రిసిటీ బోర్డు వారు జప్తు చేస్తామంటున్నారు· ఇదేమిటని అడిగితే వెనక్కు తీసుకొన్నారు· ఇలాంటి లీలలు ఎలక్ట్రిసిటీ బోర్డులో జరుగుతుంటే మరోవైపు 1 కోటి 69 లక్షలు బకాయిపడితే దానిని చిన్న సమస్యగా చూడడం మంచిది కాదు· సుస్పష్టమైన ఆరోపణలు ఉన్నాయి కాబట్టి హౌస్ కమిటీని వేస్తే బాగుంటుందని నా అభిప్రాయం·

శ్రీ వి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, అశోక్‌గజపతిరాజుగారు ఇది మా గవర్నమెంట్ ఉన్నప్పుడు జరిగిందని చెప్పారు· గవర్నమెంట్ అంటే కంటిన్యూస్ బాడీ· 1990 నుంచి 1995 వరకూ బిల్లు కట్టలేదు· అందువల్ల 1994లో అప్పటి కలక్టర్‌కు ఆర్·ఆర్· యాక్టు క్రింద కలక్ట్ చేయమని లెటర్ వ్రాయడం జరిగింది· 12·9·95న అక్కడి జిల్లా కలెక్టర్ 3 నెలలలో ఫ్యాక్టరీని ప్రారంభం చేస్తామని చెప్పడం జరిగింది· ఈ ఒక్క బిల్లే కాదు, ఈ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి అనేక బిల్స్‌ను మాఫీ చేయడం జరుగుతోంది· నిజంగా వీరికి చిత్తశుద్ధి ఉంటే ఎన్ని కంపెనీలకు సంబంధించి ఎలక్ట్రిసిటీ బిల్స్ బకాయిలను మాఫీ చేస్తున్నారో, ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇస్తున్నారో చూడండి· ఈ ఫ్యాక్టరీని ఎవరు తీసుకోబోతున్నారో వారి పేరును తెలియజేయండి· నేను మనవిచేసేది ఇలాంటి బకాయిలు ఎన్ని ఉన్నాయో ఎంక్వయిరీ చేయడానికి హౌస్ కమిటీని వేయమనండి· ఇట్లాగా మాట్లాడితే బయటపడదు, హౌస్ కమిటీని నియమిస్తే నిజానిజాలు బయటకు వస్తాయి· ఎన్ని కేసులలో ఎగ్జెంప్షన్ ఇచ్చారు, ఎన్ని కేసులలో ఎన్ని కోట్ల రూపాయల మేరకు బకాయిలు మాఫీ చేశారో తెలుస్తుంది· ఈ రకమైన పనులవల్ల ఎలక్ట్రిసిటీ బోర్డు తీవ్రమైన నష్టాలలో కూరుకుపోయింది· ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఈ రకమైన పనులవల్ల ఎన్ని కోట్ల రూపాయల మేరకు నష్టం వచ్చిందో తెలుస్తుంది, మీరు ఎన్ని కోట్లు మాఫీ చేశారో తెలుస్తుంది, మీ బండారం బయటపడుతుందని మనవిచేస్తున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, నేను చాలాసార్లు ఎవరించగా చూచాను, ఈ ప్రభుత్వం వచ్చాక ఆ సిక్ యూనిట్‌కు కనక్షన్ ఇవ్వలేదని చెప్పాను· కనక్షన్ ఇవ్వకుండానే చేతులు మారడం, మూటలు మారడం ఏమిటో ఎవరికీ అర్థం కావడంలేదు· గతంలో బకాయి పడిన మాట వాస్తవమే· తరువాత బి·ఐ·ఎఫ్·ఆర్·లో దీనిని సిక్ యూనిట్ క్రింద రిజిస్టర్ చేయడం జరిగింది· ఈ మిల్లు విషయమ్మై కమిటీని ఫామ్ చేసి రిపోర్టు అడిగాం· రిపోర్టు వచ్చిన తరువాత 1 కోటి 69 లక్షలు ప్రభుత్వం తీసుకొనే పద్ధతిలోనే దానికి కనక్షన్ ఇచ్చే అవకాశం ఏర్పడుతుంది· అందువల్ల ఈ విషయంలో హౌస్ కమిటీ అవసరం లేదని మనవిచేస్తున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– రీకనక్షన్ ఇవ్వమని మంత్రిగారు చెపుతున్నారు, సంతోషం· మంత్రిని నేను అపార్థం చేసుకోవడంలేదు· కాని ఇక్కడ పాయింట్ ఏమిటంటే అన్‌డ్యూ ఫేవర్ చూపించబడింది· We will prove it. I have no confidence in the Electricity Board. They are not proper in their working. Undue favour is shown. The responsible officer is still continuing. I కోటి 69 లక్షలు బకాయి వుంటే అప్పుడు ఎట్లా కనక్షన్ ఇచ్చారు? ఎందుకు అనాడు ఆ విధమైన అన్‌డ్యూ ఫేవర్ చూపించారు? ఇప్పుడు కనక్షన్ ఇస్తారా లేదా అనేది నాకు అనవసరం· I am not going into that. Let the Minister agree for a House Committee, we will prove it.

Mr. Speaker:- I want to inform the Members we have appointed atleast 15 House Committes so far. But atleast a single House Committee has so far not submitted its report even after one year. This is very unfortunate.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, మీ మీద నాకు చాలా గౌరవం ఉంది· కాని నెక్ట్స్ సెషన్ జూలైలో ఉంది· ఈలోగా ఇంకో 40 లక్షలు తినివేస్తారు· ఈ ఎలక్ట్రిసిటీ బోర్డువారు·

Mr. Speaker:- This is an occasion on which the Members have to be involved. I will refer it to the PUC and will ask the Chairman to submit a report as early as possible.

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీరు కూర్చోమంటే మీమీద గౌరవంతో కూర్చుంటాను· కాని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకొన్నాను· We have due respect to this House.

Mr. Speaker:- House Committees will be constituted based on the serious nature of the issue that may arise on the floor of the House. They have to enquire into the matters and submit an early report to the Government. The initial period of the House Committees will be for about three months. But, evenafter one year, not even a single House Committee submitted

its report. It is very unfortunate. From time to time, I am reminding the Chairmen of verious Committees.

శ్రీ పి· నాగేశ్వరరావు:– హౌస్ కమిటీలు రిపోర్ట్స్ ఇవ్వకపోతే వాటిని రద్దు చేయండి· ఈ రిమార్క్ కూడా మంచిదికాదు· ఐ యామ్ అప్పీలింగ్ టు యు· ఒకవేళ మీరు వేసిన హౌస్ కమిటీల మీద మీకు నమ్మకం లేకపోతే రద్దు చేసి పారేయండి·

Mr. Speaker:- I am not linking with it. I am only giving general information.

శ్రీ పి· నాగేశ్వరరావు:– రద్దు చేసివేయండి· మీ రిమార్క్ కమిటీలలో వున్నవాళ్లకు ఛైర్మన్లకు అందరికీ వర్తిస్తుంది· మీరు ఈ నిర్ణయానికి రావడం చాలా అన్‌ఫార్టునేట్, రద్దు చేయండి· గవర్నమెంట్‌కు డబ్బు మిగులుతుంది·

Mr. Speaker:- I am informing the Members, the general situation. I am not linking it up.

(Interruptions)

శ్రీ పి· నాగేశ్వరరావు:– బోర్డులో అధికార దుర్వినియోగం జరిగిందని ప్రూవ్ చేస్తాను, హౌస్ కమిటీని వేయండి ...

Mr. Speaker:- I am not linking it with other Committees. I only said that inspite of lapse of one year, no House Committee has submitted its report. About this, I will refer it to the Public Undertakings Committee which is just like a House Committee.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, హౌస్ కమిటీల రిపోర్ట్స్ రావడం లేదన్నది వాస్తవం· అసలు సమస్యకు పరిష్కారం కనుక్కోవాలంటే మీ ఛైర్మన్‌షిప్‌లో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటుచేయాలి· మీరు వీటన్నిటి గురించి విశ్లేషణ చేస్తే బాగుంటుంది· కేవలం కామెంట్ చేసి వదలిపెడితే బాగుండదు· అంతేకాకుండా కొన్ని హౌస్ కమిటీలను ఏ పర్పస్ కొరకు వేశామో అందుకు విరుద్ధంగా రిపోర్ట్స్ ఇచ్చినవి కూడా ఉన్నాయి· ఇది మీ దృష్టికి తెస్తున్నాను·

Mr. Speaker:- That is another aspect.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు ఓవరాల్‌గా ఎంక్వయిరీ చేయండి· నాగేశ్వర రావుగారు అన్నట్లుగా కోట్లాది రూపాయల ప్రభుత్వ డబ్బు వేస్ట్ అవుతున్నది· మీరు

అబ్జర్వేషన్ చేశారు కాబట్టి మీ అధ్యక్షతన కమిటీని వేసి విచారణచేసి ఒక కంక్లూజన్‌కు రండి· Since you have made an observation, my humble submission is that you should convene a review meeting with all the Chairmen of the House Committees.

Mr. Speaker:- Just recently, I have convened a meeting with all the Chairmen of Committees and reviewed the situation. That is why, I am informing all the Members. But, I am not linking it up with this subject. I assure you I will refer it to the PUC and will ask the PUC Chairman to look into the matter and submit an early report before the next session. That is also a Committee consisting of different Members.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- హౌస్ కమిటీలను వేసి సంవత్సరం దాటిపోయింది, అయినా ఇప్పటివరకూ రిపోర్ట్‌ను ఇవ్వలేదని తమరు చెప్పడం జరిగింది ···

మిస్టర్ స్పీకర్:- ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్ ···

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మీ చైర్మన్‌షిప్ క్రింద ఒక హైలెవల్ కమిటీని వేయాలని విద్యాసాగరరావుగారు సూచించారు· హౌస్ కమిటీలు సకాలంలో రిపోర్ట్‌ను ఇవ్వాలంటే ప్రభుత్వం కమిటీలతో సహకరించినట్లయితేనే తొందరగా రిపోర్ట్‌ను ఇచ్చేందుకు వీలు అవుతుంది· స్పీకర్‌గారు ఈ విధమైన ఆవేదనను వెలిబుచ్చడం ఇదే ఫస్ట్ టైం· నేను 1978 నుంచి ఎం·ఎల్·ఏ·గా ఉన్నాను· స్పీకర్‌గారు ఈ విధంగా ఆవేదనను వెలిబుచ్చడం ఇదే ఫస్ట్ టైం·

9·20 ఉ· Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, there is no question of non-cooperation with any of the Committees. The issue should not be generalised.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- హౌస్ కమిటీలు రిపోర్టు యివ్వలేదని తమరే చెబుతున్నారు·

Mr. Speaker:- Please conclude. One hour is over on this question.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- లక్ష్మీసరస్వతి పేపర్ మిల్ నష్టాలలో వున్నందున ప్రభుత్వం బి·ఐ·ఎఫ్·ఆర్·కు రిఫర్ చేయడం జరిగింది· రెఫర్ చేసిన తరువాత మున్సిపల్

అడ్మినిస్ట్రేషన్ మంత్రి నరసింహారెడ్డిగారి బంధువులు వున్నారని చెప్పడం జరిగింది· ఆ మీల్స్ బాగా నష్టాలలో వున్నది·

(శ్రీ పి· అశోకగజపతిరాజు ఆయన స్థానంలో నిలబడి వుండడం మూచి)

అశోకగజపతిరాజుగారు నిలబడి వున్నారు· ఆయన నిలబడి వుంటే నేను ఎలా మాట్లాడ గలను? ఆయనను కూర్చోమని చెప్పండి· లేకపోతే నేను తమరి పదవికి గౌరవము ఇచ్చి కూర్చుంటాను·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am not interfering. I am not shouting.

Mr. Speaker:- Mr. P. Janardhan Reddy is on his legs. Let him speak.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I would like to make a submission. An allegation of an extremely serious nature has been made by Mr. P. Janardhan Reddy, the group leader of the Congress Party. He has alleged that the Government is not co-operating with the House Committees. According to the Constitution of India, every Government has to be responsible to the House concerned. We take serious objection to this tpe of irresponsible statements. We will take serious action against any person who would dis-obey, disregard or disrespects this august House. The Government is always accountable to the House.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- స్పీకర్‌గారే ఆ స్థానంలో వుండి చెప్పిన తరువాత ఇంక గవర్నమెంట్ గురించి చెప్పడం అంటే నాకు చాలా బాధాకరంగా వున్నది· లెజిస్లేషన్ మినిష్టర్ ఈ విధంగా మాట్లాడడం బాగాలేదు· ఎలిగేషన్స్ ఏమీ చేయలేదు· నేను అది రెయిజ్ చేయలేదు· తమ తరఫున వచ్చిన దానికి నేను చెప్పడం జరుగుతున్నది· మంత్రిగారు సరిగ్గా అర్థం చేసుకొని మాట్లాడమని చెబుతున్నాను·

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు వినండి· నేను చెప్పినది మీరు మిస్ ఇంటర్ ప్రిట్ చేయవద్దు· నేను చెప్పినది ఏమిటంటే సీరియస్ సబ్జక్ట్స్ మీద చాలా హౌస్ కమిటీ లను వేసాము· హౌస్ కమిటీలను అప్పాయింట్ చేసి ఒక్క సంవత్సరం అయినప్పటికి కూడా ఒక్క హౌస్ కమిటీ కూడా ఇంతవరకు రిపోర్టు సబ్‌మిట్ చేయలేదు· Just in this

context, I wanted to inform the Members. గవర్నమెంట్ చేయలేదనేది నేను చెప్పలేదు· అది కరెక్ట్ కాదు· దయచేసి మీరు అలా ఇంటర్‌ప్రిట్ చేయవద్దు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఇంత క్లుప్తంగా చెబితే ఇక గవర్నమెంట్ మీద పిలువ ఏమీ వుంటుంది· గవర్నమెంట్ మీద ఎందుకు వేస్తారు?, ఏదయినా వుంటే మమ్ములను తమరు అంటారు, తమరిని మేము అంటాము· కానీ ప్రభుత్వం మీద ఎందుకు వేస్తారు?

Mr. Speaker:– That is not correct. My point is the Members also should be serious about the House Committees.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– తమరు ఎప్పుడయితే ఆ మాట అన్నారో ఇక గవర్నమెంట్ వుండి లాభం వుండదు·

Mr. Speaker:– I have already said. My point is that the Members also should be serious about the House Committees. That is my point.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– బి·ఐ·ఎఫ్·ఆర్·కు వెళ్ళిన తరువాత ఈ ఫ్యాక్టరీని మొదట వున్న ఎం·డి· చాలా తక్కువ ధరకు క్రొత్త వారికి ఇవ్వడం జరిగింది· అయితే ఈ క్రొత్త వారు చాలా తక్కువ ధరకు ఈ ఫ్యాక్టరీని తీసుకుని వాళ్ళు గవర్నమెంట్ పెన్షన్ ఇన్‌ఫ్లుయెన్స్ చేసి ఇలా మాఫీ చేసుకోవడం జరిగింది: ఇలాంటివి ఒక కేసు కాదు· ఇలాంటి కేసులు ఎలక్ట్రిసిటీ బోర్డులో చాలా వున్నాయి· సిక్ ఇండస్ట్రీలనన్నిటినే ప్రభుత్వంలో వున్న వాళ్ళు పంచుకోవడం జరుగుతున్నది కావున దీని మీద హౌస్ కమిటీ వేయండి· మేము సిరూపిస్తాము·

(అంతరాయం)

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, అధ్యక్షా

(Interruptions)

Mr. Speaker:– This is very bad. One hour is over. My. Venkateshwara Rao please take your seat. Please understand the problem.

శ్రీ పి· నాగేశ్వరరావు:– తమరి అవేదన నాకు అర్థం అయింది· దానిలో నేను పాల్గొ పంచుకుంటున్నాను· తమరు అన్నట్లే అవసరం లేని కమిటీలు అండమాన్, నికోబార్ వెడుతూ వున్నాయి· పిటీషన్ కమిటీ, లైబ్రరీ కమిటీకి, ఇలా సబ్జక్ట్ మీద వేసే కమిటీలకు ఎందుకు పర్మిషన్ ఇచ్చారు· దీనికి బాధ్యులు ఎవరు?

Mr. Speaker:- All Members are equal. We cannot have a discreminatory treatment, in whichever Committee they may be. That is why, I am informing you.

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఎవ్వరయినా కానీ, అవసరం లేకుండా డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయని తమరు ఆందోళన వ్యక్తం చేసిన దానిలో నేను పాలుపంచుకుంటున్నాను· దీని వలన నష్టం జరగాలని, హౌస్ కమిటీ కావాలని మాకు ఏమీ లేదు· తమరు ఏదో పి·యు·సి· ద్వారా చేస్తామన్నారు· తమరి మీద గౌరవంతో కూర్చుంటున్నాను ఈ బ్రోర్డు మెంబర్ అన్ డ్యూ ఫేవర్ చూపించి పర్మిషన్ ఇచ్చారనేది ఆడిటర్ కంపోట్రోలర్ జనరల్ రిపోర్టులో పేర్కొన్నారు· తమరు ఏదో మరల సెషన్ వరకు అనకుండా రేపు ఆసెంబ్లీ ముగుస్తున్నది కాబట్టి సత్వరమే వచ్చే వారమో, లేక పై వారమో సమావేశమవమనండి· బోర్డు మెంబర్స్ వున్నారు· రికమెండ్ చేసిన ఇంజనీర్లు వున్నారు· నేను చూపిస్తాను· హౌస్ కమిటీ అంటే తమరు ఏదో అన్నారు· తమరు వెంటనే వారం, లేక పది రోజులలో సమాచారం తెప్పించుకొని సాటిస్ఫై అవండి·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్ష, నాగేశ్వరరావుగారు చెప్పారు· ఏ రకంగా జరిగిందనే విషయం మీద మాట్లాడడానికి ప్రతిపక్ష నాయకులను రమ్మనండి· మొత్తం ఆఫీసర్లను పిలుస్తాము· ఈ విషయంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు· ఇప్పుడు కొత్తగా ఈ ప్రభుత్వం ఎవరికి అగ్రిమెంట్ కానీ, కనెక్షన్స్ కానీ ఇవ్వలేదు· బి·ఐ·ఎఫ్·ఆర్·లో వున్న ఆ ఫ్యాక్టరీని ఒక కోటి ఆరువది తొమ్మిది లక్షల రూపాయలు కట్టి హ్యాండోవర్ చేసుకొంటానని అతను ప్రభుత్వానికి లెటర్ వ్రాశారు· అది బోర్డు పరిశీలనలో వున్నది· ఒక కోటి అరువది తొమ్మిది లక్షల రూపాయలు కట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– తమరి మీద గౌరవం తోటి కూర్చుంటున్నాం కానీ జవాబు విషయంలో మాత్రం మా నిరశన తెలియజేస్తూ కూర్చుంటున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– తమరు ఈ సమస్య తీవ్రతను గుర్తించారు· చాలా సంతోషం· కానీ ప్రభుత్వం మాత్రం తీవ్రతను గ్రహించలేదు· ఇందులో రెండు సందర్భాలలో తప్పు జరిగింది· 1990వ సంవత్సరం నుంచీ 1993వ సంవత్సరం వరకు ఒక కోటి అరువది తొమ్మిది లక్షల రూపాయలు కలెక్ట్ చేయకపోవడం నేరమే· దానిలో ఎలక్ట్రిసిటీ బోర్డు వారు నిర్లక్ష్యం చేశారు· తరువాత ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత చక చకా కదలి వారికి ఈ ఫ్యాక్టరీని అప్పజెప్పడానికి తీసుకున్న నిర్ణయంగా ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నది· అందువలన తమరితో మనవిచేసేది మొన్న డిసెంబర్ 31వ తేదీ 1995 వరకు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఈ రకంగా ఎంత డబ్బు బకాయిలు వున్నాయి? ఎవరెవరికి రాయితీలు ఇచ్చారు? ఈ విషయాలు అసెంబ్లీ ముందు పెట్టమనండి· తమరు తీసుకున్న నిర్ణయం మరి హౌస్ కమిటీ విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన మాకు

అభ్యంతరం లేదు· హౌస్ కమిటీ రిపోర్టు యివ్వడంలో ఆలస్యం అవుతుందని తమరు అనుకుని పి·యు·సి·కి అప్పజెప్పినా మాకు అభ్యంతరం లేదు· పూర్తిగా బకాయిలు ఎంత వున్నది రేపు శాసనసభ ముందు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

Mr. Speaker:- Since it is a comment in the C & A.G's Report and since it is a serious matter raised by C. & A.G., I want to refer the matter to the PUC. I request the Chairman also to take it up immediately and submit a Report to the Speaker. And I will sent the minutes of the discussion took place so far to the Chairman of the Committee and the Committee will look into the matter and submit a Report to the House or to the Speaker as soon as possible.

9·30 ఉ· ప్రశ్న నెం· 32 (2058) ను సభ్యుడి కోరిక మీద పోస్టుపోన్ చేయడమయినది·

పోతంగల్ ప్రాజెక్టు

33-

*1114-సర్వశ్రీ ఎన్· అంజనేయులు (ఎల్లారెడ్డి), జీ· గోవర్ధన్ (కామారెడ్డి): చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాదు జిల్లాలోని పోతంగల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన విషయం మరియు ప్రాజెక్టు కాలువ పనులు ఇంకనూ పూర్తి కావలసి వున్న విషయం వాస్తవమేనా;

(ఆ)· అయినచో, అందుకు గల కారణము లేవి;

(ఇ) ఆ కాలువ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

చిన్న తరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండీ నిజామాబాదు జిల్లాలోని పోతంగల్ ప్రాజెక్టు ప్రధాన పనులు పూర్తి అయ్యాయి· సాగునీటి కాలువలపై 80 శాతం పని కూడ పూర్తి అయింది·

(ఆ) పనులు జరుగుతున్న స్థలం లోతట్టున్న, తీవ్రవాద సమస్యలను ఎదుర్కొంటున్నటి్ కీలకమయిన ప్రాంతాన వుండడంతో కాంట్రాక్టర్లు జాప్యం చేస్తున్న కారణంగా కాలువ వ్యవస్థ పూర్తికావడానికి వీలుపడలేదు· అయినప్పటికీ, పెక్కు ఇబ్బందులను ఎదుర్కొంటూ సుమారు 80 శాతం కాలువ పనులను పూర్తి చేయడమయింది·

(ఇ) మిగతా పనులు 1996 జూన్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది·

శ్రీ ఎన్· ఆంజనేయులు:– అధ్యక్ష, హోతంగల్ ప్రాజెక్టు ప్రారంభం అయిన తరువాత ప్రశ్న వేస్తే ప్రాజెక్టు పరిస్థితి ఇవాళ కట్ట కూడా తెగిపోయే పరిస్థితి వచ్చింది· కట్ట పూర్తి అయిన తరువాత కాలువ పని కాలేదని ప్రశ్న వేస్తే ఇవాళ కట్ట పోయింది, కాలువ కూడా పోయింది· మరి మంత్రిగారేమో ప్రాజెక్టు పూర్తి స్థాయి లోపల 80 శాతం పని పూర్తి అయిందని అంటున్నారు· ప్రస్తుతం ఆ కట్ట పరిస్థితి ఎలా వున్నది మంత్రిగారు తెలియజేయాలి· అలాగే కాలువ 80 శాతం పూర్తి అయింది అంటే దాని అంచనా ఎంత? ఇప్పటికి ఎంత ఎక్స్‌పెండివర్ అయింది? ఎన్ని కిలోమీటర్లు కాలువ పూర్తి అయింది? 80 శాతం పని పూర్తి అయిందంటే దాని క్రింద ఆయకట్టు సాగు అవుతున్నదా? లేకపోతే ఎప్పటి వరకు సాగు అవుతుంది?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్ష, 1988–89వ సంవత్సరం వరదలలో కట్ట దెబ్బతిన్న మాట వాస్తవం· దీనిని ఈ సంవత్సరం నాబార్డ్ ఫండ్స్ క్రింద వోస్ చేయడం జరిగింది· రూ· 12 లక్షలతోటి 1996వ సంవత్సరం జూన్ నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుంది· ఇప్పటి వరకు 220 ఎకరాలు సాగులోకి వచ్చింది· ఇంకా సాగు లోకి రావలసిన భూమి వున్నది· 1996వ సంవత్సరం నాటికి ఈ ప్రాజెక్టు అన్ని స్థాయిలో పూర్తి అవుతుంది·

శ్రీ ఎన్· ఆంజనేయులు:– అధ్యక్ష ···

మిస్టర్ స్పీకర్:– ఒక క్వశ్చన్‌కే ఇంత సమయం తీసుకోవడం మంచిది కాదు· ఒక క్వశ్చన్‌కు ఒక సప్లిమెంటరీనే వుంటుంది· మీకు దీని మీద వివరంగా కావాలంటే మంత్రిగారు వ్రాసి పంపిస్తారు·

ఆశ్రమ పాఠశాలల సంఘంలో దుర్వినియోగం

34–

*2215–సర్వశ్రీ ఎన్· రఘురామ్ (జగ్గయ్యపేట), కె· విజయ రామారావు (గజ్వెల్):– సెకండరీ విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ ఆశ్రమ పాఠశాలల సంఘానికి చెందిన అకౌంట్స్ ఆఫీసరు, సంఘ కార్యదర్శి అవినీతి చర్యలకు పాల్పడుతున్నారని ఆ సంఘ ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆరోపించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అవినీతి నిరోధక బ్యూరో, నిఘాశాఖ జరిపిన దర్యాప్తులు ఆ ఆరోపణలు వాస్తవమేనని నిరూపించాయా;

(ఇ) సదరు అధికారులు గత 6, 7 సంవత్సరాలుగా వివిధ కళాశాలలు, పాఠశాలల కొరకు చేసిన కొనుగోళ్లు అనేక లక్షల రూపాయల దుర్వినియోగానికి దారితీశాయా;

(ఈ) ఆంధ్రప్రదేశ్ ఆశ్రమ పాఠశాలల సంఘంలో సదరు అధికారులు అదే పదవులలో ఇంకా కొనసాగుతున్నారా;

(ఉ) అయినచో అందుకు గల కారణాలేమి?

ప్రాథమిక, సెకండరీ విద్యా శాఖమంత్రి (శ్రీ బి. దుర్గా ప్రసాదరావు):– (అ) అవునండీ.

(ఆ) లేదండీ. పత్రికలలో ప్రచురించిన ఒక వార్త ఆధారంగా వెలువడిన ఆరోపణలను విచారించడానికిగాను పాఠశాల విద్యాశాఖ కమీషనరు మరియు డైరెక్టరును విచారణాధికారిగా ప్రభుత్వం నియమించింది.

(ఇ) విచారణ నివేదిక ఇటీవలే అందింది. ఈ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(ఈ) లేదండీ.

(ఉ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. రఘురాం:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ పత్రికలలో వచ్చిన వార్త ఆధారంగా విచారణ సంఘాన్ని నియమించామని విచారణ జరిపించామని చెబుతున్నారు. పత్రికలలో వార్త వచ్చే నాటికే అవినీతి నిరోధక శాఖ ఈ విషయంలో దర్యాప్తు జరిపిన వార్త పత్రికలలో వున్నది. దాని మీద తీసుకున్న చర్య ఏమిటి? పత్రికలలో ఈ వార్త వచ్చి అయిదు నెలలు అయింది. ఇప్పటి వరకు ఈ విచారణ నివేదిక మీద చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? ఎప్పటిలోగా చర్య తీసుకుంటారు?

శ్రీ బి. దుర్గా ప్రసాదరావు:– అధ్యక్షా, సభ్యులు రఘురాంగారు అంగీకరిస్తే ...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఒక చిన్న సూచన చేస్తున్నాను. అసలు ఆశ్రమ పాఠశాలల సమస్య చాలా కీలకమైనది.

మిస్టర్ స్పీకర్:– దీనిని రేపటికి పోస్ట్ చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లరావు:– థ్యాంక్యు.

INTRODUCTION OF SALE OF NEERA

35–

*2112-Q-Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, E. Pratapa Reddy (Atmakuru), N. Varadarajula Reddy (Proddutooru)

D.L. Ravindra Reddy (Mydukuru) and Ch. Vidyasagar Rao:- Will the Minister for Prohibition be pleased to state:

(a) whether there is any proposal to introduce sale of Neera to control sale of illicit toddy; and

(b) if so, the centres in which Neera Depots will be opened?

Minister for Prohibition (Dr. N. Janardhan Reddy):- (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలో కల్తీ కల్లు అమ్ముతున్నారనే ఉద్దేశ్యంతోనే నీరాను ఇంట్రడ్యూస్ చేయాలని నేను కోరడం జరుగుతున్నది· ఇప్పటి వరకు కల్తీ కల్లు అమ్మిన కేసులు ఎన్ని ప్రభుత్వం దృష్టికి వచ్చాయి· అలాంటి కేసులను ప్రభుత్వం ఏమయినా మాఫీ చేసిందా? నీరా అమ్మడానికి ఏమయినా చర్య తీసుకొంటున్నదా?

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– ఇంతవరకు 1–10–95న ఈ రాష్ట్రంలో టి·సి·ఎస్·లో 73 కేసులు అడల్ట్రేషన్ రిపోర్టు చేశారు· 73 కేసులు సి·పెచ్·సి· తోటి, డయజీఫాట్ తోటి 50 కేసులు, టి·ఎఫ్·టి·ఎస్· తోటి 91 కేసులు, సి·పెచ్·సి· తోటి 69 కేసులు, టి·ఎఫ్·టి· తోటి, టోటల్‌గా ఎైసెన్సులు సస్పెండ్ చేసినవి 94· టి·ఎఫ్·టి· 146 కేసులు ఆఫ్‌రెడీ క్యాన్సల్ అయిన షాప్‌లు మూడు టి·ఎఫ్·టి·ఎన్· 17, ఏ కేసు ఎక్స్‌క్యూట్ చేయలేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– కేసులు ఏమయినా మాఫీ చేశారా?

డాక్టర్ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– చేయలేదు· వారి దగ్గర ఉంటే సమాచారం ఇవ్వ మనండి· చర్య తీసుకొంటాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఇటీవలే కేసులు మాఫీ చేశారు·

మిస్టర్ స్పీకర్:– చేయలేదని చెప్పిన తరువాత మరల చేశారని అంటే ఎలాగండి·

కాగజ్‌నగర్ పట్టణంలో కాలుష్యం

36–

*1226–శ్రీ పి· పురుషోత్తమరావు (సిర్పూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాద్ జిల్లా, కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్‌వారు పనికి రాని కాస్టిక్ సోడాను రవాణా చేస్తున్నప్పుడు కాస్టిక్ సోడా రేణువులు గాలిలో కలుస్తున్నందున కలుషితమైన గాలివల్ల అదిలాబాద్‌జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో నివశిస్తున్న ప్రజలు టి·బి·కి గురౌతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని అరికట్టుటకు తీసుకొనదలచిన చర్యలేమి?

ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కె· శ్రీహరి):– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు· అయితే కాగజ్‌నగర్‌లోని సిర్‌పూర్‌లో 1982వ సంవత్సరంలో పేపర్ మిల్ ప్రారంభించారు· 1981–82వ సంవత్సరంలో వేస్ట్ వాటర్ ఆ ఫ్యాక్టరీ డిస్‌ఛార్జి పెపులేషన్స్ ద్వారా రావడం వల్ల వాటర్ పొల్యూషన్, ఏర్ పొల్యూషన్ ఏస్తుందని ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు దాని పైన టోటల్‌గా విచారణ జరిపించి వాటర్ పొల్యూషన్, తరువాత ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను కమీషన్ చేయించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది· దాదాపు ఆ కాగజ్‌నగర్ పరిసర ప్రాంతాలలోని 16 గ్రామాలకు హ్యాబిక్టేడ్ వాటర్ సీప్లై ఇచ్చాము· అదేవిధంగా ఈ రోజు ఫ్యాక్టరీలో ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనిచేస్తున్నది· మరి సభ్యులు ఈ ప్రశ్న లేవనెత్తారు· అయినా మరొకసారి విచారణ జరిపించి అక్కడ 'ఏర్‌పొల్యూషన్ గాకుండా, వాటర్ పొల్యూషన్ గాకుండా ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను·

9·40 ఉ· శ్రీ పి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, మంత్రిగారు లేదండీ అని చెబుతూ కూడా వారు దయతో వీటిని మళ్లీ ఒకసారి పరిశీలిస్తాము అన్నారు· ఫ్యాక్టరీ నుంచి కాస్టిక్ సోడా లారీలలో బయటకు పోయేటప్పుడు రోడ్డు మీద పడినప్పుడు, గాలిలో కలిసినప్పుడు ప్రజలు తీవ్రమైన భయాందోళనలతో ఉన్నారు· దాని వల్ల క్షయ ఎక్కువ అవుతుంది అనుకుంటూ కార్మికులు పట్టణ ప్రజలు ఉన్నారు· ఈ ప్రశ్నకు ఉన్న ఇంపార్టెన్స్‌ను బట్టి ఇక్కడ వేయడం జరిగింది· అధికారులు వారికున్న సమాచారం బట్టి మంత్రిగారితో లేదండి, కాదండి అని చెప్పించారు· అయినా కూడా కాగజ్‌నగర్ చుట్టు ప్రక్కల ప్రజలు భయాందోళనలతో ఉన్నారు· కాస్టిక్ సోడా బయటకు తీసేటప్పుడు ఎయిర్ పొల్యూషన్ అవుతుంది· డిప్పర్స్ ద్వారా బయటకు తీసేటప్పుడు ఇష్టం వచ్చినట్లు రోడ్డు మీద పడుతుంది· అదేవిధంగా గాలిలో కలిసిపోతుంది దానిని ఎవరూ అరికట్టలేని పరిస్థితులలో, పొల్యూషన్ వారు కంట్రోల్ చేసే పరిస్థితిలో లేరు· దాని వల్ల ప్రజలు తీవ్రమైన భయాందోళనలతో ఉన్నారు· అనారోగ్యం, టి·బి· ఎక్కువ అవుతుందని అనుకుంటున్నారు కనుక మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలి· మరొకసారి తప్పకుండా దీనిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

శ్రీ కె· శ్రీహరి :– గౌరవ సభ్యులు చేసిన సూచన మేరకు వెంటనే పరిగణనలోకి తీసుకుని అక్కడ ఎయిర్ పొల్యూషన్ కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తాము·

పులిచింతల ప్రాజెక్టు

37–

*2364–(వి)– శ్రీ వి· చందర్‌రావు (కోదాడ), శ్రీమతి వై· సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ ఎ· సుదర్శన్ (సూర్యాపేట), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :– పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా.

(అ) పులిచింతల ప్రాజెక్టుకు పై్రలాజికల్ క్లియరెన్సు వచ్చినదా;

(ఆ) రిజర్వాయర్ డిజైన్, దాని సీల్ల సామర్థ్యంలో ఏదైనా మార్పు ఉన్నదా;

(ఇ) ముంపునకు గురయ్యే వ్యవసాయ, అటవీ భూముల విస్తీర్ణం, విడివిడిగా, ఎంత;

(ఈ) ముంపునకు గురికాగల ప్రాంతాలలోని ప్రజలకు ధనరూపంలో నష్టపరిహారం పునరావాసం కల్పించే ప్రతిపాదన కలదా?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు) :– (అ) కొన్ని షరతులకు లోబడి, 1995 సెప్టెంబరులో, పులిచింతల ప్రాజెక్టులోని జల సంబంధ మైన అంశాలకు అనుమతి లభించింది· కేంద్ర జలసంఘపు సాంకేతిక సలహా సంఘ సమావేశం ఈ మాసంలో జరుగగలదని ఆశించడమయింది·

(ఆ) రిజర్వాయరు స్పిరేజి సామర్థ్యంలో ఎట్టి మార్పులేదు· అయితే, పెరిగిన డిజైను వరదనీటి విడుదల కోసం స్పిల్‌వే పొడవులో పెరుగుదల వుంది·

(ఇ) వ్యవసాయ భూమి : మెట్ట = 6531·48 హెక్టార్లు
మాగాణి = 624·15 హెక్టార్లు
7155·63 హెక్టార్లు
అటవీ భూమి 959·84 హెక్టార్లు·

(ఈ) అవునండీ పరిహారంతో సహా భూసేకరణ క్రింద ప్రాజెక్టు అంచనాలో రూ· 52·32 కోట్లను కేటాయించడమయింది· కాలనీ రోడ్లను వేయడం, మౌలిక సదుపాయాలను కల్పించడం మున్నగువాటికి పునరావాస వ్యయం క్రింద రూ· 6·86 కోట్లను, (ఆర్· అండ్ ఆర్· ప్రయోజనాలు) హక్కుల క్రింద రూ· 71·06 కోట్లను ప్రాజెక్టు అంచనాలో కేటాయించడమయింది·

శ్రీ వి· చందర్‌రావు: అధ్యక్షా, ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 8 సంవత్సరాలయింది· మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్·టి· రామారావుగారు చేశారు· అప్పటి నుంచి ఆ ముంపుకు గురయిన గ్రామాలు ఎంతో మానసిక క్షోభకు గురయ్యి ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందుల పాలవుతున్నారు· ఎందుకంటే 8 సంవత్సరాల క్రితం శంకుస్థాపన అయింది· ఇప్పటికి సెంట్రల్ గవర్నమెంట్ పూర్తిగా క్లియరెన్స్ ఇవ్వకుండా కొన్ని నిబంధనలు పెట్టి ఇచ్చిందని ఇప్పుడే చెబుతున్నారు· ఇప్పటికయినా రూ· 52 కోట్లు భూమి మునిగిపోయిన వారికి రూ· 71 కోట్లు ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తున్నామని ఇప్పుడు చెప్పారు· ఏది ఏమయినప్పటికీ అక్కడున్న రైతులు ఏ రకంగా ఆందోళన చెందుతున్నారో చెప్పే పరిస్థితి లేదు· 8 సంవత్సరాల నుంచి పొలాలు అమ్ముకుని పిల్లల పెళ్లిళ్లు కావాల్సి చేయలేక ఎన్నో రకాల ఇబ్బందులుపడుతున్నారు· ఇప్పటికయినా సరే దయతో ముంపుకు గురయిన గ్రామాలను వెంటనే సర్వే చేయించి ఒక ఎకరానికి మార్కెట్ రేటు రూ· 50 వేలకు తగ్గకుండా ఇచ్చేటట్లు ప్రభుత్వాన్ని కోరుతున్నాను· వెంటనే ఆ సదుపాయాలను చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను· ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన గ్రామాలు కూడా ముంపుకు గురయిన వాటిలో ఉన్నాయి· వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ తెలుసు· ఇటీవల క్లియరెన్సు ఇచ్చిన ప్రాజెక్టులలో పులివీంతల ఒకటి· కేంద్రప్రభుత్వం నుంచి క్లియరెన్సు వచ్చినట్టయితే నిర్మాణం చేయడానికి ఆర్·ఆర్· సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము· 12 గ్రామాలు ముంపుకు గురయ్యాయి· వాటిలో 7 గ్రామాలు పూర్తిగాను, 5 గ్రామాలు పాక్షికంగాను గురయ్యాయి· నివాసితులందరికీ కూడా నష్టపరిహారం చేపడతాము·

పశ్చిమ గోదావరి జిల్లాలో రొయ్యల రైతులు నష్టపోవుట

38–

*1023–సర్వశ్రీ కె· రామచంద్రరాజు (ఉండి), ఎం· శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్): పశుసంవర్ధక, మత్స్యగారముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పశ్చిమగోదావరి జిల్లాలో రైతులు రొయ్యలకు వైరస్ వ్యాధివల్ల భారీగా నష్టపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ రైతులు పన్నును మాఫీ చేయమని ప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, పన్ను మాఫీ చేయుటకు, ఆ రైతులు పొందిన నష్టపరిమాణంకు సంబంధించిన వివరాలను ప్రభుత్వంవారు సేకరించినారా;

(ఈ) ఎప్పటిలోగా పన్నును మాఫీ చేస్తారు;

(ఉ) పన్నును మాఫీ చేసి, ఋణముల వసూలును వాయిదా వేస్తేనే తప్ప, క్రొత్తగా ఋణములను మంజూరు చేయుటకు బ్యాంకులు సమ్మతించుటలేదను విషయం వాస్తవమేనా?

పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తరపున వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ కె విద్యాధర రావు):– (అ) అవునండీ·

(ఆ) లేదండి·

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఉ) ప్రభుత్వానికి ఎటువంటి అభ్యర్థనలు అందలేదు·

శ్రీ కె· రామచంద్రరాజు:– అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు రైతులు విపరీతంగా నష్టపోయారంటే 'దొనండి' అన్నారు· రెండవ ప్రశ్నకు రొయ్యల పెంపకం దార్లు పన్నును మాఫీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరిన విషయం నిజమేనా అంటే 'లేదండి' అన్నారు· మంత్రిగారికి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఎన్నో రిప్రజెంటేషన్స్ వచ్చాయి· మన ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగా ఉండగా రైతులందరూ స్వయంగా వచ్చి ఇచ్చారు· ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదు స్వయంగా వచ్చి రిప్రజెంటేషన్స్ ఇచ్చారు· మూడవ ప్రశ్నలో పన్ను మాఫీ కోసం ఉత్పత్తి దార్లు ఏ మేరకు నష్టాలను పొందారనే విషయానికి సంబంధించి ఈ ప్రశ్నకు తావు లేదు అన్నారు· రైతులు ఎంత నష్టపోయారనే దానికి స్వయంగా కలక్టరు, సబ్ కలక్టరుగారి చేత ఇన్స్పెక్షన్ చేయించి ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇచ్చారు· డి· ప్రశ్నకు తావు లేదు అన్నారు· పన్నులు మాఫీ చేస్తారా? ఋణాలు వాయిదా వేస్తారా? అంటే తావు లేదంటే ఎలా? పన్నులు మాఫీ చేయడం, రైతులకు మీరు ఋణాలు వాయిదా వేయడం కాని సమస్య ఉత్పన్నం కాదు అంటే ఎలా? రైతులు ఎంత ఆవేదనలో ఉన్నారో పంచాయితీరాజ్ శాఖమంత్రిగారు ఏలూరు వచ్చినప్పుడు స్వయంగా బస్లు వేసుకుని వచ్చి రిప్రజెంటేషన్స్ ఇచ్చారు· రైతులు ఎంత నష్టపోయారంటే ఎకరానికి లక్ష రూపాయలు వచ్చే ఆదాయాన్ని కోల్పోయారు· వరుసగా 1994–95, 1995–96 లో నష్టపోయారు· రైతులు భూములు అమ్ముదామన్నా కొనేందుకు ఎవరూ రావడం లేదు· బాకీలు తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు· సెంట్రల్ బ్యాంక్ వారు మీరు పన్నులు మాఫీ చేస్తే ఋణాలు వాయిదా వేస్తామని చెప్పారు·

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రశ్న వేయండి·

శ్రీ కె. రామచంద్రరాజు:– వేపల చెరువులు, రొయ్యల చెరువులు రైతుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి కొన్ని వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఏ విధమైన సౌకర్యం లేదు. రొయ్యలు చచ్చిపోతున్నా పరిశీలించే నాధుడు లేకపోవడం దురదృష్టం. ముఖ్యమంత్రిగారు ఎన్నో రాయితీలు ఇచ్చి రైతులందరినీ ఆదుకుంటామంటున్నారు. అయితే ఈ రైతుల పరిస్థితి ఎంత దీనంగా ఉందంటే మొత్తం రైతులందరూ సర్వనాశనం అయ్యే పరిస్థితి. మనకు సముద్ర భాగం ఎక్కువగా ఉంది.

మిస్టర్ స్పీకర్:– మీరు డిస్కషన్‌లోకి పోతున్నారు. ప్రశ్న అడగండి.

శ్రీ కె. రామచంద్రరాజు:– రైతుల పన్నులు మాఫీ చేయడానికి ప్రభుత్వ ఆలోచన ఉందా? కోళ్ల పెంపకందార్లకు రాయితీలు ఇచ్చారు. రొయ్యల పెంపకందార్లకు రాయితీలు ఇవ్వాలి.

శ్రీ కె. విద్యాధరరావు:– పన్నులు మాఫీ చేయడానికి రైతులు ప్రభుత్వాన్ని కోరారా అంటే నేను లేదు అన్న మాట వాస్తవం. రొయ్యల పెంపకంలో ప్రభుత్వం ఎటువంటి పన్ను విధించలేదు. అంతే కాని అసలు వారి ఉద్దేశ్యం అది కాదు. నాకు తెలుసు. పశ్చిమ గోదావరి జిల్లా రైతులు నా దగ్గరకు వచ్చారు. నేను ఆ జిల్లాకు చెందిన వాడినే. వారు అడుగుతున్నది భూమి శిస్తు, వాటర్ సెస్, డ్రైనేజీ సెస్ మాఫీ చేయమని అడుగుతున్నారు. అది కనుక రెమిషన్ డిక్లేర్ చేస్తే – ప్రభుత్వం ఈనాడు సహకార బ్యాంక్ ద్వారా తీసుకున్న రుణాల మీద రెమిషన్ వస్తే రీ షెడ్యూల్ ఆఫ్ లోన్స్ వస్తుంది అది వారి ఉద్దేశ్యం. వారు అడిగింది రొయ్యల పెంపకం మీద పన్ను అంటే లేదు అన్నాను. వేయలేదు కాబట్టి లేదన్నాను. వారు అడుగుతున్నది వాటర్ సెస్, ల్యాండ్‌రెవిన్యూ, డ్రైనేజ్ సెస్. రైతులు వినతి పత్రాలు ఇచ్చారు. ప్రభుత్వం దగ్గర లెక్కలున్నాయి. లేవని కాదు. 1994–95లో 12735 హెక్టార్లు పశ్చిమ గోదావరి జిల్లాలో రొయ్యల పెంపకం జరిగితే 4200 హెక్టార్లలో నష్టం జరిగింది. దీనిలో సుమారు రూ. 31 కోట్ల 50 లక్షలు రైతులకు నష్టం వచ్చిన మాట వాస్తవం. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు క్రాప్ హాలిడే ఇచ్చారు. అంటే చెరువులు ఎండబెట్టి సూర్యకిరణాలు సోకి చెరువు గట్టులు కూడా ఆరిపోయిన తరువాత 16 వేల హెక్టార్లలో రొయ్యల పెంపకం జరిగింది. వైరస్ వచ్చి మళ్లీ కొంత ప్రాంతంలో 190 హెక్టార్లలో నష్టం జరిగింది. దీని విలువ రూ. 1 కోటి 43 లక్షలు. అదే విధంగా ఆక్వాడ్ కూడా పశ్చిమ గోదావరి జిల్లాలో రూ. 57.66 లక్షలు రుణ సహాయం అందించింది.

9.50 ఉ. రొయ్యల పెంపకానికి గాను పశ్చిమ గోదావరి జిల్లా సహకార బ్యాంక్ 57 లక్షల 66 వేల రూ.లు సహాయం అందించింది. అయితే రైతులు నష్టం వచ్చిందని ఆందోళనపడుతున్న మాట వాస్తవం. తప్పకుండా వారి ఆందోళనను రెవిన్యూ శాఖ వారి దృష్టికి. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లి విచారించి, త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొంటామని మా సహచర శాసనసభ్యులకు మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెంబర్ 1614 ···

శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):– సార్ ··· నాకు కూడ అవకాశం ఇవ్వండి···

శ్రీ ఎ·జె·పి·బి· మహేశ్వరరావు (అల్లవరం):– సార్·· మా తూర్పు గోదావరి డిల్లాలో ···

Mr. Speaker:- This question pertains to West Godavari District please. You put another Question.

(అంతరాయం)

I will postpone for to-morrow. Ministergaru, with regard East and West Godavari districts you get prepared. Not to-day. You have to answer in detail tomorrow.

శ్రీ కె· విద్యాధరరావు:– సార్ ··· సమాచారం ఇస్తాను·

Mr. Speaker:- No, No. I will postpone it. Tomorrow you have to answer it.

ప్రయివేటు పాఠశాలలపై ప్రభుత్వం నెరపుతున్న నియంత్రణ స్వభావం

39–

*1614–సర్వశ్రీ ఎం· కోదండరెడ్డి, డి· నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– సెకండరీ విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇప్పటివరకు ప్రభుత్వం గుర్తించిన ప్రయివేటు యాజమాన్యంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల సంఖ్య ఎంత; ఆ పాఠశాలలపై ప్రభుత్వం నెరపుతున్న నియంత్రణ స్వభావమేమి;

(ఆ) ఆ పాఠశాలలకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయమేమి:

(ఇ) ప్రయివేటు పాఠశాలలను గుర్తించుటకు ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలేమి?

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:– (అ) రాష్ట్రంలోని (ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్) ప్రయివేటు యాజమాన్యాల క్రింద గల 3512 ప్రయిమరీ పాఠశాలలు, 2190 అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు, 2140 ఉన్నత పాఠశాలలను ఇంతవరకు అంటే 30–9–1995 వరకు గుర్తింపు నివ్వడమయింది· 1982లో 1వ చట్టం ప్రకారం, విద్యను గరిపే విద్యా సంస్థల గుర్తింపును ఉపసంహరించుకొనడానికి, ప్రయివేటు విద్యా సంస్థల మేనేజర్లను, ఏదైనా విద్యా సంస్థలలోని మేనేజరు/కరస్పాండెంటు పదవులు నిర్వహించడానికి అనర్హులుగా ప్రకటించేందుకు, ప్రయివేటు సంస్థల ఆస్తులను అన్యాక్రాంతం చేయడం పై ఆంక్షలను విధించడానికి, రాష్ట్రంలోని ఏదైనా విద్యా సంస్థను తనిఖీ చేసేందుకు ప్రభుత్వం అధికారం కలిగి వుంది·

(ఆ) సహాయక గ్రాంటును పొందే ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ పాఠశాలల విషయంలో రూ· 56,93,72,000/– లు, ఉన్నత పాఠశాలల విషయంలో రూ· 76,52,56,000/– ల మేరకు ప్రభుత్వానికి ఆర్థికపరమైన భారం కాగలదు·

(ఇ) ప్రయివేటు పాఠశాలల స్థాపన, గుర్తింపు, నిర్వహణకు సంబంధించిన నియమావళి, నిబంధనలను, 1–1–1994 తేదీగల విద్యాశాఖ ఎం·ఎస్·నెం· 1 జి·ఓ·లో ప్రభుత్వం రూపొందించింది·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– స్పీకర్ సార్, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ, ఏయిడెడ్, అన్‌ఎయిడెడ్ ప్రయివేట్ యాజమాన్యాల క్రింద గల 3512 ప్రయిమరీ పాఠశాలలు, 2190 అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు, 2140 ఉన్నత పాఠశాలలను గుర్తించడం జరిగిందని చెప్పారు· ప్రయివేట్ పాఠశాలల స్థాపన, గుర్తింపు, నిర్వహణకు సంబంధించిన నియమావళి, నిబంధనలు, 1–1–1994వ తేదీ గల జి·వో·ఎం·ఎస్· నంబర్ 1లో ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు· నేను అడిగిన ప్రశ్న ఏమిటంటే, ప్రయివేట్ పాఠశాలలను గుర్తించడానికి ప్రభుత్వం రూపొందించిన నియమనిబంధనలు ఏమిటి అంటే జి·వో· నంబర్ చెబితే ఎట్లా అధ్యక్షా? ఏయే నిబంధనలు పెట్టారో చెప్పమంటే, నా ప్రశ్నను దాటవేసి, జి·వో· నంబర్ చెబితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– జీ·వో· కాపీ ఒకటి టేబుల్ మీద పెట్టండి మినిస్టర్‌గారూ·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– సరే సార్ చారు చెప్పకపోయినా నాకు తెలిసినంతవరకు చెపుతానను· ఆ జీ·వో·లో రెండు విషయాల్ని మీ దృష్టికి తీసుకొని వస్తాను· ప్రయివేట్ పాఠశాలలను నడిపే వాళ్లు నాలుగు వేల గజాల ఖాళీ స్థలం కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు· మీకు తెలియంది కాదు అధ్యక్షా, హైదరాబాదు సిటీలో గజం పది వేల రూ·ల వరకు బజారులో రేటు ఉంటే, నాలుగు వేల గజాల ఖాళీ స్థలం కావాలనే నిబంధన పెడితే, ఏ ఒక్క పాఠశాలను అయినా రికగ్నైజ్ చేయగల్గుతామా? రెండవది, గతంలో ప్రయివేట్ పాఠశాలలు నడపాలంటే, రికగ్నిషన్ కొరకు ప్రతి 10 సం·లకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలనే నిబంధన ఉండేది· అయితే ఈ మధ్య కాలంలో వారిని ఇబ్బంది పెట్టడానికి

రెండు సం·లకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలని నిబంధన పెట్టారు· అసలే పేదవాళ్లు చదువుకోలేని స్థితిలో ఉండి, ప్రభుత్వం కూడ పేద విద్యార్థులను చదివించి, పాఠశాలలను నిర్వహించే స్థితిలో లేనప్పుడు, కనీసం ముందుకు వచ్చిన ప్రయివేట్ పాఠశాలలకు ఏదైనా రాయితీ ఇచ్చేది పోయి, ఈ విధంగా కఠినమైన నిబంధనలను పెట్టి, వారిని ఇబ్బంది పెట్టడం మంచిది కాదు· కాబట్టి ఈ రెండు విషయాలపై మంత్రిగారు సమాధానం చెప్పాలి·

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:– గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను·

ఉప్పు నీటిని మంచినీరుగా మార్చుట

40–

*2364–(యు)–శ్రీ ఎ·జె·వి·బి· మహేశ్వరరావు:– పంచాయితీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉప్పునీటిని మంచినీరుగా మార్చుటకు రాష్ట్రంలో ఏదైనా పథకములను ప్రవేశపెట్టుమన్నారా;

(ఆ) అయినచో, విజయవంతంగా పనిచేయుచున్న పథకముల సంఖ్య ఎంత; పని చేయని పథకముల సంఖ్య ఎంత?

శ్రీ కె· విద్యాధరరావు:– (అ) అవునండీ· భారత ప్రభుత్వం 1990లో ఉప్పునీటిని మంచినీటిగా మార్చే 14 ప్లాంటును మంజూరుచేసింది· వాటిలో 11 ప్లాంటును ప్రారంభించడ మయింది· ముడినీటి నాణ్యతలో మార్పు వచ్చినందున మిగిలిన 3 ప్లాంటు ప్రారంభించ డానికి వీలుపడలేదు·

(ఆ) 8 ప్లాంటు విజయవంతంగా పనిచేస్తున్నాయి· 6 ప్లాంటు పనిచేయడం లేదు·

శ్రీ ఎ·జె·వి·బి· మహేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఎం·పి·గా ఉన్న టైమ్‌లో, అప్పటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీగారు ఇచ్చినటువంటి గ్యారంటీ వల్ల ఉప్పునీటిని మంచినీటిగా మార్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది· నా నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి గ్రామంలో ఒక ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేయడం జరిగింది· దానికి దాదాపు 13, 14 లక్షల రూ·లు ఖర్చుపెట్టి ఆ కార్యక్రమం చేస్తే, ఇంతవరకు అవి పనిచేసిన పాపాన పోలేదు· మంత్రిగారు సమాధానం చెబుతూ, 14 ప్లాంటు శాంక్షన్ అయ్యాయి, 11 మాత్రమే ఇన్‌స్టాల్ చేయడం జరిగింది, వాటిలో 8 మాత్రమే పనిచేస్తున్నాయని చెప్పడం జరిగింది· ఎక్కడెక్కడ మీరు ప్లాంట్స్ ఇన్‌స్టాల్ చేశారు, ఎక్కడెక్కడ అవి పనిచేయడం లేదో ఆన్సర్‌లో వివరంగా చెప్పలేదు·

ఇదే విధంగా అక్వా కల్చర్ వల్ల తీరప్రాంతంలోని గ్రామాల్లో ఉన్న మంచినీటి వనరులన్నీ ఉప్పునీరుగా మారిపోయి, అక్కడి ప్రజానీకం త్రాగడానికి కూడ మంచినీరు దొరికే పరిస్థితి లేదు. బోర్లు వేసినా మంచి నీరు దొరకని పరిస్థితి ఉంది. మీరు ప్లాంట్ వేసినట్లే వేశారు, లక్షల రూ.ల ఖర్చు పెట్టారు కాని ప్లాంట్ నిరుపయోగంగా అక్కడ పడి ఉంది. కడకు, ప్రజలకు మంచినీరు త్రాగే పరిస్థితి లేకుండా పోయింది. ప్లాంట్లు పాడైపోయిన దగ్గర మంచినీటి సౌకర్యాలు కల్పించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకొని, వారిని వెంటనే ఆదుకోవాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అట్లాగే, అక్వా కల్చర్ వల్ల పాడైపోయిన చెరువులు, బావులు ఎక్కడయితే ఉన్నాయో, వాటిని వెంటనే బాగు చేయించుకొనేందుకు ఎక్స్‌గ్రా శాంక్షన్ ఇచ్చి, సురక్షిత మంచినీటి పథకాలు అమలుచేయవలసిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. ఈ ప్లాంట్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటి పేర్లు కూడ తెలియచేయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో 5 ప్లాంట్స్ ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో దిబ్బలపాలెం, మోడి, చింతదేవు, మూళ్లపరువు, ఏడిమొండి గ్రామాల్లో ఉన్నాయి. గుంటూరు జిల్లాలో గురునగర్, ఆనందపురం గ్రామాల్లోనూ, ప్రకాశం జిల్లాలో గారవాసిపాలెం, కృష్ణా జిల్లాలో తాళ్లపాలెం, మంగిన పూడి, తూర్పు గోదావరి జిల్లాలో తూర్పు లంక గ్రామాల్లో ఎరక్టు చేసిన 11 ప్లాంట్స్ ఉన్నాయి. మిగతా మూడు ప్లాంట్స్ తూర్పు గోదావరి జిల్లాలో గోండి, ప్రకాశం జిల్లాలో రామచంద్రనగర్, కృష్ణా జిల్లాలో ఉల్లిపాలెంలో మంజూరు చేయడం జరిగింది. అయితే తీరా వీటిని ప్రారంభించే సమయానికి అక్కడ బి.డి.ఎస్. పర్సెంటేజ్ ఎక్కువైపోవడం వల్ల, పి.బి.ఎం. 5 వేలకు మించి ఉండటం వల్ల, ప్రారంభించడానికి కుదరలేదు. పి బి.ఎం.5 వేలకు మించినట్లయితే కన్‌వర్షన్‌కు కుదరదు. ఇకపోతే వారు చెప్పారు – రొయ్యల చెరువుల వల్ల మంచినీటి చెరువులన్నీ ఉప్పు నీటి వనరులుగా మారిపోతున్నాయి, కలుషితం అయిపోతున్నది, మంచి నీటి సౌకర్యాలు లేకుండా పోతున్నదని. వారితో నేను ఏకీభవిస్తాను. ఏ విధంగా అయితే గ్రౌండ్ వాటర్ విషయంలో బిల్లు తీసుకొని వచ్చామో, అదేవిధంగా రక్షిత మంచినీరు ఉన్న ప్రాంతంలో గాని, గ్రామానికి మంచినీళ్లు తీసుకొని వచ్చే ఓపెన్ ఛానల్స్ ఇరుప్రక్కల గాని రొయ్యల చెరువులు, చేపల చెరువులు త్రవ్వడానికి వీల్లేదని చెబుతూ, త్వరలోనే ఇదే శాసనసభలో ప్రభుత్వం బిల్లు తీసుకొని రాబోతున్నదని మీకు మనవిచేస్తున్నాను.

11.00 ఉ. అదేకాకుండా ఈ చెరువులు పెలజిక్ ప్రాజెక్టు కింద ఉప్పునుంచి మంచినీటి కయ్యలుగా మార్చడానికి గాని, మెయిన్‌టెయిన్ చేయడానికి గాని చాలా ఎక్కువ వ్యయం అవుతుంది. సుమారు 500 మంది జనాభాకు 10 లీటర్ల చొప్పున ప్రతిరోజూ యిస్తే దాదాపు 10 లక్షల రూపాయల వరకూ ఖర్చవుతుంది. మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రతి సంవత్సరం రూ. 2 లక్షల 15 వేల వరకూ అవుతుంది. ఇది ఎకనామికల్ కాదు. మంచినీటి వనరుల నుంచి కాంపెహెన్సివ్ స్కీము ద్వారా మంచినీరు యివ్వాలని చూస్తున్నాం. తూర్పుగోదావరిజిల్లా తుని నుంచి 285 గ్రామాలకు రూ. 32 కోట్లతో ఒక కాంపెహెన్సివ్ ప్రాజెక్టు తయారు చేసి కేంద్రప్రభుత్వానికి త్వరలోనే పంపించబోతున్నాం.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్·

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్మూల సమాధానములు

3011(R)-Sarvasri P. Nageswara Rao, K. Ramakrishna and K. Subba Raju:- Will the Minister for Higher Education be pleased to state:

(a) whether it is a fact that the posts of Joint Directors/Deputy Directors/District Vocational Educational Officers/Regional Inspection Officers and Joint Secretaries under Director of Intermediate Education and Board of Intermediate Education are lying vacant for the last so many years and are being handled by persons on deputation or with incharge arrangements;

(b) whether it is also a fact that there are qualified and experienced persons with more than 20 years of service and ripe for promotions; and

(c) if so, the action taken to fill up the posts?

Minister for Higher Education (Basheeruddin Babu Khan).- (a) Yes, Sir.

(b & c):- For the post of Joint Directors, there are no qualified persons available. Action will therefore be taken to fillup these posts from persons of School/College Education. Regarding the posts of Deputy Directors and District Vocational Educational Officers, the seniority of Principals was in dispute before the Andhra Pradesh Administrative Tribunal. It is now being finalised and action will be taken to fill them up shortly. Regarding Regional Inspecting Officers and Joint Secretaries in the Board of Intermediate Education there is a stay order from the Tribunal.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, క్వశ్చన్‌తో కూడా చెప్పాం· గత ం౦ ఏళ్ళుగా ఇంటర్మీడియేట్ బోర్డు, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్‌లో కాయింగ్

డైరెక్టర్ను, డెప్యూటీ డైరెక్టర్ను పోస్టులు అన్నీ ప్రొపర్ పర్సన్ను లేరని యిప్పుడు చెబుతున్నారు డైరెక్టు రిక్రూట్మెంటు లేదని, యాక్షను తీసుకుంటాం ఫిలప్ చేయడానికి అని. ఇప్పటివరకూ ఎందుకు తీసుకోలేదు? స్కూల్ ఎడ్యుకేషను నుంచి, కాలేజియేట్ ఎడ్యుకేషను నుంచి జాయింట్ డైరెక్టర్సుకు యిప్పటి వరకూ 20 ఏళ్ళుగా ఎందుకు తీసుకోలేదు? ఇప్పుడు యాక్షను తీసుకుంటామంటున్నారు. సీనియారిటీ ఆఫ్ ప్రిన్సిపల్స్ గురించి ట్రిబ్యునల్లో వుందంటున్నారు. What action have you taken to fill up these posts with the persons of School or Collegiate education. When the APAT has given the Stay? What action have you taken to get the stay vacated?

Mr. Speaker:- The list is being finalised shortly. This was stated by the Hon'ble Minister already.

Sri Basheeruddin Babu Khan:- Sir, regarding the seniority list of Principals, only recently, the Tribunal had vacated the Stay and the list has been prepared zone - wise and it has been communicated to the Government before the end of this month. There, the DPC will select. By the end of next month or so, i.e. April or early May, we will be able to finalise the Principals' list and promotees will be taken from out of that list of Principals.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు
(అనుబంధము – 1)

Mr. Speaker:- Now, we will take up Zero Hour please.

జీరో అవర్

డాక్టర్ జీ. విజయరామారావు:- అధ్యక్షా, ఈ రోజు ఉదయం ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. మెదక్ జిల్లా తూప్రాన్లో నలందా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియేట్ పరీక్షల గురించి నిన్న సాయంత్రం 4 గంటలకు టెలిగ్రాం పంపించి, పరీక్ష కేంద్రాన్ని తూప్రాన్కి బదులుగా రామాయంపేటకు మార్చామని తెలిపారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుంది. తూప్రాన్కు వచ్చిన విద్యార్థులకు అక్కడ సెంటర్ లేక నేషనల్ హైవే 7 మీద ధర్నా చేస్తూ బస్సులు ఆపేరు. వారు పరీక్ష రాయలేని పరిస్థితి వుంది. ఇంటర్మీడియేట్ బోర్డు నిర్లక్ష్యధోరణితో, కేర్లెస్గా, రెక్లెస్గా విద్యార్థులను యిబ్బందులకు గురిచేసింది. తూప్రాన్లో ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రం స్థాపించ కావాలి. మీ ద్వారా సంబంధిత మంత్రిగారికి పిటిషను పంపుతున్నాను. Sir, the Minister must reply for this.

Mr. Speaker:- Yes, he will reply. Let Mr. Owaisi also mention.

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker sir, There is a School, called "Blue Star School" in the area of Asif Nagar. To-day also there was examination.

This is the first day of the S.S.C. examination. Sir, in this School 92 students are studying as private candidates for S.S.C., examination. They have paid Rs. 500/- as Examination fee. Now, since last two days, the Principal of the school is absconding with the money Sir. Nearly 92 students are suffering because they did not have their hall-tickets. Sir, they could not sit for to-day's examination in Blue Star School in Asifnagar.

Mr. Speaker:- The Minister for High Education will answer both the issues.

Sri Basheeruddin Babu Khan:- Sir, with regard to toopran issue just now the Hon'ble Member has conveyed the information to me. through you also he has sent the petition. Now I will enquire into it and find out the reasons.

Sri Asaduddin Owaisi:- Sir, 82 students are standing in front of the Assembly. The concerned Minister is not here.

Mr. Speaker:- Please send a call for him. Let him come and answer.

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:- గౌరవసభ్యులు యిప్పుడే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు· ఇమీడియెట్‌గా దీనిపైన చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను· వెంటనే అధికారులను పిలిపించి చర్య తీసుకుంటాను·

Sri Basheeruddin Babu Khan:- Sir, I am very sorry to hear that this has happened (In toopran) and the communication about the change of the centre has reached the centre of the examination only this morning as the Hon'ble Member

claims. Sir, I totally agree that most unjustice has been done to the children but anyway, as the Members desire, we will cancel the change of centre and toopran will be made the centre. I will give instructions straight away.

Sri Asaduddin Owaisi:- Sir, what about to-day's examination? It will start at 11.30 Sir.

Mr. Speaker:- Yes, What about to-day's examination please? What will be the fate of boys taking to-day's examination?

Sri Basheeruddin Babu Khan:- I do not know Sir - I will have to find out as to what can be done. On the spot I cannot tell you.

Sri Asaduddin Owaisi:- Sir, a telegram could be given.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is all a very serious issue. We all know it Sir. There is a submission to the House through you Sir. The Government will try and correct the situation and will try to see that children do get an opportunity for appearing for the examination. We will take all the necessary steps for that Sir. We will assure this House about that.

Mr. Speaker:- Is it so in the case of School Education also?

Sri P. Ashok Gajapathi Raju:- The School Education Minister has already said.

Mr. Speaker:- You please see that the children do not forego the examinations. There are two issues in it. One is providing an opportunity to the children to have examination

at an appropriate time and at a proper place. Second one is, those who are concerned with the mal-practice should be dealt with and suitable action taken against them.

Sri B. Durga Prasada Rao:- Definitely Sir.

Mr. Speaker:- How have they changed the centre without informing them in advance?

Sri Asaduddin Owaisi:- Sir, this particular school has recognition upto 7th standarad. They are the one (the Government) who have given recognition. I have just now talked to the Director of School Education. He has told me that he is helpless in the situation.

Mr. Speaker:- I have already directed the Government. The persons, who were responsible for this inaction and not taking proper action will be held responsible.

10·10 | శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీ ద్వారా సంబంధిత మంత్రిగారికి ఉ· | తెలియజేసేది ఏమిటంటే, ఎయిడ్స్ వ్యాధి రాష్ట్రంలో చాలా భయంకరంగా వ్యాపిస్తూ, రాష్ట్ర ప్రజలను ఒక అనిశ్చిత పరిస్థితికి గురిచేస్తోంది· రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు గానీ దీనిమీద అవగాహన లేకపోవడం వలన ప్రమాదకరం అయిన పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో ఉంది· రాష్ట్రంలో బ్లడ్ డొనేషన్ ఇచ్చేవాళ్ళు టెస్ట్ చేశారు· 2 లక్షల, 34 వేల 549 మంది డోనర్స్‌కు టెస్ట్ చేయగా వారిలో 223 మందికి ఎలీసా పాజిటివ్ అని వచ్చింది· బ్లడ్ డోనర్స్ కూడా మన జనాభాలో 2·5 శాతం మాత్రమే కాగా వీరంతా దాదాపు 22 నుండి 44 సంవత్సరాల మధ్యలో వున్నవారే· వాళ్ళను టెస్ట్ చేస్తే ఇంతమంది ఉన్నారు· ఇక్కడ వున్న రిజల్ట్స్ ప్రకారం చూస్తే మన రాష్ట్రంలో 2 లక్షల 50 వేల మంది ఎలీసా పాజిటివ్ పేషెంట్స్ వున్నారని తెలుస్తోంది· వీరు రెండు వేల సంవత్సరం నాటికి 5 లక్షలకు మించిపోతారు· ఇది రాష్ట్ర వ్యాప్తంగా గానీ, దేశవ్యాప్తంగా గానీ, ప్రపంచవ్యాప్తంగా గానే వ్యాపించే పద్ధతి చూచినప్పుడు రెండు వేల సంవత్సరం నాటికి ప్రతి సంవత్సరం 50 వేల మంది చనిపోయే ప్రమాదం ఉంది· ఇంతే కాక దాదాపు సగం జనాభా ఎయిడ్స్‌తో బాధపడే ప్రమాదం ఉంది· గవర్నమెంట్ కంట్రోల్ చేయకపోతే క్యాబినెట్‌లో కూడా సగం మంది మంత్రులు ఎయిడ్స్‌తో బాధపడే అవకాశం ఉంది· You must take cognizance of it.

Mr. Speaker:- From Cabinet to the Members.

Sri Ch. Vidyasagar Rao:- We are immune. Because they are not taking steps, they have to suffer. ఇందులో మన రాష్ట్రంలోని పల్లెప్రాంతాల నుండి చాలా మంది ఉద్యోగాలక్కై దుబాయి వెళుతున్నారు· ఇక్కడ బాగానే వుంటున్నారు· బొంబే వెళ్ళిన తరువాత రెడ్‌లైట్ ఏరియాలో ఇది వస్తోంది· ఇక్కడ ఎయిడ్స్ లేదని టెస్ట్ చేసిన తరువాత అక్కడకు వెళ్ళి ఎయిడ్స్ పేషెంట్లుగా గుర్తింపబడుతున్నారు· వాళ్ళు తిరిగి గ్రామాలకు పోతున్నారు కానీ మరల కనిపించడం లేదు· ఎక్కడికో ఎస్కేప్ అవుతున్నారు· వాళ్ళను బ్లేస్ చేసే నారమ్స్ లేవు· కౌన్సిలింగ్ లేదు· ఎయిడ్స్ పేషెంట్లు ఉంటే ఏ విధంగా కాపాడుకోవాలనే ప్రికాషనరీ మెజర్స్ లేవు· మంత్రిగారిని కోరేది ఏమిటంటే దీనిని ప్రివెంట్ చేయండి· దయచేసి అశోక్ గజపతిరాజుగారు సమాధానం ఇచ్చి రాష్ట్ర ప్రజలను కాపాడాలని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, the Minister for Health has come a bit late. He has not followed what the Hon'ble Member has said. I appreciate the concern expressed by the Hon'ble Member. Unfortunately, the HIV-3 presence cannot be established in a blood test. The situation is serious. we are aware of it. No cure is as yet found. We will do our best.

శ్రీ బి· దుర్గాప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లు ఆ విద్యార్థులకు సంబంధించి వారు ఫీజు చెల్లించలేదు· నామినల్ రోల్ అందలేదని అధికారులు తెలియజేస్తున్నారు· ఈ రోజు ఫీజు కడతాము, మమ్ములను పరీక్షకు ఎలా చేయమని అడుగుతున్నారని వారు చెబుతున్నారు· ఇప్పుడు పరీక్షలు కూడా మొదలయినాయి· కాబట్టి ఇప్పుడు ప్రత్యామ్నాయ కార్యక్రమం ఏమీ లేదని చెబుతున్నాను·

Mr. Speaker:- Those who are eligible should be given opportunity. They should be provided second opportunity.

Sri B. Durgaprasada Rao:- I will take action.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను హెల్త్ మినిస్టరుగారికి సంబంధించిన అంశం లేవనెత్తినప్పుడు అశోక్ గజపతిగారు సమాధానం చెప్పారు· ఇప్పుడు సంబంధిత మంత్రిగారు వచ్చారు కాబట్టి వారు దీనిపై ఒక స్పష్టమయిన హామీ ఇవ్వాలని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- The Health Minister has come a bit late. He did not follow what the Hon'ble Member has said. That is why, I have said we will do our best.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కేకల్):– అధ్యక్షా, రాష్ట్రం అంతటి నుండి ఈ రోజు 30 వేల మంది గ్రామసేవకులు ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నారు· వారికి ప్రస్తుతం 500 రూపాయలు జీతం మాత్రమే ఇస్తున్నారు· ఇటీవల గ్రామోద్యోగులకు జీతం 700 నుండి 1200 లకు పెంచారు· నీళ్లకు విలేజీ ఆఫీసర్, ఆర్·ఐ·, ఎస్·ఐ·, ఎం·ఆర్·వోలు చాలా ఇబ్బందిపెడుతున్నారు· ఇదికాక పంచాయతీ సర్పంచులు మాకు కూడా పెత్తనం కావాలని అడుగుతున్నారు· గ్రామప్రాంతాలలో ఎంతో కష్టపడి తిరుగుతూ కనీసం టి·ఏ·, డి·ఏ· ఇవ్వమని ప్రభుత్వాన్ని అడిగితే వాళ్ల సమస్యలు పట్టించుకోవడంలేదు· ఇతర ఉద్యోగులకు డి·ఏ· పెంచినా వీరికి పెంచరు· పెంచినా రూ· 5 మాత్రమే· అది కూడా మూడుసార్లుగా ఇప్పుడు ఇవ్వడంలేదు· సిజాం వ్యవస్థ నుండీ వీరు వున్నారు· వీళ్ల పరిస్థితి చాలా దయనీయంగా వుంది కాబట్టి ప్రభుత్వం వీరి విషయంలో శ్రద్ధ తీసుకొని వీరి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– గౌరవనీయులైన రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఇంతకు ముందే వారితో సమావేశం ఏర్పాటు చేశాము· సమస్యలు వున్నాయి· వాటిని సానుభూతితో పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము· నాన్ ఫ్లానిన్షియల్ సమస్యలు చాలా వరకు తీర్చాము· కొన్ని ఫ్లానిన్షియల్ ఇన్వాల్వ్‌మెంట్ ఉన్న సమస్యలను ప్రాస్తావనకు తెచ్చారు· దానిపై కూడా తొందరలోనే నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–పశ్చిమ):– అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న 462 ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాలలో పనిచేస్తున్న 4 వేల మంది వేతన కార్యదర్శులు అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం శాసనసభ ఎదుట ఆందోళన చేస్తున్నారు· 1973 సంవత్సరంలో వీరు ఈ విలేజ్ జాబ్ స్కీములో చేరారు· అప్పుడు వీరికి 150 రూపాయలు మాత్రమే ఇచ్చేవారు· రాష్ట్రంలో ఉన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సిబ్బందితో అనేక ప్రాంతాలలో వీరు పనిచేస్తున్నారు· సమానమయిన వేతనం లేదనే డిమాండ్‌తో 1975 లో 170 రోజులు, 85లో 118 రోజులు, 91లో 45 రోజులు సమ్మె చేశారు· 19 రోజులు ఈ సంఘ అధ్యక్షులు అమరణ నిరాహారదీక్ష చేసిన తరువాత 1991లో రూ· 3000 జీతంగా ఇవ్వాలని ఒక మెమో ఇస్యూ చేశారు·

10·20 ఉ· ఇది రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాలలో పూర్తిగా వ్యత్యాసం ఉన్నది· ఎక్కడ కూడా సక్రమమైన పద్ధతిలో అమలు జరగడం లేదు· వీరి ప్రధానమైన డిమాండు ఏమిటంటే, వివిధ జిల్లాలో కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఉన్న సిబ్బందితోపాటు వీరిని 5వ క్యాడర్‌గా పరిగణించి తదనుగుణంగా వేతనాలను వర్తింప జేయాలని· రాష్ట్రంలో ఉన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు గవర్నింగ్ బాడీ కూడా ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది· ఈ తీర్మానాన్ని అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఉన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సిబ్బందిలాగ వీరిని పరిగణించి వ్యత్యాసాలను సవరించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఈ పెయిడ్ సెక్రటరీల యొక్క సమస్య చాలా కాలంగా ఉంది· నేను కోపరేటివ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా వారి సంఘం సభ్యులతో

మాట్లాడాను· అటు తరువాత మా సహచర మంత్రివర్యులు దేవయ్యగారన్నారు, వారి సమక్షంలో మీటింగు జరిగిన సందర్భంలో ఒక కమిటీ కూడా ఫార్మ్ చేశారు· ఆ కమిటీలో అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్ మెంబర్స్‌గా ఉన్నారు, నొస్సెటీల యొక్క మనుగడ దీనితో లింక్ అయి ఉంది కనుక సమస్యను అతి తొందరలో పరిష్కరించాలని ప్రభుత్వం సీరియస్‌గా ఉంది· ఆ కమిటీ రిపోర్టును త్వరలో ఇవ్వబోతున్నారు· అది వచ్చిన తరువాత తొందరలోనే చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, ఇది హోం మినిస్టర్‌గారికి సంబంధించిన సమస్య· తమరికి ఇది వరకే చెప్పాను, ఈ జీరో అవర్‌లో చెప్పుకునే సమస్యలు చాలా ప్రాధాన్యమైనవై ఉంటాయి· కాని మన నిబంధనల ప్రకారం అప్పటికప్పుడు జవాబు చెప్పడం వీలు కాదు కాబట్టి ఒక వారం రోజులలో అయినా లేవనెత్తిన సమస్యపైన సంబంధిత పార్టీకి కాని, శాసనసభ్యునికి కాని జవాబు ఇప్పిస్తే బాగుంటుంది· నిన్న కూడా చాలా విషయాలు ప్రస్తావనకు వచ్చాయి· ఒక ప్రత్యేకమైన విషయాన్ని తమరి దృష్టికి నేను తీసుకువస్తున్నాను· ఇది సెక్యూరిటీ గురించిన సమస్య·

కర్నూలు జిల్లా, రుద్రవరం మండలంలో ఉండే గంగుల సుభాష్‌రెడ్డిగారు కాంగ్రెసు పార్టీ యాక్టివ్ లీడర్· ఆయనను చంపాలని గతంలో కొన్ని ప్రయత్నాలు జరిగాయి· అప్పుడు హోం డిపార్ట్‌మెంటు ఆయనకు రక్షణ ఇచ్చింది· తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎందువల్లనో ఆ సెక్యూరిటీని వాపసు తీసుకోవడం జరిగింది· గంగుల సుభాష్‌రెడ్డిగారు వేరే ప్రత్యామ్నాయం లేక కోర్టును ఆశ్రయించారు· హైకోర్టు 23 నవంబరు 1995న ఒక జడ్జిమెంటులో కర్నూలు జిల్లా ఎస్·పి·కి వెంటనే సెక్యూరిటీని 15 రోజులలోగా ఏర్పాటు చేయమని ఒక డైరెక్షన్ ఇచ్చింది· కాని ఇంతవరకు హోం డిపార్ట్‌మెంటు తగిన శ్రద్ధ తీసుకోలేదు· వారు ప్రాణ భయంతో ఉన్నారు· హైకోర్టుకు సమస్యను నివేదించుకున్న తరువాత, ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చిన తరువాత కూడా ఈ ప్రభుత్వం రక్షణ కల్పించడానికి ఎందుకు వెనుకంజ వేస్తోంది అనేది అర్థం కావడంలేదు· ఒక మనిషి ప్రాణం అత్యంత విలువైనది· రాగద్వేషాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, గ్రూపులకు అతీతంగా, ఎవరి ప్రాణాల్నీ అయినా రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది· హైకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని వెంటనే అమలు చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని, హోం మంత్రిగారిని కోరుతున్నాను· నిన్న హోం మినిస్టర్‌గారు ఒక మాట అన్నారు – కర్నూలు జిల్లాలో జరిగిన హత్యల విషయమై వెంటనే ఆదేశాలు ఇస్తున్నానని అన్నారు· ఆ విషయమై మాకు అందిన సమాచారం ప్రకారం కొన్ని ఆరోపణలు చేయడం కూడా జరిగింది· నేను ఎందుకు అంటున్నానంటే, చాలా తీవ్రంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి· కాని సమాచారం ఏమి వచ్చింది? నాకు వచ్చిన సమాచారంగా వారికి మనవిచేస్తున్నాను· ఏ రకంగా మమ్మల్ని తృప్తి పరుస్తారో తృప్తి పరచండి· నేను లేవనెత్తిన సమస్యపైన సమాధానం చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని, హోం మినిస్టర్‌గారిని కోరుతున్నాను·

శ్రీ ఎ· మాధవ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది విన్నాను· కోర్టు ఆర్డర్స్ ఉన్నాయి, సెక్యూరిటీ ప్రొవైడ్ చేయమని అన్నారు· ఆ విషయం నేను పరిశీలిస్తాను·

మిస్టర్ స్పీకర్:– (శ్రీ ఎ· మాధవరెడ్డి వైపు చూస్తూ) నిన్నటి ఇన్‌ఫర్మేషన్ కూడా పంపించండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా · ·

మిస్టర్ స్పీకర్:– (శ్రీ ఎం· కోదండరెడ్డివైపు చూస్తూ) నిన్నటి ఇన్‌ఫర్మేషను కూడా పంపించమని మీసిస్టర్‌గారికి చెప్పాను· ఈ రోజు ఇన్‌ఫర్మేషన్ సంగతి కూడా చెబుతారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– కాంగ్రెసు కార్యకర్తలకు భయంగా ఉంది· ప్రభుత్వం ప్రొటెక్షన్ ఇవ్వకపోతే వారు కోర్టుకు వెళ్లడం జరిగింది· కోర్టు వారు ఆర్డర్స్ ఇచ్చారు, రక్షణ కల్పించమని· కోర్టు ఆర్డర్స్ అమలుపరచి ప్రభుత్వం ప్రొటెక్షన్ ఇస్తుందా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– కోర్టు ఆర్డర్స్ ఉన్నాయని వారు అంటున్నారు· నేను చూడాలి కదా? అందులో ఏమున్నది, ఏమి చేయాలి అనే విషయాలను పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాము·

శ్రీ జి· రామమోహన్ (గన్నవరం):– అధ్యక్షా, ఇది మన రాష్ట్ర వికలాంగుల సహకారసంస్థకు సంబంధించిన సమస్య· ఇది 1981వ సంవత్సరంలో ఒక చక్కటి ఉద్దేశ్యం కోసం ఏర్పాటు చేయబడిన సంస్థ· ఈ రోజు ఈ సంస్థలో 640 మంది ఉద్యోగస్తులున్నారు· వారిలో 90 శాతం మంది ఉద్యోగస్థులు వికలాంగులే· వారికి గత 9 నెలల నుంచి జీతాలు లేవు· వికలాంగులు ప్రపంచం మొత్తం మీద నిరాదరణకు గుర్తైనటు వంటివారు· వారి పరిస్థితిని అర్థం చేసుకుని, మానవతా దృక్పథంతో జీతాలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ జి· నగేష్:– అధ్యక్షా, వారికి దాదాపుగా 8, 9 నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని మాట వాస్తవమే· అందు నిమిత్తం మొన్ననే వారికి రూ· 70 లక్షలు మంజూరు ఇవ్వడం జరిగింది· త్వరలోనే వారికి జీతాలు చెల్లించబడతాయని తెలియజేస్తున్నాను·

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, for the Second and Third Grade Urdu Teacher posts, the passing marks in the examination are 50 per cent. Because of the high rate or passing marks, for merely seven years the Urdu teachers posts

are lying vacant. In 1988, when the TDP was in power, they issued orders that if trained people are not there, untrained people may be appointed in these posts. The results of selection have not yet been announced. There is lot of discontentment in the candidates. I request the Government to decrease the pass marks to 45. Because of the high rate of pass marks, candidates are not able to get through and at the same time all these posts are lying vacant. Nearly 350 posts are lying vacant in the Hyderabad city itself.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, ఇన్‌ఫామ్ చేస్తాను.

అర్జీల సమర్పణ

శ్రీ జి. దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, సత్య దేవుని సన్నిధిలోనే అవినితి కొలువైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి మీద ఒక పిటిషన్ ఇస్తున్నాను. సంబంధిత మంత్రిగారు ఈ పిటిషన్‌ను పరిశీలించి దీనిపై ఇప్పటికైనా తగిన న్యాయం చేస్తారని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటిషను గౌరవ సభాపతికి అందజేయబడినది)

Mr. Speaker:- If it is in the form of a petition, I will send it to the Petitions Committee.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ - 4 అభ్యర్థులు గత అసెంబ్లీ సమావేశం నుంచి రాష్ట్రంలో నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీనిని ఇంతకు ముందే శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. 22,000 మంది అభ్యర్థులను పిలిచి, 14,000 మందిని మాత్రం ఇంటర్వ్యూ చేశారు. 2 రోజుల నుంచి వారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి ప్రాణాలకు హాని కలుగకుండా ప్రభుత్వం చొక్యం చేసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ సభాపతికి అందజేయబడినది)

10.30 ఉ. శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, ఎ.పి.పి.ఎస్.సి. వారు కండక్ట్ చేసిన గ్రూప్ 4 క్యాటగిరీ 'సి' ఉద్యోగాలలో సెలక్ట్ అయిన 20 వేల మంది ఉద్యోగులలో చాలా మంది అభ్యర్థుల వయసు దాటిపోయింది. ఈ విషయమై ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కూడా గతంలో జరిగింది. అశోకగజపతిరాజు, చీఫ్ సెక్రటరీగారు అందరూ

ఆ సమావేశానికి హాజరు కావడం కూడా జరిగింది. వారిని డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీకి పంపిచాలని అన్నారు. 10 వేల మందికి ఉద్యోగాలు రావడం జరిగింది. ఎ.పి.పి.ఎస్.సి. వారు సెలక్ట్ చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఈ విషయమ్మె మంత్రిగారు రియాక్ట్ కావాలి.

Mr. Speaker:- I am sending it to the Government. If you want, you raise it tomorrow.

Sri K. Bapi Raju:- Sir, I am grateful to you for giving me this opportunity.

Sri P. Nageswara Rao:- Sir, this is an important issue.

Mr. Speaker:- I will talk to the Minister in my chambers and let you know.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస దగ్గర ఉన్న జూట్ మిల్స్ కార్మికులు సుమారు 46 మంది గత నెల 15.2.96 నుంచి రిలే నిరాహారదీక్షలు చేయడం జరుగుతోంది. ఈ సమస్య పరిష్కారానికై యాజమాన్యాన్ని పిలిపించి సమ్మె విరమింపచేయాలని కార్మిక మంత్రిగార్ని కోరుతున్నాను. అక్కడ ఉన్న యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తున్నది. డి.సి.ఎఛ్. మరియు ఎ.సి.ఎఛ్. పిలిచినా ఆ సమావేశానికి రాని పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాబట్టి, వెంటనే యాజమాన్యాన్ని పిలిపించి కార్మికులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ సభాపతికి అందజేయబడినది)

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నా ఆవేదన ...

మిస్టర్ స్పీకర్:- మీరు పిటిషన్ చూపిస్తేనే నేను మాట్లాడడానికి అనుమతిస్తాను. ఆవేదన వగ్గైరా చెప్పాలనుకొంటే మీరు జీరో అవర్‌లో రైజ్ చేయాలి. పిటీషన్ ఇవ్వదలిస్తే అది రూల్స్ ప్రకారంగా ఉండాలి. మామూలు రిప్రజంటేషన్ అయితే నేను మంత్రిగార్కి పంపిస్తాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (1) పొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి

Sri K. Vidyadhara Rao:- Sir, this issue is pending in the Court.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (1) ప్రొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

Mr. Speaker:- In your reply you can say about that.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:– అధ్యక్షా, ఈ విషయంలో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉంది ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఉంటే బాగుంటుంది. దయచేసి ఆయనను పిలిపించండి.

అధ్యక్షా, కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో 1980వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఒక పాల కేంద్రాన్ని స్థాపించారు. దాని కెపాసిటీ ఒక లక్ష ఏభై వేల లీటర్లుగా భావించబడింది రోజుకి 75 వేల లీటర్లతో నడుస్తూ వచ్చింది ప్రొద్దుటూరు ముఖ్య కేంద్రముగా పెలివెందల, రాజంపేట, పోరుమామిళ్ల, మైదుకూరు ఈ ప్రాంతాలలో ఉప కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో సుమారు 300 మంది ఉద్యోగస్థులు పనిచేస్తున్నారు. కడప జిల్లాలో 30 వేల మంది రైతులకు అట్టడుగున ఉన్న బలహీన వర్గాలు, దళితులు, మధ్యతరగతి, సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగమైన ఫ్యాక్టరీ ఇది. పరోక్షంగా కూడా గ్రామ ప్రాంతాలలో ఈ పాలను సేకరించే ఉద్యోగస్థుల సంఖ్య వెయ్యి వరకు ఉంది. ఈ పాల పదార్థాలు కర్మాగారం నుంచి వచ్చే పాలు కానీ నెయ్యి, పాల పొడి, సుగంధపాలు, దూద్‌పేడా, మజ్జిగ మొదలైనవి కడప జిల్లా ప్రొద్దుటూరులో ఉత్పత్తి చేయబడినప్పటికీ ఈ ఉత్పత్తులన్నీ ఫెడరేషన్ వారి కంట్రోల్ క్రింద మార్కెట్ చేయడం జరుగుతోంది ఫెడరేషన్ వారు మార్కెట్ చేయడం వల్ల, తక్కువ ధరలకు అమ్మడం వల్ల ఫెడరేషన్‌కి నష్టం రావడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఈ సరకులు అమ్మడం ఫెడరేషన్ వారి కంట్రోల్‌లో ఉండడం వల్ల ఉత్పత్తి చేసే వారు ఒకరు, అమ్మే వారు మరొకరు కావడం వల్ల అంతా నష్టాలలోకి పోయింది.

(గౌరన ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:– అధ్యక్షా, ఇది 304, చాలా ముఖ్యమైన ఇస్యూ. సుమారు సంవత్సరం కాలం నుంచి రైతులకు 85 లక్షల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉంది. అలాగే 300 మంది ఉద్యోగస్థులకు సుమారు 10 నెలల కాలం నుంచి దాదాపు ఒక కోటి 10 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది.

10 40 ఉ 1994లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము అందరం కలిసి ఈ ఫ్యాక్టరీకి ఆర్థిక సహాయం కోసం అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారి వద్దకు వెళ్లితే వారు కోటి రూపాయల ఆర్థిక సహాయానికిగాను ఉత్తర్వు మంజూరు చేయడం జరిగింది. ఉత్తర్వు జారీ చేసిన తరువాత రూ. 30 లక్షలు పాల కేంద్రానికి

రిలీజు చేయడం జరిగింది. తరువాత వచ్చిన ప్రభుత్వం ఈ కోటి రూపాయలు అదేవిధంగా గ్రాంటుగా కంటిన్యూ చేయకుండా ఫ్యాక్టరీ మీద దురభిప్రాయంతో ఇంకా ఇవ్వవలసిన రూ. 70 లక్షలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఆపివేసింది. జీతాలు లేనందున ఉద్యోగస్తులందరూ 30.5.95న హైకోర్టుని ఆశ్రయించారు. తరువాత హైకోర్టు ఆ ఉద్యోగస్తులకు జీతాలు మరియు రైతులకు సంబంధించి బకాయిలు అన్నీ ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ ఈ జీతాలు చెల్లించడానికిగాను ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రజా ప్రతినిధులు, ముఖ్యమంత్రి కడప జిల్లాకు 29.11.95న వచ్చిన సందర్భంగా మేమంతా అంటే మా జిల్లాలోని శాసనసభ్యులం, రవీంద్రారెడ్డిగారు ముఖ్యమంత్రిని కలిసి చెప్పుకున్నాము. రూ. 50 లక్షలు ఈ పాల కేంద్రానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు పబ్లిక్ మీటింగ్‌లో ప్రకటించడం జరిగింది. తదుపరి సుమారు నెల రోజుల తరువాత ఈ ప్రకటించిన ఆర్థిక సహాయం అందలేదని ఫ్యాక్టరీలో కార్మికులు దాదాపు 20, 25 రోజులు నిరాహార దీక్ష చేయడం జరిగింది. చివరకు 5.1.96న రూ. 50 లక్షలు రిలీజు చేస్తామని ఉత్తర్వు జారీ చేయడం జరిగింది. అనంతరం ఉద్యోగస్తులతో ఒక సమావేశం ఏర్పాటు చేయించి జరిగిన కాలానికి మీరంతా అర్ధ రోజు జీతంతో పని చేసినట్లు ఒప్పుకుంటే రూ. 50 లక్షలు ఇవ్వడం జరుగుతుందని మా జిల్లాకు సంబంధించిన మంత్రిగారు, అందరితో సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. 10 నెలల నుండి ఎటువంటి జీతము లేక ఆకలితో అలమటిస్తూ, ఉద్యోగస్తులందరూ పస్తులుంటూ ఈ అర్ధ జీతానికి పని చేస్తామని ఒప్పుకోవడం జరిగింది. దాని ప్రకారం ప్రభుత్వం అర్డర్ ఇస్యూ చేసింది. పనిచేసిన రోజులలో పని చేయించుకుని తరువాత చేసిన కాలానికి జీతం తగ్గించడం అనే పద్ధతి ఎక్కడయినా ఉందా, ఆలోచించమనండి. ఉద్యోగస్తులను పిలిపించి మాట్లాడినప్పుడు 20 మంది తప్ప 280 మంది ఉద్యోగస్తులు అర్ధ జీతానికి పని చేస్తామని చెప్పడం జరిగింది. ఈ ఉత్తర్వు విడుదల అయిన తరువాత మా జిల్లాకు సంబంధించిన పాడి పరిశ్రమ శాఖామంత్రి వీరారెడ్డిగారు రూ. 25 లక్షలు రైతులకు ఇస్తామని, రూ. 12 లక్షలు జీతాలు క్రింద ఉద్యోగస్తులకు ఇస్తామని, మిగతా రూ. 13 లక్షలు ఫ్యాక్టరీకి ఖర్చు పెట్టి తద్వారా ఫ్యాక్టరీ పూర్వ పరిస్థితిలో ఉన్నట్లు నడవడానికి ఉంటుందని పత్రికా ముఖంగా స్టేట్ మెంట్ ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకూ వారికి ఏమీ అందలేదు. ఫ్యాక్టరీని వారంతా వదిలిపెట్టని పరిస్థితిలో గ్రామాలకు పోయి రైతులందరిని అడిగి కనీసం ఫ్యాక్టరీ నడిస్తే ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో రోజుకు దాదాపు 10 వేల లీటర్ల పాలను తీసుకునివచ్చి ఈనాటి వరకూ ఫ్యాక్టరీని నడిపిస్తున్నారు. ఇంతవరకూ ఈ ప్రభుత్వం ఉత్తర్వు విడుదలయి 3 నెలలయినా ఆర్థిక సహాయాన్ని అందించలేకపోతోంది. ఉత్తర్వును వారి కంటితుడుపు చర్యగా ఇవ్వడం జరిగింది. అసలు రైతులను ఆదుకునే పరిస్థితి ఉందా? వెనుకబడిన ప్రాంతమయిన రాయలసీమ నిత్యం కరువు కాటకాలకు గురయ్యే ఈ ప్రాంతంలోని ఈ ఫ్యాక్టరీకి ఉద్యోగస్తుల జీతాలకుగాను ఒక కోటి 20 లక్షలు రైతులకు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (1) వొగ్దుంటూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి·

అందచేయవలసిన రూ· 85 లక్షలు ఇవ్వవలసినదే· వీరికి ఈ ఆర్థిక సహాయాన్ని సమకూర్చి సహకార రంగంలో ఈ ఫ్యాక్టరీని కొనసాగించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 3వ ఐటెం క్రింద తీసుకోవలసినది, మొదటి ఐటెం క్రింద తీసుకున్నాము·

శ్రీ కె· విద్యాధరరావు:– స్టేట్‌మెంట్ రావడం కొంచెం ఆలస్యమవుతుంది· అది సెక్రెటేరియట్ స్టేజ్‌లో ఉంది·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, రూలు 304 క్రింద మేము నోటీసు ఇస్తే, దానికి సంబంధించి సమాచారం మాకు అందచేయాలి· కాని సెక్రెటేరియట్ అవుతోంది అని అంటే ఎలా? మాకు సమాచారం ఇవ్వాలి· ఈ నోటీసు ఇచ్చింది ఈ శాసనసభ సమావేశమయిన మొదటి రోజులలో· కాని ఇంతవరకూ సమాచారం అందచేయకుండా ఇంకా తయారవుతోంది అనే మాట మంచిది కాదు· ఇది చాలా ప్రధానమయిన సమస్య· గౌరవ సభ్యులు ఆ డిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు స్పీకర్ వద్దకు వెళ్లి దానిని పోస్ట్ చేయించుకుంటే, మళ్లీ సమాచారం అందించకుండా, మాట్లాడితే వినకుండా ఉన్నారు· ఈ విషయం కోర్టులో ఉందని అంటున్నారు· ఏదయినా నోటీసు అందజేస్తే మొదలే సమాచారం మాకు అందచేస్తే బాగుంటుంది· దయచేసి ఇకముందయినా ఇలాంటి తప్పులు చేయవద్దని వారికి చెప్పండి·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, సమాచారం ముందుగా అందచేయలేదని వరదరాజులురెడ్డిగారు మాట్లాడినప్పుడు నేను లేచి చెప్పడం జరిగింది· వరదరాజులు రెడ్డిగారు సిన్న నా వేషికి వచ్చారు· వారు ఉదయం నా దృష్టికి తీసుకువచ్చారు· ఏ విధంగా అయినా జవాబు హౌజ్‌లో పెట్టాలని నేను మధ్యాహ్నమే ప్రాథమిక సమాచారాన్ని తయారు చేయించాను కోర్టులోని విషయం కూడా తెలుపుదామని సిద్ధంగా ఉన్నాను·

శ్రీ ఎన్· వరదరాజులరెడ్డి:– ఇది దాట వేయడానికి మంత్రిగారు కోర్టు అని చెబుతున్నారు· కోర్టులో లేదు· ప్లాకోర్టు క్లియర్‌కట్‌గా జీతాలు ఇప్పించమని చెప్పింది· ఉద్యోగస్థులను మంత్రిగారు తప్పుదోవ పట్టిస్తున్నారు· వారు దీనిని దాటవేయడానికి చూస్తున్నారు·

శ్రీ కె. విద్యాధరరావు:– ఎవరు చేసిన పాపమో, దానికి నేను దాటవేయవలసిన అవసరం లేదు. ఇది 1992–93లో జరిగిన సంఘటన. ఆ విషయాన్ని ఈ రోజు నేను దాట వేయడం ఏమిటి? 92–93లో ఎవరు ఉన్నారో వారికి బాగా తెలుసు. This subject is very much engaging the attention of the Government. I will look into it. I will tell you later.

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం):– అధ్యక్షా, గౌరవ సభ్యులు వరదరాజులు రెడ్డిగారు మాట్లాడారు. కాని మంత్రిగారు పూర్వాపరాలు చెప్పకుండా 92–93 సంవత్సరం అని అంటున్నారు. అప్పటి నుండి సమస్య ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వమా, తెలుగుదేశం ప్రభుత్వమా అని అనకుండా వెనకబడిన ప్రాంతాలలో అంటే అక్కడ పని చెస్తున్న ఉద్యోగస్తులు దీనిపై ఆధారపడి బ్రతుకుతున్న వేలాది మంది రైతులకు సంబంధించిన సమస్య కాబట్టి దీనిని పరిశీలించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమయినది ఏమిటంటే, కోర్టు తీర్పు ఇచ్చినా, ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ముఖ్యమంత్రిగారు వేలాది మంది సమక్షంలో హామీ ఇచ్చినా దానికి వాలిడిటీ లేకపోతే ప్రజలు సరయిన పద్ధతిలో తీసుకోరు. దీని ద్వారా ఇది రుజువయ్యే అవకాశం ఉంది. దీనిలో దాదాపు 300 మంది కార్మికులు ఉన్నారు. 10 నెలలుగా వారికి జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వేలాది మంది రైతులు వారికి రావలసిన డబ్బు రానందువల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రూ. ఒక కోటి 20 లక్షలు ఉద్యోగస్తులకి జీతాలు చెల్లించాలని ఉంది. ఏ ప్రభుత్వమూ జీతాలు ఇవ్వనందువల్ల వారు వ్యాకోర్టుని ఆశ్రయించారు. వ్యాకోర్టు 30.5.95న తీర్పు ఇస్తే, అప్పటి నుండి ఇప్పటికి 10 నెలలయినా, ఉత్తర్వు జారీ చేసినా ఇంతవరకూ సక్రమంగా అమలు జరగలేదు. నవంబరు 23వ తేదీ ముఖ్యమంత్రిగారు కడప జిల్లాకు వెళ్లినప్పుడు వారు అక్కడ స్పష్టంగా రూ.50 లక్షలు ఇస్తామని ప్రకటించడం జరిగింది. మంత్రి వీరారెడ్డిగారు, సీనియర్ నాయకులు పత్రికా ముఖంగా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రూ. 50 లక్షలు ఇస్తామన్నారు. అందులో రూ. 25 లక్షలు రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లిస్తామన్నారు. రూ. 12 లక్షలు కార్మికులకు, మిగతా రూ. 13 లక్షలు ఫ్యాక్టరీ భవిష్యత్తులో సక్రమంగా నడిచేందుకు ఉంటుందని వారు చెప్పడం జరిగింది. ముఖ్య మంత్రిగారు ప్రకటించి ఇప్పటివరకూ 4 నెలలు గడిచినా దానిని అమలు జరపలేదు. అందరమూ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నాము. కార్మికులకి ఉద్యోగ భద్రత కల్పించాలి. వారికి రావలసిన బకాయిలు ఇప్పించాలి. వేలాది మంది రైతులు ముఖ్యంగా కరువు పీడిత ప్రాంతంలోని ఈ రైతులకు రావలసి బకాయిలు చెల్లించడంలో జాప్యం చేయడం ఈ ప్రభుత్వానికి సమంజసం కాదు. ప్రకటన చేయడం కాకుండా దాన్ని అమలుపరచేలా

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (1) హైదరాబాదు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

చేయాలని, ఈ అసెంబ్లీలో ప్రకటించేది సక్రమంగా అమలుపరచాలని మనవిచేస్తున్నాను. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారు దీనికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది, కాబట్టి దీనికి ఎంతో చరిత్ర ఉంది, దీనిని భవిష్యత్తులో సక్రమంగా నడపడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

10.50 ఉ. Sri K. Vidyadhara Rao:- I have information. To what extent I can discuss in the House, I am prepared to discuss and reveal the facts to the House. But the statement which I am going to make - ఆ కాపీలు రెడీ అవ్వలేదు. కొంచెం సమయం పడుతుంది. వారికి అభ్యంతరం లేకపోతే ఇప్పుడే సమాధానం చెబుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సమాధానం చెప్పమనండి. ఈ కార్మికులని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా రిక్రూట్ చేసుకోవడం జరిగింది. జి.ఓ.ఎం.ఎస్.నెం. 110, తేదీ : 14.3.1980 ద్వారా తీసుకోవడం జరిగింది. వారికి కావలసిన బెనిఫిట్స్, సర్వీస్ రెగ్యులేషన్స్ అన్నీ ఉంటాయి. దాదాపు 15 సంవత్సరాలు అయిన తరువాత జీతాలు ఇవ్వలేదు, భత్యాలు ఇవ్వలేదని చెప్పకూడదు. ముఖ్యమంత్రిగారు ఓపెన్‌గా కమిట్ అయ్యారు. డబ్బులు ఇస్తే సమస్య పరిష్కారం అవుతుంది. రెతులకిచ్చే బకాయిలు, కార్మికులకు వేతనాలు చెల్లించే అవకాశం ఉంటుంది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఇంతకు ముందు మంత్రి అశోక గజపతిరాజు మాట్లాడుతూ, హౌజ్ కమిటీలు వేశాము, వారు రిపోర్ట్స్ ఇవ్వడం లేదని చెప్పారు. విద్యాధరరావుగారు మాకు ఇంకా రిప్లయి తయారు కాలేదని అంటున్నారు. ఈ హౌజ్‌కే ప్రభుత్వం సరిగ్గా సమాచారాన్ని అందచేయలేకపోతే, హౌజ్ కమిటీలు ఏ విధంగా సమాచారాన్ని అందిస్తాయి? హౌజ్ కమిటీలు ఏ విధంగా ఇన్ డెప్త్‌లో పని చేస్తాయి? దయచేసి ఈ విషయాలన్నీ ఆలోచించాలి. ఈ ప్రభుత్వం అనిశ్చితతతో, అభద్రతతో పని చేస్తోందని నా అభిప్రాయము. ముఖ్యమంత్రి గత 6 నెలల కాలంలో – స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సాధించలేని విషయాలన్నీ కూడా సాధించామని చెప్పారు. I am not attributing any motives. మేము పదే పదే చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రి వీరారెడ్డిగారికి చెప్పడం జరిగింది. పాల ఉత్పత్తిదారులకు లేదా చెరకు సప్లయి చేసే సహకార చక్కెర ఫ్యాక్టరీ పరిధిలోని రైతులకు దయచేసి బకాయిలు చెల్లించండని చాలాసార్లు కోరడం జరిగింది. మంత్రిగారు దయచేసి వినాలని

తమద్వారా కోరుతున్నాను. కోర్టులో ఉందని చెప్పి వారు ముందే తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. కార్మికులు రిట్ పిటీషన్ వేశారు. కోర్టు జీతాలు వే చేయవలసిందిగా డైరెక్షన్స్ ఇచ్చింది. కార్మికులకి సంబంధించినంతవరకూ కోర్టులోనిది. కాని రైతులకు సంబంధించినంతవరకూ కోర్టులో ఏమీ లేదు. దానిని క్షుణ్ణంగా పరిశీలించ మనండి. ప్రభుత్వ రంగంలో కొన్ని సహకార రంగంలో కొన్ని పరిశ్రమలు స్థాపించారు. సభ్యులు నాగేశ్వరరావుగారు చక్కగా చెప్పారు. These employees were recruited by the Cooperative Milk Unions. They are sponsored by the Employment Exchanges. కొన్ని రూల్స్ ఉన్నాయి. అవన్నీ పాటించకుండా కార్మికులకి ఈ జీతాలు ఇవ్వకుండా, పాల ఉత్పత్తిదారులకు బకాయిలు చెల్లించకుండా ఎంత కాలం ఈ విధంగా స్తాగదీస్తారు. ఏ విధంగా వారికి ఇవన్నీ చెల్లిస్తారనేది మాకు తెలియదు. ముఖ్యమంత్రిగారికి హెరిటేజ్ ఫుడ్స్ వుంది. ఈ పాలపొడి ఫ్యాక్టరీని వొొద్దుటూరు పాల ఫ్యాక్టరీలో కలుపుకొని అయినా పాల ఉత్పత్తిదార్లకు, కార్మికులకు జీతాలు ఇప్పించమనండి. మాకు అభ్యంతరం లేదు. నేను సీరియస్‌గా మాట్లాడుతున్నాను. ఎందుకంటే ఒక కార్మికుడు ఆకలి బాధతో చనిపోయాడు, ఒక కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంకో కార్మికుడు చనిపోయాడు. ఇవన్నీ పేపర్లలో వచ్చాయి. ఈ విషయమ్మీ ముఖ్యమంత్రితో మాట్లాడడానికి ఒక బస్సులో వస్తూ ఉంటే ఇద్దరు కార్మికులు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్ని ఆషామాషీగా కాకుండా, ముఖ్యమంత్రి ఏదయితే ప్రసంగించారో దాని ప్రకారం చేయమనండి. లేదా హెరిటేజ్ ఫుడ్స్‌ల కలుపుకుని వారికి చెల్లించవలసినవి చెల్లిస్తారో లేదా ప్రొవిడెంట్ చేసి పాల ఉత్పత్తిదార్లను, కార్మికులని రక్షిస్తారో దయచేసి తేల్చి చెప్పమనండి. కోర్టులో ఉందని చెప్పి తప్పించుకోవద్దని తమ ద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ముందు స్టేట్‌మెంట్ చదువుతాను, తరువాత చెబుతాను స్పీకర్ సార్ ....

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:– తెలుగులో చదవమనండి.

11·00 ఉ. Sri K. Vidyadhara Rao:– The Cuddapah District Cooperative Milk Producers Union went into a serious financial crisis from the year 1993 and onwards. The Union has been sustaining losses ever since its inception except during the year 1989-90. It has sustained losses to the tune of Rs. 8.88 crores upto 1994-95. Due to unexpected high procurement during the year 1992-93 which had gone up from 141.28 lakhs

litres in 1991-92 to 173.15 lakh litres during 1992-93, the Union had to go in for conversion to Skim Milk Powder and such other products because of lack of demand for liquid milk. The milk products could not be disposed off due to lack of demand resulting in fall in the market prices of these products. This has, in turn, resulted in locking up of the working capital leading to cash crunch. Thus payment to milk producers to a tune of Rs. 82.00 lakhs fell in arrears as there was no working capital.

Since there were already dues with the financial institutions, such as National Dairy Development Board (Rs. 8.77 crores) and to the Banks (Rs. 82 lakhs), they had not been able to mobilise any working capital finance. This had adversely affected the milk procurement drastically resulting in high over-head costs during the succeeding years accumulating further losses. The Union which procured about 47,000 litres a day during 1992-93 and 32,000 litres a day during 1993-94 could procure only 1,000 litres a day as on now. While the cost of Skim Milk Powder was Rs. 55/- per kg. in 1993-94, the prevailing price in the market was only Rs. 32/- per Kg. Similar was the case with ghee. As against the cost of production of Rs. 75/- per kg, the ruling price in the market was only Rs. 55/- to Rs. 57/- per kg. Thus, huge losses were incurred in sale of the milk products. Besides this, the elected Board of management of the Cuddapah District Cooperative Milk Union Ltd had also taken certain controversial decisions to sell milk in an irregular manner to the private parties for lesser rate than the rate of procurement which resulted in a net loss of about Rs. 48 lakhs A total quantity of 27,54,091.37 litres were sold at Rs. 1.50 litres less and 4,03,274.36 litres less by Rs. 1.80 as per litre was sold resulting in the above loss. The Union had

also incurred huge expenditure towards maintenance of vehicles and such other over-heads.

Yet another contributing factor for increased liabilities was the failure on the part of the management of Cuddapah District Cooperative Milk producers Union to take steps to erect and run the Feed Mixing plant at Mydukur. This has resulted in the increased interest burden which is payable to NDDB. The interest burden had gone up from Rs. 55.36 lakhs in 1992-93 to 207.26 lakhs in 1993-94. As on now, the Union has liabilities to a tune of Rs. 13.83 crores as under:

		Rs. in lakhs
1.	Dues to NDDB	877.80
2.	Dues to milk producers	82.00
3.	Dues to Banks	73.50
4.	Dues to sister Unions	96.00
5.	Dues to Federation	45.00
6.	Dues to District Collector towards DRDA funds	36.00
7.	Dues to suppliers	27.00
8.	Dues to transporters and others	12.50
9.	Dues to employees	133.50
		1383.30

As there are no other source to bring the Union out of financial crisis, it was proposed for liquidation of the Union. A decision to this effect was taken on 19.1.1995. After following the procedures for liquidation, Liquidator was appointed on 30.9.1995. However, the Liquidator was not allowed to assume charge. Meanwhile, the Government has considered the revival proposal prepared in consultation with the employees,

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (1) వ్యాడ్రుూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

by sanctioning a loan to the tune of Rs. 50.00 lakhs re-payable in 10 years on the following conditions:

1. The workers would accept 50% of wages for a period of 9 months during the period of rehabilitation, till the farmers' dues are cleared.

2. That the financial insitutions and National Dairy Development Board would not insist on the re-payment of past loans.

Inspite of month long deliberations with the employees, the latter have not agreed to give irrevocable letter of undertaking accepting to the conditions that they would work for 9 months at 50% of the salaries. Out of 297 employees, only 200 employees had given the undertaking which is revocable. The National Dairy Development Board have also not agreed to give undertaking that they would not insist on re-payment. As such, the rehabilitation programme could not be implemented.

While things are such, the employees of the Cuddapah District Co-operative Milk Producers Union, filed a Writ Petition No. 10672 of 1995, dated 28.5.1995 in the Hon'ble Court. Hence the matter is subjudice.

ముఖ్యంగా ఎంప్లాయీస్ కోర్టుకు వెళ్లిన మాట నిజమే. ఇందులో ప్రాగంభమైన భారతం అంతా చెప్పాలంటే చాలా ప్రాముఖ్యం అవుతుంది. అది అందరికి తెలుసు. ముఖ్యంగా 1992-93 సంవత్సరంలో అనుకొన్న దానికంటే ఎక్కువ పాల సేకరణ జరిగింది. ఇది లిక్విడ్ మిల్కు క్రింద అమ్ముకోడానికి అవకాశం లేకపోయింది. మిల్కు ప్రాడక్ట్స్ క్రింద దీనిని మార్చాలని చెప్పి అక్కడ కడప మిల్కు యూనియన్ డిస్మెడ్ చేయడం జరిగింది. స్కిమ్డ్ మిల్కు క్రింద, ఘీ క్రింద ఉత్పత్తి చేయడం జరిగింది. ఇది కేవలం కడప మిల్కు యూనిట్ కే కాదు అన్నీ చోట్ల కూడా ప్లాంట్లకు రేట్లు పడిపోవడం మూలాన ఇవాళ ప్రాడక్షన్ ఎక్కువ అవడం మూలాన మార్కెటు ప్రైస్ తక్కువ ఉండడం మూలాన లాసెస్

ఇన్‌కర్ అవడం జరిగింది. ఈ లాసెస్ ఇన్‌కర్ అవడంతోబాటు వేళ్ళకి వర్కింగ్ క్యాపిటల్ లేకపోవడం మూలానా, మిల్కు ప్రొడ్యూసర్సుకు బకాయిలు పే చేయకపోవడం మూలానా మిల్కు ప్రొడ్యూసర్సు నమ్మకం కోల్పోయి మిల్కు ప్రొక్యూర్‌మెంట్సు కూడా క్షీణతలు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. అదేవిధంగా మిల్కు కలక్షన్స్ కూడా 47 వేల లీటర్లు నుంచి పెయ్యి లీటర్లకు పడిపోయింది. 1995లో ఎన్.డి.డి.బి. ఛైర్మన్ కురియన్‌గారు వారికి సంబంధించిన అధికారులు అందరూ వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారితో మాట్లాడినప్పుడు లిక్విడేట్ చేయడానికి అంగీకరించడం జరిగింది. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్సు నా దగ్గర ఉన్నాయి. ఈ ప్రొడ్యూటూరు ఫెడరేషన్‌ను లిక్విడేట్ చేయాలని అనుకొంటే ఇటీవల మా ప్రభుత్వం వచ్చిన తరువాత వీరారెడ్డిగారు దీనిని ఏమ్మెనా లిక్విడేట్ చేయడానికి వీలులేదని, దీనిని ఏదో విధంగా రివైవ్ చేయాలని చెప్పి ప్రయత్నం చేయడం జరిగింది. ఆ లిక్విడేట్‌ను పొసిషన్ తీసుకొనడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం జరిగింది. 50 లక్షల రూపాయలు ప్రభుత్వపరంగా పెట్టుబడి పెట్టి 25 లక్షల రూపాయలు మిల్కు ప్రొడ్యూసర్సు బకాయిల క్రింద ఇచ్చివేసి 12.5 లక్షల రూపాయలు జీతాల క్రింద ఇచ్చి 12.5 లక్షల రూపాయలు వర్కింగ్ క్యాపిటల్‌గా పెట్టి రివైవ్ చేయాలని ఆలోచన చేశారు. ఆలోచన చేసి కండిషన్సు స్పష్టంగా పెట్టడం జరిగింది. 50 శాతం జీతాలతోనే పనిచేయాలని చెప్పి దానికి అంగీకరిస్తేనే ఈ విధమ్మెన ప్యాకేజీ అంగీకరించడమ్మెనది. ఈ ప్రభుత్వం 50 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ఎన్.డి.డి.బి.తో మాట్లాడడానికి అంగీకరించడం జరిగింది. దానికి ఆ రోజున ఎంప్లాయిస్ ఒప్పుకొన్నారు. కాని ఎంప్లాయిస్ దగ్గరకు ఈ ఎగ్రిమెంటు మీద సైన్ చేయడానికి పంపిస్తే అక్కడ ఎంప్లాయిస్ నిరాకరించారు. ఇర్రివోకబుల్ ఎగ్రిమెంటు మీద సైన్ చేయడానికి వాళ్ళు ఒప్పుకోలేదు. మా ఇష్టానుసారం అయితే మేము పనిచేస్తాము లేకపోతే లేదు అన్నది రిఓక్‌బుల్ ఎగ్రిమెంటు అయితే సైన్ చేస్తాము అని చెప్పారు. అది కూడా 297 మందిలో 200 మంది దానికి సైన్ చేయడం జరిగింది. 200 మంది సైన్ చేసినా ఎన్.డి.డి.బి. ఒప్పుకోకపోవడం మూలనా రిఓకబుల్ ఎగ్రిమెంటు అవడం మూలానా రాష్ట్ర ప్రభుత్వం విధిలేకనే విరమించుకోవడం జరిగింది. ఎంప్లాయిస్ కోర్టుకు వెళ్ళారు. కోర్టు పే చేయాలని ఇంటరియం ఆర్డరు ఇవ్వడం జరిగింది. తరువాత ఇంటీరియం ఆర్డరు వెకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తే కూడా మొత్తం ఆబ్‌నొక్సియస్ ఆర్డరు హైకోర్టు ఇవ్వడం జరిగింది. ఏమ్మెనా సరే మీరు చేయాలని ఇచ్చారు. కాని ఈ సపరేట్ మూడు యూనియన్‌ల అటానమస్ చేసినప్పుడు Government vide G.O.Ms.No. 67, F. & R.D., dated 31.3.1985, have permitted the Federations to hand over the managements of the respective union on operation hitherto under the control of A.P.D.D.C.F. and P.M.F. to District Unions, namely Sree Vijaya Visakha Coop. Milk Producers'

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (1) వొగ్గుదూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

Union, Visakhapatnam, Krishna District Coop. Milk Producers' Union, Vijayawada and the Cuddapah District Milk Producers' Union, Proddutur with the following conditions: అందులో కండిషన్స్ పెట్టడం జరిగింది. ఏమంటే apart from other conditions there will be no State support to underwrite the losses of these three unions - అస్పష్టమైన నిబంధన పెట్టడం జరిగింది. యూనియన్‌కు ఏదైనా లాసెస్ వస్తే మరి ప్రభుత్వానికి ఏ రకమైన సంబంధంలేదు స్పష్టమైన అంగీకారంతోనే హ్యాండ్‌ఓవర్ చేయడం జరిగింది. మిత్రులు రసీంద్రరెడ్డిగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినది వాస్తవమే. The Milk Unions, on behalf of APDDCF, did recruit the staff. అది కాదు అని అనడంలో రిక్రూట్ చేశారు. కాని 1985లో అటానమస్ రూపానియన్ను వేసినప్పుడు ప్రభుత్వం Under these conditions only they handed over ... దాని వల్ల ప్రభుత్వం జీతాలు పే చేయలేని పరిస్థితిలో ఉంది. The Government intends to go to the High Court unless and until another package is resolved between the employees and the Government to revive the unit or the employees are prepared to agree to the original package.

11.10 ఏది అయితే రూ. 50 లక్షలు ప్రభుత్వం ఇవ్వడానికి వారు లెసెస్ పే చేసేవరకు ఉ. ఇర్రివోకబుల్ అగ్రిమెంట్ ద్వారా వారు పని చేయడానికి సిద్ధముగా ఉంటే Government is prepared to consider అని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. The main Writ Petition is still pending before the High Court. It is sub-judice. ఈ ఇస్యూస్ మీద మనము డిస్కస్ చేయడానికి అవకాశం లేదని తమ ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- మంత్రిగారు తన వాక్చాతుర్యముతో ఈ సమస్యను నీరుగార్చే దానికి బాగా ప్రయత్నం చేశారు. మొట్టమొదటి నుంచి కూడా ఆ పాలకేంద్రములో జనరల్ మేనేజర్, ఒక ఏడెనిమిది మంది ఎంప్లాయీస్ గవర్నమెంటుకి, డబ్బురీకి సంబంధించిన వారు ఉన్నారు. ఈ ఎంప్లాయీస్తే ఆ ఫ్యాక్టరీని నడుపుతూ ఉన్నారు. కాని నష్టాలు వచ్చాయి. ఈ డిపార్ట్‌మెంట్, గవర్నమెంటు ఏమి చేస్తూ ఉంది. ఇయర్ టు ఇయర్ రెవ్యూ చేసేటప్పుడు ఎందుకు ఈ ఫ్యాక్టరీ నష్టాలతో నడుస్తోంది అని గవర్నమెంటు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. మరి మంత్రిగారు అందరు సంతకాలు పెడతాము అర్థికీతానికి పని చేయడానికి అని అన్నారు కాని పెట్టలేదని చెప్పారు. దానిలో నూటికి 80 మంది సంతకాలు పెట్టారు. మిగతా 20, 30 మంది మాత్రం సంతకాలు పెట్టడం లేదు. వారు కూడా ఈ తెలుగుదేశం పార్టీ వారి ప్రోత్సాహముతో

వారిని సంతకాలు పెట్టవద్దని ఒక వర్గం సపోర్టు చేస్తూ ఉన్నందువల్లనే వారు సంతకాలు పెట్టకుండా ఉన్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. వారు సంతకాలు పెడతారో పెట్టరో మీకు అనవసరం. సంతకాలు పెట్టి ఇచ్చిన వారికి మీరు జీతాలు ఇవ్వండి, రైతులకు డబ్బులు ఇవ్వండి మీగతా బాకీలకు డబ్బుల్లు ఇచ్చి నడిపించండి. అంతేకాని అందరు సంతకాలు పెట్టాలంటే ఈ రోజు అన్న మాట తమ్ముడు వినడం లేదు, తమ్ముడు మాట అన్న వినడం లేదు. ఈ కాలములో ఎవరూ అర్థ జీతానికి పనిచేయలేని దాని మీద సుమారు 85 మంది ఒప్పుకుంటే వారి సంతకాలు తీసుకొని ఇవ్వడం జరిగింది. వారికి సాలరీస్ ఇవ్వండి. రైతులకు డబ్బులు ఇవ్వండి. ఇవ్వకుండా ఊరికే దాటవేసే ప్రయత్నాలు ఇవన్నీ. నష్టాలతో నడుస్తూ ఉంది అంటే గవర్నమెంటు ఏమి చేస్తోంది? సూపర్‌విజన్ గవర్నమెంటుది ఉంది. జనరల్ మేనేజర్ డెయిరీకి సంబంధించిన వాడు, నష్టాలకు బాధ్యత ప్రభుత్వానిది. రైతులకు, దానిలో పని చేసే కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఏదో తప్పించుకొనే దానికోసం చెప్పే మాటలు ఇవి మంచిది కాదు. సంవత్సర కాలం నుంచి రైతులకు ఇవ్వవలసిన బాకీలు, ఉద్యోగస్థులకు ఇవ్వవలసిన జీతాలు వెంటనే ఇప్పించే దానికి నిర్ణయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– వరదరాజులురెడ్డిగారు మాట్లాడితే కొట్టొచ్చినట్లు ఉంటుంది కడప జిల్లా వారు కాబట్టి, కాని మనసు మంచిది.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:– మమ్ములను ఆ ఊరులోకి పోతే కొడుతున్నారు, రానివ్వడంలేదు. మీకు తెలియదు అక్కడ మా పరిస్థితి, 30 వేల మంది రైతులకు డబ్బులు ఇవ్వవలసి ఉంటే సంవత్సరాల పొడుగునా మంత్రిగారికే కాని మాకు కానే ఒక నెల ఆనరోరియమ్ రాకుండా పోతే జవాన్స్‌ని, ప్యూన్స్‌ని అరచిపెట్టి ఎందుకు తీసుకురాలేదని అంటున్నాము. సంవత్సర కాలం కష్టపడి తెల్లవారుజామునే లేచి పాలు పిండి ఫ్యాక్టరీకి సప్లయి చేస్తే, ఆ కుటుంబాలకు దాని మీదనే జీవనాధారం కాబట్టి వారికి డబ్బులు ఇవ్వకుండా ఉంటే ఇక్కడ మంత్రిగారు నన్ను కొడతారు అంటే మమ్ములను కొట్టేవారిని ఎవరు చూస్తున్నారు?

శ్రీ కె. విద్యాధరరావు:– నేను వరదరాజులరెడ్డిగారిని ఏమీ అనలేదు, మనసు మంచిదని చెప్పాను. నేను ఒకటి అడుగుతున్నాను. నేను ఎవరి మీద ఆరోపణ చేయడం లేదు రాజకీయంగా సమాధానం చెప్పను. ఉన్న వాస్తవం చెప్పాను. బహుశా అది మిత్రులు అందరు అంగీకరించారు. కాని కేవలం తెలుగుదేశం పార్టీ వారు సంతకాలు పెట్టనివ్వకుండా ప్రయత్నం చేశారని వారు అన్నారు. నేను ఒకటి సూటిగా అడుగుతున్నాను. ఈ పాపాల తడిక ఏ ప్రభుత్వ హయాములో జరిగింది? 1992–93, 93–94 సంవత్సరాలలో మీరు తీసుకున్న చర్యల వల్ల అనాటి ప్రభుత్వం కళ్ళు మూసుకొని కూర్చోవడం మూలాన

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (1) పొగ్రుంటూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

యూనియన్ ఇష్టానుసారంగా వ్యవహరించడం మూలాన ఆనాటి మార్కెట్ ధరవరులు పడిపోవడం మూలాన రూ. 13.80 కోట్లు నష్టం వచ్చింది....

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, ...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– గుమ్మడికాయల దొంగలు అంటే భుజాలు తడుము కుంటున్నారు ... రవీంద్రారెడ్డిగారు మాట్లాడితే అర్థం ఉంది, వరదరాజులరెడ్డిగారు మాట్లాడితే అర్థం ఉంది, వివేకానందరెడ్డిగారు మాట్లాడితే అర్థం ఉంది. (శ్రీ కె. బాపిరాజుగారిని ఉద్దేశించి) నీకు ఏమి తెలుసు. నీవు కూర్చో.

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల):– కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికి ఆ పొగ్రుంటూరు మిల్క్ ఫుడ్స్‌కి సంబంధించిన పాలక వర్గం అప్పుడు తెలుగుదేశంకు సంబంధించినదే అని ఈ సందర్భముగా మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– పాపం అనుభవం లేదు మా వివేకానందరెడ్డిగారికి, యువకులు, ఉత్సాహవంతులు. పొగ్రుంటూరు మిల్క్ యూనియన్‌కి తెలుగుదేశం అధ్యక్షులు, ఒప్పుకున్నాము. అధికారం ఎవరిది, మంత్రి ఎవరు? అధికారులు ఎవరి చేతిక్రింద ఉన్నారు? అప్పుడు విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రి, రాయలసీమ వాసులు – అది కూడా మరచిపోతున్నారు ...

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:– ఇప్పుడు చేయి ...

శ్రీ కె. విద్యాధరరావు:– చేస్తాము. ఫెడరేషన్ ఛైర్మన్ కూడా కాంగ్రెసే. నేను అనేది ఏమిటంటే ఎవరు ఏది చేసినా ఈ ప్రభుత్వం పైన బాధ్యతలు కొన్ని ఉన్నాయి. ఆ బాధ్యతల నుంచి మేము పారిపోదలచుకోలేదు. మా బాధ్యతలు మేము స్వీకరించి ఏ విధంగా ఏమి చేయాలనే దానికి న్యాయపరంగా చేస్తాము. కాని ఇక్కడ ఒకటి ఉంది. It was an autonomus union. ఆ రోజు యూనియన్ ఫారమ్ చేసినప్పుడు స్పష్టంగా కొన్ని ఒప్పందాలు ఉన్నాయి, రాష్ట్ర ప్రభుత్వానికి, యూనియన్‌కి, ఫెడరేషన్‌కి. అది మీరు కాదన లేరు. It is a document. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంది. ఏదైనా లాసెస్ వస్తే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టముగా అందులో అంగీకారం ఉంది. అయినా సరే

ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనాడు ఎన్డిడిబి ఛైర్మన్ కురియన్‌గారు వచ్చినప్పుడు లిక్విడేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వీరారెడ్డిగారు ఆ జిల్లావాసులు అవడం మూలాన, చంద్రబాబునాయుడుగారు కూడా ఎంతో ఉదార ఉద్దేశముతో ఆ మిల్క్ యూనియన్ రివైవ్ చేయాలని ఒక పేకేజీ ఒప్పందము కుదుర్చుకున్నారు. వారు చెపుతున్నారు 20 మంది 30 మంది అని, వాస్తవం కాదు. ఆ ఒప్పందములో స్పష్టముగా it was decided that the employees should agree to work with 50% of wages with irrevocable agreement till the milk producers' debts are cleared and till it is put back on rails. అది ఉన్నప్పటికి కూడా 200 మంది అంగీకారం తెలియపరుచుకున్నారు. ఈ 200 మంది కూడా ఏమని అంటే that they will not stand by the agreement and at any time may break. రివోకబుల్ అగ్రిమెంట్ వారు సైన్ చేశారు. దానికి ఎన్డిడిబి ఒప్పుకోలేదు. ఏదో రకంగా దీనిని చేయాలని చెప్పి మేము ప్రయత్నం చేసినా మీరు సహకరించకుండా అనాడు జరిగిన పాపాలు అన్ని ఈ ప్రభుత్వం అంతా ఒక క్షణంలో కడిగేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నదని బురదజల్లే ప్రయత్నం చేయడం న్యాయం కాదు. మీరు మేము కలుద్దాము. నుర్ల ఒకసారి అవసరం అయితే సమావేశపరచుకుందాము, ముఖ్యమంత్రిగారిని కలవండి. నేను కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తేసుకువెడతాను. ఏనిమల్ హజ్‌బెండరీ మంత్రిగారు వీరారెడ్డిగారు మీ జిల్లా వారు, ఆరోగ్యం సరిగాలేక వారు హాస్పిటల్లైజ్ అయి ఉన్నారు. వారు వచ్చాక వారి దృష్టికి కూడా తేసుకువెడతాను. తప్పకుండా దీనిని ఏ విధంగా చేయాలని పరిశీలిద్దాము కాని ఇది మీరు చేయాలి అని ప్రభుత్వం ఏదో నేరము చేసినట్లు మీరు ఆరోపణ మా మీద చేయడం ఇది సమంజసం కాదు. ఇది అన్‌ఫార్చునేట్ ఇన్సిడెంట్స్ వల్ల, మార్కెట్ గేప్ వల్ల ఈనాడు అనుకోకుండా అడిషనల్ కలక్షన్, ఎక్స్‌ట్రా కలక్షన్ వల్ల కొన్ని లాసెస్ వచ్చాయి. Those losses are beyond repair. ఏ విధంగా దీనిని రివైవ్ చేయాలనేది మీరు, మేము కూర్చుని పరిశీలిద్దాము. The net result is ... how to revive the unit-let us all sit together and with wiser counsel let us do the best.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు చాలా బాగా చెప్పారు, క్లియర్‌గా చెప్పారు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఇప్పుడు మంత్రిగారి మీద కాని, వారి ప్రభుత్వం మీద కాని నాకు బురదచల్లాలనే అభిప్రాయం లేదు. నేను పెట్టిమెంట్‌గా కొన్ని క్వశ్చన్స్

రూలు – 324 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (1) హార్డ్‌టూరు మెల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

వేస్తాను. మంత్రిగారిని జవాబు చెప్పమండి. ఈనాడు మంత్రిగారు చెప్పారు అది అటానమస్ క్రాస్సిల్ అనో బాడీ అనో ఏదో చెప్పారు. అటానమస్ అయినప్పుడు మరి అప్పుడు పాలక వర్గం మీ తెలుగుదేశం పార్టీదే. అందుకని బురదచల్లాలని నేను ప్రయత్నం చేయడం లేదు. కాని జరిగింది ఏదో జరిగిపోయింది. కనీసం ఇప్పుడైనా మనము దీనిని ఎట్లా రివ్యూ చేయాలి అంటే what are the accumulated losses as on date? ఎక్యూము లేటెడ్ లాసెస్ మొత్తం ఎంత? ఈ ఫ్యాక్టరీని రివ్యూ చేసేదానికి ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అడక్క ముందే చెప్పారు ఆయన మొత్తం.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మంత్రిగారిని కోరేది ఒకటే. వారికి ముఖ్య మంత్రిగారితో ఉన్న సాన్నిహిత్యం వల్ల దయచేసి మీరు ముఖ్యమంత్రిగారిని కన్‌విన్స్ చేయండి దీనిని హెరిటేజ్ ఫుడ్స్‌లో కలుపుకోమనండి. మంత్రిగారికి తెలియదేమో మేము ముఖ్యమంత్రిగారిని రెండుసార్లు కలిసాము. శాసనసభలో అందరం కలిశాము. కార్మికులు, రైతులు అందరం కలిశాము. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. అయ్యా, మేము మిమ్ములను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేయడం లేదు కాని పాల ఉత్పత్తిదారులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించండి, కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వండి, దీనిని ఎట్లా రివ్యూ చేయాలనే ప్రయత్నం చేయండి. మీరు తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు, ఇంకొకరు తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు. మాకు కావలసింది ఈ పరిశ్రమను పునరుద్ధరించాలి. కోర్టు ఉత్తరువులు ఉన్నాయని మంత్రిగారు తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చాంబర్‌లోకి పిలిచి మాట్లాడండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఇది సబ్‌జుడిస్ కాదు. కోర్టు ఉత్తరువులకు ఎలాంటి సంబంధం లేదు. మేరు చేయాలని గట్టి ప్రయత్నం చేసి దీనిని ఏ విధంగా గట్టెక్కించాలనే దానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

11.20 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– (మంత్రిగారిని ఉద్దేశించి):– వారిని మీ చేంబర్‌లోకి పిలిచి మాట్లాడండి ...

శ్రీ కె. విద్యాధరరావు:– తప్పకుండా. కాని వారికి అనుమానం రాకూడదు కాబట్టి వారు అడిగిన దానికి సమాధానం చెపుతాను. నాకు తప్పించుకొనే ఉద్దేశం లేనే లేదు. వారు అడిగిన వాటికి స్పష్టంగా చెప్పాను. రవీంద్రారెడ్డిగారు మాట్లాడాలి కాబట్టి మాట్లాడారు, ఇక మీరు [illegible] చాలా ఆవేశంతో మాట్లాడారు కాబట్టి ఆ ఆవేశం తగ్గకూడదని

మాట్లాడుతున్నారు. ఇందులోకి రాజకీయాలను తేసుకురాకూడదని అంటూనే రవీంద్రా రెడ్డిగారు పొరిటెబ్‌ల్‌లో కలుపుకోమన్నారు, అంటే దాని ఉద్దేశం లిక్విడేట్ చేయమనా? ఆ ఉద్దేశం ఉంటే చెప్పమనండి, లిక్విడేట్ చేసి తరువాత రిప్రెజెంట్ చేద్దాం. నేను మనవిచేసేది కొంతవరకు మిస్‌మేనేజ్‌మెంట్ వున్నప్పటికీ మార్కెట్ గేప్ వల్ల ఎక్కువగా నష్టాలు వచ్చాయి. విజయవాడలో యాజ్ అన్ టు డే 13 కోట్ల 83 లక్షల వరకు లాసెస్ ఉన్నాయి. ఇంత లాసెస్ వుండడంవల్ల ఈ రోజు వర్కింగ్ కేపిటల్ లేదు, బ్యాంక్స్ వారు కూడా ఈ రోజున వర్కింగ్ కేపిటల్ ఇవ్వడానికి సిద్ధంగా లేరు. శివారెడ్డిగారు కూడా మీ జిల్లావారే. దానిని రిప్రెజెంట్ చేయకూడదన్న పట్టుదలతోనే లిక్విడేటర్‌ను కూడా అపాయింట్ చేయకుండా అయన ప్రయత్నం చేస్తున్నారు. 50 లక్షల రూపాయలు రిలీజ్ చేయాలని మాశారు. కాని సమన్వయ లోపం అనండి, అవగాహన లోపం అనండి ఏ కారణంవల్లనైతేనేమి అక్కడి వర్కర్స్ కొంత వెనక్కి పోవడం వల్ల, అనుకొన్న ప్రకారం ఎగ్రిమెంట్ జరక్కపోవడం వల్ల ఎన్.డి.డి.సి. వారు కూడా అంగీకరించలేదు. అందువల్ల బ్రేక్ డౌన్ అయింది. ఇంటెరిమ్ పేమెంట్ ఇచ్చారు, సేలరీస్ వరకు ఇంటీరిమ్ పేమెంట్ ఇచ్చారు. But the main Writ Petition is pending before the High Court. It is there on the record. That we cannot deny. ఏది ఏమైనా సరే మీ అవేదనను ముఖ్యమంత్రిగారి దృష్టికి తేసుకువెడతాను. అవసరమైతే వీరారెడ్డిగారు వచ్చాక మేమందరం కలిసి ముఖ్యమంత్రిగారి వద్ద కూర్చుని ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో చర్చిస్తాము, మేమంతా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. అది మా బాధ్యత కూడా అని చెపుతున్నాను, ఇంత చెప్పినా ఇప్పుడే అన్నీ చెప్పాలంటే how can I

ఈ సందర్భంలో శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి తదితరులు లేచి నిలుచున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వరదరాజులురెడ్డిగారూ, కూర్చోండి, దీనిపై చాలా చెప్పారు ....

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నా పేరు ఉంది, నేను ఒక మాట అడగదలచుకొన్నాను. ఏదైనా నోటీసు ఎందుకు ఇస్తామంటే ప్రభుత్వం సభలో ఒక నిర్ణయానికి వచ్చి వాగ్దానం చేస్తే సమస్య పరిష్కారమవుతుందనే ఉద్దేశంతో నోటీసు ఇస్తాం. మేము నోటీసు ఇచ్చిన ఉద్దేశం ఏమిటో మీకు తెలుసు. మంత్రిగారు అంకెలతో సహా వివరాలు చెప్పారు. మీకు సదుద్దేశం ఉందన్నారు, ఆ జిల్లాకు చెందిన మంత్రిగారితో కలిసి ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి మాట్లాడతామన్నారు. నేను ఉన్న పళంగా అడిగేది ఏమిటంటే పాల ఉత్పత్తిదారులకు ఇవ్వవలసిన బకాయిలు వెంటనే ఇస్తారా, లేదా? ఇక ఎవర్నైతే జీతభత్యాలు

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (1) పొగ్గుటూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

లేకుండా చాలా కాలంగా ఇబ్బందిపడుతున్నారో వారికి జీతభత్యాలు ఇస్తారా లేదా? ఈ రెండు సమస్యలకు సమాధానం చెప్పమంటే ఇంకోసారి సమావేశం పెట్టుకొందామంటే ఎట్లా? మీరు శాసనసభా సమావేశాలను కుదించి ఎన్నికల గురించి ఆలోచిస్తుంటే ఇక ఈ సమస్య పరిష్కారానికి ఎప్పుడు సమయం ఇస్తారు? ఇది చాలా తీవ్రమైన సమస్య కాబట్టి మంత్రిగారు ఇక్కడే సమాధానం చెప్పాలి. అంతేతప్ప తప్పించుకొని వెళ్లడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. గతంలో కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోటి రూపాయలు మంజూరుచేస్తూ జీ.ఓ. ఇచ్చారు. ఈలోగా ప్రభుత్వం మారిపోయి మీరు అధికారంలోకి వచ్చారు. ఈ రోజు మీరు అధికారంలోకి వచ్చారు కాబట్టి సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత మీపై ఉంది. ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాకు ప్రజల వద్దకు పాలన కార్యక్రమం సందర్భంగా వెళ్లినప్పుడు చెప్పారు. చంద్రబాబునాయుడుగారు చెప్పింది అమలు అవుతుందని ప్రజలు వారిపట్ల నమ్మకంతో ఉన్నారు. కాబట్టి మేరు చెప్పిన విషయాలను మరచిపోయి ఆ సమస్య కోర్టులో ఉందని మాట మార్చి మాట్లాడడం సబబు కాదు. మంత్రివర్యులు పేద్దాదర్‌రావుగారు అంటే మా అందరికీ చాలా గౌరవం ఉంది, వారు చాలా అనుభవజ్ఞులు. ప్రతిపక్షంలో వున్నప్పుడు దర్జాగా వాదించారు. ఈ రోజు అధికారంలోకి వచ్చిన తరువాత వారు వారి బాధ్యతను నిర్వర్తించవలసిన అవసరం ఉంది. వారు వ్యవసాయదారులపై, పేదలపై ప్రేమ ఉన్నవారు. కాబట్టి ఈ సమస్యపై ఇప్పుడే జవాబు చెప్పాలి. ఉత్పత్తిదారులకొరకు ఎంత కేటాయిస్తారు, ఎన్ని రోజులలో ఇస్తారు అనేది దయచేసి ఇప్పుడే చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కోదండరెడ్డిగారిని మనసారా అభినందిస్తున్నాను. ఎందుకంటే వీన్ని వారు లేనపుడు వారి పార్టీవారు ప్రజల వద్దకు పాలన సందర్భంగా ముఖ్యమంత్రిగారు ప్రజల వద్దకు వెళ్లారు కాని, ఏమీ సాధించలేదు, ప్రజలు మోసపోయారని ఎలిగేషన్స్ వేశారు. కానీ ఈ రోజున చంద్రబాబునాయుడుగారి పరిపాలనలో ఎంతో కొంత జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారని మనసారా వారు అన్నారు ప్రజల వద్దకు పాలన సందర్భంగా సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పినందుకు వారిని మనసారా అభినందిస్తున్నాను. కాని వారు ఇంకో విషయం కూడా చెప్పారు. కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు కోటి రూపాయల జీ.ఓ. ఇచ్చారని వారు చెప్పారు. These losses started accumulating from the year 1992-93 onwards. They were very much there in the year 1991-92 also. లాసెస్ ఎక్యూమ్‌లేట్ అవుతూ వస్తోంటే ఆ రోజునే అధికారంలో వున్న రఘీంద్రారెడ్డిగారు, వరదరాజులరెడ్డిగారు వారి ప్రభుత్వంతో చెప్పించి పే చేయించవలసి వుండింది కదా? కానీ పే చేయించలేదు....

(అంతరాయం)

I am not yielding, Sir. I very sportively heard what he has said. సర్, వారు వెళ్లిపోయేముందు కోటి రూపాయలు ఇచ్చామన్నారు. I would like to remind Mr. Kodanda Reddy, my learned friend ..... 654 కోట్ల రూపాయలమేరకు తెల్లకాగితాలపై జి.ఓ.లు ఇచ్చారు, అవి యాన్యువల్ ప్లాన్‌లో లేవు; There was no possibility of paying. 654 కోట్లలో ఈ రోజు వరకు కోటి రూపాయలు కూడా పే చేయలేదు. డబ్బు ఇవ్వడానికి అవకాశంలేని అలాంటి జి.ఓ.లను ఇచ్చి జి.ఓ.లను ఇచ్చామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. మీరూ, మేమూ కలిసి నాలుగు సంవత్సరాలు ఉండాలి. మీరు ఎన్నికలకు వెళ్ళాలనే తొందరలో ఉన్నారు. నేను మనవిచేసేది Government is not bound for the losses as per the agreement. అయినాసరే రైతులను ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 18 కోట్ల రూపాయలు యూనియన్ నుంచి రైతులకు రావున్న బకాయిలను ఇప్పించాలని ప్రయత్నం చేశాం. సంబంధిత మినిస్టర్ వీరారెడ్డిగారు వచ్చాక ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి ఆలోచిస్తాము. అంతకన్నా ఇప్పుడు చెప్పడం బాగుండదు. When the main Writ Petition is pending before the Court, I just cannot answer it.

(అంతరాయం)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:– అధ్యక్షా ...(Continued interruptions)

Mr. Speaker:- You have taken sufficient time. Please cooperate with the Chair. There are two matters u/r 304. Carrying liquor from Bidar by the Private Secretary in Marketing Minister's Car. Sri P. Janardhan Reddy Garu. Already one hour is over. You have sufficiently demanded the Government and the Government has come forward with whatever is possible.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:– ఏదో ఒక పరిష్కారం చెప్పండి. మా సమస్యలను దాటవేస్తున్నారు .... (Continued interruptions)

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టింకి తేసుకురాబడిన విషయములు: (1) హ్యార్మ్‌టూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

Mr. Speaker:- Second 304. No please, I am not allowing any one. Please take your seats. To raise the issue on the Floor of the House is your right. You have demanded sufficiently. Government has come forward to some extent. Afterwards it is left to you. I am going to the next 304. Please cooperate with the Chair.

(తేవ్ర అంతరాయము)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- ఆకలితో చచ్చిపోతున్నారు. మాకు ఏదో ఒక హామీ ఇచ్చేదాక సభ జరగనివ్వము ....

Mr. Speaker:- Please .. .There is lot of business. One 304 cannot be taken for a long time.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి పోడియంలోకి వచ్చారు.)

11.30 ఉ. శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- మంత్రిగారి నుంచి ఒక నిర్దుష్టమైన హామీ కావాలి. అసెంబ్లీలో కూడా హామీ ఇవ్వకపోతే ఎలా?

(Sri M. Kodanda Reddy, Dr. D.L. Ravindra Reddy, Sri D. Nagender stood at their respective seats)

Mr. Speaker:- Hear me first. You have addressing Sri M. Kodanda Reddy personally requested me to get it posted for today. You have personally requested me to take it at the first instance. On your request I have taken it up. You have raised the issue and the Minister has replied. You have taken long time.

(Interruptions from the Congress Benches)

We cannot compel the Government or the Minister. There are democratic methods to sort out the issues. Don't kill the time of the House.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, తమరు దయతో ఈ సమస్యను చర్చించడానికి అంగీకారం తెలిపారు. మాకు పర్మిషన్ ఇచ్చారు. చాలా సంతోషం. మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సమస్య తీవ్రతను గమనించి మీరు ఇచ్చారు. సర్ ఇంతకు ముందు మీరు లోపల ఉన్నారు. మంత్రిగారిని పదే పదే అడిగాము. మేము రెండు విషయాలు అడిగాము. జీతభత్యాలు ఇవ్వమని. ప్రొడ్యూసర్స్ - పాల ఉత్పత్తిదారులెవరయితే ఉన్నారో వారి బకాయిలు ఇవ్వమని అడిగాము. ఆ మాట ఇప్పటివరకు చెప్పకుండా దాట వేశారు. మీరు డైరెక్షన్ ఇవ్వండి.

Mr. Speaker:- I cannot give direction. (addressing the Minister for Panchayat Raj) Do you want to repeat any thing?

శ్రీ కె. విద్యాధరరావు:- సర్ నేను చెప్పవలసింది అంతా స్పష్టంగా చెప్పాను. మా ముఖ్యమంత్రిగారు ఏదయితే హామీ ఇచ్చారో, ఆ హామీ నెరవేర్చడానికి ఇప్పటికీ మేము సిద్ధంగా ఉన్నాము. అది నెరవేరాలంటే మనం అందరమూ కలసి కూర్చుని ఆ యూనియన్‌కు ఏ విధంగా మేలు జరుగుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. మీ సహకారం కావాలి. మీరు మేము కలసి ఒక నిర్ణయానికి రావాలి. We will stand by the financial commitment given by the Hon'ble Chief Minister. It will be released and paid to them.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- ఈ సమాధానంతో మేము తృప్తి పడము. రైతులకు న్యాయం జరగదు.

(Sri N. Varadarajula Reddy, Sri M. Kodanda Reddy, Sri Y.S. Vivekananda Reddy went to the podium)

Mr. Speaker:- The Government has replied sufficiently. You can take other course of action. Kodanda Reddy garu it is not good. Please take your seats first.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- మీకు కావాలన్న హామీలు ఇవ్వకపోతే మేము ఏమి చేస్తాము?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, 50 లక్షల రూపాయలు ఇస్తామని జి.ఓ. రిలీజ్ చేశారు. ఈ డబ్బు రిలీజ్ చేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. దానిలో

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (1) హార్డ్‌టూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

రూ. 25 లక్షలు రైతులకు, రూ. 25 లక్షలు కార్మికులకు అని నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుచేత రూ. 50 లక్షలు ఇమీడియట్‌గా రూ. 25 లక్షలు పాల ఉత్పత్తిదారులకు, రూ. 25 లక్షలు కార్మికులకు ఇవ్వమన్నాము. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి సమయాన్ని ఫిక్స్ చేయమనండి. మంత్రిగారు వేరే విధంగా అపార్థం చేసుకుంటున్నారు కానీ నా ఉద్దేశ్యం ఒక్కటే. ఈ ఫ్యాక్టరీని రివైవ్ చేయాలి. హెరిటేజ్ ఫుడ్స్‌లో కలుపుకోమని ఎందుకన్నానంటే మీరు లిక్విడేటర్‌ను అపాయింట్ చేశారు. కాని మళ్ళీ రాజకీయ వత్తిడుల వల్ల ఆపారు. ఈ ప్రాసెస్ అంతా పూర్తి అయ్యేసరికి సంవత్సరం, రెండు సంవత్సరాలు పడుతుంది. ఈలోగా పాల ఉత్పత్తిదారులు, కార్మికులు చచ్చిపోతారు. ముఖ్యమంత్రిగారితో ఎందుకు విజ్ఞప్తి చేస్తున్నానంటే హార్సిజరల్ పద్ధతిలో చాలా టైం పడుతుంది. ప్రభుత్వం ఇంటరెస్ట్ తీసుకుంటే కనీసం 2, 3 నెలల్లో సెటిల్ అవుతుంది. మీరు తీసుకోవడమో లేకపోతే వేరే వాళ్ళకు ఇవ్వడమో, లేకపోతే దానిని ఏ విధంగా రివైవ్ చేయాలో చేయమని దానికి చెప్పాను కాని వేరే ఉద్దేశ్యంతో చెప్పలేదు. సీరియస్‌గా తీసుకుని రూ. 50 లక్షలతో రూ. 25 లక్షలు పాల ఉత్పత్తిదారులకు, రూ. 25 లక్షలు కార్మికులకు ఇవ్వండి.

Sri K. Vidyadhara Rao:- Speaker Sir, I am very serious in mentioning the facts. I am answering the questions with true spirit with which the Hon'ble Members are asking.

Mr. Speaker:- More than one hour is taken for this 304. I have to take up the rest of the business listed for the day.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను ఇందాకే రవీంద్రారెడ్డిగారికి కోదండ రెడ్డిగారికి, వరదరాజులురెడ్డిగారికి వివేకానందరెడ్డిగారికి చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఏరయితే హామీ ఇచ్చారో అందులో రూ. 25 లక్షలు రైతులకు ఇచ్చి రూ. 12.50 లక్షలు సాలరీస్‌కు ముందు పే చేయండి, తరువాత దానిని ఏ విధంగా రివైవ్ చేయాలో ఆలోచన చేయమని రవీంద్రారెడ్డిగారు సలహా ఇచ్చారు. వారికి పరిపాలనా అనుభవం ఉంది. రూ. 13.80 కోట్లతో కూడి ఉంది కేవలం రూ. 37.50 లక్షలు ఇమీడియట్‌గా పే చేసేందుకు నిర్ణయం తీసుకుంటే రాజకీయ లబ్ధి కోసం చేసిన వాళ్ళమే కాని నిజంగా యూనియన్ రివైవ్ చేసిన వాళ్ళం కాదు. ఇందాకే సజెస్ట్ చేశాము. Let us all sit together, discuss the problem and settle the issue. మీ ఆలోచన కావాలన్నాము. లిక్విడేటర్‌ను అపాయింట్ చేసి రాజకీయ వత్తిడుల వల్ల నిలుపుదల చేశారన్నారు. మీరేమయినా భావించండి. కాని మంచి ఉద్దేశ్యంతో, దానిని

ఏ విధంగా సరి చేయగలుగుతాము? మొత్తం రూ. 82 లక్షలు రైతుకు బకాయిఉన్నాము రూ. 133 లక్షలు కార్మికులకు ఇవ్వవలసి ఉంది. ఇవన్ని ఏ విధంగా పే చేయగలుగుతాము అన్న ఆలోచన ప్రభుత్వానికి ఉంది. కాబట్టి మీరు, మేము ముఖ్యమంత్రిగారితో కూర్చుని సమావేశం ఏర్పాటు చేసుకుని రేపు వత్తిడులు తగ్గాక మంచిగా ఆలోచన చేసి చేద్దాము. కాదూ ఈ రూ. 50 లక్షలు వీడుదల చెస్తే ఉపయోగం ఉంటుంది అంటే మీరు మేము కలసి అనుకుంటే వెంటనే రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. వుయ్ స్టాండ్ బై వర్డ్ నేను ఇందాకే చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఏదయితే హామీ ఇచ్చారో రూ. 50 లక్షలకు జీ.ఓ. ఇచ్చారో దానిని వెంటనే రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాని అది తాత్కాలికంగా పేస్‌మేల్‌గా చేస్తే you will not achieve results అని దయచేసి దూరదృష్టితో ఆలోచించి ఇంతటితో ఈ సమస్యను ముగించి నెక్స్ట్ ఐటెం తీసుకోమని కోరుతున్నాను.

Mr. Speaker:- I have given more than one hour time for this 304. You should understand the problem. We are short of time. If you prolong this issue, I may not be able to take up other 304s.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, వన్ మినిట్. విత్ యువర్ కైండ్ పర్మిషన్. మినిస్టర్‌గారు చాలా చెప్పారు. కాని అసలుది చెప్పలేదు. చాలా సీరియస్‌గా చెప్పారు. సిన్సియర్‌గా చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:- పాయింట్ చెప్పండి. టైం చాలా అయింది. ప్రాబ్లమ్ తెలుసు కాబట్టి .....

శ్రీ కె. బాపిరాజు:- మీకు కూడా కోపం వస్తే మేము ఏమి చేయాలి? ఇప్పటి వరకు మీరు శాంతమూర్తి అని పేరు పొందారు. మీరు పొందరపడతారా?

Mr. Speaker:- If you kill the time of the House, I may not take the rest of the 304s.

శ్రీ కె. బాపిరాజు:- ఐ వాంట్ టు గివ్ సొల్యూషన్. రూ 50 లక్షలకు ఏ జీ.ఓ. ఇచ్చారో ఇమీడియట్‌గా రిలీజ్ చేయడం, మిగతా దానికి ముఖ్యమంత్రిగారిని కలుస్తాము అన్నారు కదా, అది ఈ అసెంబ్లీ అయ్యే లోపల కూర్చోమని చెప్పండి. రూ. 50 లక్షలు రిలీజ్ చేయండి. ఇన్ని జీ.ఓ.లు ఇచ్చామని నిన్న ఇంత రచ్చ చూపించారు. జీ.ఓ. ఒక చేతిలో పొమ్మ ఒక చేతిలో పట్టుకుని చేయాలి. జీ.వో. లు ఇవ్వి ఎందుకు?

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (1) వొగ్గుమూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

శ్రీ కె. విద్యాధరరావు:– మా బాపిరాజుగారికి ఆవేశం ఎక్కువ. మాట్లాడాలి అనుకున్నది మాట్లాడలాడు తప్ప ఆలోచన లేదు. సర్, రవీంద్రారెడ్డిగారు కోరారు. రూ. 50 లక్షలు సిద్ధంగా ఉన్నాయి. We stand by our G.O. We are prepared to honour our G.O.

11.40 ప్ర. రూ. 50 లక్షలు యివ్వము అని నేను చెప్పలేదు. చేతిలో అధికారం వుంది కాబట్టి దిస్కట్టు పంపినట్టు పంచాలనేది నా ఉద్దేశ్యం కాదు. డబ్బు సద్వినియోగం కావాలి మేము, మీరు కలిసి ఆలోచించి ఒక నిర్ణయం తీసుకొని అమలు చేద్దామని అన్నాను. డబ్బు యివ్వము అని అనలేదు.

శ్రీ కె. బాపిరాజు:– రూ. 50 లక్షలకు సంబంధించిన జీవో ఎందుకు యిచ్చారు. ముందు ఎమౌంట్ రిలీజ్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:– మీ ప్రభుత్వంలో రూ. 1 కోటి రూపాయలు విడుదల చేస్తామని జీవో యిస్తి, విడుదల చేయకుండా వూరుకుంది మీరు.

మిస్టర్ స్పీకర్:– 304 తీసుకుందాము.

శ్రీ యస్. వరదరాజులరెడ్డి:– అధ్యక్షా, ముందు యిది కానీయండి. ఆ తరువాత 304 తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:– 304 తీసుకుందాము. బి. వెంకటేశ్వరరావుగారూ, మాట్లాడండి.

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి:– ముందు రూ. 50 లక్షలు రిలీజ్ చేయమనండి. ఆ తరువాత మిగతావి ఆలోచిద్దాము.

Mr. Speaker:- Issues cannot be sorted out on the Floor of the House. Please take your seat. I have sufficiently allowed.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ 304 కు సంబంధించి మాకు ఆన్సర్ రాలేదు.

Dr. N. Janardhan Reddy:- I was given information only yesterday night. It is under cyclostyle. I got the report. I will read out the statement.

మిస్టర్ స్పీకర్:– వెంకటేశ్వరరావుగారూ, మీరు మాట్లాడండి. తరువాత ఆన్సర్ ఇస్తుంది.

(శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి, శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి ముందు ఈ సమస్య తేల్చవలసిందిగా పట్టుపట్టారు)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:– ముందు మా సమస్య తేల్చండి. నేమ్ చేస్తారేమో చేయండి.

Mr. Speaker:- This is not the forum for settlement of the issue.

(Interruptions)

Hear me first. You can raise the issue. On your request I have posted it for today. You are not supposed to take long time. The Minister has categorically told that he would hold a meeting. He assured the House also that he would held a meeting which you can attend and you can raise your demands. This is not the forum to settle the disputes.

(Interruptions)

I have to take action against you. Please take your seat.

Sri P. Ashok Gajapathi Raju:- I have a submission. As the material i.e., copies are under cyclostyle for the second 304 and the statement is ready with the Minister, the Minister may be allowed to read the statement and then the Members can start the debate.

Mr. Speaker:- That is with regard to the second 304.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం రూ. 50 లక్షలు యిచ్చినా ఏమీ కాదు. తరువాత ఆలోచిద్దాము అని అన్నారు. ముఖ్యమంత్రిగారు కడప

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (1) పొద్దుటూరు మిల్క్ ఫుడ్స్ వారు ఉద్యోగులకు జీతాలను, పాల ఉత్పత్తిదారులకు బకాయిలను చెల్లింపకుండుటను గూర్చి.

వచ్చినప్పుడు రూ. 50 లక్షలు యిస్తామని ఎనౌన్స్ చేశారు. ఈ రూ. 50 లక్షలు చాలదని, ఆ ఫ్యాక్టరీని రివైవ్ చేయడానికి మనమంతా కూర్చుని చర్చిద్దామని మేము అన్నాము. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే 'యిప్పుడు ఈ విషయం చర్చించవలదు. రూ. 50 లక్షలు లోన్‌గా యిస్తున్నాను. పాల ఉత్పత్తిదారులు, కార్మికులు కలిసి ఏమైనా చేసుకోండి అని చెప్పారు. మంత్రిగారు దీన్ని ట్విస్ట్ చేస్తున్నారు. పాల ఉత్పత్తిదారులకు, కార్మికులకు రూ. 50 లక్షలు పే చేయమనండి. ఆ తరువాత మంత్రిగారు ఫిక్స్ చేసిన డేట్‌కు అందరం కూర్చుని చర్చిద్దాము. అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు సభలో లేరు.

Mr. Speaker:- He will come later. Mean while, we will go to the next subject.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మొదటి 304 వాయిదా వేశారా?

మిస్టర్ స్పీకర్:- సెట్‌మెంట్ వచ్చిన తరువాత తీసుకుందాము. లేదా రేపటికి వాయిదా వేస్తాను.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి:- పంచాయతీరాజ్ మంత్రిగారిని జవాబు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పింది అర్థం చేసుకోవాలి. మినిస్టర్‌గారు బయటకు వెళ్ళారు. వచ్చాక మాట్లాడతారు. దయచేసి కూర్చోండి. బాల్‌రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇందాక లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు చాలా సీరియస్‌గా అసెంబ్లీలో హౌస్ కమిటీలను గురించి మాట్లాడారు. ఇది చాలా బాధాకరం అయిన విషయం. ఆయన యింగ్లీష్‌లో బ్యూటిఫుల్‌గా మాట్లాడారు. శాసనసభలో మనకు ఈ రకంగా స్టేట్‌మెంట్ అందకపోతే దిక్కు లేకుండా వుంది. ఇక హౌస్ కమిటీకి ఎక్కడ దిక్కు వుంటుందో చెప్పవలసిందిగా అశోక గజపతిరాజుగార్ని కోరుతున్నాను. ఆయన సీరియస్‌గా గవర్నమెంట్ పవంతా తానే చేసినట్లు రియాక్ట్ అయినారు. I want to see this reaction to this.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సభలోకి వచ్చారు. ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి ఏమన్నా అడిగివచ్చారేమో.

శ్రీ కె. విద్యాధరరావు:– 304 తీసుకున్నారని నేను ఇంజనీర్స్‌తో మీటింగ్ వుంటే ఎళ్లాను

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి. ముఖ్యమంత్రిగారు కడప వచ్చినప్పుడు రూ. 50 లక్షలు యిచ్చినంతమాత్రాన ఆ ఫ్యాక్టరీ నడవదనీ, దీర్ఘకాలికంగా ఏ రకంగా నడపాలనేది అందరం కూర్చుని ఆలోచిస్తే మంచిదనీ నేను చెప్పాను. అప్పుడు ముఖ్యమంత్రిగారు, వీరారెడ్డిగారు తమ జీల్లాలో వుందనీ, డబ్బు యివ్వమనీ కోరారనీ, అందువల్ల రూ. 50 లక్షలు యిస్తున్నట్లు తెలిపారు. పాల ఉత్పత్తిదారులు కార్మికులు కలిసి నడపవలసిందిగా ముఖ్యమంత్రిగారు కోరారు. ముంత్రిగారేమో మరలా మాట్లాడతామని అంటున్నారు. రూ. 25 లక్షలు పాల ఉత్పత్తి దారులకు, రూ 25 లక్షలు నిర్ణయించిన మేరకు డబ్బు యివ్వవలసిందిగా కోరుతున్నాను ఆ తరువాతనే కూర్చొని మాట్లాడదాము. అదయినా ప్రకటించమనండి. రూ. 50 లక్షలు యివ్వకుండా మాటలు చెబితే ఎలా?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, కనీసం రవీంద్రారెడ్డిగారయినా అర్థం చేసుకుంటారనుకుంటున్నాను. నేను 50 లక్షల రూపాయలు యివ్వము అని అనలేదు. As the Minister for Animal Husbandry is not well, I am answering this question. The department officials told me that there was a clear understanding that this Rs. 50.00 lakhs will be utilised. Out of this Rs. 50.00 lakhs, Rs. 25.00 lakhs will be paid to the milk purchasers, Rs. 12.50 lakhs will be used as working capital and Rs. 12.50 lakhs will be earmarked for meeting expenditure towards salaries. If the workers are prepared to give an irrevocable agreement that they will work with 50% salaries till the arrears are washed off which are due the milk producers.... ఆ కండిషన్ మీద రూ. 50 లక్షలు యివ్వడానికి అంగీకరించినామని డిపార్ట్‌మెంట్ వారు నాతో చెప్పడం జరిగింది. మినిస్టర్‌గారు యిప్పుడు లేరు. వస్తారు. మినిస్టర్‌గారు, మీరు, నేను కూర్చొని రూ. 50 లక్షలు సద్వినియోగం అయ్యే విధంగా చూద్దాము. రూ. 50 లక్షలు యివ్వడానికి వెనక్కుపోము. రూ. 11 కోట్ల 80 లక్షలకు సంబంధించి సమస్య వున్నది. ఈ డబ్బు యిచ్చినంతమాత్రాన సమస్య పరిష్కారం కాదు. లేదా యివ్వండి అంటే యిస్తాము.

(ఇవ్వేయండి అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి కేకలు)

రవీంద్రారెడ్డిగారు ఎలక్షన్ కొరకు యివ్వండని అనవచ్చు· నేను యివ్వను అనడం లేదు మీతో కలిసి కూర్చొని మాట్లాడితే తప్పు ఏమిటి?

శ్రీ ఎన్· వరదరాజులరెడ్డి:– డేట్ ఎనౌన్స్ చేయండి·

శ్రీ కె· విద్యాధరరావు:– యాసిమల్ హజ్మెండరీ మినిస్టర్‌గారితో కన్సల్ట్ చేసి చెబుతాము·

(2) హైదరాబాదు, ఆసీఫ్‌నగర్‌లోని జేబాబాగ్‌లో జరిగిన శ్రీ సత్యనారాయణ హత్యను గూర్చి

11·50 ఉ· శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, జేబాబాగ్ నా నియోజకవర్గంలో వుంది· జేబాబాగ్‌లో యిప్పటికీ ఉద్రిక్త పరిస్థితి ఉంది· గత సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో జరిగిన సంఘటనలను మరొకసారి తమ దృష్టికి తేసుకురాదలచుకున్నాను· హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, వివాదస్పదమైన స్థలంలో యిప్పటికీ ప్రార్థనలు కొన సాగిస్తున్నారు· ఆ స్థలంలో ప్రార్థనలు జరపకూడదని, హైకోర్టు క్లియర్‌గా డైరెక్షన్ యిచ్చినప్పటికీ ప్రార్థనలు జరుపుతున్నారు· అది హరిజనులకు చెందిన స్థలమనీ, అక్కడ కమ్యూనిటీ హాలు వుండాలని కోర్టు ఉత్తర్వులు యిచ్చినప్పటికీ పట్టించుకోకుండా, ఒక వైపు ప్రభుత్వం, మరొకవైపు పోలీసు అధికారులు, మరొకవైపు జిల్లా కలెక్టర్ ప్రవర్తించడం శోచనీయం· దాని పర్యవసానంగానే ఈ మధ్య ఒక హత్య జరిగింది· ఈ యిస్యూలో ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను· గతంలో కూడా పలుమార్లు ముఖ్యమంత్రిగారి దృష్టికి తేసుకువచ్చాము· హరిజనుల స్థలం హరిజనులకు యివ్వాలి· కోర్టు ఉత్తర్వులు పాటించాలి అని పదే పదే చెబుతున్నప్పటికీ ముస్లింలు ప్రార్థనలు జరుపుకోవడానికి అనుమతిస్తున్నారు· కోర్టు ఆర్డర్స్‌ను పాటించకుండా, ఆ ఆర్డర్స్‌కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రవర్తిస్తే అక్కడ రక్షణ ఏ విధంగా వుంటుంది? రోజూ 10, 15 మంది ముస్లింలు నమాజు చేసే ప్రార్థనా స్థలానికి వెయ్యి మంది పోలీసులను కాపలా పెడుతున్నారు· అందువల్ల హరిజనులకు రక్షణ లేకుండా పోతున్నది·

గత ఆదివారం ఇండియా – ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్ జరిగింది· శ్రీలంక, ఆస్ట్రేలియాల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు గెలిచింది· ఆ సందర్భంగా కొంతమంది పాకిస్తాన్ ఏజెంట్లుగా వ్యవహరించే సంఘ విద్రోహులు, శ్రీలంక గెలిచిన సందర్భంగా జేబాబాగ్‌లోని హరిజనులపైన అత్యాచారాలు చేయడానికి ఒక పథకం ప్రకారం మారణాయుధాలను ధరించి

యువకులను బెదిరించడం జరిగింది. రాత్రి పదిన్నర గంటల సమయంలో రేడియంట్ మోటర్ సమీపంలో ప్రేమ్‌కుమార్, రాములు, నర్సింగ్ అనే ముగ్గురు యువకులు మాట్లాడుకుంటున్న సమయంలో రెండు స్కూటర్స్‌పైన వచ్చిన ముగ్గురు వ్యక్తులు వచ్చి, మారణాయుధాలు ధరించి వారిని హత్య చేయడానికి ప్రయత్నించారు. వారు ప్రాణభయంతో ఇళ్లలోనికి పారిపోయారు. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి రెండు నెలల క్రితమే జేబాబాగ్‌లో ఒక ఇంటికి కిరాయికి వచ్చాడు. ఆతనికి 20 రోజుల క్రితమే వివాహం జరిగింది. ఈ ఘర్షణలను గురించి ఇంటికి తెలియచెప్పడం వల్ల 19 రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ఆ దారిలో వచ్చి వుండగా, సంఘవిద్రోహులన్న వారు, పాకిస్తాన్ ఏజెంట్లు, ఎట్టి పరిస్థితుల్లోను పొందువులను వదలకూడదు, హత్య చేయాలి అనే సంకల్పంతో ఆరుగురు కలిసి అతన్నిదారుణంగా హత్య చేయడం జరిగింది. హత్య చేసిన తరువాత, ఉద్రిక్త పరిస్థితులను కల్పించడం కోసం బాబా, కరీమతుల్లా అనే వ్యక్తులు కారకులయ్యారు. రౌడీషీటర్ ఆసీఫ్ నాయకత్వంలో ఫైజల్, సలీం, అంజాద్ మొదలైన వారు సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడ్డారు. వీరిలో సలీం పాస్ డబ్బా వ్యక్తి ఇటువంటి వారిని ముందు జాగ్రత్త చర్యగా అరెస్టు చేయవలసిన బాధ్యత పోలీసులకు వుంది. అయినప్పటికీ వారిని అరెస్టు చేయలేదు. ఇందులో భాగస్వామ్యం వున్న తొమ్మిది, పది మంది వ్యక్తులలో ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు ఏ విధంగా ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తోందనేది తమ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో కూడా జేబాబాగ్‌లో అనేక మర్డర్లు జరిగాయి. ఆ మర్డర్స్‌లో అసీఫ్ అనే వ్యక్తి ఉన్నప్పటికీ ఇంత వరకు అతన్ని అరెస్టు చేయకపోవడానికి, అతన్ని తప్పించడానికి కారణం పోలీసులు, సంఘ విద్రోహులు స్థానికంగా వున్న విద్రోహులు కలిసి పనిచేయడమే. రాత్రికి రాత్రే సిటీలో వున్న యంఐయం, యంబీటి నాయకులు అక్కడకు రావడంవల్ల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు, స్థానికంగా వున్న వ్యక్తులు వారించడం వల్ల ఒకరి తరువాత ఒకరుగా వారు వెళ్లిపోవడం జరిగింది. జేబాబాగ్‌లోను, చుట్టుప్రక్కల ఉన్న ముస్లింలు, హరిజనులను కాల్చిపారవేయాలని, ఒక్క ఇల్లు కూడా మిగలకుండా హరిజనులను తరిమి కొట్టాలని, ఒక మాజీ ఎం.ఎల్.ఏ., సయ్యద్ సజ్జాద్ ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసం చేయడం జరిగింది. ఎంఐయం, యంబీటి పార్టీలవారు రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో వుంచుని ముస్లింలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేసి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడానికి, హైదరాబాదు పాతబస్తీలో నెలకొన్న ప్రశాంతతను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అదేరోజు సిటీలోని యితర ప్రాంతాలలో శాంతిభద్రతలను భగ్నం చేయడానికి చేసిన ప్రయత్నాలను కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. శ్రీలంక జట్టు క్రికెట్ మ్యాచ్‌ను గెలవడాన్ని ఆసరాగా తీసుకొని, పాకిస్తాన్ ఏజెంట్లుగా వ్యవహరించే వ్యక్తులు హైదరాబాదు నగరంలో విచ్చుపెట్టడానికి, హిందూ ముస్లిం మత సంఘర్షణలను రెచ్చగొట్టడానికి, కర్ఫ్యూ తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్కత్‌పూరాలో అశోక్ అనే 40 సంవత్సరాల

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (2) హైదరాబాదు ఆసీఫ్‌నగర్‌లోని జేబాబాగ్‌లో జరిగిన శ్రీ సత్య నారాయణ హత్యను గూర్చి.

వ్యక్తిని ముంచగులు మారణాయుధాలతో పొడవడం జరిగింది. అతనిపై హత్యా ప్రయత్నం జరిగింది. ప్రస్తుతం అతను ఉస్మానియా ఆసుపత్రిలో ప్రాణభీతితో చికిత్స పొందుతున్నాడు. అదేవిధంగా నాంపల్లిలో వెంకట్ అనే వ్యక్తి బజారులో పోతూ వుండగా, 11 గంటల రాత్రి పూట మారణాయుధాలతో హత్య చేయడానికి ప్రయత్నించారు. అతను ఆసుపత్రి పాలయ్యాడు. ఈ రకంగా పథకం ప్రకారం శ్రీలంక జట్టు గెలిచిన సందర్భంగా పాత పగ్గాలతో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించడం జరిగింది. ఇండియా జట్టు పాకిస్తాన్ జట్టుపై సాధించిన సందర్భంలో లంగర్‌హౌస్ ప్రాంతంలో కొందరు టపాకాయలు పేల్చితే కొంతమంది సంఘవిద్రోహులు స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసి, టపాకాయలు కాల్చడం వల్ల తమ బట్టలు కాలిపోయాయని దురుద్దేశంతో తప్పుడు రిపోర్టు ఇవ్వడం జరిగింది. పోలీసులు మతతత్వంతో కేసులు పెట్టడం కూడా జరిగింది. శ్రీలంక జట్టు భారత్ జట్టును ఓడించినప్పుడు పాతబస్తీలోని కొంతమంది ముస్లింలు పాకిస్తాన్ ఏజెంట్లుగా ప్రవర్తించి, టపాకాయలు కాల్చడం, ఉద్రిక్తపరిస్థితులను కల్పించడం జరిగింది. హిందువులపైన జరుగుతున్న దౌర్జన్యాలను, అఘాయిత్యాలను అరికట్టలేకపోవడానికి కారణం ఏమిటి? అరికట్టలేకపోవడం ఎంతవరకు సబబు? ఇండియా గెల్చినందుకు హిందువులు టపాకాయలు కాలుస్తే, వారిని అరెస్టు చేయడం, ముస్లింలు టపాకాయలు కాలుస్తే అరెస్టు చేయకపోవడం, వీటన్నింటికీ కారణం ఏమిటి?

Mr. Speaker:- Don't refer to religions and castes.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- అధ్యక్షా, వారికి (యంఐయం, యంబీటి) రెండు గంటలు అవకాశం యిచ్చారు. మాకు యివ్వరా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సిటీలో శాంతిభద్రతలు వుండాలా, వద్దా?

Mr. Speaker:- Don't refer to religions. Let us not provoke the House. రిలేటియన్‌ను రిఫర్ చేయవద్దు జరిగిన యిన్సిడెంట్ గురించి చెప్పండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వ వివరణను తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. 2 000 చదరపు గజాలు హరిజనుల భూమి ఉంటే 972 చదరపు గజాలని సెటిల్‌మెంట్‌లో యిచ్చారు. జేబాబాగ్‌లో ప్రశాంత వాతావరణం ఏర్పడుతున్న తరుణంలో, క్రికెట్ ఆటను సాకుగా తీసుకొని అక్కడ వున్న కొంతమంది సంఘ విద్రోహులు పాకిస్తాన్ ఏజెంట్లుగా ప్రవర్తించి, శాంతిభద్రతలకు ముప్పుతెస్తే పోలీసులు అరికట్టలేకపోవడానికి వారి అసమర్థతే కారణం. పాతబస్తీన్ని పాకిస్తాన్ చేస్తామని కొంతమంది చెబుతున్నారు.

అటువంటి వారిని అణచివేయాలి. స్టేట్‌మెంట్‌లో 972 గుడిసెలు అని యిచ్చినందుకు హోం మంత్రిగారిని వివరణ యివ్వవలసిందిగా కోరుతున్నాను. తప్పుడు సమాచారం సభకు అందించడం మంచిది కాదు. ఈ 2,000 చదరపుగజాల స్థలం హరిజనులది. ఆ స్థలం ఆట స్థలం మరియు కమ్యూనిటీ హాలు కొరకు కేటాయించబడింది. నమాజు చేయడం కానీ, మసీదు కట్టడం గానీ కూడదని హైకోర్టు ఉత్తర్వులు యిచ్చినది. అక్కడ నమాజు జరగకుండా హోం మినిస్టర్‌గారు ముందుమొదట చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అమాయకుడయిన సత్యనారాయణ పేదవాడు. పొట్టకూటికోసం మచిలీపట్నం నుండి యిక్కడకు వచ్చారు. మిఠాయి దుకాణంలో పనిచేస్తున్న ఆ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. అతని భార్య కూడా అభాగ్యురాలుగా మిగిలిపోయింది. ఆమెకు తల్లిదండ్రులు లేరు. ఆమెకు హోం గార్డ్ ఉద్యోగం యిస్తామని పోలీస్ కమిషనర్ అప్పారావుగారు అన్నారు. ఆమెకు వెంటనే ఆ ఉద్యోగం యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. ఆ కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. గతంలో మతకలహాలు జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రకటించిన మత సంఘర్షణలలో చనిపోయిన కుటుంబాల వారికి రూ. 2 లక్షలు, రూ. 3 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది. 17వ తేదీనాడు సంఘటన జరిగినా ఈనాటి వరకు ముఖ్య మంత్రిగారు ఎక్స్‌గ్రేషియా ప్రకటించకపోవడం శోచనీయం. ఇటువంటి పక్షపాత ధోరణి ముఖ్యమంత్రిగారు అవలంభించడం సమంజసం కాదు. వెంటనే రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. అతని భార్యకు ఉద్యోగం యివ్వాలి. జేబాబాగ్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అక్కడ నమాజు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. హైకోర్టు ఉత్తర్వులను పాటించాలి. హరిజనులకు రక్షణ కల్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

12.00 మ. జేబాబాగ్‌లో కొన్ని సంఘవిద్రోహక శక్తులు పొంచి ఉన్నాయి. అక్కడ ఉన్న హోటల్ వద్ద పర్మినెంట్‌గా ఆ శక్తులు ఉంటున్నాయి. రేడియంట్ హోటల్ వద్ద పర్మినెంట్‌గా పోలీసు పికేట్ పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలకు నాయకత్వంవహిస్తున్న బాబా, ఖరీమతుల్లాలను వెంటనే అరెస్టు చేయాలి. కావాలని హిందూ–ముస్లింల పేరుతో అరాచకం సృష్టిస్తున్నారు. రెచ్చగొడుతున్నారు. కాబట్టి జేబాబాగ్‌లోని హరిజనులపై అత్యాచారాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. ఇంతవరకు నిందితులను అరెస్టు చేయక పోవడానికి కారణం ఏమిటి అని నేను అడుగుతున్నాను. రేపు రాబోయే ఎలక్షన్స్‌లో లబ్ధి పొందడానికి గాను, ఎం.బి.టి. ఎం.ఐ.యం.లతో పొత్తు కుదుర్చుకొన్న ఈ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, బి.జె.పి.ని మతమార్పిడానికిగాను నిందితులపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. హరిజనులకు చెందిన రెండు వేల గజాల స్థలాన్ని

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి లేసుకురాబడిన విషయములు: (2) హైదరాబాదు ఆసిఫ్‌నగర్‌లోని జేబాబాగ్‌లో జరిగిన శ్రీ సత్య నారాయణ హత్యను గూర్చి.

వారు ఆక్రమించుకొన్నా, హిందువులను అగౌరవపరచినా, అత్యాచారాలు చేసినా చర్యలు లేసుకోకుండా, అమాయకులైన హరిజనులపై తప్పుడు కేసులు పెట్టి పోలీసులు పక్షపాతం వహిస్తున్నారు. కాబట్టి హరిజనులకు హోమ్ మినిస్టర్‌గారు రక్షణ కల్పించాలి అని కోరుతున్నాను. నిందితులను అరెస్టు చేయడం లేదు. వెంటనే నిందితులను అరెస్టు చేయాలి.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, హైదరాబాద్ పాతపట్టణంలోని జెబాబాగ్‌లో గత అక్టోబర్ నెల నుండి కొన్ని మతశక్తులు కావాలనే భూనివాసాన్ని సృష్టించి, ఘర్షణలు సృష్టిస్తున్నారు. ఈ ఘర్షణల వల్ల కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నాయి. ఇటువంటివి హైదరాబాద్‌లోనే కాదు, ఇటీవల నల్గొండ, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో కూడ జరిగాయి. కాబట్టి ఈ విధంగా మతకల్లోలాలు సృష్టించి, లబ్ధి పొందాలనే విషయంలో మనం కఠినంగా వ్యవహరించవలసిన అవసరం వుంది. హిందువులా, ముస్లింలా అనే దృష్టితో కాకుండా, వాస్తవాల ఆధారంగా పరిస్థితులను గమనించి, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలి. వాస్తవానికి జెబాబాగ్‌లో అట స్థలం ఉంటే, కావాలని దాని కోసం ఘర్షణ సృష్టించి, లబ్ధిపొందాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ ఘర్షణలు మొత్తం నగరం అంతా వ్యాపించకుండా, అక్కడకే పరిమితం చేసి, సంఘ విద్రోహక శక్తులను, మతతత్వ శక్తులను కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అది అట స్థలం కాదు. హరిజనులది.

శ్రీ పి. రామస్వామి:– సార్... నాకు కూడ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– 304లో పార్టీకి ఒకరికే ఇస్తారండి.

శ్రీ పి. రామస్వామి:– కాంగ్రెస్ పార్టీ తరఫున అయిదుగురు మాట్లాడారు. మాకు కూడ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– సరే ... మాట్లాడండి.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, ఈ హౌజ్‌లో ఎవరైనా ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు సరైన సమాచారం చెప్పాలి. నిజాం ప్రభుత్వం నుండి ఉన్న ఈ స్థలాన్ని అక్వయిర్ చేసిన స్థలం అది. 1970లో ఫ్లడ్స్ వచ్చినప్పుడు నా నియోజకవర్గంలోని పేద హరిజనులకు జెబాబాగ్‌లో నివాసం కల్పించేందుకుగాను, కార్పొరేషన్ వాళ్ళు ఆ స్థలానికి లే–అవుట్ మంజూరుచేసి, కమ్యూనిటీ హాల్ కొరకు కొంత స్థలాన్ని కేటాయించారు. అయితే

వక్ఫ్‌బోర్డు వాళ్లు-ఆ స్థలం తమది అంటూ గెజెట్ నోటిఫికేషన్ జారీ చేశారు. అది ఒక తప్పుడు గెజెట్ నోటిఫికేషన్. నేను ఛాలెంజ్ చేసి చెపుతున్నాను, అది వక్ఫ్ బోర్డుది కాదు. గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసేటప్పుడు కార్పొరేషన్ కన్సెంట్ తీసుకోవాలి. ఆ విధంగా చేయలేదు వక్ఫ్‌బోర్డు చెప్పేది శుద్ధ బొరపాటు. ఎప్పుడైతే 900 గజాల్లు వారికి ఇచ్చారో, అప్పుడే కలెక్టరుకు, కమీషనర్‌కు, చీఫ్ మినిస్టర్‌కు తెలుసు ఆ స్థలాన్ని హరిజనులకే కేటాయించినట్లు, మీరు ఎందుకు చెప్పలేరు? కాబట్టి సోదర సభ్యులకు ఈ విషయాలన్నీ తెలియవు కాబట్టి, వాటిని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- సార్ .. ఆ స్థలానికి సంబంధించినది చెపుతున్నారు కాబట్టి, దాని మీద చర్చ జరగాలి కదా సార్.

Mr. Speaker:- I am to announce to the House that working lunch has been arranged to all the Members at 1.30 PM today i.e., 22-3-96 by the side of the Committee Hall No.1 of the new Assembly Buildings. All the Members are requested to participate in the lunch. The Press is also invited for the same.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఈ 304కి సమాధానం చెప్పే ముందు, నిన్నటి 304కి సంబంధించి కర్నూలు జిల్లా, ఓబులాపురం గ్రామంలో జరిగిన మర్డర్స్ గురించి తీసుకొన్న చర్యలు చెపుతాను. ఈ రోజు ఉదయం 8 మంది ముద్దాయిలలో 7 మందిని మహానంది సమీపంలో తిమ్మాపూర్ వాగు దగ్గర అరెస్టు చేయడం జరిగింది. తగిన చర్యలు తీసుకొంటున్నాం.

జెబాబాగ్ సంఘటనపై నా రిప్లయ్ ఇప్పుడు చదువుతాను అధ్యక్షా.

జేబాబాగ్‌లో 972 చదరపు గజాల భూమికి సంబంధించి, భూవివాదం తల ఎత్తినప్పటి నుండి, అంటే 22-10-95 తేదీ నుండి, తదుపరి సంఘటనలు జరుగకుండా, నివారించడానికి పోలీసులు అప్రమత్తంగా ఉండి, ఆ ప్రాంతాన్ని వారు తరచుగా పెట్రోలింగు చేస్తున్నారు. ఇలా ఉండగా, 17-3-96 తేదీన రాత్రి సుమారు 10 గంటలకు అసీఫ్, మరో ఐదు మంది రేడియంట్ హోటలుకు రెండు స్కూటర్లపై వెళ్లి, జేబాబాగ్‌లోని రేడియంట్ హోటల్ సమీపంలో కూర్చొని, ఉన్న ప్రేమ్‌కుమార్, మరో ఇద్దరితో తగవుపెట్టుకున్నారు. ఈ ఇరువర్గాలకు గతంలో స్పర్ధలు ఉన్నాయి. అటు తర్వాత, ప్రేమ్‌కుమార్, ఆయనతో ఉన్న మరో ఇద్దరు ఆ స్థలం నుండి పారిపోగా, అసీఫ్, మరో ఐదు మంది వారిని

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (2) హైదరాబాదు ఆసిఫ్‌నగర్‌లోని బేబాబాగ్‌లో జరిగిన శ్రీ సత్య నారాయణ హత్యను గూర్చి.

వెంటాడారు. దీనివల్ల ఆ ప్రాంతంలో అలజడి చెలరేగింది. ఇంతలో, కొంతమంది అల్లరి మూకలు, ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను ఆపివేశారు. ఈ సంఘటన గురించి ఏమీ తెలియక, మెహదీపట్నంలో ఒక మిఠాయి దుకాణంలో పనిచేస్తూ, గత 1 1/2 నెలల నుండి బేబాబాగ్‌లో నివాసం ఉంటున్న మచిలీపట్నం హస్తవ్యుడు, 24 సంవత్సరాల, శ్రీ కె. సత్య నారాయణరావు రాత్రి సుమారు 10–30 గంటలకు తన ఇంటికి తిరిగి వస్తుండగా, ఆయన ఇంటి సమీపంలో గుర్తు తెలియని దుండగులు ఆయనను పొడిచారు. మృతుడు, కొంత దూరం పరిగెత్తి, ఆయన ఇంటి సమీపంలో పడిపోయాడు. మృతిని ఇంటి పక్కనే ఉంటున్న ఫిర్యాదుదారుడు అయిన శ్రీ జొజుచాం పెంటయ్య ఆయనను గమనించారు. ఈలోగా, ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. అల్లరిమూక రాళ్లు రువ్వడం వల్ల, ఒక మిఠాయి దుకాణం అద్దాలు, నాలుగు ఇండ్ల ప్లాంకులు, 7 లారీల అద్దాలు పగిలిపోయాయి. వీటికి వాటిల్లిన నష్టం సుమారు రూ. 46,000/– లుగా ఉండగలదని అంచనా;

సమాచారం అందిన వెటనే, ఆసిఫ్‌నగర్ ఎ.సి.పి. లభ్యంగా వున్న సిబ్బందితో 17–3–96 తేదీ రాత్రి సుమారు 10 గంటల 45 నిముషాలకు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని, పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. గాయపడిన సత్యనారాయణను ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి పంపగా, ఆయన అదే రోజు రాత్రి 11.30 గంటలకు మృతి చెందారు.

ఆ సంఘటన స్థలానికి అదనపు పోలీసు దళాలను వెంటనే పంపి, ఆ ప్రాంతం 14 పోటీసు పికెట్లను ఏర్పాటు చేయడమయింది. ఎటువంటి తదుపరి సంఘటనలు జరుగ కుండా శాంతి భద్రతలను కాపాడడమయింది.

17–3–96 తేదీన ఫిర్యాదుదారు, శ్రీ జె. పెంటయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, ఆసిఫ్‌నగర్ పోలీసులు ఐ.పి.సి. 302 సెక్షన్ క్రింద నేరం నె. 6496 గా ఒక కేసును రిజిస్టర్ చేసుకున్నారు. పోలీసు ఇన్స్పెక్టరు దర్యాప్తును చేపట్టారు అది కొనసాగుతున్నది ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

నష్టాలు జరిగిన సంఘటనల విషయంలో, ఐ.పి.సి; 147, 148, 427 సెక్షన్ల క్రింద నేరం నెం. 65/96 గా ఒక కేసును రిజిస్టరు చేసుకొని, ఆ విషయమ్మె దర్యాప్తును చేపట్టడమయింది.

బేబాబాగ్‌లో గతంలో జరిగిన సున్నితమ్మైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 22–10–96 నుండి, 3 ప్రాంతాలలో పికెట్లు, మసీదు వద్ద నిలకడగా అంటే ఒక పికెట్‌తో ఒక టెలిఫోన్, పి.హెచ్.ఎఫ్ సెట్‌తో ఒక తాత్కాలిక పోలీసు అవుట్ పోస్టును ఏర్పాటు

చేయడమయింది. ప్రస్తుతం, శ్రీ సత్యనారాయణ హత్య జరిగిన దృష్ట్యా, ఆ ప్రాంత ప్రజలలో విశ్వాసాన్ని కల్పించడానికి, ఆ ప్రాంతం అంతటా 14 పోలీసు పికెట్లను ఏర్పాటు చేయడమయింది. ఇరు వర్గాల మధ్య మత సామరస్యాన్ని, సుహృద్భావాన్ని నెలకొల్పేందుకు శాంతి సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది.

నిందుతుడ్ని పట్టుకోవడానికి చిత్తశుద్ధితో కృషిసల్పడమవుతున్నది. పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది. ఆ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు లేవు. ఈ సందర్భంలో 12.10 ఎస్.సి. వెల్ఫేర్ అసోసియేషను రిట్ పిటిషను మీద కోర్టు ఉత్తర్వులు యిచ్చారు. మ. కొత్తగా ఎటువంటి కనస్ట్రక్షన్లూ చేయవద్దని. అందుపల్ల అక్కడ జరిగే నిర్మాణాలన్నీ పూర్తిగా ఆపివేయడం జరిగింది. ప్రతిశుక్రవారం కేవలం ప్రార్థనలు జరుగుతున్నాయి. గతంలో బద్దం బాల్‌రెడ్డిగారితో శాసనసభలో చర్చించడమే కాకుండా ఎస్.సి. వెల్ఫేర్ అసోసియేషనుతో, మసీదు పెద్దలతో రెండుసార్లు చర్చించడం జరిగింది. సోదర భావంతో చెప్పాను. కొన్ని రోజులుగా అక్కడ ఎలాంటి సంఘటనలూ జరగడం లేదు. పరిస్థితి అదుపులో వుంచాము. నిందితులు ఎవర్నైనా ఏ పార్టీకి చెందిన వార్నైనా పట్టుకుని శిక్షస్తాము. క్షమించేది లేదు. ఆ విషయంలో చర్యలు తీసుకుంటున్నాం. చనిపోయిన సత్యనారాయణగారిది పేద కుటుంబం. వారి భార్యను వ్రోంగార్డుగా జాయిన్ చేసుకోడానికి కమీషనరుగారు అంగీకరించారు. కాని కానిస్టేబుల్‌గా చేర్చుకోవాలని బాల్‌రెడ్డిగారు అంటున్నారు. ఫిజికల్‌గా ఎలిజిబిలిటీ వుంటే కానిస్టేబుల్‌గా రిక్రూట్ చేసుకుంటామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నిందితులను పట్టుకోడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తదుపరి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, సత్యనారాయణరావుగారి హత్య చాలా తీవ్రంగా అందరూ ఖండించాల్సిన సంఘటన. ఆ విషయంలో వివాదాలకు అస్కారం లేదు. మంత్రిగారికి మనవిచేసేది, హత్య జరిగి యిన్ని రోజుల్నైనా నిందితుల్ని ఎందుకు పట్టుకోలేకపోయారు? దీని వెనుక ఎవరి ప్రమేయమ్మైనా, ఒత్తిడ్నైనా వుందా? ఓబులాపురంలో హత్య జరిగిందంటే ఈ రోజు అరెస్టు చేశారు. జేబాబాగ్ విషయం కొత్తది కాదు. అక్కడ స్థల వివాదం వచ్చింది. రామస్వామిగారు చెప్పారు వక్ఫ్‌బోర్డు నోటిఫై చేశారని. వక్ఫ్‌బోర్డు నోటిఫై చేయాలంటే తనంతతాను చేయకూడదు. వక్ఫ్ కమీషనరు సర్వే చేయించేక, నోటిఫై చేశాక, సంవత్సర కాలంలో అబ్జక్షను ఏదీ లేకపోతే ఆటోమేటిక్‌గా అది వక్ఫ్ భూమి అని చట్టంలో వుంది. రెవెన్యూ వారినుంచి, వ్హాదరాబాదు జీల్లా కలెక్టరు రెచ్చకొడుతున్నాడని ఒక వాదన పత్రికలలో వచ్చింది. ఇది వాస్తవమా? వక్ఫ్ బోర్డుకి, రెవిన్యూకి తగవు వుంటే రెండూ ప్రభుత్వ విభాగాలే కనుక కూర్చుని పరిష్కరించుకోవచ్చు. మత కల్లోలాలు రేగడానికి అవకాశం యెందుకు యిస్తున్నారు? రెవెన్యూ డిపార్టుమెంటు సర్వే చేశారా లేదా? హరిజనులకు సంబంధించి కమ్యూనిటీ హాలు కట్టాలనీ, వేరే వారు మాస్కు కట్టాలని అంటున్నారు. హత్యలు జరిగేక యిప్పుడు పికెట్లు పెట్టాం అంటున్నారు. రాళ్లు రువ్వుకుంటున్నారు.

శ్రీ జి· నగేష్:- అధ్యక్షా, చాలామంది 'హరిజనులు' అనే పదం వాడుతున్నారు· షెడ్యూల్డ్ కులాలు, లేక దళితులు అని అనాలని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం·ఎ· గఫూర్:- పొరబాటు జరిగింది· విచారం వ్యక్తం చేస్తున్నాను· దళితులకు సంబంధించి క్లియిమ్స్, కౌంటర్స్ జరుగుతున్నప్పుడు గవర్నమెంటు సున్నిత మైన ఈ విషయాన్ని ఉన్నతస్థాయిలో వచ్చించి స్థలం ఎవరిదో అనేది తేల్చవచ్చు· మర్డరు జరిగేక పోలీసు పికెట్ ఏర్పాటు చేశామంటున్నారు· ముందుగానే చర్యలు చేపట్టి వుంటే యిలాంటి సంఘటనలు జరగడానికి అస్కారం వుండేది కాదు· హత్య జరిగేక అరెస్టు చేయలేదు

Mr. Speaker:- You ask only clarification. Your name is not in the list. Even then I have permitted you.

శ్రీ ఎం·ఎ· గఫూర్:- మొన్న నల్గొండలో జరిగింది· మెదక్‌లో జరిగింది· ఇప్పుడు జేబాబాగ్‌లో జరుగుతోంది· మత శక్తులకు అవకాశం యివ్వకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే మంచిది· పార్లమెంటు ఎలక్షన్లు ముందున్నాయి· రెండు మూడు ఈ రకమైన ఉద్రిక్తతలు, రెచ్చగొట్టుకోవడాలు, మత కల్లోలాలు సృష్టిస్తున్నపుడు ప్రభుత్వం జాగ్రత్తగా, అప్రమత్తంగా వుండాలి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, అక్కడ పోలీసు పికెట్ సిన్న, మొన్నా పెట్టింది కాదు, గత 5 నెలలుగా 3 పోలీసు పికెట్లు వున్నాయి· ఒక పికెట్‌లో టెలిఫోను, వి·హెచ్·ఎఫ్· సెట్ వుంది· జరిగిన సంఘటనలను దృష్టిలో వుంచుకొని జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నాం· పోలీసు పికెట్లను కూడా పెంచడం జరిగింది· ల్యాండు డిస్‌ప్యూట్ విషయం అయితే అది ఈనాటిది కాదు· చాలా సంవత్సరాలుగా వస్తోంది· కార్పొరేషనుకు, రెవెన్యూకు, వక్ఫ్ బోర్డుకు సంబంధించింది· కోర్టు ఆర్డరులో కమ్యూనిటీ హాలుగానీ, మసీదు గానీ కొత్త కనస్ట్రక్షన్లు ఏవీ వద్దని వుంది· అందువల్ల కొత్త నిర్మాణాలు ఏవీ జరపకుండా ఆపివేయడం జరిగిందని మనవిచేస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు కోర్టు ఆర్డరును గౌరవిస్తా మన్నారు· కోర్టు ఆర్డరులో క్లియర్‌గా చెప్పారు ఏలాంటి మసీదుగానీ, ఏ నిర్మాణం గానీ చేయవద్దని· ప్రభుత్వం పోలీసులను పెడుతున్నారు· దళితులకు చెందిన ఆటస్థలం అది· అక్కడ ఏ రకమైన యాక్టివిటీస్ జరపకూడదన్నారు· మరి అక్కడ నమాజు జరుపుతున్నారు పది పదిహేనుమంది కోసం వెయ్యిమంది పోలీసులు అక్కడ ఎందుకు? కోర్టు ఆర్డర్ను పాటిస్తున్నారా? గత 6 నెలల నుంచీ అక్కడ భయోత్పాతాలు సృష్టిస్తూ వుంటే ప్రజలు ప్రాణాలు అరచేతి పెట్టుకుని జీవిస్తున్నారు· మనం భారతదేశంలో వున్నామా పాకిస్తాన్‌లో

వున్నామా అనే సందేహం కలుగుతోంది. కోర్టుల ఆర్డర్సును ఎందుకు పాటించలేక పోతున్నారు? ఎటువంటి యాక్టివిటీస్ జరుపకూడదని అన్నప్పుడు అక్కడ ప్రార్థనలు కూడ అనుమతించకూడదు. హిందూ, ముస్లిమ్సు అక్కడకు పోకుండా చూసి, వారిని కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– కోర్టు ఆర్డరులో ఒక వాక్యం చదువుతారు. అమలు చేస్తున్నామో లేదో, గౌరవిస్తున్నామో లేదో చెప్పండి.

Hereby direct not to make or allow any costructions or alter the nature of the Community Hall site reserved by the Municipal Corporation of Hyderabad in Zeba Bagh area of Asif-nagar, Hyderabad, pending further orders on this petition.

కనస్ట్రక్షన్సు కోసం యిచ్చారు. అది దృష్టిలో వుంచుకునే, కోర్టు ఆర్డర్సు నూటికి నూరుపాళ్లూ మేము అమలు చేస్తున్నాం. డైరెక్షన్సు క్లియరుగా వున్నాయి. గతంలో కూడా మేము చెప్పాం. నమాజు చేసుకోకూడదని ఆర్డర్సులో లేదని. మాకు ఎవర్నైనా ఒకటే. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పాను. శాంతిభద్రతలు కాపాడటం కోసం ఎవరు తప్పు చేసిన శిక్షిస్తాం, క్షమించం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఎక్స్‌గ్రేషియా ఇవ్వరా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అమ్మాయి కానిస్టేబిల్‌కి ఎలిజిబుల్ అయితే అభ్యంతరం లేదు. ఎక్స్‌గ్రేషియా కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది. తగు నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సుదీర్ఘంగా సమాధానం చెప్పారు. సంఘటన జరిగిన 15 నిముషాలకు పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కాని యింతవరకూ మాత్రం ఎవరినీ అరెస్టు చేయలేదు. కారణం ఏమిటి? మంత్రిగారు
12.20 మ. సమాధానం షీటు చూసి చదువుతున్నారు. అందులో హైకోర్టు స్పష్టంగా, చాలా స్పష్టంగా ఆర్డర్ ఇచ్చింది. వివాదాస్పదం అయిన స్థలంలో స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చారు. నమాజు గానీ, కనస్ట్రక్షన్ గానీ ఉండడానికి వీలులేదని చెప్పినా, పోలీసు పికెట్స్‌ను పెట్టి వేలాదిమంది ఇతర ప్రాంతాలనుండి అక్కడకు వచ్చే విధంగా ఫెసిలిటేట్ చేస్తున్నారు. Your Government is openly supporting it in view of the coming Lok Sabha elections.

Sri Asaduddin Owaisi:- Sir, it is going to be an election issue.

Mr. Speaker:- Please take your seat.

Sri Ch. Vidyasagar Rao:- Definitely for the last two or three months, the Government is encouraging. This is very shameful on the part of the Government. Not even a single person has been apprehended. What is the answer from the Government side? How are you running all these activities. ఇంత సెన్సిటివ్ ఏరియాకు సేఫ్టన్స్‌కో ఆర్డర్ వున్నా the Government is running all these activities. కనస్ట్రక్ట్ చేసుకున్నారు· గవర్నమెంట్ ఎలా చేసిన తరువాత మునిసిపల్ కార్పొరేషన్‌లో అక్కడ వున్న సుజాతా రావును ఫోర్స్ చేయించి పిత్‌డ్యాయల్ పిటీషన్ పెట్టించారు· ప్రభుత్వం అక్కడ ఉన్నవాళ్లను ఎక్విట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు· అది వక్ఫ్ బోర్డు ప్రాపర్టీ అయితే ఇవ్వండి· అక్కడ మత సామరస్యం దెబ్బతినే విధంగా ప్రభుత్వమే చేస్తే వారిని ఆదుకునేది ఎవరు? ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం నమాజు చదవడానికి లేదు· కనస్ట్రక్షన్ చేయడానికి లేదు· పోలీసు పికెట్ పెట్టినందువలన లాభం లేదు· అక్కడ అరాచకాలు సృష్టిస్తున్నారు అంటే అది ప్రభుత్వవైఖరి వలననే జరుగుతోంది· మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఆ ఫైలు స్పీకరుగారికి పంపవలసిందిగా కోరుతున్నాను· ఇదివరకు చూపించారు· Let him place the entire record before the Hon'ble Speaker and at the disposal of the various Floor Leaders.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, కోర్టు ఆర్డరు ఒకసారి చూడండి· దానిని యధాతధంగా అమలుచేస్తున్నాము· నమాజు విషయానికి వస్తే, అక్కడ ఎస్·సి· వెల్ఫేరుకు సంబంధించిన వారినే, మసీదుకు సంబంధించిన వాళ్లనూ పిలిచి మాట్లాడడం జరిగింది· వేలాదిమంది నమాజుకు వెళ్లడానికి వీలులేదు· అక్కడ వున్నవాళ్లే, ఐడెంటిటీ కార్డులు వున్నవాళ్లే వెళ్లాలి· 100 మందికి మించి వెళ్లడానికి వీలులేదనీ, ఇతరులు అక్కడ నమాజుకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నాము· కోర్టు ఆర్డర్ చూసి వారు ఏ విధంగా చేయమంటే ఆ విధంగా చేస్తున్నాము·

Mr. Speaker:- He has agreed to place before the House.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, for the last three months no one is allowed to pray from Zeba Bagh. This is

because the Government wanted to maintain status quo. Sir, the muslims are not at the mercy of anybody's appeasment and we will never be. We will go according to law. It is a mosque.

Mr. Speaker:- I will look into the matter.

(3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు ఒకసారి అన్సర్ చూడండి. అంతా వోవర్ రీడింగ్, కొట్టివేతలు, మరి మంత్రిగారు రాశారో, ఎవరు రాశారో ఏ కండిషన్‌లో ఉన్నవాళ్లు రాశారో ఏమిటండీ ఇది?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, విద్యాసాగరరరావుగారు కూడా ఈ రిప్లయి చూచిన తరువాత చేతితో కొట్టివేయడం జరిగిందనే, అసెంబ్లీకి వచ్చేది కరక్షన్ చేయడం జరిగింది. రిప్లయి ఎవరు రాశారో, వారు కండిషన్లో వున్నారో లేదో అని అడిగారు. దీనికి మీరు రూలింగ్ ఇవ్వండి.

(నవ్వులు)

మిస్టర్ స్పీకర్:– ఎవరు రాశారో తెలుసుకోవాలి గదా చెప్పండి. This is only for the information of the Floor Leaders which was given immediately. The original copies will be distributed to the Members soon.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ సంపూర్ణ మద్యనిషేధం చెప్పనే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని మాటిమాటికే ముఖ్యమంత్రిగారు చెప్పడం జరుగుతోంది. 1250 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని త్యాగం చేసి రాష్ట్రంలో మద్యనిషేధం అమలుపరుస్తున్నామని చెప్పడం జరుగుతోంది. నిన్న కూడా దీని మీద చర్చ జరిగితే, ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్‌వారు చూపితే మేము ఎవరిపైన అయినా కఠినమయిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ముఖ్యమంత్రిగారికి మేము చెప్పడం కాదు. వారు ఏ ప్రాంతానికి వెళ్లినా, మహిళలు వచ్చి నల్లాండ డీల్స్‌లో గానీ, బాగా వెనుకబడిన డీల్స్‌లలో కూడా ఇక్కడ సారా ఉత్పత్తి పెద్దఎత్తున జరుగుతోందని చెప్పడం

జరుగుతోంది. ఇంకోకసారి శ్రమదాన కార్యక్రమం మీద ముఖ్యమంత్రిగారు నకిరేకల్ కానిస్టిట్యూయెన్సీకి వెళ్లినప్పుడు ...

మిస్టర్ స్పీకర్:– ఈ ఇస్యూ మీద మాట్లాడండి. దాని తరువాత ఓట్ ఆన్ అకౌంట్ వస్తుంది. అప్పుడు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, అక్కడికి వీళ్లు వెళ్లినప్పుడు శేఖర్‌రెడ్డి అనే కాంగ్రెస్ కార్యదర్శి, ఫుల్ బాటిల్ తీసుకొని అక్కడకు వచ్చి, అక్కడ మద్యం ఏ విధంగా దొరుకుతుందో చూపించడం జరిగింది. ఇక్కడ చాలా గమనించవలసిన విషయం ముఖ్య విషయం ఉంది. మాటిమాటికీ ముఖ్యమంత్రిగారు మద్యనిషేధం పెట్టిన అమ్మేవారిపైన, తాగే వారిపైన కఠినమయిన చర్య తీసుకుంటానని అంటున్నారు. ఒకసారి పట్టుబడిన వారికి ఫైన్, రెండవసారి డబుల్ ఫైన్ మూడవసారి త్రిబుల్ ఫైన్ అంటున్నారు. ఇక అసలు విషయానికి వస్తాను. ఎన్నో విషయాలు ఉన్నాయి చెప్పడానికి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:– చూస్తాములే చెప్పు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మీ ముఖ్యమంత్రిని చెప్పమను. నువ్వు, మీ ముఖ్య మంత్రి బయటకు రండి. తమాషా చూపిస్తాం ముందు.

అధ్యక్షా, సంపూర్ణ మద్యనిషేధం ఎంతో పకడ్బందీగా అమలుచేస్తున్నామని చెప్పడం జరుగుతోంది. కానీ అది కేవలం సామాన్య ప్రజానీకం మీదే జరుగుతోంది గానీ, చంద్రబాబుగారి ఎం.ఎల్.ఏ.ల పైన, స్టాఫ్ పైన, ఎడిషనల్ సెక్రటరీల పైన, ప్రైవేటు సెక్రటరీలపైన మంత్రుల పైన ఏ మాత్రం జరగడంలేదని తెలియజేస్తున్నాను. 25వ తేదీ జనవరిన డాక్టర్ అంజనేయులు మినిస్టరుగారి కారు తీసుకొని వెళ్లారు. ఈ మార్కెటింగ్ శాఖ, రమేష్‌రెడ్డిగారు తనకు కారు వద్దని జి.ఏ.డి.కి రిటరన్ చేసి జి.ఏ.డి.ని గానీ, గవర్నమెంట్‌ను గానీ మోసం చేయడం జరుగుతోందని మీ దృష్టికి తెస్తున్నాను.

12.30 మ. మార్కెటింగ్ డిపార్ట్‌మెంటు కారును తీసుకొని దానిలో ఏ.సి. ఏర్పాటుచేసి, ప్లేట్‌ను ఏర్పాటుచేసి మినిస్టరు కారుగా వాడుకోవడం జరుగుతోంది. మినిస్టర్‌గారు తాను నెల్లూరుకు వెళ్లానని చెప్పడం జరిగింది. మినిస్టరుగారి ఎడిషనల్ పి.ఎస్. అంజనేయులు అప్పటి ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ హరికృష్ణగారి దగ్గరి బంధువని మీ దృష్టికి తెస్తున్నాను. అంజనేయులుగారు 25వ తేదీ సాయంత్రం 6.30 – 7 గంటల మధ్య మినిస్టరుగారి కారు తీసుకొని కృష్ణా ఓబరాయ్ హోటల్ దగ్గర వున్న ఒక సందులోకి వెళ్లి అక్కడి నుంచి ఒక యువతిని తీసుకువెళ్లడం జరిగింది. ఆమె పేరు వాణి అని ఈ

ఈ రోజు చెప్పడం జరిగింది. ఆ అమ్మాయిని తీసుకొని అక్కడినుంచి కుక్కట్‌పల్లికి వెళ్లి డాక్టర్ రాంబాబు అనే ఆయనను వెంట తీసుకొని ఆ రోజు రాత్రి బీదర్‌కు వెళ్లి అక్కడ ఒక ఇండస్ట్రియల్ గెస్ట్ హౌస్‌లో రాత్రంతా గడిపి కావలసినంతే మత్తు మందు త్యాగి మరునాడు హైదరాబాదుకు భయలుదేరడం జరిగింది. ఎవరైనా అమ్మాయిలు ఉద్యోగాలు కావాలనీ, ఏదైనా సహాయం కావాలనీ ఈ మంత్రుల దగ్గరకు, ప్రైవేట్ సెక్రెటరీల వద్దకు వస్తే ఏ విధంగా అమ్మాయిలను వినియోగించుకొంటున్నారనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను...

(అంతరాయము)

ఒక గౌరవ సభ్యుడు:- ఏం మాట్లాడుతున్నావు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జరిగిన సంగతే మాట్లాడుతున్నాను, పూర్తిగా వినితరువాత జవాబు చెప్పమనండి వారిని. అమ్మాయిల అమాయకత్వాన్ని, బలహీనతను చూసుకొని ఉద్యోగం కోసం ఒక అమ్మాయి వారి వద్దకు వస్తే ఆ అమ్మాయిని వెంట బెట్టుకొని కూకట్‌పల్లిలో వున్న రాంబాబును కూడా వెంటబెట్టుకొని మెదక్‌లోని జహీరాబాద్ మీదుగా బీదర్‌కు వెళ్లడం జరిగింది ...

శ్రీ సి. కృష్ణా యాదవ్ (హిమాయత్‌నగర్):- పూర్తి చేయమనండి....

Sri P. Ashok Gajapathi Raju:- The Hon'ble Floor leader of the Congress Party is making sweeping allegations saying as if all ministers are womanisers and drunkards. This is beyond the scope of the notice, Sir. He may kindly be directed to confine to the notice. Government is not going to shield anybody. Law will take its own course. Let there be decency in his speech.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాళ్ల పనుల్లో డీసెన్సీ ఉంటే మా లాంగ్వేజ్ కూడా డీసెంట్‌గా ఉంటుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. వాళ్లు మాకు డీసెన్సీ గురించి చెప్పవలసిన అవసరం లేదు. మేము అశోక్ గజపతిరాజు దగ్గర నేర్చుకొనే అవసరం లేదు, వారినే వేరే వారి దగ్గర నేర్చుకోమనండి....

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- బేసిస్ లేకుండా మాట్లాడుతున్నారు.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇది నేను చెప్పింది కాదు, ఎస్.పి. స్టేట్‌మెంట్‌నే చదివి వినిపిస్తున్నాను. వారు 25వ తేదీ రాత్రి గెస్ట్ హౌస్‌లో గడిపి, రాత్రి గెస్ట్ హౌస్‌లో గడిపిన తరువాత ఆ కారు డిక్కీలో విస్కీ బాటిల్స్, బాండ్రీ, బీర్ బాటిల్స్‌ను నింపుకొని బీదర్ నుంచి వస్తుంటే జహీరాబాద్ చెక్‌పోస్ట్ దగ్గర పోలీసులు వారిని ఆపడం జరిగింది. పోలీసులు కారును చెక్ చేస్తామని అంటే ఇది మినిస్టరుకారు అని కారులో కూర్చున్న వారు చెప్పడం జరిగింది. మినిస్టర్‌గారు కూర్చున్నారు అంటే అది మినిస్టరు కారులాగా కనపడు తోంది కాబట్టి కారును వదిలివేయడం జరిగింది. అంతకుముందు బీదర్‌నుంచి వస్తున్నప్పుడు మహారాష్ట్ర బార్డర్ దాటకముందు వున్న వైన్ షాప్ దగ్గర వారు ఆగారు, అప్పటికి రాత్రి 11, 12 అవుతుండింది. ఆ విషయం వైన్ షాప్ వారు కూడా చెప్పడం జరిగింది. కారులో వున్న బీర్ బాటిల్స్ చల్లగా లేవని అక్కడి వైన్ షాప్‌లో మళ్లీ కొన్ని బాటిల్స్ కొనుక్కొని మళ్లీ బీరు, బ్యాండీ, విస్కీ తాగి కారులో వస్తుంటే సదాశివపేట దగ్గర ...

(అంతరాయం)

సర్, వాళ్లకు నవ్వు వస్తోంది, మద్య నిషేధం విషయం అట్లా ఉంది, ఈ ప్రభుత్వం, మంత్రుల చిత్తశుద్ధి ఈ విధంగా ఉంది ...

(అంతరాయము)

శ్రీ బి. శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కారులో బయలుదేరిన తరువాత బాగా కిక్ ఇచ్చాక మంత్రిగారి ఎడిషనల్ పి.ఎస్. కారును నడుపుతున్న కృష్ణ అనే డ్రైవర్‌ను ప్రక్కకు కూర్చోమని చెప్పి, తానే కారు నడుపుతానని చెప్పి కారును నడుపుకొంటూ రావడం జరిగింది. సదాశివపేట దగ్గరలో వున్న ఒక ఊరి వద్ద ఈ యాక్సిడెంట్ కావడం జరిగింది. ఆ రోజు జనవరి 26వ తారీఖు, అంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు, గణతంత్ర దినోత్సవం జరుపుకొనే రోజు అది. అసలు సమయం ద్రోహికింది అంటే ఎంత మంది మంత్రులు బీదర్‌కు పోతున్నారో, మద్యానికు పోతున్నారో, కర్నాటకకు పోతున్నారో ఒకసారి వారి టూర్ ప్రోగ్రామ్‌ను తెప్పించుకొని చూస్తే తెలుస్తుందని మీకు మనవి చేస్తున్నాను....

ఒక గౌరవ సభ్యుడు:– ఎవిడెన్స్ ఉంటే చెప్పండి .... హావాలా ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎవిడెన్సులు ఉన్నాయి, చెపుతాను, హవాలానో, దివాలానో రెండు రోజులలో తెలుస్తుంది. ఆంజనేయులుగారు త్యాగిన మత్తులో కారును నడిపిస్తుంటే లారీలో యాక్సిడెంట్ అయింది. లారీతో యాక్సిడెంట్ జరగగానే కారులో ఉన్న బాటిల్స్ పగిలిపోవడం జరిగింది. అది చూసిన అక్కడి గ్రామస్తులు అక్కడ గుమికూడి సంపూర్ణ మద్య నిషేధాన్ని పాటించాలని చెపుతున్న మంత్రులే ఈ విధంగా కారులో మద్యాన్ని తీసుకు పోతున్నారని కోపంతో వారిని అక్కడినుంచి పోనివ్వకుండా ఘెరావ్ చేయడం, విలేజ్ ఆఫీసర్ పోలీసు స్టేషనుకు వెళ్ళి కంప్లెయింట్ ఇవ్వడం, పోలీసులు అక్కడికి రావడం జరిగింది. అది మినిస్టరుగారి కారు కాబట్టి, కారులో బాటిల్స్ వున్నాయి కాబట్టి పోలీసువారు రెండు మూడు జీపుల్ని తెప్పించి కారులో పగిలిపోకుండా మిగిలివున్న బాటిల్స్‌ను జీపుల్లో హైదరాబాదుకు పంపించడం జరిగింది. ఆ ఏ.సి. కారును కూడా వెంటనే అక్కడినుంచి తరలించడం జరిగింది. నిజంగా ప్రభుత్వానికి మద్యపాన నిషేధం అమలుపట్ల చిత్తశుద్ధి వుంటే వెంటనే వారిపై కేసు పెట్టి ఎందుకు అరెస్టు చేయలేదని మనవిచేస్తున్నాను. ఈ విషయం తెలిసిన తరువాత 31వ తారీఖున మేము మా పార్టీ తరపున ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటుచేసి విషయాలు చెప్పడం జరిగింది. ఆ ఎఫ్.ఐ.ఆర్. లో లారీ డ్రైవరే కారుకు యాక్సిడెంట్ చేసినట్టుగా నుంది. ఎఫ్.ఐ.ఆర్.ను బయటపెట్టమనండి, మేము చూపిస్తాం అక్కడి గ్రామస్థులు వీరిని పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే పోలీసులు గ్రామస్థులతో మీరు వెళ్ళిపోండి, మేము కేసు పెడతామని చెప్పి దెబ్బలు తగిలినవారికి సంగారెడ్డి ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పించి ఇంటికి పంపించడం జరిగింది. ఇలా ఎందుకు జరిగిందంటే ఇక్కడ వున్న ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ హరికృష్ణ నుంచి గానీ, లేక ముఖ్య మంత్రి పేషీ నుంచిగానీలేక రమేష్‌రెడ్డి పేషి నుంచి గానీ అక్కడి పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేయడం వల్ల ఇలా జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. ఫోన్ చేసిన తరువాత వారిని వదలి వేయడం జరిగింది. ఇలా జరగడం ఇది కొత్త కాదు, అసలు ఈ రాష్ట్రంలో ఉన్నది నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం కాదు, ఇది సారా చంద్రబాబునాయుడు ప్రభుత్వమని మేమంతా చెపుతున్నాం ...

(అంతరాయము)

కొంతమంది మంత్రులు ఎస్కార్ట్ తీసుకువెళ్లడం జరుగుతోంది, ఇది ఫస్ట్ టైం కాదు, ఇట్లా చాలాసార్లు వస్తోందని చెక్ పోస్టుల దగ్గర చెప్పడం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వారు ఇలాంటి కేసుల్ని ఎన్ని పట్టించారని ముఖ్యమంత్రిగారు చాలాసార్లు అడుగుతున్నారు మంత్రిగారి ఎడిషనల్ పి.ఎస్. కేసును గురించి మీ దృష్టికి తెస్తే మీరు ఏం చేశారని అడుగుతున్నాను.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

12.40 మ. 31 జనవరి నాడు మా ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగిన తరువాత ప్రభుత్వం రియాక్ట్ అయ్యిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఫిబ్రవరి రెండవ తేదీనాడు ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారి అదనపు కార్యదర్శిపైన ఉన్న కేసు ఇది. సదాశివపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజారత్నం, రాష్ట్ర మార్కెటింగ్ శాఖా మాత్యులు రమేష్‌రెడ్డిగారి అదనపు అంతరంగిక కార్యదర్శి డా. ఆంజనేయులుపై మద్యపాన నిషేధం చట్టం ప్రకారం కేసు నమోదు అయ్యిందని ఫిబ్రవరి 2, శుక్రవారంనాడు పెల్లడించారు. గత నెల 26 తేదీన డా. ఆంజనేయులుతోబాటు నలుగురు మంత్రిగారి కారోళ్లో బీదర్ నుండి హైదరాబాదు వెళుతూఉంటే సదాశివపేట సమీపంలో ప్రమాదానికి గురయినారు. కారు డ్రైవర్ కాక అదనపు అంతరంగిక కార్యదర్శి డా. ఆంజనేయులు అజాగ్రత్తగా నడిపినందువల్ల ప్రమాదం జరిగినట్లు రాజారత్నం, సి.ఐ. తెలిపారు. అందువల్ల ఆంజనేయులుపై కేసు నమోదు అయ్యింది. అయితే కారోళ్లో డాక్టర్ రాంబాబు, డ్రైవర్ కృష్ణ, ఒక యువతి ఉన్నట్లు ఆయన వెల్లడించారు. కారోళ్లో మద్యం సీసా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అందువల్ల మద్యపాన నిషేధం చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చెప్పారు. ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉన్నట్లయితే, దీనిని పగడ్బందీగా అమలుపరచాలని ఉంటే 26వ తారీకునాడే కేసును పెట్టవలసి ఉండినది. అసలు మినిస్టర్ కారినీ వినియోగించుకుంటూ ఉంటే మినిస్టర్ నాకు తెలియదు అంటే ఎలా? మినిస్టర్‌కి తెలిసే ఇదంతా అవుతుంది. ఇక్కడే కాదు. సెక్యిబేరియట్‌లో 100 పాకెట్ల సారాను పట్టారని అంటున్నారు. అది సారా కాదు, బ్రాందీ, విస్కీ బాటిల్స్, వాటిని అక్కడ పట్టుకోవడం జరిగింది. సెక్యిబేరియట్‌లో సప్లయి అవుతోంది. ఎక్కడయితే ఉత్పత్తులు అన్నీ జారీ అవుతాయో, మద్యపాన నిషేధం అమలుపరుస్తామనీ అన్నారో ఎక్కడయితే ముఖ్యమంత్రి రోజుకు 8, 10 గంటల వరకూ కూర్చుంటారో అక్కడ ఈ విధంగా జరిగితే న్యాయం అనేది ఎక్కడ దొరుకుతుందని అడుగుతున్నాను? దీనికి సంబంధించిన వివరాలు కావాలంటే స్వేఫాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది, అక్కడి నుండి తెప్పించుకుని చూడమనండి. ఈ విషయమ్మీ ఆనాడు వారిని ఏమీ అనలేదు. 31 జనవరినాడు మేము ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టాము.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఆ తరువాత అడిషనల్‌గా ఒక ఎఫ్.ఐ.ఆర్. పంపడం జరిగింది. 26వ తేదీన వీరు బాటిల్‌తో దొరికారు అని రాజారత్నంచే, సి.ఐ. చెప్పడం జరిగింది. మెదక్ జిల్లా ఎస్.పి. వి.కె. సింగ్‌గారు కూడా ఫిబ్రవరి 3వ తేదీన ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అందులో డాక్టర్ ఆంజనేయులు బీదర్ నుండి బయలుదేరి వస్తూ ఉండగా, బహదూరాబాద్ సమీపంలో చెక్‌పోస్ట్ దగ్గర ఎక్సైజ్ పోలీసులు వారిని ఆపడం జరిగిందనీ, అయితే అది మంత్రిగారి కారు అని డా. ఆంజనేయులు చెప్పడంతో వారు తనిఖీ చేయకుండా వదిలివేశారని

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

22 మార్చి, 1982 [illegible]

వివరించారు. మినిస్టర్‌గారి కారు అంటే వదిలివేయడం జరిగిందని వారు చెప్పారు. [illegible] పోస్ట్ దాటిన తరువాత డాక్టర్ ఆంజనేయులు డ్రైవర్‌ని ప్రక్కన కూర్చొబెట్టుకొని డ్రైవింగ్ చేయడం జరిగిందని, అజాగ్రత్తగా నడపడంవల్ల [illegible] సమీపంలో లారీకి ఢీ కొట్టడం జరిగిందని చెప్పారు. ఇవన్నీ ఎస్.పి. గారే చెప్పిన మాటలు.

(అంతరాయం)

ఇవి తప్పు అయితే ఎస్.పి. గారి మీద చర్య తీసుకోమనండి. డ్రైవర్‌ని ప్రక్కన కూర్చోబెట్టుకుని అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడంవల్ల అదుపుతప్పి సదాశివపేట సమీపంలో లారీకి ఢీ కొట్టడం జరిగిందని వెల్లడించారు. సదాశివపేట పోలీసులు అదేరోజున డా. ఆంజనేయులు మీద తదితరులపై కేసు నమోదు చేశారన్నారు. కారులో ఉన్న యువతి సంఘటన జరిగిన ప్రదేశానికి సమీపాన కొద్ది దూరంలో ఒక మద్యం సీసాతో ఉందని అయన తెలిపారు. ఆ యువతి దగ్గర మద్యం సీసా ఉందని ఎస్.పి. గారు చెప్పడం జరిగింది. ఆమె ఇచ్చిన సాక్ష్యం ప్రకారమే డా. ఆంజనేయులు, తదితరులపై మద్యపాన నిషేధం చట్టం సెక్షన్ 6 క్రింద కేసు నమోదు చేశామని అన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన ఎక్సైజ్ మినిస్టర్ జనార్దన్ రెడ్డిగారు సంగారెడ్డిలో ఇచ్చిన స్టేట్‌మెంట్ 4వ తేదీ పేపర్లో వచ్చింది. వారిని వత్తికా విలేఖరులు అడిగారు.

(అంతరాయం)

మేము బీఫ్ తిక్కర్ అమ్ముతున్నామా? సట్టా ఆడిస్తున్నామో, జువా ఆడిస్తున్నామో, మేము ఏమి చేస్తున్నామో, ఏది ఆడిస్తున్నామో ముఖ్యమంత్రిగారిని ఎంక్వయిరీ వేయించమనండి. ఎన్ని మర్డర్ కేసులు ఉన్నప్పటికీ, పోలీస్ ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేయిస్తున్నారు. ఆ బండారం అంతా బయట పెట్టవలసి ఉంది. ఎవరు ఎన్ని మర్డర్ కేసులో ఇన్‌వాల్వ్ అయినారో ఆ పేర్లన్నీ మాకు తెలుసు.

(అంతరాయం)

మద్యపాన నిషేధం అమలులో ఉన్నందున మద్యం ఎవరి దగ్గర దొరికినా వదిలేది లేదని సంగారెడ్డిలో మంత్రిగారు చెప్పారు. నీతులు వీరు ఎలా చెబుతారంటే రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేరు, వీరే చెబుతారు. మద్యం ఎవరి వద్ద దొరికినా వదిలే ప్రసక్తి లేదని మద్యపాన నిషేధ మంత్రి జనార్దన్‌రెడ్డిగారు స్పష్టం చేశారు. శనివారం నాడు మంత్రి మెదక్ జిల్లాలో హాత్నూర్‌తో విలేఖరులతో మాట్లాడుతూ, సదాశివపేట వద్ద .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గౌరవ సభ్యులంతా వింటున్నారు. కావాలంటే పేపర్ తీసుకువచ్చి చెప్పవచ్చు. అన్నీ కోడ్ చేయవచ్చు. మొత్తం పేపర్లన్నీ చదువుతూ కూర్చుంటే చాలా అన్యాయం. సమస్యను అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

నేను చాలాసార్లు చెబుతున్నాను. సభ్యత నేర్చుకుంటే చాలా మంచిది. సభ్యత తెలియదంటే హెల్ప్ చేయలేము. ఏవరూ ఏమీ మాట్లాడము. ఎన్నిసార్లో నేను చెప్పాను. ఆయన మాట్లాడుతూ ఉంటే ఒక ప్రతిపక్ష నాయకుడి హోదా ఉండదు. అయినా వారొక ఫ్లోర్ లీడర్ ...

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రి హోదా ఆయనకు లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నథింగ్ గో ఆన్ రికార్డ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను అధ్యక్షులవారికి విన్నవిస్తున్నాను. ప్రతిపక్ష హోదా అంటే రికగ్నైజ్డ్ అపోజిషన్ కాదనే మాట చెబుతున్నాను. దానికి కూడా వారు రియాక్ట్ అయితే నేనేమీ చెప్పలేను. వీరు తెలియకుండా ఏదో ఏమో మాట్లాడితే ఎవరూ ఏమీ చేయలేరు.

(అంతరాయం)

నేను చెప్పనక్కరలేదు. వారికి మాట్లాడడం తెలియకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. కాంగ్రెస్ పార్టీకి అలాంటి లీడర్ ఉన్నరంటే నేనేమీ మాట్లాడలేను. హుందాతనాన్ని పెంచుకోవాలని కోరుతున్నాను. సబ్జెక్ట్ మాట్లాడమనండి. అబ్జక్షన్ లేదు. అలా కాకుండా ఇక్కడేదో చేతులు ఊపుతూ వల్గర్‌గా మాట్లాడుతూ, బ్యాడ్‌గా బిహేవ్ చేస్తూ ఉంటే మన బిహేవియర్ అంతా ఇక్కడేమీ జరుగుతుందో అదంతా ప్రజలంతా వాచ్ చేస్తున్నారు. వారిని ఎలా అయినా బిహేవ్ చేయమనండి. వారు ఏ విధంగా చేసిన మేము ఓపికగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. నేను కోరేదేమంటే, ప్రభుత్వం ఏమి చేయాలో స్పెసిఫిక్‌గా చెప్పమనండి అప్పుడు దాని మీద రిప్లయి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. నాకు సిన్సియారిటీ ఉన్నది

కాబట్టి లోపల కూర్చున్నా కూడా ఇది అతిప్రాముఖ్యత గల సమస్య అని ఇక్కడకు వచ్చాను. దయచేసి వారిని పాయింట్స్ చెప్పమనండి. దాని మీద తప్పకుండా ఇంటర్వ్యూ అవుతామని చెబుతున్నాను.

12-50 మ. శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు మాట్లాడుతూ ఏదో సభ్యత లేకుండా మనందరం ఈ శాసనసభలో ఉన్నాము. కాబట్టి సందర్భం లేకుండా మాట్లాడారంటే ... ఈ పేపర్ మొత్తం చదవడం న్యాయం కాదు, సందర్భం కాదు అని అనవచ్చు కానీ, సభ్యతకి సందర్భానికి తేడా ఉంది. ఇంత డైరెక్ట్‌గా మనిషిని భూని చేయడం మంచిది కాదు. ఎంత ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నా I am only appealing to my Chief Minister. దయచేసి సభ్యతకి, సందర్భానికి తేడా గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, Mr. Janardhan Reddy is a Senior a Member as I am. I am not more senior than him. IN 1978 he came in. I also came. He was in Ruling party. I was in the Opposition. Sir, the Rules of this House are very clear. Not that he does not know. పూర్తిగా తెలుసు. As per Rule 281 "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person, unless the member has intimated to the Speaker and also to the Minister concerned." క్లియర్‌గా ఉంది. సార్ మీకు నోటీసు ఇవ్వరు. మీరు మాకు కావే కమ్యూనికేట్ చేయలేరు. ఇక్కడికి వారు వస్తారు. సారా నాయుడు అని ముఖ్యమంత్రిగార్ని అంటారు. ఏదో అందరు మంత్రులు ఏదో దే ఆర్ ఉమెన్నెబర్స్ అని సభ్యత లేకుండా మాటలు ఇక్కడ దొర్లుతారండి. ఇదేనా హౌజ్ నడిపేది. మీరు ఈ అమ్మాయితో పడుకున్నారు మొన్న; ఈ అమ్మాయితో రేపు పడుకొంటారు. అంటే దీనికోసమా శాసనసభ?

(షేమ్.... షేమ్... అంటూ ట్రెజరీ బెంచీల నుంచి బిగ్గరగా అన్నారు)

మనందరిలో సిగ్గు ఉండాలి. మా మిత్రులు శ్రీ జనార్ధన్‌రెడ్డిగారికి అది కూడా లేదని బాధ పడుతున్నాను. అంతకంటే ఏమీ లేదు. Government has always been willing to answer for everything. Sir, there are Parliamentary practices; there are ways of expressing things. If you feel that somebody has done something wrong in the duty - don't spare the person. There is a language to put in.

ఎంత బాధపడుతున్నానంటే నా వెనుక నుంచి అంటున్నారు ఫినిల్ నోరుందనీ· దయచేసి మీరు మమ్మలను రక్షించండి అని మిమ్మలను ప్రార్థిస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నకరేకల్ నియోజక వర్గంలోని ఇనుపాముల గ్రామం దగ్గరకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు రాజశేఖర్ అనే అతను ఒక సీసా ఇచ్చాడు అని అన్నారు· అదీ నిజమే· ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త· ఆ సీసా అందజేసిన క్రితం రోజు వరకు ఆయన తమ్ముడు మద్యం అమ్మాడు· ఆయనను పట్టుకొన్నందుకు, కోపాన ఆ సీసాను వారి ఇంటిలో నుంచి తీసుకువచ్చి ఈయనకు (ముఖ్యమంత్రికి) ఇచ్చాడు· రాజశేఖర్ తమ్ముడు ఆ కేసులో ఉన్నాడా? లేదా? నిజామా కాదా? తెలుసుకోండి· ఎందుకంటే మనం చెప్పేటప్పుడు బాధ్యతగా చెపితే బాగుంటుంది· నేను ప్రశ్నత్వానికి చెపుతున్నది ఏమంటే మంత్రిగారి కారులో వారి పి·ఎ· వెళ్లడం బీదర్‌లో త్యాగ రాజుకి ప్రశ్నత్వ కారుని ఉపయోగించడం, ఆ కారులో మద్యం సీసా ఉండడం అనేది జీర్ణించుకోలేనియం· ఇటువంటి దానిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి· ఇటువంటి వారు మంత్రుల యొక్క పి·ఎ·, పి·ఎస్·లుగా ఉండడం అన్నది ప్రశ్నత్వానికి మచ్చ అనీ దీనిని అరికట్టాలని కోరుతున్నాను· ఇటువంటి విషయాలలో ప్రశ్నత్వం తగినంత జాగ్రత్తగా ఉండ వలసిన అవసరం ఉంది· మనం పరిశుద్ధంగా ఉంటేనే ఇతరులను అరికట్టగలం అని మనవి చేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అశోకగజపతి రాజుగారు, నేను 1978లో ఎం·ఎల్·ఏ· లుగా ఉన్నాము·

(అంతరాయం)

శ్రీ అశోకగజపతిరాజు మాట్లాడుతూ ఒక అమ్మాయితో అక్కడ పడుకొన్నాడు, ఇక్కడ పడు కొన్నాడు అని చెప్పిన మాట చూస్తే ఆయనదీ నోరా? లేకపోతే ఫినాయిల్‌తో నిండిపోయిందా? అని అడుగుతున్నాను· ఆయన నోరు ఇదేనా?

(అంతరాయం)

శ్రీమతి వై· సీతాదేవి:– ఒక అమ్మాయి, ఒక ఆడపిల్లని ఇలా మాట్లాడడం తప్పు···

(అంతరాయం)

శ్రీ సివాచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, ఈ శాసనసభలో అత్యంత బాధ్యతగా పట్టుదలతో, సభా నిబంధనలను ఆచరణలో పెట్టే పద్ధతులలో నిర్వహించడానికి ఒక ప్రశ్నార్ధకం వచ్చింది. తమరు క్షమించితే అధ్యక్షా వీళ్ళనే ప్రశ్నించుతాను. సభలో ఏ పదాలు ఉపయోగించబడుతున్నాయో తమరు చూడాల్సి ఉంది. స్త్రీలపట్ల దాదాపు అశ్లీల మైన పద్ధతిలో మాట్లాడుతున్నారు. జరిగిన ఘటన దుర్మార్గమైనదే కావచ్చు. నిజంగానే తప్పు జరిగింది. ఏ ప్రభుత్వం, ఏ రాజకీయ పార్టీ సహించకూడదు. ఎన్ని విధాల ఖండించినా తక్కువే. దానిని ఊటంకించవలసి వచ్చినప్పుడు దిగజారకుండా, ఆ పదాలను సమస్యలను మంచి పధాలలో, సంస్కృతమైన పద్ధతులలో, గౌరవంగా ప్రభుత్వ దృష్టికి తేసుకురావచ్చు. అటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరుగకుండా ఉండేలా ప్రతిపక్షం వారు ప్రభుత్వానికి తెలియజేయవచ్చు. కానీ, ఇంత దిగజారుడు పరిభాషలో, ఇంత అవినీతి పరిభాషలో మాట్లాడుతున్నందుకు, అసభ్య పదజాలము ఉపయోగించినందుకు సభ్య సమాజాన్ని స్త్రీ లోకాన్ని అగౌరవ పరచడం మంచిదికాదు. ఇక్కడ ఉన్న స్త్రీలు కొంత మంది సిగ్గుతో బాధపడుతున్నారు. వారి ముందు మేము తలదించుకొని కూర్చోవలసి వచ్చింది. ఈ శాసనసభలో ఇంత అనుభవం ఉన్న మేము అంతా ఇక్కడ చచ్చి ఉండగా ఇటువంటి దుర్భాషలు, దిగజారుడు భాషలు మాట్లాడడం ఆ పార్టీకి చెల్లునేమో.

(అంతరాయం)

అధ్యక్షా, దీనిని పరిష్కారం చేయండి. ఇలానే ఈ సభని కంటిన్యూ చేయడానికి వీలు లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఈనాడు సభా నిబంధన ప్రకారం ఈ దిగజారుడు పంథాను అరికట్టే నిర్ణయాలు తాము చేస్తే తప్ప, ఇలాంటి చర్చలను తుదిముట్టిస్తే తప్ప మేము బ్రతకలేము. ఇంకా ఈ చర్చే కొనసాగించదలిస్తే మేము ఇక్కడ ఉండలేము. ఇంతకంటే తీవ్రమైన అవినీతి మేము చూడలేము. ఈ శాసనసభ విషయం పతనానికి దిగజారి పోయిన తరువాత ఈ దేశం, ఈ రాష్ట్రం ఈ నాగరికతా ప్రపంచం ఎందుకని మనవివేస్తున్నాను. మీ పైనే ఆధారపడి ఉంది. ఈ విధంగా కఠినంగా మాట్లాడుతున్నందుకు క్షమించండి. చట్టాన్ని, నిబంధనలను సూచిస్తూ చర్య తీసుకోండి. ఇంకా ఇక్కడ దుర్భాషలు వినడానికి మేము సిద్ధంగా లేమని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

1.00 | శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):– అధ్యక్షా, సభా సాంప్రదాయాలను మ.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారూ, ఒక నిమిషం.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఒక మాట చెప్పనీయండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఇదేమిటండీ, పి. జనార్ధన్‌రెడ్డిగారిని గాదె వెంకటరెడ్డిగారు సమర్థించడం ఎందుకు?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ మీ మీ సీట్లలో కూర్చోండి. నో, బేక్ యువర్ సీట్స్ ప్లీజ్. ఇలా అయితే నేను హౌజ్ కండక్ట్ చేయలేను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయు ముఖ్యమంత్రిగారూ, అలాగే రాఘవరెడ్డిగారూ, ఇతర సీనియర్ సభ్యులందరూ మాట్లాడారు. సిపెచ్. రాజేశ్వరరావుగారు మాట్లాడారు. కానీ మేము మాట్లాడుతున్నప్పుడు ఎందుకు మీరు అభ్యంతరం చెపుతారు? ప్రతిపక్షాలు ఉభయ కమ్యూనిస్టు పార్టీలవారూ అభ్యంతరం ఎందుకు తెలుపుతున్నారో మాకు అర్థం కావడం లేదు. ఇది సభా సాంప్రదాయం కాదు. ఈ విధంగా నిమిషనిమిషానికీ మాకు అడ్డు తగిలే మాటలు రానీయకండి.

(అంతరాయం)

(గౌరవ ఉప సభాపతి తమ స్థానంలో లేచి నుంచున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రికార్డులు వెరిఫై చేస్తాను.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది చాలా అన్యాయం అండీ. వాళ్ళను మాట్లాడించడం, మాకు అవకాశం యివ్వకుండా వుండటం అన్యాయం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దయచేసి, హౌజ్‌ను వాయిదా వేయండి. అదొక్కటే మార్గం. నేను కాంగ్రెసు వారిని కూడా కోరేదేమంటే, ప్రస్తుతానికి హౌజ్‌ను వాయిదా వేయించి రికార్డులను వేరిఫై చేయిద్దాము. తరువాత హౌజ్ నడుపుకుందాము. అది పద్ధతి. నా సజషన్ ఏమంటే, దయచేసి హౌజ్‌ను వాయిదా వేసి రికార్డులను వెరిఫై చేద్దాము.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బేరరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి·

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు·)

శ్రీ వి· అశోక గజపతి రాజు:– సర్· నేను ఒక సజెషన్ ఇస్తానండీ·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీడ్, బీ క్విక్ యువర్ సీట్స్· నేను అన్ని విషయాలను వింటూనే వున్నాను, కనిపెడుతూనే వున్నాను· దయచేసి నా మాట వినండి· ముందు నా మాట వినండి· మీకు అవకాశం ఇస్తాను, దయచేసి కూర్చోండి·

(అంతరాయం)

1·10 మ· Mr. Speaker:- This is a matter under Rule 304. This is a very small issue. If you want to make it a big issue, you can make it. You are at liberty.

(అంతరాయం)

మీ ఉద్దేశ్యంలో పెద్ద ఇస్యూ కావచ్చు, మీరు కూర్చోండి·

Sri K. Bapi Raju:- It cannot be a small issue.

Mr. Speaker:- This is my opinion. You cannot compel me. In your view, it may be a big issue. We have got lot of business to be transacted. This is one issue which has to be taken up and we cannot spare more than half an hour. We are going to lose the other issues. I am not going to say whether it is a big issue or a small issue. This is one of the issues which is before the House today. In that way, it is a small issue.

శ్రీ సివాచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వాలి·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెద్దకూరపాడు):– అధ్యక్షా, వారికి అధికారం ఉండవచ్చు, మెజారిటీ ఉండవచ్చు· ఈ రకమైన పద్ధతి మంచిది కాదు·

Mr. Speaker:- This is one of the issues before the House. Already we have discussed certain issues. Other issues are there for discussion. This is a very small issue.

(Interruptions)

I have been observing from my chambers. I will here the floor leaders also.

Sri Ch. Rajeshwara Rao:- Sir, I want your ruling.

Mr. Speaker:- I will tell everything. I will give you opportunity.

(Interruption by Sri Gade Venkat Reddy)

I have not given permission to anybody. I have not permitted anyone.

Sri Gade Venkat Reddy:- Why have you not allowed us? You have permitted CPI and also CPM.

Mr. Speaker:- I have not permitted.

(Interruptions from Congress benches)

Do you want to cooperate with the Chair or not? Everybod is standing and saying something.

(Repeated Interruptions from Congress Benches)

The Chair wants to inform you something. Let the Chair speak. Everybody cannot stand up and speak like that. There should be some control by the leaders. What is this? I adjourn the House for lunch for half an hour.

(Then the House adjourned at 1.13 P.M. for lunch)

(సభ తిరిగి మధ్యాహ్నం 2.40 గంటలకు సమావేశమైంది)

2.40 ప్ర.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్:– ఇందాక 304 మీద జరిగినటువంటి వాడోవాదాలు మీద కేసెట్ వినడం జరిగింది కేసెట్‌లో చాలా స్పష్టముగా అన్నీ కూడా రికార్డు అయి ఉన్నాయి అందే ఇక్కడ మన అసెంబ్లీలో జరుగుతున్నటువంటి ఈ యొక్క చర్చల వల్ల మరి కొంతమంది సెక్షన్ యొక్క ప్రజలకు నింద ఆపాదించే విధంగా కూడా కేసెట్‌లో రికార్డు కావడం జరిగింది. ఇది మంచి పద్ధతి కాదు. మన అసెంబ్లీలో డిస్కషన్ చేయవలసినది ఏదైనా జరిగినప్పుడు ఆ ఇష్యూకు సంబంధించినంతవరకు ఆ యొక్క సంఘటనలకు సంబంధించినంతవరకు ఆ సంఘటనలోని ఇన్‌వాల్వ్ అయినటువంటి సభ్యులకు సంబంధించినంతవరకు మాట్లాడుకోవడం అనేది మంచి పద్ధతి కాని జనరల్‌గా అందరికి వర్తించే విధంగా మాట్లాడడం అనేది సమంజసమైన విషయం. పద్ధతి కాదు. అందుచేత దాని వల్ల, మన అసెంబ్లీ డిస్కషన్స్ వల్ల మరి ప్రజలలో మన అసెంబ్లీ మీద మంచి అభిప్రాయం కలగాలి తప్ప మన సభ్యుల మీద మంచి అభిప్రాయం కలగాలి తప్ప అసెంబ్లీలో ప్రజల మీద అసహ్యం వాదులు వేయడం అంత మంచి పద్ధతి కూడా కాదు. ఇది ప్రతి మెంబరు చూసా దృష్టిలో ఉంచుకోవలసినటువంటి విషయం ముఖ్యంగా ఈ విషయంలో అన్నీ కూడా మన పార్టీ మెంబరీ సిస్టమ్ ప్రకారంగా సభ్యుల ప్రవర్తన గాని, అడివిధంగా మాటలు కాని ఉన్నట్లయితే ప్రజలు మనలను అభినందిస్తారు తప్ప మామూలుగా వారి యొక్క సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తావించేటప్పుడు బేడ్‌గా మనము బిహేవ్ చేసినా బేడ్‌గా వారి మీద వర్తించేటట్లుగా మాట్లాడినప్పుడు కూడా సమాజం హర్షించవదని మీరంతా దృష్టిలో పెట్టుకోవాలి. ఇకనుంచి ఇటువంటి విషయాలను మనస్సులో పెట్టుకొని కరక్ట్‌గా మనము ఏ విధంగా స్పందిస్తే ప్రజలు మనల్ని అభినందిస్తారు అనేటటువంటి విషయం సభ్యులు దృష్టిలో పెట్టుకొని చేసినట్లయితేనే బాగుంటుందనేటటువంటి విషయం గుర్తించాలి. అంతే కాకుండా ఇటువంటివి మళ్ళీ రిపీట్ అవకుండా గౌరవసభ్యులందరు చూడాలని నేను ఈ సందర్భముగా వెచ్చరిస్తున్నాను. ఇటువంటి విషయాలు కాని జరిగినట్లయితే శాసనసభను కండక్ట్ చేయడం కూడా చాలా కష్టం. మళ్ళీ మీరందరు కోపరేట్ చేయకుండా ఈ విధంగా ప్రతి ఒక్కరు లేని సంబంధం లేనటువంటి విషయాలు మాట్లాడినట్లయితే మన ప్రజలు కూడా హర్షించరు. అందుచేత I am requesting all the Hon'ble Members. I am alerting. I am suggesting that you should all co-operate with the Chair in dealing with things అని చెపుతున్నాను అంతేకాకుండా ఇటువంటి సందర్భాలు మళ్ళీ రిపీట్ కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క

సభ్యుడి మీద ఉందనేది కూడా మనవిచేస్తూ ఇటువంటివి కాని రికర్ చేసినట్లయితే తప్పకుండా మోషన్ మూవ్ చేయనక్కరలేదు, ఛెయిర్‌కి ఏక్షన్ తీసుకొనే పవర్ ఉంది ప్రతి మెంబర్ మీద. ఆ విధంగా చేయవలసివస్తుందనేది కూడా ఒకసారి చెపుతూ ఇంతటితోటి, మరి ఇప్పటివరకు సభ్యులు మాట్లాడారు ఇప్పుడు రిప్లయి ఇచ్చిన తరువాత ఓట్ ఆన్ ఎకౌంట్ మీద డిస్కషన్‌కి వెళ్లడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నాది కంప్లీట్ కాలేదు ···

Mr. Speaker:- I am not allowing anyone. Now, reply by the Minister. I have taken a decision.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్ ···

Mr. Speaker:- No, Please. I have taken a decision.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, ···

Mr. Speaker:- This is very bad. I am not allowing anyone. You seek clarification later. I have closed discussion on that. The Minister will reply. Please take your seat.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ···

Mr. Speaker:- Just now, I said that I have taken a decision and closed the subject. I cannot run the House in this way. Let us go with other business. On some other occasion you speak. Please take your seat. I am not allowing anyone now on that subject.

శ్రీమతి వై. సీతాదేవి:– వారిని ఎలా చేస్తే మమ్మల్ని కూడా ఎలా చేయాలి.

Mr. Speaker:- I am not allowing anyone on that subject. Why do you worry?

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, వారు మాట్లాడుతున్నారు ...

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:– వెంకటరెడ్డిగారు, కిష్టయ్య అయిపోయినన్న తరువాత మాట్లాడుదురు గాని I do not allow anyone now.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మాకు కూడా వినిపించాలి.

Mr. Speaker:– I have taken a decision. You hear me. Aleardy, telecast is there. It is also recorded. It is there. I will make you to hear but not now.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మీరు ఇలా మాట్లాడితే ఎట్లాగ

మిస్టర్ స్పీకర్:– నేను పెరసనల్‌గా విన్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ఈ రోజు గౌరవనీయులు జనార్ధన్‌రెడ్డిగారు ...

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అందరూ విన్నారు ...

మిస్టర్ స్పీకర్:– నేను ఎవరికి వినిపించలేదు. పెరసనల్‌గా తెప్పించుకొని నా చాంబర్‌లో ఉన్న వారు నీవి ఉంటారు. నేను పెరసనల్‌గా తెప్పించుకొని విన్నాను. I have drawn the conclusion.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా ...

Mr. Speaker:– This is not good. మీకు కూడా వినిపిస్తాము, కూర్చోండి. వెంకటరెడ్డిగారు నేను చెప్పేది వినండి నేను ఎవరికి వినిపించలేదు నా చాంబర్‌లో నేను వింటూ ఉంటే కొంతమంది కూర్చున్నారు. అక్కడ వీరి ఉంటారు మీరు కావాలంటే వినండి, మీకు వినిపిస్తాము. మినిస్టర్ ఫర్ ఎక్సయిజ్ ...

(అంతరాయం)

I am not giving mike to anyone.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

శ్రీమతి వై. సీతాదేవి:- థాంక్స్ చెపుతున్నాము.

Mr. Speaker:- I do not need any thanks. Please co-operate with the Chair. Please take your seats. I am interested in the business of the House.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను కన్‌క్లూడ్ చేయలేదు.

Mr. Speaker:- I have taken a decision. I am not allowing you. After reply you can seek clarification.

Smt. Y. Sita Devi:- Why should Government have mention the name of the woman?

Mr. Speaker:- I am not allowing. Sitha Devi garu, please take your seat. You cannot question. I have closed discussion After reply you seek clarification.

(Interruptions)

I am not allowing anyone on the subject.

శ్రీమతి వై. సీతాదేవి:- వారు మమ్ములను కించపరిచే విధంగా ...

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ప్రభుత్వానికి ఆ ఉద్దేశం లేదు. ఎక్కడా కూడా మేము ఆ వర్డ్ ఉపయోగించలేదు ...

Mr. Speaker:- I am not allowing anyone. If you want reply he will give reply, otherwise, I will go to the next item of business.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నోటీసులో మా పేరు ఉన్నాయి.

Mr. Speaker:- I have already said that I have closed the discussion on that subject.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా ....

Mr. Speaker:– I said that I did not allow anyone on that subject. మీరు లేటుగా వచ్చినట్టు ఉన్నారు.

Dr. N. Janardhana Reddy:– On 25.1.1996 Dr. Anjaneyulu, Addl. P.S. to Minister for Marketing with Smt. S. Vani Alias Sujatha and Dr. Ram babu went to Bidar around midnight in a car No. AP 9 D 7468 (Marketing Department car). They have stayed at Bidar for a night.

Next day, i.e., on 26.1.1996 (Republic Day) they left Bidar to Hyderabad in the same car and met with an accident with a lorry bearing No. AP 9U 5543 near Peddapur village after Sadasivapet and the inmates were injured.

Dr. Rambabu lodged a complaint at P.S., Sadasivapet and a case was registered in Cr.No. 27/96 u/s 337 IPC (Rash and negligent driving causing injuries to others) against the Lorry driver. Injured person, i.e., Dr. Anjaneyulu, Dr. Ram babu were sent to Govt. Hospital, Sangareddy for medical treatment. Case was entrusted to H.C. 71 for further investigation. H.C. visited the scene of accident at about 12.30 p.m. and found Smt. Vani alias Sujatha with bleeding injuries near Darga at the scene of accident and sent to P.S. along with village servant, Qudusahab. S.I., Sadasivapet examined Smt. Vani alias Sujatha and recorded her statement in the presence of mediators and proceeded to scene of accident along with Smt. Vani alias Sujatha. 3/4th Wisky bottle was recovered from a bush near darga, at the accident place and she was also sent to Hospital at Sangareddy for treatment.

A revision memo was filed before JFCM, Sangareddy stating that Dr. Anjaneyulu as main accuced u/s 337 IPC and

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బేరరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

8(B) of A.P. Prohibition Act, 1995 on 27.1.1995, deleting the driver's name as the driver found innocent.

Dr. Anjaneyulu was suspended on 3.2.1996 and the case was entrusted to CBCID for further investigation on the same day.

He was arrested on 8.2.1996 and produced before the JFCM, Sangareddy on 9.2.1996. They were in jail up to 12.2.1996 and released on bail on 12.2.1996.

CBCID investigation was over and the charge-sheet will be filed within a week.

Section 177 IPC is also included (for giving false complaint) and department action is being taken separately.

2 50 ము | శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క క్షణం అవకాశం ఇవ్వండి, మా మాట వినండి, లేకుంటే మేము వెళ్ళిపోతాం ...

Mr. Speaker:- O.K.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం ఇవ్వండి, కన్‌క్లూడ్ చేస్తాను, నేను పూర్తిగా మాట్లాడలేదు ..

Mr. Speaker:- I am not allowing. I don't allow. I have concluded.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- డిస్కషనే కాలేదు, అలాంటప్పుడు మంత్రిగారు ఏమి స్టేట్‌మెంట్ ఇస్తారు?

(Interruptions)

Mr. Speaker:- You can seek clarifications... Please take your seats.

Sri P. Janardhan Reddy:- Protest, Sir ...

Mr. Speaker:- For protest I have no objection. But I have concluded the discussion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము ఒక్క క్షణంలో కన్‌క్లూడ్ చేస్తాము ...

Mr. Speaker:- You should be very clear. I have concluded the discussion. I don't allow any discussion because the mood of the House is different. Since it has taken a wrong turn, I have stopped it. I allowed the Minister. He has replied. If you want to protest, I have no objection to allow you.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– సర్, మా ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధానికి కట్టుబడి ఉంది. ప్రతి ఒక్కరూ అందుకు సహకరించాలని మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం...

గాదె వెంకటరెడ్డి:– సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– మద్యపాన నిషేధం అమలుకు ప్రతివారూ విధిగా సహకరించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఎవరో ఒక వ్యక్తి త్యాగీతే అసలు మద్యపాన నిషేధం అమలునే అపహాస్యం చేసే విధంగా ఈ రోజు ఈ నాయకులు మాట్లాడడం చాలా సిగ్గుచేటైన విషయం. ఈ రోజు మాకెంతో బాధాకరంగా ఉంది. ఈ రోజు సంస్కృతి లేకుండా జనార్ధన్‌రెడ్డిగారు మహిళలగురించి ఈ విధంగా మాట్లాడడం .....

(కాంగ్రెస్‌కు చెందిన గౌరవ సభ్యులనుంచి అంతరాయము)

శ్రీ డి. నాగేందర్:– డిస్కషన్ జరగకముందే ఏం రిప్లయి ఇస్తారో చెప్పండి....

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్, నాగేందర్‌గారూ, నేను క్లియర్‌గా చెప్పాను, నేను పర్సనల్‌గా రికార్డ్ మీద తరువాతే ఒక వ్యూ ఎక్స్‌ప్రెస్ చేశాను, రూలింగ్ ఇచ్చాను. అయినా కూడా దీనిని ఇలాగే కంటిన్యూ చేస్తామంటే it is not good. I am expressing from the Chair. Other members are also waiting please.

(Interruptions)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మా హక్కుల గురించి కూడా మాట్లాడాలి ···

శ్రీ ఎన్· వంగ్రాబునాయుడు:– అధ్యక్షా ···

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయము)

Mr. Speaker:- The Leader of the House is on his legs. Please take your seats.

Sri Gade Venkat Reddy:- Sir, point of order ...

Mr. Speaker:- I will hear your point of order, please...

Sri Gade Venkat Reddy:- When there is a point of order...

Mr. Speaker:- The Leader of the House is on his legs. Please take your seats. I will hear you later, please.

(Continued Interruptions)

I cannot run the House like this. Unless you cooperate, I cannot run the House.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మాకు ఓపిక లేకుంటే ఇబ్బంది ··· .

Mr. Speaker:- I have got lot of patience. I have spent two hours on this 304. Yes. What is your point of order?

(Interruptions from Telugu Desam Party members)

Let him say what is his point of order. Please take your seats. Point of order is not pertaining to this. I know. Please take your seats.

Sri Gade Venkat Reddy:- Sir, under rule 304.

(Continued interruptions from Telugu Desam Party members)

Mr. Speaker:- (to T.D.P. Party members):- I know, please. Let me ask him first.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము స్పీకింగ్ అవుట్ ఆఫ్ ది టెక్స్ట్ చేస్తున్నాం. మీ అనుమతితో అడుగుతున్నాను, దయచేసి వెంకటరెడ్డి గారి చేత క్షమాపణ హౌస్ మీద గౌరవం వుంటే కూర్చోమనండి. నను స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేస్తున్నా , (శ్రీ గాదె వెంకటరెడ్డిగారిని ఉద్దేశించి) మీమ్మల్ను అడగలేదు నేను

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్‌గారూ, ముఖ్యమంత్రిగారికి కూడా ఇది వర్తిస్తారం కాదు ...

Mr. Speaker:- Please. I will allow you. No, this is not good. Please take your seat. You can express later. Please take your seat.

(Interruptions)

No, this is not good. Please take your seats.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఏమి లాభమండీ?

Mr. Speaker:- You can express later. Please take your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అపొజిషన్ పార్టీ లీడర్స్‌ను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను ఈ రోజు ఈ హౌస్‌లో మాట్లాడిన మాటలు మాస్టంటే హౌస్ లీడర్ అంటే గౌరవం లేదు, స్పీకర్‌గారంటే గౌరవం లేదు, హౌస్ అంటే గౌరవం లేదు ...

(అంతరాయం)

బూతు పంచాంగంలో లేని మాటలు కూడా మాట్లాడుతున్నారు. ఎటు వుంటి పుస్తకాలలో లేని మాటలు కూడా ఇక్కడ వాడి, తిట్టే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ మేము సభను హుందాగా నడపాలన్న ఉద్దేశంతో గౌరవంగా కూర్చుంటున్నాం. ఈ రోజు వారివైపు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తేసుకువచ్చుట గురించి.

25 మంది సభ్యులు ఉంటే 5 మందే వస్తున్నారు. వారిని మేము గౌరవిస్తున్నాం. నేను బయట వున్నప్పుడు వారి లీడర్ మాట్లాడుతుంటే, లీడర్ మాట్లాడుతున్నాడు కాబట్టి విందామనే ఉద్దేశ్యంతో హౌస్‌లోకి వస్తే ఇక్కడి పరిస్థితి బాధాకరంగా ఉంది. కనీసం బజార్లో మాట్లాడని పదాలు, మాటలు కూడా మనం మాట్లాడుకొంటున్నాం ...

(సిగ్గు, సిగ్గు అని అధికార పక్షం నుంచి నినాదాలు)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఈ విషయం గురించి మీరు మాట్లాడవద్దని చెపితే మళ్లీ ముఖ్యమంత్రిగారు రిఓపెన్ చేస్తున్నారు, విషయం చెప్పించండి మాకు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సర్, ల్నెవ్ టెలికాస్ట్ ప్రజలంతా చూస్తున్నారు. సభ యొక్క హుందాతనాన్ని కాపాడవలసిందిగా మీ ద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను. మేము చాలా బాధ్యతతో, ఓపికగా, హుందాగా ఉన్నాము. మీరు ఆత్మవిమర్శ చేసుకోండి, ఏమి మాట్లాడుతున్నారో మీకే తెలుస్తుంది. మీ రికార్డు చూసుకోండి, ఇక్కడ కాదు, బయటకు మేరు మాట్లాడే మాటలు రికార్డులో చూసుకోండి. తరువాత ఇక్కడికి వచ్చి మాట్లాడండి ....

(అంతరాయము)

విషయాలు తెలియకుండా ఊరికే మాట్లాడుతున్నారు...

(అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చైర్‌ను మేము గౌరవిస్తున్నాం, మా రిక్వెస్ట్ ఏమిటో చెపుతున్నాం ...

Mr. Speaker:– He wants to move a resolution, please. (addressing the Chief Minister) You go to some other subject.

శ్రీ గాదె వెంకటరెడ్డి (ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి): నువ్వు చిన్నవాడివి, ఈ సాంప్రదాయం మంచిది కాదు... హుందాగా ప్రవర్తించవలసిన అవసరం ఉంది....

(అంతరాయము)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బేదరు నుంచి మద్యమును తీసుకువమ్మట గురించి.

3.00 మ. | శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ప్రతిపక్ష నాయకులు తమ తలలు పట్టుకొని కూర్చున్నారు. వారి ప్రవర్తన వినలేక చూడలేక. ఆ పరిస్థితిలో ఉన్నము కుర్చుం

(Interruptions)

Mr. Speaker:- He is coming to the subject please ..

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ముఖ్యమంత్రిగారు ఆ విషయం [illegible] మాట్లాడడం మంచి పద్ధతి కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను పొంచొకేటింగ్‌గా మాట్లాడడం లేదు

(Interruptions)

Mr. Speaker:- Let him come to the subject. He is coming to the subject.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మేము చెప్పేది కూడా రికార్డులలోకి రానివ్వండి. ఇంతలో మేము సిగ్నేచర్స్ చేశాము.

Mr. Speaker:- I am not allowing discussion please I will allow clarifications...

(Interruptions)

I am very clear. I am not giving .....

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మాకు కొన్ని హక్కులున్నాయి. వాటి విషయంలో చెప్పనివ్వండి. ఇస్తారో, ఇవ్వరో మీ ఇష్టం.

Mr. Speaker:- I have taken all rules and procedures into consideration and then I have taken a decision Please take your seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు ప్రతిపక్షనాయకులు ఇక్కడ వినాలి. ఈ విషయం మీద .....

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తేసుకువచ్చుట గురించి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మమ్ములను ఎలా చేయడం లేదు. మా పాయింటాఫ్ ఆర్డర్ చెప్పనివ్వండి.

Mr. Speaker:- What is your point of order? Under what rule?

(Interruptions from the Telugu Desam Party Members)

(Addressing Telugu Desam Party Members): I can ask. You are disturbing me. I have got capacity to ask.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నేను మాట్లాడడానికి మొదలు పెట్టకముందే మీరు కష్టానికి వస్తే ఎలా? సంప్రదాయ పద్ధతి నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Point of order under what rule? Where is the deviation from procedure?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నేను మనవి చేస్తున్నాను. 304 నిబంధన ప్రకారం సభ్యుని ప్రసంగం పూర్తి కాకుండా మంత్రిగారిని రిప్లయి ఇవ్వమని అడగడంలో ఔచిత్యం లేదు. ఇది సంప్రదాయం విరుద్ధంగా ఉంది. ఆ విధంగా ఇవ్వవచ్చా లేదా అన్న పాయింట్ మీద మీరు రూలింగు ఇవ్వండి. ఇది మంచి సంప్రదాయం కాదు. సభ్యునిది పూర్తి కాకుండా, చెప్పనివ్వకుండా క్లోజ్ చేసి వాళ్ల మౌత్ షట్ చేసి మంత్రిని సమాధానం ఇవ్వమంటే అది మంచి పద్ధతి కాదు It goes a long way. You give a ruling whether..

(Interruptions from the Telugu Desam Party Members)

Mr. Speaker:- I can ask the people why .....

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అందువల్ల సభ్యుడు పూర్తిగా చెప్పకుండా మధ్యలో ఆపేసి వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా శాసనసభలో మీరు మంత్రిగారి ద్వారా సమాధానం చెప్పించడం సభా మర్యాదలకు విరుద్ధంగా ఉంది. దీని మీద రూలింగు ఇవ్వండి. దటీజ్ మై పాయింటాఫ్ ఆర్డర్?

Mr. Speaker:- Yes, I am giving. Already I have expressed my opinion. Once again I am giving my ruling very clearly

that the Speaker has got inherent powers to cut short the proceedings and go to the next subject. I have closed your discussion. I have asked the Minister concerned to reply. He has replied. If you want to seek clarifications, you can seek, otherwise I will go to the next subject. I have given my ruling.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా,

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్ ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను మాట్లాడను. పి డసంట్ నో మ్యానర్స్.

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(Interruptions)

Mr. Speaker:- They want to protest. Let them protest...

(Continued interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నాట్. ప్రొటెస్ట్. నేను లేచిన తరువాత ప్రతిపక్ష నాయకులను అడిగాను. రిపీటెడ్‌గా నేను లేస్తూనే కాంగ్రెసు సభ్యులే లేవడం – మీరు ఫ్లోర్ లీడర్‌కు ఇవ్వవలసిన గౌరవం ఇదేనా? దానిని ప్రతిపక్షనాయకులు డిస్మిడ్ చేస్తే నేను కూర్చుంటాను.

Mr. Speaker:- (To Sri Gade Venkat Reddy) O.K., you protest. You protest against the Speaker's ruling. If you want any clarifications you can seek.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– లీడర్ ఆఫ్ది హౌస్ లేచి నిలబడినప్పుడు ఎక్కడయినా గౌరవ సభ్యులు లేచి నిలబడడం పద్ధతా? చెప్పండి. ఇది ఎక్కడి సంప్రదాయం?

(అంతరాయం)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బేదరు నుంచి మర్యమును తేసుకువచ్చుట గురించి.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ ...

Sri Gade Venkat Reddy:– Sir, it is not with an intention to disrespect the Chair or the Hon'ble Chief Minister... పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన రిక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని అగౌరవపరచడం కాదు. ముఖ్యమంత్రిగారయినా, ఎవరయినా సభా రూల్స్ పాటిస్తాము.

(Interruptions)

Mr. Speaker:– Janardhana Reddy Garu, please take your seat...

శ్రీ సిపెక్. విద్యాసాగరరావు:– స్పీకర్ సర్. మీరు ఒక రూలింగ్ ఇచ్చారు. లెవ్ లిటికాక్ట్ ఉంది. ప్రజలు శాసనసభలో వివిధ నాయకుల అశ్లీలాలే కాదు, మాట్లాడిన భాష కూడా వీన్నారు. చూశారు. దానికి కొంచెం కౌంటర్‌గా ఉండి సంజాయిషీ కోసం అన్ని వివరించారు. మీరు చాలా స్పష్టంగా అన్ని విషయాలు రూలింగు ఇచ్చిన తరువాత మళ్ళీ మాట్లాడే సమస్య కాదు. మంత్రిగారు సమాధానం ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఏదో చెప్పబోతున్నారు. వారికి అవకాశం ఇచ్చిన తరువాత మంత్రిగారికి సమాధానం చెప్పడానికి ఇవ్వండి. కోదండరెడ్డిగారు మా పేరు ఉన్నాయి మాకు అవకాశం ఇవ్వండి అంటే ఇది అందరూ మాట్లాడవలసినంత బ్రహ్మాండమైన విషయమా? ఎక్కడకో పోయి తాగి వచ్చిన వ్యక్తి గురించి శాసనసభలో గంటల తరబడి చర్చించడం సరయిన పద్ధతి కాదు. ఇది వేద ప్రజల కోసమో, శాసనం చేయడానికి సంబంధించో, బిల్లు గురించో, తక్షణమే ప్రజలకు ఉపయోగపడే అంశమో అయితే ఫర్వాలేదు కాని, నేను మాట్లాడతాను అంటే నేను మాట్లాడతాను అని ఉత్సాహం చూపించే సబ్జక్టు కాదు. ఈ సబ్జక్టు పట్టుకుని ఇలా చేయడం బాగుండదు. ముఖ్యమంత్రిగారిని మాట్లాడనివ్వండి. దాని తరువాత మంత్రిగారితో జవాబు ఇప్పించండి. మీ రూలింగుకు కట్టుబడి ఉండాలి. మీ రూలింగును ధిక్కరించేది లేదు. మీ రూలింగుకు కట్టుబడే ఉండే విధంగా చర్యలు తీసుకోండి. తమరు సభను హుందాగా నడపాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము వాకౌట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– చేద్దురు కాని. వినండి. What is your protest? Simple protest .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్ 304 క్రింద మేము ఒక నోటీసు ఇచ్చాము ఉభయం.

(Interruptions)

Mr. Speaker:- Please try to wind up. We spent four hours on one 304.

(Interruptions from Smt. Y. Sita Devi and others)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మినిస్టరుగారి రిప్లయ్‌లోనే ఉంది.

మిస్టర్ స్పీకర్:– 4 గంటలు 304 మీదే తీసుకున్నాము.

శ్రీమతి వై. సీతాదేవి:– ఆయన స్పీచ్ ఇవ్వదలచుకున్నారు.

Mr. Speaker:- He is protesting.

Smt. Y. Sita Devi:- Sir, point of order.

Mr. Speaker:- What is your point of order on protest? (To Sri K. Yerrannaidu) You should control your members.

శ్రీమతి వై. సీతాదేవి:– చెప్పేదానిలో పాయింట్ ఉండాలి. కాని మళ్ళీ మంత్రిగారి సమాధానంలో అంటూ చెబుతున్నారు. నేను పాయింటాఫ్ ఆర్డర్ లేవదీస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– వాటీజ్ యువర్ పాయింటాఫ్ ఆర్డర్?

శ్రీమతి వై. సీతాదేవి:– మంత్రిగారి సమాధానంలో ఇలా ఉంది అలా ఉంది అని మళ్ళీ మొదలు పెడుతున్నారు. మేము ఒప్పుకోము.

Mr. Speaker:- (To Sri K. Yerrannaidu):- You should control your members. What is this? We cannot run the House like this. Let him protest. (To Sri P. Janardhan Reddy) I don't allow any discussion. Only simple protest...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్ 304 క్రింద .....

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీరరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

Mr. Speaker:- Before that you should know that you are protesting not against the Government, but against the ruling given by the Speaker.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రూలింగ్ మీద కాదు సర్. గవర్నమెంట్‌కి ఎగెనెస్ట్‌గా ప్రొటెస్ట్ చేస్తున్నాము.

Mr. Speaker:- Only simple protest. Government has given reply already.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్ ఈ రాష్ట్రంలో ప్రభుత్వానికి వచ్చే రూ. 1250 కోట్ల ఆదాయం మద్యపాన నిషేధం వల్ల....

Mr. Speaker:- Please don't go into the details. I am not allowing. Protest means simple protest. You can protest and leave the House.

3-15 సా. శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రానికి వచ్చే ఆదాయం ...

Mr. Speaker:- You express your protest.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏమీ చెప్పకుండా, ఒట్టిగా ప్రొటెస్ట్ చేస్తున్నాను అని వెళ్ళి వెళ్ళిపోవాలా?

(ఇంటరప్షన్స్)

మార్చి 25 నాడు యింతకుముందు ప్రస్తావించిన సంఘటన జరిగింది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వెంటనే చర్యలు తీసుకునేవారు. వెంటనే ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాసి వారి దృష్టికి తీసుకువచ్చాను. 31వ తేదీనాడు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి జరిగిన విషయాలు చెప్పడానికి ప్రభుత్వం తరఫున ఆచరణ లేకుండా పోయింది. పేరుకు మాత్రమే సంపూర్ణ మద్య నిషేధం పెట్టడం జరిగింది. ఈ రాష్ట్ర మంత్రులు, అడిషనల్ పిఎలు, పియస్‌లు యిందులో యిన్‌వాల్వ్ అయి వున్నారు.

Mr. Speaker:- No, that is the problem. Don't underline the issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము చెప్పడానికి తమరు అవకాశం యివ్వడం లేదు ప్రభుత్వం మాకు అవకాశం దొరకని విధంగా తమ ద్వారా చేస్తోంది తమరు కూడ అవకాశం యివ్వడం లేదు. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే సంబంధిత మంత్రిగారిని అదే రోజు క్యాబినెట్ నుండి డిస్మిస్ చేసి వుండేవారు అదేరోజున ఆ సీయస్‌ను అరెస్టు చేసి వుండేవారు ఆయనను అరెస్టు చేయకుండా వదిలివేశారు ఈ ప్రభుత్వానికి ఈ ముఖ్యమంత్రిగారికి మద్యపాన నిషేధం విషయంలో చిత్తశుద్ధి లేదు ప్రజలను మోసం దగా చేస్తున్నారు స్త్రీలను కించపరిచే విధంగా నేను మాట్లాడడం లేదు స్త్రీలను అగౌరవపరచడం లేదు. అతను ఒక అమ్మాయిని తీసుకువెళ్ళాడు...

(ఇంటరప్షన్స్)

రాబోయే ఎలక్షన్స్‌లో ప్రజలు పరియగు తీర్పు. ఇద్దరు పెద్దలారనే ఉద్దేశంతో మాకు అవకాశం యివ్వనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. వంద్యబాబువాయుడు:– అధ్యక్షా, నేను పదే పదే రిక్వెస్ట్ చేసుకున్నాను ప్రతిపక్ష సభ్యులను రిక్వెస్ట్ చేశాను. అయినప్పటికీ హౌస్‌లో హుందాతనం రావడం లేదు ప్రజాస్వామ్యంలో వున్నాము కాబట్టి, అందరం కూడా ఉన్న స్టాండర్డ్స్‌లోనే ముందుకు పోయే పరిస్థితి వస్తోంది. అందుకు బాధపడుతున్నాను. ఈ యిస్యూలో ప్రతిపక్ష సభ్యులు సభ్యులందరూ కూడా మాట్లాడుతున్నారు. ఇంతవరకు ఎక్కడా ఎవరినీ కూడా స్పేర్ చేయకుండా వాళ్ళిటిషన్‌ను యింప్లిమెంట్ చేయాలనే ఉద్దేశంతో మనం ముందుకు పోతున్నాము. ఆ విధంగా గడచిన ఆరునెలలుగా అనేక కార్యక్రమాలు తీసుకున్నాము. కొంతమంది కొన్ని రెకమెండేషన్స్‌తో కొన్ని విధాలుగా పిటిషన్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు. ఈ హౌస్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఎక్కడ పరిస్థితులలోను ఎవరు తప్పు చేసినా ఈ ప్రభుత్వం స్పేర్ చేయదు అని మీకు తెలియజేసుకుంటున్నాము. ఈ ప్రత్యేక యిస్యూలో జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ 302 కేసులు తీసివేశారు అని శాసనమని అన్నారు. కానీ 278 కేసులే వాడే కేసును రిడిస్మిస్ చేశాము. రిడిస్మిస్ చేయడమే కాదు సిటిసిండికి రిఫర్ చేశాము. అతన్ని సస్పెండ్ చేశాము. సిటిసిబి అతన్ని అరెస్టు చేసింది. అతను కోర్టు వెయిలు ద్వారా బయటకు వచ్చాడు. కాంగ్రెస్ వారు చెబుతున్నట్లు దాన్యాన్ని రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒక్క మంత్రిని గురించే కాదు, అందరు మంత్రుల కారక్టర్ ఎస్సాసినేషన్ చేసే విధంగా వారు మాట్లాడుతున్నారు. కేవలం రాజకీయం లక్ష్యంగానే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ తొట్టతొలిగా దీన్ని రాజకీయం చేస్తోంది తప్ప మరొకటి కాదు. నేను స్పీకర్ లీడర్స్‌ను కోరేది ఏమంటే నేను ఈ కేసును యిలాగే వారికి హ్యాండోవర్ చేస్తాను. వారు ఏ డెసిషన్ తీసుకున్నా ఆ

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయములు: (3) మార్కెటింగు శాఖ మంత్రి కారులో ప్రయివేటు కార్యదర్శి బీదరు నుంచి మద్యమును తీసుకువచ్చుట గురించి.

ప్రకారం యాక్షన్ తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది అని తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఎవరినీ షీల్డ్ చేసే పరిస్థితి లేదు. డిపార్ట్‌మెంట్‌లో మూవ్ చేశాను. ప్రొహిబిషన్ యాక్ట్ మరియు డిసిప్లినరీ యాక్షన్ క్రింద అతన్ని ఉద్యోగం నుండి డిస్మిస్ చేయడానికి ఏర్పాటు జరుగుతున్నాయి. అతను తప్పు చేస్తే డిస్మిస్ చేయండి అని సియస్‌గారికి డైరెక్షన్ యివ్వడం జరిగింది. వి వ్యసాగరరావుగారు లాయర్ కూడా ఇంకా 5, 6 మంది ఫ్లోర్ లీడర్స్ వున్నారు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– ఈ కేసు మాకు వదుల్. పోలీసులనే చేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కాంగ్రెస్ పార్టీ వారు రాజకీయం చేయాలని అనుకుంటున్నారు. ఫ్లోర్ లీడర్స్ సజెస్ట్ చేస్తే ఏ యాక్షన్ అయినా తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. చాలా ముఖ్య విషయాలు వున్నాయి. ఆల్‌మట్టి డ్యాం విషయంలో కర్నాటక ప్రభుత్వం వారు పబ్లిక్ యిస్యూకు వెడుతున్నారు.

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ప్రతిపక్షాలవారు బాధ్యత వహిస్తే వారికి అప్పచెబుతామని అన్నారు. ఈ యిస్యూ యింతవరకు సవ్యంగానే ఫీల్ చేయబడింది. చర్య తీసుకున్నారు. క్రిమినల్ కేసు పెట్టారు. ప్రాసిక్యూషన్ జరగవలసిందే. సంపూర్ణంగా, చక్కగా చేశారు. జరిగిన ఘటన దురదృష్టకరమైనది చక్కగా చర్య తీసుకున్నారు. ఆ కారుకు సంబంధించి, పోర్ట్‌ఫోలియో వున్న మంత్రిగారు ఈ సభలో వున్నారు. వారు స్టేట్‌మెంట్ యిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. రమేష్‌రెడ్డి:– అధ్యక్షా, నేను ఊరిలో లేని సమయంలో, నా అనుమతి గానీ, డైరెక్టరేట్ అధికారుల అనుమతి గానీ లేకుండా నా అడిషనల్ పియస్ ఆంజనేయులు డిపార్ట్‌మెంట్‌కు చెందిన కారును తీసుకుపోవడం జరిగింది. ఆ కారులో జరగరాని సంఘటన జరగడం వల్ల యింతమంది మేధావులు వున్న గౌరవ శాసనసభలో యిటువంటి దురదృష్టకరమైన సంఘటనను గురించి చర్చించవలసిన అగత్యం ఏర్పడింది. నేను ఈ విషయం పత్రికల ద్వారా ఖండించడం కూడా జరిగింది. ఇది నాకు తెలిసి జరిగింది కాదు. మా ప్రభుత్వం పైన ఎటువంటి ఎలిగేషన్స్, ఎటువంటి స్కాండల్స్ లేకపోవడంవల్ల కాంగ్రెస్ వారు యిటువంటి చిన్న యిస్యూను పట్టుకున్నారు. మా ప్రభుత్వం ప్రజల కొరకు

పనిచేస్తుందని, అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు కోరినందువల్ల నేను యిదంతా చెప్పవలసి వచ్చింది. నేను సెలూన్‌ని నియోజక వర్గం నుండి ఎన్నిక కాబడి వచ్చిన వ్యక్తిని. నేను సీయంగారి సిప్పుడో తరపున మాట్లాడవలసిన అవసరం లేదని అనుకున్నాను. ప్రతిపక్షాల వారు నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. జనార్ధన్‌రెడ్డి గారు నా క్యారెక్టర్ ఎస్సానినేషన్ చేసే విధంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాన్ని బండియపెలసిన అవసరం ఉంది. ఆయన పత్రికల్లో యిచ్చిన స్టేట్‌మెంట్స్ కూడా నా దగ్గర వున్నాయి. మీరు వడ్డినన్ పియస్ తీసుకువెళ్లిన లేడితో నాకు కూడా సంబంధం వుండని పత్రికలో స్టేట్‌మెంట్ యిచ్చారు. అంతే కాకుండా ....

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, ఆ పదాలను ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ టి. రమేష్‌రెడ్డి:– నా బాధ ఏమిటంటే వ్యక్తిగతంగా నన్ను విమర్శించినందుకు పత్రికల్లో వచ్చినందుకు బాధపడుతున్నాను. గౌరవ శాసనసభ్యులు కూడా సేమ్ థింగ్ రిపీట్ చేశారు. అదే నా బాధ. నాతో కలుపుకొని అందరు మంత్రులకు ఈ పదమ్మెన అలవాటును ఆపాదించి, అభూత కల్పనలను చేసినందుకు బాధపడుతున్నాను. అడిషనల్ ఏయస్ చేసిన పనికి నా విచారం వ్యక్తం చేస్తున్నాను. దీని ద్వారా రాజకీయ లబ్ధిపొందాలని కాంగ్రెస్ వారు అనుకుంటున్నారు.

3.20 | శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈ యిస్యూ విషయంలో యింకా
మ. | ఎలాబరేట్ చేయదలచుకోలేదు.

మిస్టర్ స్పీకర్:– తరువాతి సబ్మిక్షకు రండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– ఈ సబ్మిక్ట్ విషయంలో బాధ వుంది. చెప్పాలనే ఆవేశం వుంది.

మిస్టర్ స్పీకర్:– నో డిస్కస్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నా సంస్కృతి కూడా ఒప్పుకోవడం లేదు. అందువల్ల ఈ సబ్మిక్ట్‌కు యింతటితో ఫుల్‌స్టాప్ పెడుతున్నాను.

ప్రభుత్వ తీర్మానం

కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను గౌరవసభ్యులందరి దృష్టికి ఆల్‌మట్టి ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలను తీసుకువస్తున్నాను. ఈ రోజే కర్నాటక

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని·

గవర్నమెంట్ ఒక అడ్వర్టైజ్‌మెంట్ యిచ్చింది· ఆ కాపీలు తమకు పంపుతున్నాను అదే విధంగా ఫ్లోర్ లీడర్స్‌కు పంపుతున్నాను· ఈనాడు కర్నాటక రాష్ట్రం వారు 19 48 పర్సెంట్ యింటరెస్టుతో బాండ్స్‌కు పోతున్నారు· ఈక్విటీ విషయానికి వచ్చినప్పుడు రూ 3080 కోట్ల ఈక్విటీ కోసం ఈ బాండ్స్ రెయిజ్ చేస్తున్నారని మీకు తెలియ జేసుకుంటున్నాను దురదృష్టం ఏమిటంటే యిటువంటి ముఖ్య విషయాలను గురించి చర్చించేటప్పుడు కాంగ్రెస్ వారు లోపలికి కూడా రారు·

(ఈ దశలో శ్రీ కె· బాపిరాజు సభలోకి ప్రవేశించారు)

మీరు ఒక్కడే వస్తున్నారా? మీకు యిది ముఖ్య సమస్య కాదు· మీ దృష్టిలో యిది సమస్య కాదు·

అధ్యక్షా, ఈ రోజు అతి ముఖ్య సమస్యను రాబోయే రోజుల్లో మన రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అంశం యిదని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను కర్నాటకలో యిప్పటికే కృష్ణానది పైన హెవ్వీయర్ బ్యారేజ్, 5 టియంసి, నారాయణ్‌పూర్ డ్యామ్, ఆల్‌మట్టి డ్యామ్‌లకు మిగతా 155 టియంసి నీరు కేటాయించడం జరిగింది· బచావత్ అవార్డ్ ద్వారా 160 టియంసిల జలాలను మూడు ప్రాజెక్టుల కోసం కేటాయించారు ఒరిజినల్‌గా 160 టియంసి జలాలకు ప్లస్ 1690 యఫ్‌టి లెవెల్‌లో వారు డ్యామ్ కట్టాలి ఆల్‌మట్టి దగ్గర ప్రారంభించిన డ్యామ్‌ను చూసినట్లయితే 227 టియంసి కొరకు హ్యాబ్‌ను ప్లస్ 1720 యఫ్‌టి దగ్గర కడుతున్నారు· న్యాయంగా చూసినట్లయితే 160 టియంసి వాటర్ స్టోరేజ్‌కు సంబంధించి వారు రిజర్వాయర్లు కట్టుకోవాలి వారు ఈనాడు కన్‌స్ట్రక్ట్ చేస్తున్న ఆల్‌మట్టి డ్యామ్‌ను చూసినట్లయితే 400 టియంసి వాటర్ స్టోర్ చేయడానికి సరిపడే కెపాసిటీతో కడుతున్నారు అంటే 245 టియంసి ఎక్సెస్ కెపాసిటీతో ఆల్‌మట్టి డ్యాం వారు కడుతున్నారు· 245 టియంసి అంటే 24 లక్షల 50 వేల ఎకరాలు వాటి వేయగల ఇరిగేషన్ కెపాసిటీతో వారు డ్యాం కట్టుకుంటున్నారని తెలియ జేసుకుంటున్నాను ఈ ప్రాజెక్టు కనుక కంప్లీట్ అయితే మనకు రాబోయే రోజుల్లో కృష్ణా డెల్టాకి ఫుల్ జూన్‌లో, ఆగస్టు సెంట్లో నీరు వదలి తెలియజేసుకుంటున్నాను అంతే వాళ్ళందరూ శ్రీశైలం నాగార్జునసాగర్‌లలో వదలకుండా ఉపయోగించుకునే అవకాశం కూడా వుండదు· అంటే శ్రీశైలం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో సకాలంలో వరదలు వేసే అవకాశం కూడా వుండదు ఈ ప్రాజెక్టు విషయంలో మనం ఆలోచించి నట్లయితే యిప్పటికే కర్నాటక గవర్నమెంట్ చాలా ముందుగా వెడుతోంది 3080 కోట్ల పబ్లిక్ లోన్ ఇష్యు చేయడానికి పబ్లిక్ ముందుకు వచ్చారు యిది కంప్లీట్ అవుతే రాబోయే రోజుల్లో ఆంధ్రరాష్ట్రం తీవ్ర యిబ్బందులకు గురి అవుతుంది ఈనాడు 'సెజ్' కూడా పరిక్షకి యివ్వడం జరిగింది· ఈ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది· రెండు వేల సంవత్సరంనాటికి ఈ ప్రాజెక్టును పూర్తి

చేయాలని మెన్షన్ చేయబడింది. 2 వేల సంవత్సరం లోపల కంప్లీట్ చేస్తే బచావత్ అవార్డ్ ట్రిబ్యునల్ ప్రకారం తమకు రైట్ వస్తుందని, ఆ లోపు కంప్లీట్ చేస్తామని వారు యిందులో పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా ఫండ్స్ మొబిలైజ్ చేస్తూ ప్రాజెక్టు కంప్లీషన్ కొరకు ముందుకు వెడుతున్నారు. ఈ సందర్భంగా ఒక్క విషయం అడగదలచుకున్నాను. కాంగ్రెస్ నాయకులు ఏమి సమాధానం చెబుతారో తెలియదు. ఆంధ్ర రాష్ట్రం నుండి వచ్చిన ప్రధానమంత్రి కేంద్రంలో వున్నారు. వాటర్ రిసోర్సెస్ మంత్రిగారు ఆంధ్రరాష్ట్రం వారే కేంద్రంలో వున్నారు. సెక్రటరీ యు. జుస్. రెడ్డిగారు ఈ రాష్ట్రం నుండి వెళ్ళి కేంద్రంలో వున్నారు. నిన్న నా స్పీచ్ పేపర్స్ తమకు పంపించాను. ఇటీవల వారు పెట్టిన ప్రతిపాదనలను గురించి మనం ఆలోచించవలసియుంటే, గ్రౌండ్ వాటర్‌ను కూడా కన్సిడరేషన్ లోనికి తీసుకొని, సర్ఫేస్ వాటర్ అంటే కృష్ణా, గోదావరుల వాటర్‌ను ఎలకేట్ చేస్తామని, అవసరమైతే రీఎలకేట్ చేస్తామని ప్రపోజల్ పెట్టారు. దాన్ని నేను ఆబ్జెక్ట్ చేశాను. కోబేసిస్ అరేంజ్‌మెంట్ అనేదాన్ని పెట్టి, కృష్ణా రివర్ అర్బిట్రేషన్ పెట్టి వాటర్‌ను రీఎలకేట్ చేయాలని కూడా వారన్నారు. ఇదీ కాకుండా గోదావరికి, కావేరికి కూడా లింక్ పెట్టడం జరిగింది. ఇవి మూడు వేను ఆబ్జెక్ట్ చేశాను. కేంద్రానికి తెలియకుండా వీళ్ళకు పర్మిషన్ రాకుండా, వీళ్ళు ఏ విధంగా పబ్లిక్ యిస్యూకు పోతున్నారని అడుగుతున్నాను. దీన్ని గురించి అందరూ ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ విధంగా పబ్లిక్ యిస్యూకు పోయే పరిస్థితి వచ్చినప్పుడు కేంద్రం ఈ ప్రాజెక్టును క్లియరెన్స్ చేయడం కోసం ఎమి యాక్షన్ తీసుకుంది? ఈరోజు తెలుగుగంగ, యస్.ఆర్.బి.సి., ఇంకా యితర పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే నిన్నటి దాకోసం మనం పదే పదే ముఖ్యమంత్రిగారిని పంపించ

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

కట్టి నీటిని స్టోర్ చేస్తే నీరు మనకు వస్తుందా? మా వాటర్‌ను మేము స్టోర్ చేసుకొని, మీ వాటర్‌ను మీకు రిలీజ్ చేస్తాము అనే విధంగా కర్నాటక ప్రభుత్వం మాట్లాడుతోంది. కావేరి డిస్‌ప్యూట్ ఏ విధంగా వుందో, అదే పరిస్థితి యిక్కడా వస్తుంది. మనం నీటికి కర్నాటక ప్రభుత్వం పైన ఆధారపడవలసిన పరిస్థితి వస్తుంది. రాబోయే రోజుల్లో మొత్తం 3.30 | కృష్ణా డెల్టా ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుందని తెలియజేసుకుంటున్నాను. ఈ మ. | రోజు మీరందరూ ఆలోచిస్తే, ఈ సంవత్సరం వానలు లేవు. గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు నీరు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం మామూలు వానలు పడితేనే రిజర్వాయిర్లు, నిండని పరిస్థితి ఉంటే, రేపు రాబోయే రోజుల్లో, కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడం వల్ల అదనంగా 240 టి.ఎం.సి.ల నీటిని స్టోరేజ్ చేసుకోవడం వల్ల, కృష్ణా ప్రాజెక్టు ఏమవుతుందో, శ్రీశైలం ప్రాజెక్టు ఏమవుతుందో ఒకసారి మీరందరూ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

అందుకనే ఈ విషయంలో కేంద్రప్రభుత్వం మనకు సహకరించవలసిన అవసరం ఉంది. ఎందుకు కేంద్రం ఈ విధంగా మనకు అన్యాయం చేస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. గౌరవ సభ్యులందరూ కూడా ఆలోచించండి. నేను చెప్పింది వాస్తవమో, కాదో. నేను చెప్పింది వాస్తవం అయితే, కేంద్ర ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోలేదు అని నేను అడుగుతున్నాను. ఒకవేళ కేంద్రానికి తెలియకుండా కర్నాటక రాష్ట్రం ఎత్తు పెంచి, అనకట్ట కట్టుకొంటు ఉంటే, కేంద్రం ఎందుకు యాక్షన్ తీసుకోదని నేను అడుగుతున్నాను. మీ అనుమతితో మనమందరం కూడ ఒక తీర్మానాన్ని యునానిమస్‌గా పాస్ చేయడమే కాకుండా, అవసరమయితే ప్రజల్ని చైతన్యవంతులుగా చేసి, ఆంధ్రరాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం పోరాడదాం. అక్కడ ప్రాజెక్టు కట్టేసిన తరువాత మనం ఏజిటేషన్ చేస్తే మాత్రం అది సాధ్యం కాదు. అందుకనే ఈ రోజు తీర్మానం పాస్ చేసుకొందాం. ఆల్మట్టి ప్రాజెక్టు కనుక పూర్తయితే, మన రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, రాయలసీమ, తెలంగాణాల్లోని అనేక జిల్లాలు సఫర్ అయ్యే పరిస్థితి వస్తుంది. మన రాష్ట్ర హక్కులను కాపాడటం కోసం మనం పోరాడవలసిన అవసరం ఉంది. కొంత మంది రాజకీయ నాయకులు వాళ్ల అధికారం కోసం, పదవుల కోసం రాష్ట్రాన్ని, రాష్ట్ర హక్కుల్ని తాకట్టు పెట్టే పరిస్థితి కూడ రావచ్చు. దానినే ప్రతిఘటించవలసిన బాధ్యత మనందరి మీద వుంది. కాబట్టి గౌరవసభ్యులందర్ని నేను కోరేది – ఈ తీర్మానాన్ని యునానిమస్‌గా పాస్ చేయడమే కాకుండా, మీరు కూడ సూచనలు ఇచ్చి, ఏ విధంగా మన హక్కుల్ని కాపాడుకోగల్గుతామో సజెస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

"This House expresses its deep concern over the reported efforts of Government of Karnataka to construct Almatti Dam to a height of plus 1720 ft. (524.26M) elevation and to provide for a pondage of 227 TMC. This is in gross violation

of KWDT Award which allocated only 155 TMC. The additional storage would invariably delay river inflows into Andhra Pradesh and adversely affect power production at Srisailam and Nagarjunasagar and cause delay in the commencement of agricultural operations in the Jurala, Nagarjunasagar and Krishna Delta commands.

This House also expresses its utmost anguish at the flotation of irrigation bonds by Karnataka Government for funding the unauthorised Almatti Project. This House is also dismayed at the Government of India ignoring such flagrant violation by the Government of Karnataka.

This House demands the Hon'ble Prime Minister and the Government of India to intervene immediately in the matter and stop the unauthorised construction of the Almatti dam by the Government of Karnataka and thus protect the legitimate rights of Government of Andhra Pradesh in Krishna basin."

Mr. Speaker:- Resolution moved.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీరు కూడ సూచనలు ఇచ్చి, ఏ విధంగా మనం కర్నాటక గవర్నమెంట్ మీద ఒత్తిడి తెచ్చి, కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి, మన రాష్ట్ర హక్కుల్ని, ప్రయోజనాల్ని కాపాడుకోగల్గుతామో సూచనల్ని ఇవ్వవలసిందిగా కోరుతూ, కనీసం ఈ విషయంలో అయినా సరే కాంగ్రెస్ బెంచీలు···

శ్రీ కె· బాపిరాజు:– అదే వద్దు ··· వెన్ ఫుడ్ "కనీసం" ··· కనీసం ఏమిటి?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీ ప్రధానమంత్రినీ ఎదురించే ధైర్యం మీకు లేదు కాబట్టి చెపుతున్నాను·

శ్రీ కె· బాపిరాజు:– వీ ఆర్ ఫుల్లీ సపోర్టింగ్· కాని "కనీసం" అనే మాట అనొద్దు·

Sri N. Chandrababu Naidu:- But not in words. You must come out and fight against Centre for what I am demanding.

--- 22 మార్చి 1984

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం అల్మట్టి డాం ఎత్తును పెంచి కట్టుకుంటా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

Sri K. Bapiraju:- Our's is a National party. I am representing the National Party. We need co-operation and not provocation.

శ్రీ ఎస్. వెంకటరాయుడు:- మేరు మీ ప్రధానమంత్రి మీద ఒత్తిడి తేవాలి. నేను వ్యాఖ్యానం చేసి మాట్లాడడం లేదు. కర్నాటక ప్రభుత్వం అల్మట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం బాండ్స్ జారీ చేశారు. దానిని స్టాప్ చేయించండి. అల్మట్టి వల్ల మన రాష్ట్రం అంతా మట్టిగా తయారయిపోతుంది. దానిని గుర్తించుకోవలసిన అవసరం ఉంది. ఎంతో మంది ఎన్నో విషయాల మీద ఆందోళన జరుపుతున్నారు. మనం కూడా ఈ విషయం మీద ఆందోళన చేయవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజలు మనల్ని ఎం.ఎల్.ఏ.లుగా చేసి, అధికారం అప్పజెప్పారు. ఇప్పుడు గనుక మనం స్పందించకపోతే, రాష్ట్ర ప్రజలు మనల్ని క్షమించే పరిస్థితి లేదు. అనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఒక్కొక్కరు ఒక్కొక్క నిర్ణయం తీసుకొన్నారు. వెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఒక స్టాండ్ తీసుకున్నారు - ఆ రోజు తిరుపతిలో సమావేశమై, సర్వీస్ వాటర్ పంచుకొందామని చెప్పారు దానికి తమిళనాడి వారికి కూడా- ప్రధానమంత్రి అయినా ఈ విషయంలో దోక్కం చేసుకొని ఉంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదు. కేంద్ర అనుమతి లేకుండా "సెజి" అనుమతితో కర్నాటక బాండ్స్ ఫ్లోట్ చేసే పరిస్థితిని దాని సీరియస్‌నెస్‌ను అర్థం చేసుకోండి. రాష్ట్ర ప్రజలందర్నీ ఒక ప్రాజెక్టుకి కేంద్రంపై వత్తిడి, పోరాడకపోతే, మన రాష్ట్ర హక్కుల్ని కోల్పోతాం. కోల్పోడమే కాదు, రాబోయే జనరేషన్ మనల్ని క్షమించదని కూడ చెబుతున్నాము. అందుకనే మిమ్మల్ని కోరేది అందరం కలిసి ఈ ప్రాజెక్టు నిర్మాణం అపే విషయంలో మీరందరూ ముందుకు రావలసిందిగా కోరుతున్నాము. ఈ తీర్మానాన్ని అందరు ఏకగ్రీవంగా ఆమోదింపవలసిందిగా కోరుకొంటున్నాము.

శ్రీ వి. జవార్ఘరెడ్డి:- ముఖ్యమంత్రిగారు మాట్లాడే పద్ధతి, రీతి చూస్తే, నేను 1978వ సం. నుండి ఎం-ఎల్-వి-గానే ఉన్నాను. ఏ ముఖ్యమంత్రి కూడ ఈ విధంగా ప్రొవొకేషన్‌తో మాట్లాడడం జరగలేదు----

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మాట్లాడే పద్ధతి, సందర్భం తెలియకుండా మాట్లాడం బాగాలేదు- పార్ ... నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, పెండింగ్ ప్రాజెక్టుల విషయమ్మీద విన్నసే మా పార్టీ వాయకులు వెంకటరెడ్డిగారు చెప్పడం జరిగింది- గవర్నర్ ప్రసంగం ఒక విధంగా ఉంటే, ఆర్థిక మంత్రిగారి ప్రసంగం మరో రకంగా వుంది- సెంట్రల్ గవర్నమెంట్ అయిరు పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని చెప్పడం జరిగింది. మేము మనవి చేసేదేమిటంటే అధ్యక్షా- సెంట్రల్‌తో ఉన్నది మీ ప్రభుత్వమే అంటూ ప్రసిరోజు అవడం

బాగాలేదు. ప్రైమ్ మినిస్టర్ పి.వి. నరసింహారావు అని, వాటర్ రిసోర్సెస్ మినిస్టర్ రంగయ్యనాయుడు అని, సెక్రటరీ ఎం.ఎస్.రెడ్డి అని మాకు తెలుసు. మీరు ప్రతి రోజు చెప్పే అవసరం లేదు. సెంట్రల్‌లో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంది అని చెబుతున్నారు. మరి కర్నాటక రాష్ట్రంలో ఎవరి గవర్నమెంట్ ఉంది అధ్యక్షా? వీరి నేషనల్ ఫ్రంట్‌లో భాగమైన జనతాదళ్ అధికారంలో ఉంది కదా అధ్యక్షా. మీరు ఎందుకు ఊరుకొంటున్నారు? దేవగౌడ మీ మనిషే కదా, మీకు కావలసిన వ్యక్తే కదా, అటువంటప్పుడు మీరు ఎందుకు ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి, ఎందుకు ఆపించడం లేదు. కేవలం రాజకీయం చేయడం కోసం మీరు మాట్లాడుతున్నారు. ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ ముఖ్యమంత్రిగారు అని తప్పుడు .....

(శ్రీమతి వై. సీతాదేవి, డాక్టర్ దివి శివరాంల నుండి అంతరాయం)

నిజంగా మీరు కాంగ్రెస్ వాళ్ల సపోర్ట్ తీసుకోవాలనుకొంటే, యునానిమస్‌గా రిజ్యులోషన్ పాస్ చేసుకోవాలనుకుంటే, ఇది పద్ధతి కాదు. ఒక దిక్కు పోరాటం చేద్దామంటూ, మరో దిక్కు మా సపోర్ట్ కావాలంటున్నారు. అసెంబ్లీలో కేవలం మాట్లాడినంత మాత్రాన పోరాటం కాదు. బయట ఎందుకు చేయరు? ఊరికే మాట్లాడితే అయిపోతుందా? పోరాటం గురించి మాకు చెప్పవలసిన అవసరం లేదు. పోరాటం ఎట్లా చేయాలో మాకు తెలుసు. రాబోయే ఎలక్షన్స్ కొరకు ఈ ముఖ్యమంత్రి అసెంబ్లీని ఒక ఫోరమ్‌గా వాడుకోవడమే తప్ప ఏమి సాధించేది లేదు. మేము బయట ప్రజలకు కూడ చెప్పడం జరిగింది ప్రజల వద్దకు పాలన అంటున్నారు కాని పరిపాలనే లేదు, కేవలం ప్రచారం కోసం ప్రజల వద్దకు పాలన, శ్రమదానం కార్యక్రమాల పేరిట రోజూ శంఖుస్థాపనలు ఇష్టం వచ్చినట్లు చేయడం జరుగుతున్నదని. కోట్లాది రూపాయల విలువ గల పథకాలకు శంఖుస్థాపనలు చేస్తున్నారు కాని ....

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

జేబులో ఒక్క పైసా కూడ లేదు. బీతాలు పే చేయడానికి డబ్బులు లేవు. ఎలక్ట్రిసిటీ బిల్లులు పే చేయడానికి డబ్బులు లేవు.

3.40 | మ. | నేను మనవిచేసేదేమంటే, ఆల్‌మట్టిడ్యాం గురించి నేను, వెంకటరెడ్డిగారు మీటింగుకు వెళ్లినప్పుడు మద్దతునిస్తామని చెప్పడం జరిగింది. పెండింగు ప్రాజెక్టుల విషయంలో అనవసరంగా. ముఖ్యమంత్రిగారు రాజకీయం చేస్తున్నారు. ప్రజలను ఉసికొల్పుతున్నారు. అటువంటి మాటలు మాట్లాడకుండా నిజంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపరచాలనుకుంటే యిలాకాదు. అనవసరంగా రాష్ట్ర ప్రజలకు లాభం చేయడం కన్నా అన్యాయం చేస్తున్నారు. గాంధీభవన్‌లో ఈ రోజు రంగయ్యనాయుడుగారు చెప్పారు 5 ప్రాజెక్టులు క్లియర్ చేశామని. బడ్జెటు బుక్కులో కూడా యిది పెట్టి, ఈ రోజు కాదని

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

చెప్పడం ఎంతవరకూ సమంజసం? ఈ రిజల్యూషను నిన్ననే పెట్టవచ్చు కదా? రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో యిలా చేయడాన్ని తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నాం. ఈ డ్యాంను గురించి ప్రభుత్వం ఏం చేసోందో చెప్పమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు స్పష్టమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. జనార్ధన్‌రెడ్డిగారు అలస్యంగా వచ్చారు. వారి పద్ధతిలో వారు బలపరుస్తామని చెప్పారు. బచావత్ అవార్డు ప్రకారం 2000వ సంవత్సరంలో కృష్ణా నీటిలను దెయ్యాకి రాబోతున్నాయి. దీని ప్రకారం 700 టిఎంసి కర్నాటక వాడుకోడానికి వాక్కు వున్నది. వాస్తవం. అప్పటోన్ కర్నాటకలోని అప్పర్ కృష్ణా ప్రాజెక్టుకు 160 టిఎంసి కేటాయించడం జరిగింది. హీప్పరి బ్యారేజికి 5 టిఎంసి, నారాయణపూర్ డ్యాంకు ఆల్‌మట్టిడ్యాంకు కలిపి 155 టిఎంసి జలాలను కేటాయించారు. ఆల్‌మట్టి నోర్మరేజి స్థాయికి 515.09 మీటర్ల ఎత్తు కడితే సరిపోతుంది. కాని దురదృష్టవశాత్తు కర్నాటక ప్రభుత్వం ఎన్‌వైరన్‌మెంటల్ క్లియరెన్సు లేకుండా, కేంద్రప్రభుత్వం నుంచి ఏ రకమైన అనుమతీ లేకుండా డ్యాం ఎత్తును 524.26 మీటర్ల ఎత్తుకు పంచబోతున్నారు. దీనిని అనుమతిస్తే, ఆ ప్రాజెక్టు పూర్తి అయితే, ముఖ్యమంత్రిగారు రిజల్యూషను మూవ్‌చేశారు, పరిస్థితి ఘోరంగా వుంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడక, ఎప్పుడూ లేని కరెంటు కోతను ఏదుర్కొంటున్నాము. నీళ్లు లేవు. అందువల్ల యిబ్బందులు పడుతున్నాము. కర్నాటక 400 టిఎంసిని అప్పర్ కృష్ణాలో స్టోరు చేయడమే జరిగితే మన ప్రాజెక్టులన్నీ మ్యూజియంలో పెట్టుకోడానికి తప్ప ఎందుకూ పనికిరావు. శ్రీశైలంలో కరెంటు ఉత్పత్తి కాదు. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలకు నీళ్లుండవు. లక్షలాది ఎకరాలలో పంటలు పండే అవకాశం వుండదు. ఈ పరిస్థితులలో వారు ఆ డ్యాం ఎత్తును వారిష్టం వచ్చినట్లు పెంచుకోడానికి వీలులేదు. 'కృష్ణా భాగ్యజలనిగం' అనే ఒక కార్పొరేషనును ఏర్పాటు చేసి పబ్లిక్ యిష్యూకి పోతున్నారు. 'సెబి' పర్మిషను యిచ్చినప్పుడు సెంట్రల్ గవర్నమెంటు పర్మిషను అడగాలి. సెబి కేంద్రప్రభుత్వంలో ఒక భాగం. వారు ఏ విధంగా పబ్లిక్ యిష్యూని క్లియర్ చేసుకోగలుగుతారు? ఇవి అనుమానానికి దారి తీస్తున్నాయి. కేంద్రంలో మన ప్రధానమంత్రిగారు వుండగా కర్నాటక ఆల్‌మట్టి డ్యాం ఎత్తును పెంచుకోడానికి, ఆంధ్రప్రజల ప్రయోజనాలు పరిరక్షించకుండా తీవ్రమైన యిబ్బందులకు గురయ్యేలా చేస్తూ వారు ఆ డ్యాంను కట్టుకోడానికి పర్మిషను లేకపోయినా హ్యాండ్ అవుతూవుంటే కేంద్రం చూస్తూ వూరుకోవడం మంచిది కాదు. కేంద్రప్రభుత్వం వెంటనే కలగజేసుకుని ఆల్‌మట్టిడ్యాం నిర్మాణాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలి. తద్వారా ఆంధ్రదేశం ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం సహకరించాలి. అందుకు కాంగ్రెసు మిత్రులు తమ వంతు బాధ్యతను నిర్వహించాలి. ముక్తకంఠంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా కర్నాటక ప్రభుత్వం చేసే సాహస చర్యను ఖండిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సెబి పబ్లిక్ యిస్యూకి యిచ్చిన పర్మిషనును వీత్‌డ్రా చేసుకునేలా చేయాలని కోరుతున్నాం.

ముక్తకంఠంతో మా పార్టీ తరపున ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నిండు మనసుతో బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నదీ జలాల పినియోగం విషయంలో సిన్న బజావత్ తీర్పు మేరకు పిలంబన జరుగుతున్న విషయం మనం చర్చించాం. ఆల్‌మట్టి డ్యాం విషయంలో శ్రద్ధ తీసుకోమని కేంద్రప్రభుత్వాన్ని కోరాం. దురదృష్టవశాత్తు వార్ వచ్చింది. వాళ్లు బాండ్సు యిస్యూ చేయడానికి ప్రయత్నం చేసి, ఎత్తు పెంచడానికి ప్రయత్నించడం చాలా విచారకరం. ఇది ఆంధ్రప్రజలకు అశనిపాతం వంటిది. కేంద్ర ప్రభుత్వం గాని, కర్నాటక రాష్ట్రప్రభుత్వం గాని కమీషను యిచ్చే తీర్పును గౌరవించాలి గాని, ఒకరి హక్కును మరొకరు హరించుకోకూడదు. ఇంకుకు రాజకీయ అభిప్రాయ భేదాలుండకూడదు. అధికారపార్టీతో బాటు, కేంద్రంలో వున్న కాంగ్రెసు పార్టీకి అపీలు చేస్తున్నాం. అందరి ప్రయోజనాలు వున్నాయిందులో. అందరూ గమనించాలని కోరుతూ, ముఖ్యంగా కర్నాటక ప్రభుత్వం అనుసరించే యిటువంటి దుర్మార్గపు ఎత్తుగడను తిప్పి కొట్టాల్సిన అవసరం వుంది. కేంద్రప్రభుత్వం పెచ్చరిక చేయాల్సిన అవసరం వుంది. వివాదాలు, తగాదాలు పడి అందరి అంగీకారంతో చేసిన బచావత్‌కు భిన్నంగా వారు పోవడానికి హక్కు లేదు. వారికి అనుమతి యివ్వడానికి లేదు. భాషాభేదాలకు అతీతంగా మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్ర నుంచి చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించడానికి వీలు లేదు. కేంద్రప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి అందోళనతో భాగం పంచుకుంటున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ ఆల్‌మట్టి ప్రాజెక్టు కోసం బాండ్సు ద్వారా డబ్బు సేకరించే ప్రయత్నం సంవత్సరం క్రితమే ప్రారంభమైంది. అన్ని పేపర్లలోనూ వచ్చింది. ప్రకటన మాత్రం యిప్పుడు వచ్చింది. దాదాపు అన్ని రాజకీయ పార్టీల వారూ పెచ్చరికలు చేయగా ఎన్.టి రామారావుగారు సమావేశాలు పెట్టి దీనిని అడ్డుకోడానికి ప్రయత్నించడం జరిగింది.

3.50 ము. అధ్యక్షా, మరి ఈ ప్రాజెక్టులో 400 టి.ఎం.సి. స్టోర్ చేసిన తరువాత కట్టవలసిన డ్యాం డిస్‌ప్యూట్ ఈ విధంగా ఉండగా, మరల ఈ ప్రమాదకరమయిన యిస్యూ యిప్పుడు వచ్చింది. రాష్ట్రంలో సుస్థిరత లేకపోవడం వలన ఏ మెజారిటీ వచ్చినా ఇటువంటి ప్రధానమయిన ఇస్యూల మీద అన్ని రాజకీయపార్టీలు కలిసి ప్రజల అభిప్రాయం సేకరించి ప్రజా ఉద్యమంగా తీసుకురావడంలో విఫలం అయ్యాము. ఇప్పటికయినా ముఖ్యమంత్రిగారు కేవలం రిజల్యూషన్ వరకే పరిమితం కాక అన్ని రాజకీయ పార్టీల సమ్మతాన్ని తీసుకొని సుప్రీంకోర్టును అప్రోచ్‌కావడం మంచిది. సెమీగా కాని, నాన్ ఫారమ్‌గా దీని గురించి రిజిస్టర్ అవుతుంది. అలాగే చీఫ్‌మిన్స్ గానీ ఫైనాన్స్ కమిటీలు గానీ ఇటువంటివి

చాలా అంశాలు వున్నాయి· దీనిపై కర్నాటకలో రిజర్వ్‌బ్యాంకు కూడా యాక్షన్ తీసుకొనే పరిస్థితి లేదు· కోట్ల రూపాయలు దీనివలన పోగవుతాయి· ఇతర ప్రాంతాలకు చెందిన వాళ్ళు, మన రాష్ట్రానికి చెందిన వాళ్ళు కూడా ఇందులో పెట్టుబడి పెట్టి ఉండవచ్చు· దీని వలన లేని వాళ్ళు కలిగించుకుంటున్నారు· చాలా చాకచక్యంగా ముందుకు పోతున్నారు కాబట్టి ఆపక తప్పదు· ఒక రిజల్యూషన్ పాస్ చేసి ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకు పోవడం, చర్య తీసుకోవాలని చెప్పడం మాత్రమే కాక ముఖ్యమంత్రిగారు అన్ని రాజకీయ పార్టీలను సమావేశపరచి సుప్రీంకోర్టుకు వెళ్ళి చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను· ఇందులో హ్యూమన్ కేషన్ వలన మన రాష్ట్రానికి చెందిన వాళ్ళు పరిరక్షించబడవు· అందరూ ఇంటరెస్ట్‌తో కలిసి ఈ కార్యక్రమం ముందుకు తీసుకుపోవాలి· ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని మా పార్టీ బలపరుస్తుందని తెలియజేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘురాం:– అధ్యక్షా, మనం నిన్ననే దీనిని గురించి చర్చించాము· మనం ఎప్పుడో అనుకొన్న ప్రమాదం ఇంత తొందరగా రానే వచ్చింది· అయినా ఇప్పటికి కూడా దీనిలో ఏదో రాజకీయ కారణం, కేవలం ఎన్నికల ప్రచారానికి మాత్రమే దీనిని గురించి మాట్లాడుతున్నారు అనేవారిని చూస్తుంటే చాలా దురదృష్టకరం అనిపిస్తోంది· కేవలం రాజకీయ ప్రచారం చేసేవాళ్లకు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని అనుకొంటున్నాను ఎందుకంటే గత 10, 12 సంవత్సరాల నుండీ మనం చూస్తున్నాము· ఎప్పుడు మాట్లాడినా కూడా ఈ బచావత్ ట్రిబ్యునల్ విషయం చర్చకు వస్తే ఎప్పుడూ కూడా రెండు వేల సంవత్సరం తరువాత మన చేతుల్లో ఏమీ ఉండదు, ఈ లోపల ఉన్నవి వాడుకోవాలి అంటూ మిగులు జలాలను క్రింది రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్ వాడుకోడానికి ఒప్పుకోవడం జరిగింది· రీ ఎలాట్‌మెంట్ జరుగుతోందని మనం ఎన్నోసార్లు చెప్పుకున్నాము· ఎన్నో సందర్భాలలో మాజీ ముఖ్యమంత్రి రామారావుగారు లోపల, బయట అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది· అంతే కాకుండా నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత రాష్ట్ర సమస్యల పట్ల ఎంతో అందోళనతో, ఎంతో చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో అయన ప్రయత్నం చేస్తుంటే దానిని ఎద్దేవా చేస్తూ, కేవలం రాజకీయం కోసం చేస్తున్నారు అని మాట్లాడే మిత్రులకు ఏమి చెప్పాలని అడుగుతున్నాను· కొంపలు ముునుగుతుంటే సీమ్మకు నీరెత్తినట్లు కూర్చునే పరిస్థితి కాకుండా ఆలోచించాలని కోరుతున్నాను· ఈ విధంగా అయితే అంధ్రప్రజలు మనలకు క్షమించరు అనేది ఆలోచన చేయాలని కోరుతున్నాను· ఈ పరిస్థితి గురించి ఎప్పటినుండో అనుకొంటున్నాము· కర్నాటక వారు మన ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా పెన డ్యామ్ కడుతున్నారు· లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగుచేసుకుంటున్నారు ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణంతో వాళ్లకు కేటాయించిన 150 టీఎంసీ కాకుండా 400 టీ·ఎం·సి·ల నీటి నిల్వ సామర్థ్యంతో కడుతున్నారు· ఈ సంవత్సరం వర్షాభావ కారణంగా డిసెంబరు నెలలోనే కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ అయకట్టు ఎండిపోయిన పరిస్థితి ఉంది· దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు ఎక్స్‌పీరియన్స్ కనిపిస్తుంటే కూడా

బుద్ధితెచ్చుకొని ప్రవర్తించకపోతే ప్రజలు ఎట్లా క్షమిస్తారో ఆలోచించాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానం బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఈ తీర్మానంపై, దీని ప్రాముఖ్యత ఎంత చెప్పినా తక్కువే అని మనవిచేస్తున్నాను. కృష్ణాజలాలపైన ఆధారపడి, ఆంధ్రరాష్ట్రానికి అందులో కరువుపీడిత ప్రాంతాలయిన రాయలసీమ ఈ నీటిపై ఆధారపడి వున్న పరిస్థితి చూస్తే కృష్ణాజలాలపై మనకుండే హక్కులను ఎంత జాగ్రత్తగా పరిరక్షించుకోవాలో, ఎంత జాగ్రత్తగా ఉపయోగించుకోవాలో కరువుపీడిత ప్రాంతాలను ఎంతత్వరగా సుభిక్షం చేయాలో ఎంత చెప్పినా తక్కువే. ఈ తరుణంలో మనం కృష్ణాజలాల సద్వినియోగం కోసం హంద్రీ–నీవా, జూరాల, తెలుగుగంగ ప్రాజెక్టులకు రూపకల్పన చేసి శంకుస్థాపనలు చేసుకొని, నిధులు సమకూర్చుకొనే తరుణంలో, పైన ఎగువన, కృష్ణాజలాలపై ఆల్‌మట్టి డ్యాం ఎత్తును 1690 అడుగులకు పెంచి కేవలం 166 టి.ఎం.సి. నీళ్లను ఉపయోగించుకోవలసిన పరిస్థితి ఉండగా ఇంకా 150 టి.ఎం.సి.ల వరకూ తీసుకుపోయే భవిష్యత్తులో ఆంధ్రరాష్ట్రానికి కృష్ణాజలాలు అందకుండా, సీజన్‌లో అనకట్ట పెంచితే తప్ప నీరు రాకుండా, విద్యుత్‌ప్రాజెక్టు శ్రీశైలానికి గానీ, వ్యవసాయానికి గానీ నీరు తగ్గించి క్రమ క్రమంగా కృష్ణాజలాలపైన ఆధారపడవలసిన మన రాష్ట్రాన్ని అంధకారబంధురం చేసే ప్రయత్నం చేయడం నిజంగా దురదృష్టకరం. కర్నాటక ప్రభుత్వానికి ఈ విషయం తెలియదని కాదు. ఇందులో రాజకీయాలు లేవు. తమ రాష్ట్రాన్ని బాగుచేసుకుంటున్నామని అనుకొంటున్నారు. నదీజలాల సమస్య అంతర్ రాష్ట్రాలకు సంబంధించింది అని రాజ్యాంగంలో చెప్పడం జరిగింది. ఈ సమస్య వైరుధ్యాలకు దారితీయకుండా స్నేహపూర్వకంగా పరిష్కారం కావాలి. అంతకుమించితే కమీషన్ ఏర్పాటుచేయాలి. అది చాలకపోతే సుప్రీంకోర్టుకు రిఫర్ చేయాలి. ఇంత బాధ్యత కల జాతీయ సమస్య ఉన్నా, అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు, చర్చలు అవసరం అయిన పరిస్థితిలో కర్నాటక ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించకుండా నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసుకొంటూ, నిధులు సమకూర్చుకోవడం చాలా దురదృష్టకరం. ఈ సందర్భంగా మన రాష్ట్రానికి ప్రమాదం తలపెట్టి సాధించుకుందామనే అభిప్రాయంతో ఉంటే దానిని మనం గుర్తించాలి. భారతదేశంలో జాతీయ సమైక్యత చర్చలో మన రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వారు ప్రయత్నం చేస్తే ఆ ప్రయత్నాన్ని జాతి అంతా ముక్త కంఠంత వ్యతిరేకించి వారికి సరైన మార్గం చూపిస్తుంది. అటువంటి పరిస్థితి ఎదురయితే పూర్తి భారతజాతి మన ప్రక్కనే వుంటుంది. అంతమాత్రంచేత వైరుధ్యం పెంచాలని, సమస్యను తీవ్రంచేయాలని లేదు. రాష్ట్ర సంకుచిత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దీనిని రాజకీయలబ్ధి ఉంటే వుండవచ్చు గానీ, రెండు వేల సంవత్సరం దగ్గరకు వస్తున్నదానిని దృష్టిలో పెట్టుకొని తెలుగుగంగ ప్రాజెక్టుకు దానికి ముడి పెట్టడం కాదు. దిగువలో వున్నవారి సర్‌ప్లస్ జలాలు ఉపయోగించుకొనేవారికి నీరు రాదు. హంద్రీ–నీవాకు గానీ, తెలుగుగంగకు కానీ ఏ ప్రాజెక్టులో అయినా నీరు వస్తే ఉప యోగించుతారు తప్ప మనం డ్యామ్ కట్టుకోవడంవలన ఎటువంటి నష్టం లేదు.

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

4.00 సా. అందువల్ల తెలుగుగంగకు, ఆల్‌మట్టికి పోటీ పెట్టడం కాని, చర్చించడం కానీ, అలాంటి చర్చలు లేవనెత్తడం కాని అప్రస్తుతం, చట్ట వ్యతిరేకం, అన్యాయమని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఏ దృక్పధంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారో, అభిమతం వ్యక్తపరిచారో, దానితో నేను ఏకీభవిస్తున్నాను. దీనికి మన రాష్ట్రంలో ఎవరూ కూడా రాజకీయం చేశారని కాని, చేస్తారని కాని నేను అనుకోవడం లేదు. అసలు రాజకీయంతో ప్రసక్తే లేదు. ఈ కృష్ణా జలాల సద్వినియోగం, అవసరం ఈ ఆంధ్రజాతి అంతటికి ఉంది. దీని పట్ల అందరూ ఒకే విధంగా స్పందిస్తారని, ఎవరికీ ఎటువంటి రాజకీయ విచక్షణ ఉండకూడదని రాజకీయ ఉద్దేశ్యాలు ఆపాదించుకోవడం అప్రస్తుతం, అనవసరమని మనవిచేస్తున్నాను. అందరమూ కూడా ఏకోన్ముఖంగా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారి వెనుక ఉండి, రాష్ట్ర ప్రభుత్వం వెనుక ఉండి, కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా అడిగితే మన హక్కులను సాధించుకునే అవకాశం వుంది. కర్నాటక ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం నిలిపివేసే విధంగా, మన హక్కులను చర్చించే విధంగా మనం ముందుకు పోవచ్చు. అటువంటి ఉద్యమాన్ని, కార్యక్రమాన్ని చేపట్టవచ్చు. కాంగ్రెసు పార్టీతో సహా అన్ని పార్టీలవారూ భుజం, భుజం కలిపి ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాన్ని దక్కించుకోడానికి పూనుకుంటారని అనుకోవడంలో నాకు సందేహం లేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆ దృష్టితో అందరినీ కలుపుకుని ముందుకు పోవాలని కోరుకుంటూ, వారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నిన్న ప్రవేశపెట్టిన తీర్మానం విషయంలో కాని, ఈ రోజు ప్రవేశపెట్టిన తీర్మానం విషయంలో కాని మా కాంగ్రెసు పార్టీ పక్షాన మాకు ఇతరత్రా అభిప్రాయ భేదాలు కాని, అభ్యంతరాలు కానీ లేవు. మేము నిన్న కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన జల విద్యుత్‌కు సంబంధించి చాలా కాలంగా పెండింగుల వున్న ప్రాజెక్టులు సాధించుకోవాలనే తపన, ఆవేదన ఈ రోజు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వానికి ఎంత ఉన్నదో,

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

జాతీయ పార్టీలైన కమ్యూనిస్టులకు ఎంత ఆవేదన ఉన్నదో, కేంద్రంలో అధికారంలో ఉన్న మా కాంగ్రెసు పార్టీకి కూడా అంతే బాధ్యత ఉన్నదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను వివరాలలోకి పోకుండా, ముఖ్యమంత్రిగారిని ఒకటే కోరుతున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచడంవల్ల మన రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరుగుతోందనే మాట వాస్తవం. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, మనకు జరుగుతున్న నష్టాన్ని తెలియజేసి, ఆ నష్టం కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన

అందరిపైనా ఉన్నది. కాని నేను ఒకటే మనవిచేస్తున్నాను. సీనియర్ నాయకులు. పెద్దలు దయచేసి మా మాటతో ఏకీభవించాలి. మొన్న లోక్‌సభలో మొన్నారిటీ క్రిస్టియన్లను పారిజను లలో చేర్చే విషయంపై ఒక బిల్లును ప్రవేశపెట్టడలచినప్పుడు స్పీకరుగారు దానిని ఆమోదించలేదు. దివరికి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కూడా ఒప్పుకోలేదు. ఇప్పుడు మన ప్రస్తుత సమస్య గురించి శాసనసభలో తప్పకుండా చర్చించుకోవాలి, మన అభిప్రాయాలు చెప్పుకోవాలి, మనందరి అభిప్రాయాలూ కూడా ఒకే రకంగా ఉండాలి, అందులో ఎటువంటి అభిప్రాయ భేదం లేదు. మీ అందరి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తాను. కాని తీర్మానం చేసుకోవడం అనేది – ఒక ప్రక్కన ఎన్నికలు మన నెత్తిపైన ఉండి, డేట్లు కూడా అనౌన్స్ అయిన తరువాత ... ఇందులో రాజకీయం ఉందా లేదా అని చెప్పను కాని, తప్పకుండా పరోక్షంగా దీనిపైన ఒక ప్రభావం పడుతుంది. అధికారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారున్నారు. వారు ఈ తీర్మానం ప్రవేశపెట్టడం వల్ల తప్పకుండా ఈ రాష్ట్ర ప్రజలపైన ఒక ప్రభావం పడుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు అర్థం చేసుకోవలసింది ఒకటుంది. ఈ రోజు పేపర్‌లో – THE ECONOMIC TIMES, Friday 22nd March, 1996 లో ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చింది, పబ్లిక్ ఇష్యూలో. The issue is open from 27th March to 22nd April, 1996. ఒక నెల లోపల ఈ ఇష్యూ ఓపెన్ చేసి క్లోజ్ చేస్తున్నారు. వారికి డబ్బులు వచ్చిన తరువాత, ఎకనమిక్‌గా స్ట్రెంగ్థెన్ అయిన తరువాత, వారు ఎలక్షన్లను అవే ఉన్నప్పటికే కూడా ముందుకు వెళ్లిపోతుంటే, మనం మాట్లాడ కుండా నోరు మూసుకుని కూర్చుందే, రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. దయచేసి ఈ విషయం ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ సివాచ్. రాజేశ్వరరావు:– గౌరవ సభ్యులు కోదండరెడ్డిగారి సందేహం ఆలోచించ దగింది. ఈ పార్లమెంటు ఎన్నికలు దగ్గరకు వచ్చిన సందర్భంలో, ఎలక్షన్ కమీషన్ నోటిఫికేషను ఇస్యూ చేసిన తరువాత ఏ ఏ కార్యక్రమాల గురించి అందరమూ జాగ్రత్తగా ఉండాలో, ఆ కార్యక్రమాల జాబితాకు ఇది సుదూరంగా కూడా లేదు. ఇది మన రాష్ట్రానికి రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధి పట్ల మనకు ఉండే అభిప్రాయాలకు, అభిమతాలకు సంబంధించిన తీర్మానం. తోటి రాష్ట్రాలకూ మన రాష్ట్రానికి సంబంధించిన సమస్య తప్ప, ఎన్నికలతో ఏ విధంగానూ దీనికి సంబంధం లేదు. అందుకని, వారికి ఎటువంటి భయమూ లేదని చెబుతున్నాను. ఆలస్యం చేస్తే, ప్రకటనలు వచ్చి, ప్రచారం జరిగి, కార్యక్రమాలు చేపడితే, ఆంధ్రరాష్ట్రానికి, దేశానికి నష్టం వస్తుంది కాబట్టి ఆ విషయాన్ని ప్రధాన విషయంగా చేయకుండా మనమంతా కలసిపోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు మనం ఇక్కడ చర్చించుకుంటున్న సమస్య ఎన్నికల ప్రకటనకు సంబంధించింది కాదు, దానికి సంబంధం ఉండదు అనే మాట

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని·

పెద్దలు చెప్పారు· తప్పకుండా నేను వారి భావనతో ఏకీభవిస్తున్నాను· కాని ఇక్కడ ప్రవేశ పెడుతున్న తీర్మానం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రవేశపెడుతోంది· ఇది సిన్న, మొన్న వచ్చిన సమస్య కాదు· చాలా కాలం నుంచి మన ముందు ఉంది· పెండింగు ప్రాజెక్టుల సమస్య కూడా మన ముందు చాలా కాలం నుంచి ఉంది· మీరు అధికారంలోకి వచ్చి 1 సంవత్సరం 4 మాసాల్నెంది· చంద్రబాబునాయుడుగారు అధికారానికి వచ్చి 6 మాసాల్నెంది· మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత చాలా సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేశారు, ఫోర్‌ లీడర్స్ సమావేశాలు ఏర్పాటు చేశారు· గతంలో ఏ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేయని విధంగా సమావేశాలు ఏర్పాటు చేసి, పలు సమస్యలపై చర్చించుకోవడానికి సహకరించారు· ఈ సమస్యలలోని తీవ్రతను మీరు ముందే గ్రహించి ఉండి, శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి, అందులో ఈ ఆల్‌మట్టి డ్యామ్ గురించి కాని, పెండింగు ప్రాజెక్టుల గురించిగాని చర్చించి తీర్మానం చేసి ఉంటే బాగుండేది· కాని నా అనుమానం ఒకటే· మాకు వేరే భావం లేదు·

4·10 సాయి కానీ ఇప్పటికి కూడా ఒక సవరణ కోరుతున్నాను· పెద్దలు నా భావనతో ఏకీభవించ మని కోరుతున్నాను· తీర్మానం కంటే ఒక లేఖ వ్రాయండి· ఈ విషయమ్మై ఒక లేఖ వ్రాయండి· మీరు ఈ తీర్మానం పెట్టడం ద్వారా ప్రజలలో మీపై ఏదో ముద్రవేయబడి మీకు రాజకీయలభ్ధి ఏర్పడుతుందని, వారి మనస్సులను ప్రభావితం చేయవచ్చు అనుకుంటే నేను ఏమీ చేప్పలేను· నేను చెప్పే సవరణ ఓక్కటే· నేను ఆల్‌మట్టి డ్యామ్ విషయంలో ఈ తీర్మానం చేయడంకంటే లేఖ వ్రాయడం మంచిదని నా అభిప్రాయం· మనం ఈ ఆల్‌మట్టి విషయంలో మన ఆవేదన తెలపాలంటే యిలా ప్రధాన మంత్రిగారినుద్దేశించి తీర్మానం చేయడం మంచిదికాదు· అంటే గతంలో ప్రధానమంత్రిగారు ఏమీ చేయలేదు, మీకు బాధ్యత వుందని మీరు చేయడం, ఆ విధంగా లబ్ధిని, లాభాన్ని ఎన్నికలలో ప్రజలకు చెప్పడానికి అవకాశం పొందాలనుకోవడం మంచిదికాదు· కనుక ఈ సవరణ చేస్తే బాగుంటుంది· అంతే గాకుండా ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమీషన్ వారు ఇలాంటి వాటిని నిషేధించారు· ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కూడా అదే చెప్పారు· ఆ విషయం అలా వదలినా ఈ తీర్మానం మాత్రం అలాంటి అభిప్రాయాన్ని కల్గిస్తుంది· కనుక ఒక లెటర్ రాయండి· మేము కూడా ఏకీభవిస్తాము· కనుక ఈ సవరణను చేస్తారని ఆశిస్తున్నాను· అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీ ఆర్· చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, ఈ రోజు ఎకనమిక్ టైమ్స్‌లో వచ్చిన ఈ అడ్వర్టయిజ్‌మెంట్‌లో చాలా క్లియర్‌గా వుంది· మార్చి 27వ తేదీన అందరూ ఎన్నికల కోసం నామినేషన్స్ వేయాలన్న ప్రయత్నాలలో వుంటే· ఈ కర్నాటక ప్రభుత్వం మాత్రం మన రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా తాము ఒక ప్రాజెక్టును కట్టడం కోసం బాండ్లను స్వీకరించబోతున్నది·

ఇక్కడ కొంత మంది రాజకీయలబ్ధి పొందడం అంటూ మాటలు చెపుతున్నారు. మరి అక్కడ వారు మనకు వ్యతిరేకంగా బాండ్స్ తేసుకోవడం చేయబోతున్నారు. అందుకుగాను ప్రకటనలు యిచ్చారు. మా మహబూబ్ నగర్ జిల్లాలో మాకు నీటి నిమిత్తం ఆర్.డి.ఎస్. కెనాల్ వున్నా, అది కర్నాటక వారు పెట్టే యిబ్బందుల వల్ల 80 వేల ఎకరాలకు నీరు యివ్వవలసి ఉండగా ఈనాడు 30 వేల ఎకరాల భూమికి కూడా నీరు రావడం లేదు రైతాంగం పంటలు పండించుకోలేకపోతున్నారు. వున్న భూములను అమ్ముకుని కూలీలుగా మారిపోతున్నారు. అది కర్నాటక ప్రభుత్వం దయ. ఇది చాలదన్నట్లుగా యింకా కొత్త ప్రాజెక్టును కూడా వారు కట్టే, ఒకవేళ మా జిల్లా కరువు ప్రాంతం, ఇలా మరింత జరిగితే ఇక మూల్గే నక్కమీద తాటిపండు పడిన సామెత తథ్యం అవుతుంది. మా జిల్లా చాలా నష్టపోతుంది. ఈ ఆర్.డి.ఎస్ మీద అక్కడ కర్నాటకలో వారు నీరు అడగమే కాకుండా మోటార్స్ పెట్టి కూడా యింకా యిబ్బందుల పాల్జేస్తున్నారు. అందుకే రైతాంగం అంతా కూడా జాతీయ రహదారిపై రాస్తారోకో వారానికోసారి చేయడం జరుగుతోంది. ఇక్కడ, అక్కడ రాజకీయాల మూలంగా మన ప్రయోజనాలను నిర్దాక్షిణ్యంగా కర్నాటక వారు అణగ ద్రొక్కుతున్నారు. దానితో మన రైతాంగం అణగారి పోతున్నది. ప్రత్యేకించి మనం గమనించవలసింది కృష్ణానది ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్‌నుంచే ఎంటర్ అవడం. మరి అక్కడే ఈ విధంగా కర్నాటకవారు తమ ప్రాజెక్టును యింకా ఎత్తు పెంచడం చేసినట్లయితే యిప్పటికే కరువు ప్రాంతమైన ఈ ప్రాంతం యింకా దిగజారిపోయే పరిస్థితి వుంది. ఇప్పుడిప్పుడే మొదలు పెట్టిన జూరాల ప్రాజెక్టు ద్వారా మనం కర్నాటకకు ఏదో అన్యాయం జరుపబోతున్నామని కర్నాటక ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాన్ని తాను గర్శిస్తానని డేట్ కూడా మనకు యివ్వడం జరిగింది. అందుకోసం మనం అక్కడ పాలేపాళ్ళు కూడా ఏర్పాటు చేశాము. ఏమీ జరుగకపోయినా, ఏదో జరుగుతుందని వాళ్లంత ఆందోళన చెందారప్పుడు. కర్నాటక శాసనసభలో కూడా ఈ విషయం చర్చించారు. ఆ విషయం మనం పేపర్లలో చదివాము. నిజానికిది చాలా బాధాకరమైన విషయం. అయితే కర్నాటక వారు ఆంధ్రప్రదేశ్‌కు, దాని ప్రయోజనాలకు, ముందుగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం తలపెట్టినట్లుగా యింత క్లియర్‌గా రికార్డు రూపంలోనే వుంది. మరి దానికి స్పందించి మన ముఖ్యమంత్రిగారు ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. అందుకు సహకరించాల్సి వుంది. అలాంటిదిలా రాజకీయం చేయడం మంచిది కాదు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెసు పార్టీ. నేడు దాదాపు ప్రాంతీయ పార్టీగా మారిపోయింది. యిలా ఈ తీర్మానాన్ని ఆమోదించకుండా నిందలు వేయడం సమంజసం కాదు. మా జిల్లాలో దాదాపు 20 లక్షల ఎకరాల భూమికి నీరు లేక మా జిల్లా వాసులు నోరు తడారిపోయి, పొలాలు పోడారిపోయిన స్థితిలో వున్నారు. కృష్ణానది టెల్ ఎండ్‌కి ప్రత్యేకంగా నీరు బచావత్ ద్వారా రాక కష్టపడవలసి వస్తున్నది. గత ప్రభుత్వం వారు ఏమి చేసినా, రామారావుగారు దీని గూర్చి శ్రద్ధవహించి కృషి చేశారు. శ్రీ చంద్రబాబునాయుడుగారు ఆ కృషిని కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయం గూర్చి గట్టిగా మాట్లాడి, వారడిగిన ప్రతి కాగితాన్ని యిచ్చి, భీమా పేరిట యిప్పటికిప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ క్లియరెన్స్ వస్తుందని, 2 వేల ఎకరాలకు

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని·

ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని ఆశించారు· భారతదేశంలో రాజ్యాంగం ప్రకారం భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం అంటున్నారు· రాజకీయ పార్టీలు ప్రతి ఎన్నికల సందర్భంలోనూ కేంద్రం, రాష్ట్రం వేరు కాదు అంటున్నారు· అయితే ఏకతా లభండతా అంటూ అనడం మాటలలోనే కానీ ఆచరణలో మాత్రం ఎక్కడికక్కడ రాష్ట్రాలను వేరు చేయడం, రాజకీయం చేయడం బాగులేదు· కనీసం యిలాంటి సందర్భంలో అయినా స్పందించాలి· అందరం ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని ఆమోదించాలనీ, అవసరం అయితే ఏ త్యాగం చేయడానికైనా సిద్ధపడాలనీ కోరుతున్నాను· ఈ పదవులూ, ప్రభుత్వం ఏదీ శాశ్వతం కాదు· రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అందరం ఏకం కావాలి తప్ప ఏదో శ్రీ చంద్రబాబునాయుడుగారు ఆయన ఎన్నికల కోసం చేస్తున్నారని అనకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి పంథాలో నడిపించాలనీ కోరుతున్నాను· రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తీర్మానాన్ని అభినందించవలసిందిగా అందరినీ కోరుతున్నాను·

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, కొత్త పాయింట్ యిస్తాను· ముఖ్యంగా గతంలో దానికి ఎవరు కారకులు? ఎందుకు రాలేదు? అనే సమస్య కంటే వచ్చిన ప్రమాదాన్ని తట్టుకుని రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన తరుణం ఇది· ముఖ్యంగా యిప్పుడు రెజల్యూషన్ ఎందుకు చేయవలసి వచ్చిందని మిత్రులు అడుగుతున్నారు· కేవలం లెటర్ రాస్తే సరిపోతుందని అంటున్నారు· ఈ తీర్మానం చేయడం అంటే, ఆంధ్రదేశ ప్రజలందరం అన్ని పార్టీలకు సంబంధించిన వారం మన ఒపీనియన్‌ను వెల్లడించడమన్నమాట· ఎలక్షన్లు వస్తున్నాయి కనుక, కమీషన్ ప్రకటన చేసింది కనుక, ఈ రెజల్యూషన్ చేయవలసి వచ్చింది· అప్పుడే వచ్చిన ఈ ప్రమాదం గూర్చి ప్రజలు తెలుసుకుంటారు· దీనికో ప్రత్యేకత ప్రజలలో వస్తుంది· నా సవరణ ఏమిటంటే ఎలక్షన్ కమీషన్‌కు దీనిని తెలపాలని· అందు కోసం మనం ఈ తీర్మానం చేస్తున్నామని కూడా వారికి చెప్పాలి· రెండోది దీనిని రాజకీయం చేయకూడదు· కనుక మిత్రులకు చెప్పేదేమంటే మీరు కూడా దీనిని బలపరచడం అడ్వాంటేజే తప్ప అధికార పక్షానికి ఏదో లబ్ధి లభించడం కాదు· ఎందుకంటే ఈ విషయంలో ఇదివరలో ప్రధానమంత్రిగారికి చాలా ఉత్తరాలు రాయడం జరిగింది· అంటే కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయం తెలుపడం జరిగింది· కానీ ఎటువంటి జవాబూ పొందలేకపోయాము· రెండో విషయం సుప్రీంకోర్టుకు వెళ్లడం, మూడోది తీర్మానం అయిన తరువాత అఖిల పక్ష కమిటీ ఒకటి ఏర్పాటు చేసి, డిల్లీ వెళ్లి విషయం ప్రధానమంత్రి దృష్టికి తీసుకురావాలి, అది మన ముఖ్యమంత్రిగారి నాయకత్వాన· కనుక మనందరం దీనిని బలపరచవలసివుందని విజ్ఞప్తి చేస్తున్నాను·

డాక్టర్ బి· విజయ రామారావు (గజ్వేల్):– కృష్ణా జలాల వివాదం ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం కర్నాటకకు కేటాయించి జలాలు 160 టి·ఎం·సి·లు అయితే ఇది 3 ప్యాకెట్ల ద్వారా వారికి వస్తుంది· అప్పర్ కృష్ణా, ఆల్‌మట్టి, నారాయణపూర్· ఇందులో మొదటి దానికి 5 టి·ఎం·సి·ల నీరు, మిగిలిన రెండు ప్యాకెట్లకు 155 టి·ఎం·సి·ల

నీరు అందాలి అయితే ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారం 160 టి ఎం.సి.ల జలాలు మాత్రమే. అయితే ఆల్‌మట్టి ప్రాజెక్టు ఎత్తు 1690 అడుగులు ఉండాలి. దానికి బదులుగా ఈ రోజు వారు 227 టి ఎం.సి. నీటిని సమకూర్చుకునే సామర్థ్యంగలదిగా వుండేందుకుగాను 4.20 సా | 1720 అడుగుల ఎత్తుకు ఈ ప్రాజెక్టును పెంచి కడుతున్నారు. కర్నాటకకు కేటా యించిన 160 టి.ఎం సి.ల జలాలకు బదులు 400 టి.ఎం.సి ల నీటిని నిలువ చేసేదిగా పెరుగుతుందని. అయితే ఈ సమస్య మరకు 30 సంవత్సరాలుగా వుంది. అయితే కృష్ణానదిలో నీరు శ్రీశైలం పవర్ జనరేషన్ ప్రాంతంలో నీటి మట్టం చాలా తగ్గిపోయింది ఇక ఈ ఆల్‌మట్టి ప్రాజెక్టు ఎత్తు పెరిగినట్టయితే యింకా మనం యిబ్బందులను ఎదుర్కొవాలి ఇప్పటికే కృష్ణానదిలో నీరు లేక మన హైడల్ పవర్ జనరేషన్ చాలా తగ్గి చివరకు జీరోకు వచ్చింది 6 నెలలుగా మన ముఖ్యమంత్రిగారు ఈ విద్యుత్ పంపిణీ విధానాన్ని, ప్రొడక్షన్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించడం వల్ల ఈ రోజు మన పరిస్థితి యిలా ఉంది. అయితే ఆల్‌మట్టి ప్రాజెక్టు లెవల్ ఎక్కువ చేయడం వల్ల మనకు కృష్ణానదిలో నీరు లభ్యం కాని పరిస్థితి ఏర్పడుతుంది. ఇక మనకు శ్రీశైలం నీటివల్ల మనకు విద్యుత్ పూర్తిగా రాదు ఆ ప్రాజెక్టు కూడా నిర్వీర్యం అవుతుంది. ఈ డ్యామ్ నిర్మాణానికి 1964లో పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం చేశారు. 10 సంవత్సరాల క్రితం దానిని మనం పూర్తి చేసుకున్నాము. ఇప్పుడిప్పుడు విద్యుత్తును పొందుతున్నాం. ఈ తరుణంలో అక్కడ లభించే నీటిని కర్నాటకకు తరలించే ప్రయత్నాలలో వుంది. కనుక రాష్ట్రప్రభుత్వం ఈ ప్రమాదం నుండి తప్పించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం ద్వారా తెలిపి ఈ ఆల్‌మట్టి ప్రాజెక్టును ఆపాలి. అంతేగానీ, యిది మీ రెండు రాష్ట్రాలకు సంబంధించింది. దానిని మీరే తేల్చుకోండి అంటే అది హాస్యాస్పదంగా వుంటుంది. అలాగే వాళ్ళు ఈ మధ్య బాండ్స్ ద్వారా ప్రజల నుంచి స్వీకరించే శాశ్వత పథకం తలపెట్టారు దానిని అరికట్టే ప్రయత్నమే ఈ తీర్మాన ప్రతిపాదన. కనుక దీనిని మనందరం ఏకగ్రీవంగా ఆమోదించాలి. అభినందించాలి. అవకాశం యిచ్చినందుకు ధన్య వాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఎలక్షన్స్ ముందు ఎటువంటి నిబంధన లనూ ప్రవేశపెట్టకూడదనే ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యుల వాదన చాలా విడ్డూరంగా వుంది. ఒక ప్రక్క కర్నాటక వారు ఈ డ్యామ్ కట్టడం ద్వారా మనకు ప్రమాదం ముంచుకు వస్తూ వుంటే యిలా అనడం సబబు కాదు. ఒకసారి వారి ప్రాజెక్టు పూర్తి అయితే మన ఆంధ్రదేశ భవిష్యత్తుకు విఘాతం కలుగుతుంది. నిన్ననే మనం కృష్ణా జలాల నిమిత్తం పెండింగు ప్రాజెక్టుల గూర్చి యిక్కడ చర్చించడం జరిగింది. ఈ పెండింగు ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం సత్వరం పరిష్కరించాలని మనం సభ ద్వారా తీర్మానించాము 400 టి.ఎం.సి.ల నీటి సామర్థ్యాన్ని పెంచడానికి ఆల్‌మట్టి డ్యామును ఎత్తును పెంచే నిమిత్తం కృష్ణ భాగ్య జలనిగం బాండ్స్ ద్వారా కర్నాటక ప్రభుత్వం ఎకనమిక్ టైమ్స్

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

పత్రికలో ప్రకటన చేసింది. ఇది చాలా విచిత్రంగా వుంది. అసలు ఈ ఎలక్షన్స్ మూవ్‌మెంట్‌లో నోటిఫికేషను వచ్చిన తరుణంలో దీనిని మనం ఆపాలంటే ఈ విధంగా శాసనసభలో తీర్మానం చేయడం ద్వారా మాత్రమే చేయగలం. వారికి మరి కేంద్ర ప్రభుత్వం ఎలా పరిష్కరణను యిచ్చినా, దానిని ఆపే మార్గం మాత్రం యిదే. ఈ విధంగా మనం మన అభిప్రాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకుపోయి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను అన్ని పక్షాల, పార్టీల వారం కాపాడాల్సి వుంది.

4.30 సా. అవసరం అయితే మనం నిరసన తెలియజేయాలి. ఈ సభలో ఈ రిజల్యూషన్ చేయడం ద్వారా ప్రజలను అప్రమత్తం చేసినట్లు కాకుండి. భవిష్యత్తులో ఇంకా కేంద్ర ప్రభుత్వం దిగి రాకుండా కర్నాటక ప్రభుత్వాన్ని కొనసాగించేట్లయితే ప్రజలలోకి మనం వెళ్ళి, అవసరమైతే ఆందోళన చేపట్టాలని తెలియజేస్తున్నాను. ప్రమాదం ముంచు కోస్తోంది. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా సభ యావత్తు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ చవ్వాడి వెంగయ్య (కంబం):- అధ్యక్షా, నిన్న పెండింగ్ ప్రాజెక్టుల గురించి చర్చించాము. చాలా సంతోషంగా నా నియోజకవర్గానికి వెళ్లాలనుకొన్నాను. ఈనాడు ఈ తీర్మానం చేసిన తరువాత నా గుండె దడ ఎక్కువై పోయింది. ఇప్పుడు ఎట్లా ఎళ్లాలా ప్రకాశం జిల్లాకి అని అనుకొంటున్నాను. 1970 నుంచి 1996 వరకు అన్ని పార్టీలు కాంగ్రెస్, బి.జె.పి. ఉభయ కమ్యూనిస్టులు మరియు 1983 లో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ మొత్తం ఆందోళన చేసిన ఫలితంగా వెలిగొండ పథకం ముఖ్యమంత్రిగారు ఆమోదించి 5వ తేదీని శంకుస్థాపన చేసి రూపాయలు 25 కోట్లు మంజూరు చేశారు. కానీ ఇప్పుడు ఆల్‌మట్టి డ్యాం కర్నాటకలో కడితే ఇది అంతా బూడిదలో పోసిన పన్నీరౌతుంది. మేము ఉత్త డ్యాం కట్టుకొని మేము కూడా సాధించామని చెప్పుకోవడమా? లేకపోతే నీరు ఏమైన వచ్చి పోలాలు సాగు చేసుకోవడానికి వీలు ఉందా అన్న భయమే నా గుండె దడకి కారణమని చెపుతున్నాను. కృష్ణా జలాలు ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతాలకు రావాలన్న ఏకైక నినాదముతో అన్ని పార్టీల వారం కలిసి ఆ జిల్లాలో పోరాటము చేశాము. తీరా ఏదో ఆశ కలిగింది. 2000 సంవత్సరం నాటికి నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఆ మూడు గ్యాప్స్ కూడా నిర్మాణం చేయాలని ముఖ్యమంత్రిగారు చీఫ్ ఇంజనీర్‌ని నియమించారు. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొన్నారు. 25 కోట్ల రూపాయలతో కాలువలైనా ప్రారంభిద్దామని చెప్పి అక్కడ ప్రజలంతా ఆత్రుతలో ఉన్న సమయంలో పిడుగులాంటి వార్తపడింది. నేను, మా ప్రజల ఆ వార్తకు తట్టుకోలేకుండా ఉన్నాము. మా జిల్లాలో ఉన్న 10 నియోజకవర్గాల ప్రజలు ఈ ఆల్‌మట్టి డ్యాం పైన ఏదో కట్ట కట్టుకొంటున్నారని తెలిసి క్రింద ఉన్న మన సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఉన్న అన్ని పక్షాల సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చిన్న విషయం కాదు. ఈ రోజు శ్రీ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండవచ్చు లేకపోతే ఇంకెవరైనా ఉండవచ్చు. అది వేరే విషయం, తరతరాలుగా ఆంధ్రరాష్ట్రం

శాశ్వతంగా నష్టపోయే పరిస్థితి ఈనాడు ముంచుకు వచ్చింది. కాబట్టి లోక్‌సభ ఎలక్షన్స్‌తో సంబంధం లేదు. రాజకీయాలతో సంబంధం లేదు. ఆ డ్యాం నిర్మాణం ఏ విధంగాన్నైనా అడ్డుకోవాలని చెపుతున్నాను. నా మటుకు నేను ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి నేను ఆత్మాహుతికైనా సిద్ధమే అని ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆ విధంగా మేము నియోజకవర్గంలోని ప్రజలను సమాయత్తం చేయడానికి పూనుకొంటానని. ముఖ్యమంత్రిగార్కి హామీ ఇస్తున్నాను. ముఖ్యమంత్రిగా ఏమి సాధించాము, శాసనసభ్యునిగా ఏమి సాధించామని తరతరాల వారికి చెప్పుకొనే రీతిగా మనము ప్రవర్తించాలని చెప్పడానికి మిత్రులను ప్రార్థిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ సమస్యపైన ఏ ఉద్యమం జరిపినా ఆత్మహత్యకైనా నా పేరు మొదటి పేరుగా వ్రాసుకోండని చెపుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, ఈ ఆల్‌మట్టి డ్యాంకి సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. దాదాపు 5, 6 మాసాల నుంచి ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు. కృష్ణా, డెల్టా క్రింద ఉన్న ప్రజలతోబాటు ప్రత్యేకించి రాయలసీమ ప్రజలు అదేవిధంగా ప్రకాశం జిల్లా వెలిగొండ పథకం క్రింద వచ్చే గ్రామాలు ప్రజలు ఆందోళన చెందుతున్నారు తెలుగుగంగ ప్రాజెక్టు అయితేనేమి, ముఖ్యమంత్రిగారు స్పందించి చేసిన హండ్రీ, నీవా, గాలేరు, నగరి, గండికోట ప్రాజెక్టులు, వెలిగొండ పథకాలు ఈ ఆల్‌మట్టి డ్యాంని నిర్మించిన తరువాత వాటి భవిష్యత్తు నీడ్ చేసినట్లు అవుతుంది. ఇప్పటికి కర్నాటక వారు మన వాటా నీరు మనకు ఇవ్వడానికి అనేక ఇబ్బందులు పెడుతున్నారు. రెండు వేల సంవత్సరం నాటికి బచావత్ అవార్డు విషయం కూడా మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు తగు సమయంలో స్పందించి ఈ తీర్మానం పెట్టారు. ఇందులో రాజకీయాలు లేవు. కర్నాటకలో జనతాదళ్ ప్రభుత్వం ఉంది. జనతాదళ్ ప్రభుత్వం ఈ ప్రభుత్వం స్నేహంగానే ఉన్నాయి. అయినా తీర్మానం పెడుతున్నామంటే ఆ పార్టీకి వ్యతిరేకంగా కాదు. కేంద్రములో శ్రీ పి.వి. నరసింహారావుగారు ఉన్నంత మాత్రాన ఆయనకు వ్యతిరేకంగా చేసిన తీర్మానమూ కాదు. కాంగ్రెస్ పార్టీ వారికి మనవిచేసేది ఏమంటే మీరు చేయలేదు కాబట్టి ఎవరూ చేయకూడదన్నది సరైనది కాదు. మేము చేస్తున్నప్పుడు మనస్ఫూర్తిగా మద్దతు ఇస్తే ప్రజలు అభినందిస్తారు. అర్థం చేసుకొంటారు. గత 5 సంవత్సరాల కాలం మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హండ్రీ నీవా పథకానికి శంకుస్థాపన చేయమని చెప్పాము మీరు చేయలేదు. గాలేరు, నగరి, గండి కోట మొదలైన వాటికి శంకుస్థాపన చేయలేదు. ఇప్పుడు అధికారం పోయిన తరువాత మైసూరారెడ్డి పాద యాత్ర చేస్తాను అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అయన పాద యాత్ర కాదు కదా కనీసం కారు యాత్ర అయినా చేయలేదు. నేడు అధికారం పోయిన తరువాత అన్ని యాత్రలు చేస్తారు. గౌరవ ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేయడానికి వస్తే మీరంతా నల్ల జెండాలు పెట్టుకొని అక్కడ ప్రత్యక్షమౌతారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. ఈ

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని·

ఈ పద్ధతులు మానుకోండి· ప్రతి దానిని రాజకీయం చేస్తామంటే ప్రజలు సహించరు· అందరం కలిసి ఈ తీర్మానాన్ని బలపరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల యొక్క నీటి వనరుల సమస్య, మంచినీటి సమస్య, అన్నిటికంటే మించి విద్యుత్ సమస్య ఈ కృష్ణా నదీ జలాలపై ఆధారపడి ఉందని తెలియజేస్తున్నాను· ఈ రోజు 1/3 వంతు విద్యుదుత్పత్తి ఈ కృష్ణానదీ జలాల ద్వారానే ఉత్పత్తి అౌతోంది· ఆ నీటిని ఉన్న మోతాదులో భద్రంగా కాపాడుకొంటే కరెంటు సమస్య కొంతమేరకు పరిష్కారమౌతుంది·

4·40 సా· రాష్ట్ర మొత్తానికి ఉపయోగపడేటటువంటి ఈ నదీ జలాలు రాష్ట్రానికి వ్యతిరేకంగా కర్నాటక ప్రభుత్వం అతి దుస్సాహసంగా ఇటువంటి నిర్మాణం కేంద్ర జల సంఘం అనుమతి లేకుండా డ్రా అప్ చేసుకోవడం అనేది చాలా విచారకరమైనటువంటి అంశం· రేపు ఎన్నికలు అంటున్నారు· కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నేను ఒకటి మనవిచేస్తున్నాను· ఏ ఎలక్షన్ కమీషన్ అయినా అన్నీ పార్టీ వాళ్ళు ఏకగ్రీవంగా ఆమోదించే దానికి ఏదీ అభ్యంతరం చెప్పరు అనుకొంటున్నాను· ఇందులో మొత్తం రాష్ట్ర ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి· అన్నీ పార్టీలు వారు అన్నీ వర్గాల వారు రాష్ట్ర సమస్యను ఎజండాగా తీసుకొని ఏకగ్రీవంగా ఆమోదిస్తే ఏ ఎలక్షన్ నిబంధన కూడా అడ్డు రాదని వారికి తెలుసు· ఇవాల రాష్ట్రం తరపున ప్రధానమంత్రిగారు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం ఎందుకు వెనుకంజ వేస్తున్నారో నాకు తెలియదు· అటువంటి విషయం ఇంకోకటి కనపడుతుంది· ఇటువంటి పద్ధతులు ఆలోచన చేయకుండా కాంగ్రెస్ పార్టీ మిత్రులు దీనిని కూడా బలపరచమని మేము కోరుతున్నాము· ప్రజల దగ్గరకు వెళ్ళి చెప్పుకోడానికి వారికి అవకాశం ఉంటుంది కాబట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసుకోడానికి అవసరం ఉంటుంది· ఈ రోజు మనం బాగా హ్రాడల్‌పై ఆధారపడి ఉన్నప్పుడు శ్రీశైలం దగ్గర 770 మెగావాట్లు, విద్యుత్, మరొక 900 మెగావాటు విద్యుత్‌ను కూడా చేపట్టడానికి 1200, 1600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణానికి సిద్ధం అవుతుంది· భవిష్యత్తులో నీరు రాకపోతే అది కూడా నష్టపోయేటటువంటి పరిస్థితి ఉంటుంది· కాబట్టి రాష్ట్రాన్ని అందకారానికి మార్చేటటువంటి అంశం ప్రమాదకరం, ఇరిగేషన్ సమస్య కూడా ప్రమాదకరం· మద్రాసుకు కృష్ణా నదీ జలాల నుంచే మంచినీటి సమస్యను తీర్చాలి కాబట్టి మొత్తం రాష్ట్ర ప్రజల యొక్క సమస్య దీంట్లో ఇమిడి ఉన్నది· కాబట్టి ముఖ్యమైనటువంటి సమస్య మన రాష్ట్రానికి ప్రతిబందకంగా ఏర్పడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని శాసనసభ ద్వారా అన్నీ పార్టీల వారిని అందరినీ పరిగణనలోకి తీసుకొంటూ రాజకీయాలకు అతీతంగా ప్రవేశ పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా బలపరుస్తూ రాష్ట్ర ప్రయోజనాలను ఒక సమస్య సాధన కోసం ఉద్యమింప చేసే పద్ధతిలో ఉంటే బాగా ఉపయోగంగా ఉంటుంది· అయితే కర్నాటక ప్రభుత్వం మాత్రం చాలా తెలివిగా ఆలోచన చేసింది· ఎన్నికల సమయంలో దీనిని ఎవరు పట్టించుకోరని వారి మానాన వారు పోతారు· ఎవరి మటుకు వారు ఉంటున్నారు కాబట్టి

ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా
ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం
తగు చర్యలు తీసుకోవలసినదని.

ఈ అనుమైన సమయాన్ని ఉపయోగించుకోవాలని కర్నాటక ప్రభుత్వం చాలా చాకచక్యంగా రాష్ట్ర ప్రజలను బాగా చైతన్యపరచి వాళ్ల దగ్గర నుంచి డబ్బులు సేకరించింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తే ఏమి అనుకొంటారో అనేటటువంటి మీనమేషాలకు పోకుండా రాష్ట్ర ప్రయోజనాలలో భాగస్వాములం అనే పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ వారిని కోరుతున్నాను. తక్షణమే ఆల్‌మట్టి డ్యామ్‌ను ఆపు చేయడానికి తక్షణమే చర్య తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిపాదించిన తీర్మానం, ఆల్‌మట్టి డ్యామ్ వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్రమైనటువంటి విఘాతం కనపడుతున్న విషయం మన అందరికి ప్రస్ఫుటంగా కనపడుతున్నది. ఆ ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణం పనులను ఆపుచేయించవలసిన అవసరం ఎంతైనా వున్నది. కడప జిల్లాలో పడమటగా ఉన్న పులివెందుల బ్రాంచి కెనాల్‌కు సంబంధించి గత రెండు సంవత్సరాలుగా న్యాయంగా మనకు రావలసిన నీటిని మనకు రానీయకుండా వారు చేసే దురాగతాలు, తుంగభద్ర నుంచి న్యాయంగా మనకు రావలసిన నీటినే రానీయకుండా చేసే పరిస్థితులలో ఎగువ కృష్ణలో భాగంగా ఆల్‌మట్టి డ్యామ్‌ను నిర్మిస్తూ మన రాష్ట్రంలో తలపెట్టిన పెండింగ్ ప్రాజెక్టుల విషయం ఒక ప్రక్కన పెడితే ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టుల ఉనికే చాలా ప్రమాదంలో చిక్కుకొనే పరిస్థితి మనకు ప్రస్ఫుటంగా అర్థం అవుతుంది. ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మా పార్టీని కూడా కాన్ఫిడెన్సులోకి తీసుకొని ఏదైనా చిన్న వర్డింగ్ మార్పు చేసి తీర్మానాన్ని పంపించవలసిందిగా చంద్రబాబునాయుడుగారిని మీ ద్వారా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం కూడా ప్రజల వద్ద నుంచి డబ్బులు సేకరించి ప్రాజెక్టును నిర్మించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో తెలుగుగంగ ఎన్నో సంవత్సరాల నుంచి పూర్తి కావడం లేదు. గాలేరు–నగరి, హంద్రీ నీవా ప్రాజెక్టులకు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. తరతరాలుగా వెనుకబడిన మా రాయలసీమ ప్రాంతం అయితేనేమి ప్రకాశం జిల్లాలో ఎగువ ప్రాంతాలు మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలు వేటి అన్నిటికి కేవలం కృష్ణా జలాలపైనే మనం ఆధారపడి ఉన్నాము. కాబట్టి మన సాగు నీటికి కాని త్రాగు నీటికి కాని ప్రాణప్రదమైన ఈ కృష్ణా జలాలు మనకు రాకుండా హరింపచేసే కర్నాటక ప్రభుత్వ ప్రయత్నాలు మనం తిప్పికొట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మన రాష్ట్ర ప్రయోజనాలకు ఇంకా చేయవలసింది చాలా ఉన్నది. 20, 30 వేల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మన ప్రాజెక్టులు అన్నిటిని కూడా మన ప్రజల వద్ద నుంచి నిధులు సేకరించి వేరే నోర్సు ద్వారా అయినా క్లియరెన్సు తీసుకొని ప్రాజెక్టులు అన్నీ కూడా అదే స్ఫూర్తితో మనం నిర్మించుకోవలసిన ఆవశ్యకత కూడా ఎంతైనా వుంది. రెవేరియన్ రైట్సు ఉండి కూడా మనం ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నాము. కాబట్టి మనం కర్నాటక వారి స్ఫూర్తితో రైతుల ప్రయోజనాలకు మేలు చేకూర్చాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తే మన ప్రజలకు కొంతమేరకు మేలు చేసినట్లు

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

అవుతుంది. రాష్ట్రాభివృద్ధికి ప్రాణాధారమైన నీటిని పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా ఈ తీర్మానాన్ని మా నాయకులను కాన్ఫిడెన్సులోకి తీసుకొని కొంత ఎమెండుమెంటు చేసినా పంపించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనందరం శాసనసభ్యులు కూడా ఏ త్యాగానికి అయినా లేక ఆత్మాహుతికి అయినా ఏ కార్యక్రమాలు అయినా పార్టీలకు అతీతంగా పనిచేస్తే రాష్ట్ర ప్రజలకు కొంత మేలు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మనవిచేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ మనం గుర్తించుకోవలసింది రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు జీవనది కృష్ణానది. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కర్నాటక ప్రభుత్వం వారు ఆల్మట్టి డ్యామ్ నిర్మించడం పట్ల మనం తీవ్రంగా గర్హిస్తున్నాము. దాదాపు 10 సంవత్సరాలుగా కర్నాటక ప్రభుత్వం చేస్తున్న సన్నాహాలు అట్లాగే రైతు సంఘాలు తరఫున వాళ్లు నిర్మిస్తున్న చిన్న చిన్న ప్రాజెక్టులు కృష్ణానది మీద అపారంగా ఉన్నాయి అని తెలుస్తుంది. అయిన మనం ఈ రోజు వరకు అరికట్టలేకపోవడం నిజంగా శోచనీయం. దాదాపు ముఖ్యమంత్రులు అందరూ కూడా దీని మీద చర్చించినా వాటిని ఈ రోజు నగకు కూడా వారిని ఆపలేకపోయాము అంటే మరి లోపం ఎక్కడ ఉన్నదో మనం అవగాహన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రత్యేకంగా దీనిని తీవ్రంగా తీసుకొని సుప్రీం కోర్టుకు వెళ్ళి అయినా సరే మన హక్కుల కోసం మనం పోరాడడం తథ్యం అని చెప్పి మనం రైతు సంఘాలుగా ఏర్పడి మనం అందరం కూడా పూర్తిగా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారికి అండగా నిలబడదామని సూచిస్తున్నాను. ఇవాళ కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న ఆయకట్టు అంతా కూడా మా డెల్టా మాసుకొంటే ఖరీఫ్‌లో 12 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది రబీలో 5 లక్షల ఎకరాలు ఉన్నది.

4.50 సా. ఇట్లాంటి ధాన్యాగారము పండించే మా జిల్లా ఒట్టిపోతుంది అంటే మా అందరికి ఇందాక వెంగయ్యగారు మాట్లాడినట్లుగా అసలు మాటలు రావడం లేదు. ఇట్టి పరిస్థితులలో మాకు పూర్తిగా సహకారం అందరి నుంచి కావాలి. అట్లాగే ఈ రాష్ట్రములో ఉన్న ప్రజలందరు కూడా ఏకోన్ముఖమైన ఒక రైతు సంఘముగా ఏర్పడి ఈవేళ మనము కర్నాటక చేసే ప్రయత్నాన్ని అరికట్టడానికి ముందుకు నడవాలని చెప్పి నేను కోరుకుంటూ ఈ ప్రతిపాదనను పూర్తిగా సమర్థిస్తున్నానని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వంద్యమోహన్‌రెడ్డి (సర్వేపల్లి):– పెద్దలందరు అన్ని విషయాలు చెప్పారు. నేను ఒకటే సబ్మిట్ చేస్తున్నాను. ఈనాడు ప్రధానమంత్రి తెలుగువాడు, తెలుగు బిడ్డ మన రాష్ట్రానికి ఏదో ఒకటి చేస్తాడని ఈ రాష్ట్ర ప్రజానీకం ఆశలు పెట్టుకుంది. అవి అన్నీ కలలుగానే మిగిలిపోయాయి. ఈనాడు మనము ఎన్ని రిజల్యూషన్స్ పాస్ చేసినా, ఏమి చేసినా కేంద్ర ప్రభుత్వం ఏదైనా చేస్తుంది అనుకోవడం పొరపాటని నేను భావిస్తున్నాను

ఉదాహరణకు కావేరి జలాల విషయములో సుప్రీంకోర్టు డైరక్షన్ ఇచ్చేంతవరకు ప్రధాన మంత్రిగారు టోక్యం చేసుకోని విషయం మనందరికి తెలిసిందే. ఈనాడు మనము సుప్రీం కోర్టు ద్వారా ఆ ప్రభుత్వానికి ఏదో ఒకటి ఇప్పించకపోతే వారు ఆల్‌మట్టి డామ్ కనస్ట్రక్షన్ అపే ప్రసక్తి ఉండదని నేను బావిస్తున్నాను. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచించి సుప్రీంకోర్టుకి వెళ్లడం భావ్యముగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఈనాడు ముఖ్యమంత్రిగారు 5 ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. మరి కొంతమంది విమర్శిస్తున్నారు. ఆనాడు తెలుగుగంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పుడు ఈ నాయకులు అందరు విమర్శించారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు ఈ రోజు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వకపోయినా, ఒక్క ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వక పోయినా అన్ని పనులు చేస్తూ ఉంటే జరుగుతాయి అనే దానికి ఒక్క తెలుగుగంగ ప్రాజెక్టే నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఈనాడు కందలేరు రిజర్వాయర్ పూర్తి అయింది. దాదాపు 11 టిఎమ్‌సిల నీళ్లు శ్రీశైలం నుంచి సోమశిలకు తెచ్చాము. సోమశిల నుంచి కందలేరు రిజర్వాయర్ వరకు నీళ్లు నడిపించినాము. ఎంతోకొంత నీళ్లు నీలువ చేయగలిగాము. కందలేరు రిజర్వాయర్ నుంచి మద్రాసుకు ఉన్న పైప్‌లైన్‌ను తమిళనాడు ప్రభుత్వం పూర్తి చేసుకోలేదు కాబట్టి తమిళనాడుకు నీరు పోలేదు. ఏ రోజు అయినా సరే పైప్‌లైన్ పూర్తి చేసుకుంటే ఈనాడు తెలుగుగంగ ద్వారా తమిలనాడుకు మంచినీళ్లు ఇచ్చేదానికి సిద్ధముగా ఉన్న విషయం అందరు గమనించవలసిన అవసరం ఉంది. మరి కర్నాటక ప్రభుత్వం ఈ రోజు ఏ విదంగా ప్రజల దగ్గర నుంచి బాండ్స్ ద్వారా డబ్బు సేకరించి ప్రాజెక్టు పూర్తి చేయాలని కృతనిశ్చయముతో ఉందో అదేవిధముగా ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసిన ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసుకొనే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనే నమ్మకం ఈ ప్రజానీకానికి ఉందని మనవిచేసుకుంటూ ఈ ఆల్‌మట్టి డ్యామ్‌ను ఆపే దానికోసం మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు కూడా చెప్పినట్లుగా అందరు కలిసి ఐకమత్యముగా దేనికయినా సరే సిద్ధపడే దానికి అందరు ఉన్నామని ఈ తీర్మానాన్ని బలపరుస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.సివెచ్. గుర్రప్పయ్య (అద్దంకి):– గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ రోజు కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణం అనుకున్న విధంగా పూర్తి చేయడానికి కర్నాటక ప్రభుత్వం 'సెజ్' పరిమిషన్‌తో బాండ్స్ రూపంలో డబ్బు కలక్ట్ చేసేదానికి ఈవేళ వచ్చిందో ఇది అందరికి ఆందోళనకు గురిచేసిన విషయం మీకు మనవిచేస్తున్నాను. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఈ తీర్మానం ప్రవేశపెడితే గౌరవ కాంగ్రెస్ శాసనసభ్యులు దీనిని లెటర్ రూపంలో వ్రాస్తే బాగుంటుందని సూచన చేశారు. ఇది చాలా తీవ్రంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఈ రాష్ట్ర సమస్యల గురించి, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు కొన్ని వందల ఉత్తరాలు కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తే సమాధానం లేని పరిస్థితి ఈనాడు ఉంటే, ఈ సందర్భములో ముఖ్యంగా ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణం విషయములో ఇది రెండు మూడు రోజులలో ఆపని పక్షములో ఈ

22 మార్చి, 1996

ప్రభుత్వ తీర్మానం కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని

ఈ రాష్ట్రం యొక్క పరిస్థితి ఏమవుతుంది అనేది ఒకసారి ఆలోచించి మరి ఇలాంటి సందర్భములో ఉత్తరాలు వ్రాస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందో ప్రజలందరికి తెలుసు కాబట్టి, ఇది ఉత్తరాల ద్వారా తీరే సమస్య కాదు ఇది అందరూ కూడా ఈ సమస్య మీద ప్రజలలోకి వెళ్ళడానికి, ముఖ్యముగా మహారాష్ట్రాంతములో అంతా కూడా, ఇది కేవలం ఒక జిల్లాకు సంబంధించినది కాదు, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో వ్యవసాయానికే కాకుండా త్రాగునీటి సమస్య ఈనాడు ఈ కృష్ణా జలాల ద్వారా తీరుతుందనే విషయాన్ని మీ ద్వారా ఈ సభకు మనవిచేస్తున్నాను ఈనాడు మా నియోజక వర్గములో త్రాగడానికి మంచినీళ్ళు లేవు మంచినీళ్ళు కావాలంటే మేము ముఖ్య మంత్రిగారిని అడగవలసిన పరిస్థితి వచ్చింది ఇంకా 15 రోజులు నీళ్ళు వొదిగిస్తే తప్ప కాలవల ద్వారా నీరు ప్రవహిస్తే తప్ప మరి వెరువలు నిండే పరిస్థితి లేదు నిజముగా ఈ ఆల్మట్టి డ్యామ్ నిర్మాణం జరిగే పని అయితే ఈ రాష్ట్రములో త్రాగడానికి కూడా నీళ్ళు లేని పరిస్థితి ఏర్పడుతుందనే విషయాన్ని కూడా మీకు మనవిచేస్తున్నాను కాబట్టి దీనిని రాజకీయంగా తీసుకోకుండా ఇది ఈ రాష్ట్ర ప్రజలందరిని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా వెంటనే తీర్మానం అమలుపరచడమే కాకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వం – ఎవరు చెపుతున్నారో వారు చిత్తశుద్ధితో ఉండినట్టయితే దీనిలో రాజకీయం లేదు, ప్రధాన మంత్రిగారు తెలుగువాడు, తెలుగుబిడ్డ ఈ తెలుగు ప్రజలకు షేస్తాడని, కనీసం ఇంతకు ముందు ఏమి చేసినా చేయకపోయినా ఇది ఒకటి చేస్తే ప్రజలందరు గుర్తించుకుంటారు అనే విషయం, పేద ప్రజలు అందరు హర్షిస్తారు అని ఈ సభకు మనవిచేస్తూ మరి వెంటనే చర్య తీసుకోవలసిందిగా 'సెటి' వెంటనే పర్మిషన్ రద్దు చేసి ఈ ఆల్మట్టి డామ్ కోసం బాండ్స్ కలక్ట్ చేస్తున్నారే, అది సిలుపువేయడానికి వెంటనే చర్య తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను మరి ముఖ్యమంత్రిగారు ఎన్నో రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు తీసుకున్నారు, మీకు తెలుసు ఈ కరెంట్ విషయములో సాగర్‌తో నీరు లేనందువల్ల ఈ సంవత్సరం కరంట్ లేని పరిస్థితి ఏర్పడింది. ఈ రాష్ట్రం చీకటిమయం అవుతుంది అన్నారు, ప్రజలంతా ఎంతో ఆందోళన చెందారు. అయినా మన ముఖ్యమంత్రిగారు రోజూ గంట సేపు దీని మీద పర్యవేక్షించి ఈ రాష్ట్రములో కొరత తీర్చిన విషయం మీ అందరికి తెలుసు మరి అట్లాంటి పరిస్థితిలో ఈ రాష్ట్రం యొక్క కరెంట్ కొరత తీర్చడం కోసముగా చిన్న చిన్న ఫ్లోడల్ ప్రాజెక్టులకు పర్మిషన్ ఇస్తామంటే దీనిని కూడా రాజకీయం చేస్తున్నారు కాంగ్రెస్ వారు అందుకే మన ముఖ్యమంత్రిగారు చెప్పారు మొన్న, అవసరం అయితే మీ అందరికి మినీ ప్రాజెక్టులు పెట్టండి పర్మిషన్ ఇస్తామని చెప్పారు కాబట్టి, ఈ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగారు ఎంతో కృషి చేస్తూ ఉంటే దానిని రాజకీయం చేస్తున్నది కాంగ్రెస్ వారు కాని మేము కాదని కాంగ్రెస్ శాసనసభ్యులకు మీ ద్వారా మనవిచేస్తున్నాను. కాబట్టి దీనిని రాజకీయం చేయవద్దు. ఈ రాష్ట్రాభివృద్ధి కోసం మీరందరు సహకరించండి మీరు దీనిలో కూడా సహకరించి ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషిని మీరు అర్థం చేసుకొని సమర్థవంతముగా మీరు కూడా ఈ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని మరొకసారి మనవిచేస్తూ ముఖ్యమంత్రిగారు

ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపూర్):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తూ ఈ రోజు తెలుగు ప్రజలకు, తెలుగుదేశానికి జరుగుతున్న ఈ అన్యాయం సహించరానిది, దీనికి మనమందరం అఖిలపక్షముగా ప్రధాన మంత్రిగారికి తెలియజేసి కర్నాటక చేస్తున్న అన్యాయమైన చర్యను నిలుపుదల చేయడానికి తగిన చర్య తీసుకోవలసిందిగా ఈ సభకు తెలియజేస్తున్నాను. అలాగే ఈ ప్రాజెక్టు వల్ల 220 టిఎమ్‌సికి పెంచడం, 1720 అడుగులు ఎక్కువ చేస్తున్న ఈ కర్నాటక ప్రభుత్వం ఇక్కడ తెలుగుదేశం ప్రజలు ఉంటారో లేదో అనే ఆలోచన లేకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా అన్యాయం. ఈ యొక్క చర్యకు అందరం కూడా స్పందించి వెంటనే దీని మీద సరయిన న్యాయం జరగడానికి మనమందరం కేంద్రప్రభుత్వానికి, తెలుగువాడు అయిన మన ప్రధానమంత్రిగారికి తెలియజేసి వెంటనే చర్య తీసుకోవాలని కోరాలి. అలా లేని పక్షములో ముఖ్యమంత్రిగారు దీని మీద వెంటనే ఎన్నికల కమిషన్‌కు, సుప్రీం కోర్టుకు కూడా తెలియజేసి తెలుగు ప్రజలకు న్యాయం చేయడానికి వారు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మా తెలుగొండ ప్రాజెక్టు దీని మీద ఆధారపడి ఉంది. ఈనాడు వారు ఈ కట్టను పెంచడం వల్ల మాకు దాదాపు 4,60,000 ఎకరాలకు పారుదల కూడా ఆగడమే కాకుండా సాగు నీరు, త్రాగు నీరు లేకుండా కరవు ప్రాంతములో అందరూ కూడా అన్యాయమయిపోతారు అనేది తెలుసుకోవలసిందిగా కోరుకుంటూ ఈ తీర్మానాన్ని మనమందరం బలపరుస్తూ తెలుగు ప్రజలకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రిగారు వెంటనే చర్య తీసుకోవాలని కోరుకుంటూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ నాయకులు ఇదివరకే బలపరిచారు. నేను మాట్లాడవలసింది ఒకే ఒక విషయం ఏమిటంటే ప్రధానముగా కోదండరెడ్డిగారు ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఒక్క లేటర్ మాత్రమే వ్రాయాలి, ఈ విషయానికి ఎన్నికల కమిషన్ అభ్యంతరం పెడుతుందని చెప్పారు. గౌరవసభ్యులు సందేహపడవలసిన అవసరం లేదు దానికి. ఎందుకంటే ఎన్నికల కమిషన్ ఏదయితే మనల్ని అనుమానిస్తుందని అనుకుంటున్నామో అదే ఎన్నికల కమిషన్ ఇప్పుడు కర్నాటక వారు తీసుకున్నటువంటి నిర్ణయాన్ని కూడా అనుమానించవలసిన, ఆపవలసిన, ఆక్షేపించవలసిన అవసరం ఎంతయినా ఉంది. మనకు రావలసిన 800 టిఎమ్‌సి నీరు వారు ఆపడానికి ప్రయత్నం చేస్తూ స్వార్థం కొరకు అన్యాయంగా, అక్రమంగా అడ్డుపడుతున్న తరుణములో పబ్లిక్ ఇస్యూ వరకు కూడా వెళ్లిపోయారు.

5.00 సా. ప్రజా సమస్యలపై, ముఖ్యంగా నీటి పారుదల విషయమై కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రాలను సమతుల్యంగా మూడవలసిన బాధ్యత ఉంది. ఆ బాధ్యతను విస్మరించి

ఆంధ్రరాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని చూడనట్లుగా కేంద్రం వున్నట్లయితే మనం కళ్ళు వుండీ మూడలేని కబోదులం కాదు కదా? రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని మనం తీర్మానం రూపంలో వ్యతిరేకించి చైతన్యవంతమైన పోరాటాల ద్వారా మనకు జరిగే అన్యాయాన్ని ఎదుర్కొన్ని మన హక్కుల్ని పరిరక్షించుకొంటున్నాం తప్ప ఇదేదో స్వార్థపూరితంగా ఎవరి నెత్తిపైననో కొట్టడానికి చేస్తున్న కార్యక్రమం కాదు· ఇదేదో పార్టీలకు సంబంధించిన విషయం కాదు· ఇది పార్టీలకు అతీతమైన విషయం· శాసనసభ్యులుగా మనం ఈ బాధ్యతను నెరవెర్చలేకపోతే రేపు ఆంధ్రప్రజానీకం మనను క్షమించరని మనవిచేస్తున్నాను· మనం కళ్ళు ఉన్నవాళ్ళం, జ్ఞానం ఉన్నవాళ్ళం, జ్ఞానోదయం కలిగిన ప్రతివారూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిన అవసరం ఉంది· అక్కడ నిర్మాణం కొనసాగితే ముఖ్యమంత్రిగారు అన్నట్లు రేపు ఇంకా ఇబ్బందులు వస్తాయి· ఇప్పటికే నిజాంసాగర్ పూడిక వచ్చేసింది, శ్రీరాంసాగర్ పూడికవచ్చేసింది, పరిస్థితులు ఇట్లాగే వుంటే మంచినీళ్ళు కూడా దొరకవు· ఇప్పటికే మంచినీళ్ళు కూడా దొరకడం లేదు· మనకు వున్న ఇబ్బందులు ఇంతా అంతా అని చెప్పలేని పరిస్థితులలో వున్న ఈ రాష్ట్రాన్ని – శాసనసభ్యులుగా వుండి కేవలం నాలుగుగోడల మధ్యన మాట్లాడుకోవడం కాకుండా – ఈ రాష్ట్రాన్ని కాపాడవలసిన గురుతరమైన భాధ్యత మనందరిపై ఉంది కాబట్టి దీనిని ఏకగ్రీవంగా బలపరచవలసిందిగా మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, కర్నాటక ప్రభుత్వానికి బచావత్ ఎవార్డు ప్రకారం 200 టిఎంసిల నీరు ఎలాట్ చేయడం జరిగింది· అయితే ఈనాడు వారు ఆల్మట్టి ప్యాకెజ్ కెపాసిటీని పెంచి వారికి ఎలాట్ చేసిన నీటికంటే 104 టిఎంసిల నీటిని అదనంగా వాడుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారు· దీనివల్ల మన రాష్ట్రంలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయి, అభివృద్ధి అనేది సంపూర్ణంగా మృగ్యమవుతుందని మనవి చేస్తున్నాను· ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలమ్మనే పేరు ఉంది, అయితే ఇలాంటి పనుల వల్ల సస్యశ్యామలం కావడం అనేది అటుంచి కరువుకాటకాలకు గురయ్యే ప్రమాదం పొంచివుందన్న విషయాన్ని గమనించవలసిన అవసరంవుంది· అందువల్లే ముఖ్యమంత్రిగారు ఈ రోజున ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు· అక్కడి నిర్మాణంవల్ల మనకు చాలా ఇబ్బంది అవుతుంది· రాయలసీమ ప్రజలు అసలే కరువుకాటకాలతో బాధపడుతున్నారు, అనంతపురం జిల్లాలో ఇంకా తీవ్రమైన పరిస్థితి ఉంది· రాయలసీమకు తుంగభద్ర హైలెవల్ కెనాల్ నుంచి నీళ్ళు తీసుకుపోవాలంటే నీళ్ళు ఉండవు· అదేవిధంగా గాలేరు–నగరి ఉంది, హంద్రీ–నీవా ఉంది, శ్రీశైలం కుడి కాలువ వుంది, తెలుగుగంగ ప్యాకెజ్ ఉంది· శ్రీశైలం ఎడమ కాలువనుంచి హైదరాబాదుకు నీటిని సరఫరా చేసే సమస్య ఉంది, భీమా ఎత్తిపోతల పథకం, జూరాల ప్యాకెజ్ – వీటన్నింటికీ నీళ్ళు కావాలంటే అసలు మనకు మిగిలేది ఏమిటి? అసలు మనకు మిగిలేది ఏమీ లేదు· పరిస్థితులు ఇదేమాదిరిగా కొనసాగితే ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం అన్న పేరు ఏదైతే ఉందో అది పోయి తీవ్రమైన కరువు కాటకాలకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఈ తీర్మానం చాలా ముఖ్యమ్మైందని మనవిచేస్తున్నాను·

కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు కూడా విజయభాస్కరరెడ్డిగారు ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఈ ప్రాజెక్టును నిర్మాణం చేయవద్దని చెప్పారు, కాని వారి పార్టీవారే ఇప్పుడు ఈ విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇందులో రాజకీయాలు ఉండ వలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. ఈ విషయమ్మై మనం ఏకగ్రీవంగా తీర్మానాన్ని చేస్తే ముగిసిపోయేది ఏమిట్టో అర్థం కావడం లేదు. ఈ విషయంలో అవసరమ్మైతే మన ప్రభుత్వం సుప్రీం కోర్టుక్కైనా వెళ్ళి మన వాదనను వినిపించాలి; కేంద్రప్రభుత్వంపై వత్తిడి తేసుకురావాలని మనవిచేస్తున్నాను. మనకు మిగిలేది తుంగభద్ర మాత్రమే, అయితే దాని విషయంలో కూడా క్లియరెన్స్ రావడం లేదు. పరిస్థితి అట్లాగే ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు లేదు; లెఫ్ట్ కెనాల్ క్రింద వున్నది నల్లగొండ జిల్లా, నల్లగొండ జిల్లా తీవ్రమైన కరువుకాటకాలతో వుంది. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం చాలా ముఖ్యమైంది. ఈ తీర్మానాన్ని ఆమోదించడంతో పాటు మనం ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయవలసిన అవసరం ఉంది, పోరాటం కొనసాగించ వలసిన అవసరం ఉంది. మనం పోరాటాలు కొనసాగిస్తేనే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి, ఇందులో ఎవరికీ భేదాభిప్రాయం ఉండవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను ఎన్నికలు ఉన్నందువల్లనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారనడం అవాస్తవం, ఇది ఎన్నికల సమస్య కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి సంబంధించిన సమస్య అని మనవి చేస్తున్నాను. అందువల్ల నేను కాంగ్రెస్ మిత్రులను కోరేది ఏమిటంటే వారు కూడా ఈ తీర్మానాన్ని బలపరచినట్లయితే రేపు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తాము కూడా తీర్మానాన్ని బల పరిచామని, వ్యతిరేకించలేదని చెప్పుకొనే అవకాశం వారికి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇది రాజకీయపరమ్మైన సమస్య కాదు కాబట్టి, రాజకీయేతర సమస్య కాబట్టి తెలుగు దేశం, కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్‌వారు – మనందరం కలిసి ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లయితే తీర్మానం శక్తివంతంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ తీర్మానాన్ని మనమంతా ఆమోదించి అఖిలపక్ష కమిటీ ప్రధానమంత్రి వద్దకు వెళ్ళి దీనిని సమర్పించడమే కాకుండా రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని గురించి సుప్రీం కోర్టులో వాదించవలసిన అవసరం ఉందని కూడా మనవిచేస్తున్నాను. ఇక రెండవ విషయం ఏమిటంటే ఈనాడు వారు మంజీరా నది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారా నీళ్ళు తేసుకోవడం మూలంగా మనకు రావలసిన నీరు రావడం లేదు. ఈనాడు నిజాంసాగర్ ఎండిపోయింది, ఘనపురం అనకట్ట ఎండి పోయింది, హైదరాబాదుకు నీరు సరఫరా ఎక్కడినుంచి చేస్తున్నామో ఆ సింగూరు ప్రాజెక్టు కూడా ఎండిపోతున్నది. రాష్ట్రంలో ఈ పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ఈ తీర్మానం విషయంలో ఎవరికీ బేదాభిప్రాయాలు వుండవలసిన అవసరం లేదని నేను కాంగ్రెస్ మిత్రులను కూడా కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని ఆమోదించి అఖిలపక్ష కమిటీ తరఫున మనమంతా ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రికి తీర్మానాన్ని సమర్పించి ఆయనకు నచ్చజెప్పి మనకు అన్యాయం జరగకుండా చూడవలసిన అవసరం ఉంది కాబట్టి అందుకు అఖిలప పక్ష కమిటీని నియమించవలసిందిగా కోరుతూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవుతీసుకొంటున్నాను.

5.10 సా. శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆల్‌మట్టి డ్యామ్ పై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. అంతర్ రాష్ట్రాల విషయంలో కాని మనం స్పష్టమైన ఆదేశాలు అప్పుడు ఉన్నా కూడా కేంద్రం కాని, రాష్ట్రప్రభుత్వాలు కాని ముఖ్యంగా కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఈ డ్యామ్ యొక్క నిర్మాణం 515 మీటర్ల ఎత్తున వాళ్లు వేసుకున్న అంచనాల కంటే దానిని పెంచి 524 మీటర్ల ఎత్తు కడదామన్న ఆలోచనతో కార్యక్రమాలు చేస్తున్నారు. ఇది కడితే ఆ డ్యామ్‌లో దాదాపు 400 టి.ఎం.సి.ల నీరు ఆగే పరిస్థితి ఉంది. అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారు. దీనికి తీవ్ర ఆందోళనపడవలసిన పరిస్థితి. మనం చాలాసార్లు మాస్తున్నాము. ఎంత మాట్లాడినా కూడా వారు కార్యక్రమాలు నిలపడం లేదు. నిర్మాణ కార్యక్రమాలు నడుస్తున్నాయి. మనం దీనిని తీవ్రంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. తమిళనాడు కావేరీ విషయంలో ఏవిధంగా అయితే సుప్రీం కోర్టు ద్వారా పరిష్కారం చేసుకున్నారో మనం కూడా దీనిని తీవ్రంగా పరిగణించి అవసరం అయితే సుప్రీంకోర్టుకి కూడా పోయి డ్యామ్ ఎత్తును పెంచే దానిని ఆపుదల చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే భవిష్యత్తులో ఆంధ్రారాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుంది కాబట్టి తీర్మానాన్ని తప్పకుండా ఆమోదించి చిత్తశుద్ధితో కాంప్రమైజ్ కాకుండా పోరాడవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ రోజున గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం తీర్మానమే కాదు ఆంధ్రప్రదేశ్ భవిష్యద్దర్శనానికి ఒక ప్రతీక. ఈ రోజున మనం అందరమూ కూడా ఎంతో ఆందోళన చెందవలసిన రోజు. అదేవిధంగా మన రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగే ప్రమాదం అంచున ఉన్నామని మీ అందరికీ మనవిచేస్తున్నాను.

అత్యున్నత చట్ట సభలో గౌరవ సభ్యులందరూ కూడా పార్టీలకు అతీతంగా మన రాష్ట్ర ప్రయోజనాల కోసం సంఘటితంగా, సమైక్యంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అవతల కేంద్రంలో ఎవరున్నా, ప్రక్క రాష్ట్రంలో ఉన్నవారెనా మన ప్రయోజనాలను కాపాడుకోవడానికి మన రాష్ట్రాభివృద్ధి కొరకు అందరమూ అవసరం అయితే పోరాటం చేయవలసిన అవసరం ఉంది. 'ఊరందరిది ఒక దారి, ఉలిపి కట్టెది ఒక దారి' అని గౌరవ సభ్యులు కొందరు చెబుతున్నారు. ఈ ఆల్‌మట్టి డ్యామ్ విషయంలో వచ్చినప్పుడు ఇరిగేషన్ మంత్రిగారు కూడా మీకు ఏమీ అభ్యంతరం లేదు అని అన్నారు కదా అంటున్నారు. వారికి తెలియజేస్తున్నాను. నేనే కాదు గౌరవ సభ్యులు ఎవరయినా సరే పార్టీకి అతీతంగా ఇప్పుడే కాదు గతంలో కూడా అందరమూ కూడా రాష్ట్ర ప్రయోజనాల గురించి

భిన్నాభిప్రాయం ఉంటుంది అనుకోవడానికి లేదు. ఎప్పుడూ కూడా కృష్ణా జలాల బచావత్ అవార్డు ప్రకారం రెండు వేల సంవత్సరానికి ఉపయోగించుకుని ఎక్కువ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషి చేసిన వారే తప్ప భిన్నంగా ప్రయత్నం చేసిన వారు లేదు. ఆ రోజున కర్నాటక ముఖ్యమంత్రిగారు కేటాయించిన నీళ్లు తప్ప ఒక చుక్క కూడా వాడుకోకూడదని చెప్పడం జరిగినప్పుడు వారికి ఉన్న నీరు వాడుకోమని అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది. దాని పైన విన్న వివాదం లేచినప్పుడు నేను వెంటనే చెప్పడం జరిగింది. 16.10.95న చెప్పిన దానిలో My remarks were misunderstood and distorted. అయితే ఇందులో కొన్ని వాస్తవాలు మీ దృష్టికి తీసుకురావల్సిన అవసరం ఉంది. కృష్ణా జలాలు సంవత్సరంలో లభ్యం అయ్యేది 2060 టి.ఎం.సి.లు అందులో మన రాష్ట్రానికి 800 టి.ఎం.సి.లు కర్నాటకకు 700 టి.ఎం.సి.లు, మహారాష్ట్రకు 560 టి.ఎం.సి.లు కర్నాటకకు ఏవయితే 700 టి.ఎం.సి.లు ఉన్నాయో ప్రాజెక్టు వారిగా కేటాయించడం జరిగింది. అప్పర్ కృష్ణా ప్రాజెక్టుకు 160 టి.ఎం.సి.లు కేటాయించడం జరిగింది. అప్పర్ కృష్ణా ప్రాజెక్టులో హెప్పరీ బ్యారేజ్‌లో 5 టి.ఎం.సి.లు పోగా నారాయణ్‌పూర్, ఆల్‌మట్టి డ్యామ్‌కు గాని 155 టి.ఎం.సి.లు ఉన్నాయి. దానిలో నారాయణ్‌పూర్ డ్యామ్‌కు 38 టి.ఎం.సి.లు పోగా మిగతా జలాలు ఉపయోగించుకోవడం కోసం 66 టి.ఎం.సి.ల కెపాసిటీ కలిగిన ఆల్‌మట్టి డ్యామ్‌ను నిర్మాణం చేసుకున్నట్లయితే ఇరిగేషన్ సౌకర్యాలు పొందడానికి అవకాశం ఉంటుంది. దానికి కావలసిన రిజర్వాయర్ హైట్ 1690 అడుగులు సరిపోతుంది. కాని ఇవ్వాళ కర్నాటక ముఖ్యమంత్రిగారు ఏమయితే చెప్పారో కేటాయించిన జలాలకు మించి ఒక్క చుక్క నీరు కూడా వాడుకోమన్నారు. దానికి భిన్నంగా జరుగుతోంది అక్కడే మా బాధ. ఆందోళన. ఎందుకంటే 1720 అడుగులకు సరిపోను రిజర్వాయర్ నిర్మాణం జరుగుతోంది. 1720 అడుగులకు రిజర్వాయర్ ఎత్తు పెంచినట్లయితే 225 టి.ఎం.సిల. నీరు స్టోర్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది. సంవత్సరంలో 400 టి.ఎం.సి.ల నీరు వాడుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని వల్ల వాళ్లకు కేటాయించిన నీళ్ల కంటే ఎక్కువ వాడుకోబోతున్నారు. ఈ ఆల్‌మట్టి డ్యామ్ కేవలం ఇరిగేషన్‌కు మాత్రం అనుమతి ఉంది. ఇరిగేషన్‌తోబాటు 250 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోవడానికి 2.9 లక్షల ఎకరాలకు సాగునీరు ఉపయోగించుకునే మల్టీపర్పస్ ప్రాజెక్టుగా దానిని నిర్మాణం చేయబోతున్నారు. దాని వల్ల నష్టాలు చాలా ఉన్నాయి.

మనం మన ప్రాంతంలో ఖరీఫ్ మే, జూన్, జూల్లలో నాట్లు వేసుకుంటాము. వాళ్లు కనుక ఎక్కువ కెపాసిటీ కలిగిన రిజర్వాయర్ నిర్మాణం చేసుకున్నట్లయితే మన ఖరీఫ్‌కు నీళ్లు రావు. దీని వల్ల నవంబరు డిసెంబరులో ఈల్డ్ రాదు. ఒక పంట కాలం పూర్తిగా పోతుంది. దాని వల్ల రైతాంగానికి వందల కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. ఆహారధాన్యాలు లేకపోవడమే కాకుండా కరువుకాటకాలకు గురయ్యే ప్రమాదపరిస్థితి ఉంది. అదేవిధంగా నాగార్జునసాగర్‌లో కాని, శ్రీశైలంలో కాని విద్యుత్తుత్పాదన కూడా క్షీణించిపోయే ప్రమాదం ఉంది. మనకున్నటువంటి విద్యుచ్ఛక్తి సంక్షోభం అధికం అయ్యే

ప్రభుత్వ తీర్మానం : కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డాం ఎత్తును పెంచి కట్టకుండా ఉండు విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదని.

ప్రమాదం ఉంది. ఎందుకంటే ఇవ్వాళ వారే చెబుతున్నారు. మాకు కేటాయించిన జలాల కంటే ఎక్కువ వాడుకోమంటున్నారు. కాని మనకు చెబుతున్నది ఒకటి వాళ్లు చేస్తున్నది మరొకటి. వారు రాజకీయంగా మాట్లాడేది ఒకటి, చట్ట సభలో చేసింది ఒకటి, అక్కడ నిర్మాణం జరుగుతోంది మరొకటి. వారిని డిజైన్స్ చూపించమని అడిగాము. కట్టబోయే ప్రాజెక్టుల వివరాలు అడిగాము. చర్చల ద్వారా లేఖల ద్వారా అడిగాము. కాని ఒక్కదానికి కూడా వాళ్లు వివరాలు చెప్పలేదు. కాబట్టి వారి దురుద్దేశ్యం అర్థం అవుతోంది. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధాన మంత్రిగారిని కాని, నీటిపారుదల శాఖామంత్రిగారిని కాని అనధికారికంగా కలిసినప్పుడు వారితో చెప్పడం జరిగింది. వారు దీనిని పరిశీలిస్తామని మీ ప్రయోజనాలకు భంగం రాకుండా చూస్తామని చెప్పడం జరిగింది. ప్రయోజనం లేకపోగా ఆల్‌మట్టి డ్యామ్‌కు ఇప్పటికే కొన్ని కోట్ల ఖర్చు పెట్టడం జరిగింది. పనులు శరవేగంతో జరుగుతున్నాయి. మనం చూస్తూ ఊరుకున్నట్లయితే రాబోయే రోజులలో కృష్ణా జలాలు అందకపోవడమే కాకుండా మనం ఏదయితే నిర్మాణం చేయాలనుకున్నామో భీమా, గాలేరు–నగరి, లేకపోతే నిర్మాణంలో ఉన్న జూరాల కాని, తెలుగుగంగ కాని నిర్మాణం పూర్తయిన శ్రీశైలం, నాగార్జునసాగర్ అన్ని కూడా ఇందాక గౌరవసభ్యులు చెప్పినట్లు మాన్యుమెంటల్ వాల్యూస్‌గా మ్యూజీయంలో పెట్టే వస్తువులుగా మారి మన రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడవు. అవకాశం ఏ మాత్రం లేదు కాబట్టి ఈ రోజు మనం అందరమూ కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రం ప్రయోజనాలను కాపాడుకోవడానికి, రైతాంగం ప్రయోజనాలను కాపాడుకోవడానికి అందరమూ కలసి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు కొంతమంది సూచనలు చేశారు. కోర్టుకు వెళ్లమని, ట్రిబ్యునల్‌కి వెళ్లమని కేంద్రప్రభుత్వంతో మాట్లాడమని అవసరం అయితే ఆత్మాహుతికి సిద్ధం కావాలని అన్నారు. మీరందరూ తోడుగా ఉంటే ఈ ప్రభుత్వం తప్పకుండా మన ప్రయోజనాలను కాపాడడానికి, మనకు రావలసిన కృష్ణా జలాలు రావడం కోసం తప్పకుండా పోరాటం చేయవలసిన అవసరం ఉంది. ఏ మేరకయినా వెళ్లి మన రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకుందాము. ఇంకోటి కూడా అంటున్నారు. ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణం వద్దు అంటున్నారు కదా మన రాష్ట్రంలో తెలుగుగంగ కాని అనుమతి లేని ప్రాజెక్టులు కట్టుకుంటున్నారు కదా అంటున్నారు. కర్నాటకలో నిర్మాణంలో ఉన్న అనుమతి లేని ప్రాజెక్టుల వల్ల మన రాష్ట్ర ప్రయోజనాలు భంగపడతాయి. అదే కనుక మన రాష్ట్రంలో నిర్మాణం అయ్యే ప్రాజెక్టుల వల్ల ఎవరికీ నష్టం లేదు. కేవలం సముద్రంలో కలవబోయే నీరు ఉపయోగించుకుంటున్నాము. రెండువేల వరకూ ఉపయోగించుకోవడానికి అనుమతి వొంది బచావత్ అవార్డ్ ప్రకారం కట్టుకోవడానికి వీలయిన వాటిని కట్టుకుంటాము తప్ప సర్‌ప్లస్ వాటర్ ఉపయోగించుకుంటాము తప్ప మనం కట్టినందువల్ల క్రింది వారెవరూ నష్టపోరు. ఈ విధంగా సున్నితమైన అంశాన్ని, సునిశితమైన అంశాన్ని గౌరవసభ్యులందరూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. కనుక ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి మనం అందరమూ అనుకూలంగా కృషి చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందామని తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:- The question is:

"That this House expresses its deep concern over the reported efforts of Government of Karnataka to construct Almatti dam to a height of plus 1720 ft. (524.26 M) elevation and to provide for a pondage of 227 TMC. This is in gross violation of KWDT Award which allocated only 155 TMC. The additional storage would invariably delay river inflows into Andhra Pradesh and adversely affect power production at Srisailam and Nagarjunasagar and cause delay in the commencement of agricultural operations in the Jurala, Nagarjunasagar and Krishna Delta commands.

This House also expresses its utmost anguish at the floatation of irrigation bonds by Karnataka Government for funding the unauthorised Almatti Project. This House is also dismayed at the Government of India ignoring such flagrant violation by the Government of Karnataka.

This House demands the Hon'ble Prime Minister and the Government of India to intervene immediately in the matter and stop the unauthorised construction of the Almatti dam by the Government of Karnataka and thus protect the legitimate rights of Government of Andhra Pradesh in Krishna basin."

(Pause)

The Motion was adopted and the Resolution was passed.

5.20 సా. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యంగా వెంకటరెడ్డిగారికి దీనిమీద ఇంటరెస్ట్ ఉండదు గానీ వేరే సమస్యల మీద అయితే మహాదానందంగా వింటారు.

Sri Gade Venkata Reddy:- Sir, we have unanimously passed the Resolution moved by the Government. Further, we have stated our stand very clearly in the Floor Leaders' Meeting

convened by the Chief Minister very recently. There is no dispute about that. Any one need not entertain any doubt. All of you are aware of our attitude. We have extended our unconditional support to this Resolution. There is no mincing of words here.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- యాక్షన్‌లో కూడా రావాలని కోరుకుంటున్నాను.

Sri Gade Venkata Reddy:- You have become Chief Minister at an young age. Try to rise to the occasion and try to keep up the dignity of the Office of the Chief Minister.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటరెడ్డిగారూ, డిగ్నిటీ, హుందాతనం గురించి భయపడవలసిన అవసరం లేదు. ఆంధ్రరాష్ట్ర గౌరవం, తెలుగుజాతి గౌరవం కాపాడి తీరుతాను. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి వస్తే మాత్రం దేవుడిని కూడా ఎదిరించి రాష్ట్రానికి న్యాయం చేస్తానని చెబుతున్నాను. మీకు కొన్ని ప్రయోజనాలు వున్నాయి. మీరు ఇక్కడ ఒకటి మాట్లాడితే, అక్కడ వుండే నాయకులు ఒకటి మాట్లాడుతారు మీ ఢిల్లీ నాయకులు బయట ఇంకోకటి మాట్లాడతారు. ఢిల్లీలో ఇంకోకటి మాట్లాడతారు. నాకు ఆ అవసరం లేదు. ఈ రాష్ట్రానికి ఏమి కావాలో తప్పకుండా చేస్తాను. ఇదే ఫ్లోర్‌లో కోదండరెడ్డిగారు అన్నారు. లెటర్ రాద్దామని. తీర్మానం వద్దని అన్నారు. వివేకానందరెడ్డిగారు కూడా చెప్పారు.

Sri Gade Venkata Reddy:- It is a suggestion made by Mr. Kodanda Reddy. He never opposed the resolution. It is only a suggestion made by Mr. Kodanda Reddy. అనేది బాగా అర్థం చేసుకోండి. ఏకగ్రీవంగా దీనివిషయంలో మేము ఉన్నాము. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, రాష్ట్రక్షేమం దృష్ట్యా వున్నామని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ఎప్పుడూ మా పార్టీ వెనుకకు పోదని కూడా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలా సంతోషం, కడకు, కాంగ్రెస్ మిత్రులు కూడా .....

శ్రీ కె. బాపిరాజు:- కడకు, కనీసం – అవే వద్దు అనేది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పుడు వాస్తవం చెబితే మీకు ....

శ్రీ కె. బాపిరాజు:– కడకు, కనీసం అనేవి వద్దు. స్పోర్టివ్‌గా కలసి పనిచేద్దాము నువ్వు కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌వాడివే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– హవాలా కాంగ్రెస్ బ్లడ్ కాదు. అది అప్పటి బ్లడ్.

శ్రీ కె. బాపిరాజు:– హవాలా, దివాలా సంగతి తరువాత మాద్దాము. ఒక నెల రోజుల్లో తెలిసిపోతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా అందోళన వ్యక్తపరిచారు. అవసరం అయితే ఏకగ్రీవంగా పోరాటంచేసి మన హక్కులను కాపాడుకుందామని సభ్యులందరూ చెప్పడం జరిగింది. దీనిని గురించి ఆలోచిస్తే, ఈ రోజు పవర్ సప్లయి మాస్తే 15 శాతం జనరేట్ చేస్తున్నాము. ఈ రోజు మార్నింగ్ ఆ వివరాలు మాశాను. 15.5 అంటే 1580 ఎం.వి ప్లాడల్ ద్వారా ఉత్పత్తి చేస్తున్నాము అంటే 15 శాతం చేయగలిగాము.

శ్రీ కె. బాపిరాజు:– మళ్లీ డైవర్ట్ చేశారు పాయింట్ మీద పాయింట్ పోతూనే వుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను కూడా చూశాను. ఈ తీర్మానంపైన మీరు మాట్లాడలేదు. వెంకటరెడ్డిగారు మాట్లాడలేదు. ఇది అన్ని సమస్యలకంటే చాలా ప్రధాన మయిన సమస్య. ఈ రోజు ఏదయితే కర్నాటకవారు పబ్లిక్ ఇస్యూకు వెళ్లారో, దీనిని స్టాప్ చేయకపోతే, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మనం చాలా బాధపడవలసి వస్తుంది. ఎలక్ట్రిసిటీ విషయంలో గానీ వాటర్ విషయంలో గానీ చాలా సమస్యలు ఉన్నాయి. ఏది ఏమయినా నేను గౌరవ ఫ్లోర్‌లీడర్స్‌ను మళ్లీ పిలుస్తాను. కొంతమంది ప్లాకోర్టుకు పోదామన్నారు. కొందరు ఎలక్షన్ కమీషన్‌కు రిపోర్టు అన్నారు కొందరు కేంద్రానికి చెప్పమన్నారు. మీ అందరితో మాట్లాడి, అందరినీ సంప్రదించి ఎట్టి పరిస్థితులలోనయినా ఈ ప్రాజెక్టు స్టాప్ చేయడం కోసం, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అని తెలియజేస్తూ, ఏకగ్రీవంగా బలపరిచినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తూ, బయట కూడా అదేవిధంగా, ఇదేమాట మీద నిలబడాలని కోరుతూ, ఆ విధంగా చేయాలని ప్రార్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

ప్రకటన

కాలింగు అటెన్షన్‌లను మరుసటి రోజుకు వాయిదా వేయుట గురించి

Mr. Deputy Speaker:- All Calling Attention matters are postponed for tomorrow. All Papers are deemed to have been laid on the Table of the House.

సభాసమక్షములో ఉంచిన పత్రములు

1.G.O.Ms.No. 102, E.F.S. & T.(For.III) Dept., dt. 13.12.95

"A copy of G.O.Ms.No. 102, Environment, Forests, Science & Technology (For.III) Dept., dt. 13.12.1995 relating to issue of certain amendments to A.P. Forest Offences (Compounding and Prosecution) Rules, 1969, as required under Section 68 (3) of A.P. Forest Act, 1967."

2. Tenth Annual Report of A.P. Handicrafts Dev. Corpn. Ltd.

"A copy of the Tenth Annual Report of A.P. Handicrafts Development Corporation Limited for the year 1990-91 in compliance with Section 619-A (3) of the Companies Act, 1956."

3. 20th Annual Report of Sponge Iron India Ltd:

"A copy of the 20th Annual Report of sponge Iron India Limited for the year 1994-95 in compliance with Section 610-A (2) of the the Companies Act, 1956."

4. 5th Annual Report of A.P. State Essential Commodities Corpn:

"A copy of the 5th Annual Report and Audited Accounts of Andhra Pradesh State Essential Commodities Corporation Limited for the year 1985-86, as required under Section 619-A (2) of the Companies Act, 1956."

5. G.O.Ms.No.66 and 67 Rev. (Ex.I) Dept., dt. 17.1.96:

"Copies of the Notification issued in G.O.Ms.No. 66, Rev. (Ex.I) Dept., dt. 17.1.96 and G.O.Ms.No. 67, Rev. (Ex.I) Dept., 17.1.96 treating the services of A.P.E.S and A.P.E.S.S as essential services and prohibiting strike by the said services personnel, as required under Section 2 of A.P. Essential Services Maintenance Act, 1971."

6. 17th Annual Report of A.P. Fisheries Corpn. Ltd:

"A copy of the 17th Annual Report and Accounts on the working of Andhra Pradesh fisheries Corporation Ltd., together with the Audit Report for the period ended 31.3.1992 as required under Section 619-A of the Companies Act, 1956."

1996-97 సంవత్సరమునకు బడ్జెట్ (ఓట్-ఆన్-అకౌంట్) పై సాధారణ చర్చ

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 6583,88,52,000 in advance in respect of the essential expenditure for a part of the Financial Year 1996-97 as per the Heads of Demands shown in the Notive dated 19th March, 1996."*

Mr. Deputy Speaker:- Motion moved. Discussion.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం 15వ తేదీన చదవడం జరిగింది· అట్లాగే, 19వ తేదీన బడ్జెట్ రూపంగా ఓట్ ఆన్ ఎకౌంట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది· కానీ ఒక విషయం మనం దృష్టిలో పెట్టుకోవాలి· వోట్ ఆన్ ఎకౌంట్ ప్రవేశ పెట్టే ముందు రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన సమస్యలు చర్చించడానికి అవకాశం, వ్యవధి లేకుండా ఎలక్షన్ నోటిఫికేషన్‌కు చాలా దగ్గరలో ఈ సమావేశానికి పిలవడం బాగా లేదు· చంద్రబాబు తెలివి అది· ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో, డేట్స్ ఏమిటో అయనకు ముందే తెలుసు· మేమంతా అనుకున్నాము 4వ తేదీ అసెంబ్లీ పెడతారు లేకపోతే 6వ తేదీ పెడతారని, చివరకు 11వ తేదీకయినా పెడతారని అనుకున్నాము· 23వ తేదీకి నోటిఫికేషన్ వస్తుందని భావించాము· ఈ వోట్ ఆన్ ఎకౌంట్ మార్చిలో ప్రవేశపెట్టాలనే అభిప్రాయంతో, ప్రజా సమస్యలు చర్చించడానికి అవకాశం లేకుండా ఈ శాసనసభా సమావేశాలు ఏర్పాటు చేశారని మీ దృష్టికి తెస్తున్నాను· 15వ తేదీ గవర్నరు ప్రసంగం పెట్టారు· 30వ తేదీ లోపల ఈ కార్యక్రమం పూర్తిచేస్తామని చెప్పారు· కానీ మళ్ళీ 27వ తేదీ వరకు కుదించారు· 27 వరకు ఫరవాలేదు· ఎడ్జస్ట్ చేసుకుందాము అనుకున్నాము· దురదృష్టం ఏమిటంటే, 23వ తేదీకి క్లోజ్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు· ఒకవిధంగా మాస్క్ ఎలక్షన్ నోటిఫికేషన్‌కు, గవర్నరు ప్రసంగానికీ, ఓట్ ఆన్ ఎకౌంట్‌కు సంబంధం లేదు· ఎలక్షన్‌లో తొందరగా కాండిడేట్స్‌ను సెలక్ట్ చేసుకోవాలి· ముఖ్యమంత్రిసరిగా హౌస్‌లో కూడా కూర్చోలేకపోతున్నారు· క్యాండిడేట్స్ ఎట్లా అంటున్నాడు· మళ్ళీ పార్లమెంటులో అభ్యర్థులను గెలిపించుకోవాలనే కార్యక్రమంలో వున్నారు· ఆ అవసరం ఉంది· అందుకే

* అనుబంధము - II

ఈ తాపత్రయం· ఈ రోజు కూడా పెండింగ్ ప్రాజెక్టుల రిజల్యూషన్ పాస్ చేశారు· మూడు నాలుగు గంటలు చర్చ జరిగింది· ఇది సిన్నప్పే ప్రవేశపెడితే సరిపోయేది· ఈ రోజు ఆల్‌మట్టి డ్యామ్ పేరుతో రిజల్యూషన్ పెట్టి 3, 4 గంటలు గడిపారు· రేపు మళ్లీ కొత్త తీర్మానం పెడతారో లేదో తెలియదు· ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్ని తీర్మానాలు పెట్టారు? ఎన్ని సమావేశాలు ఏర్పాటు చేశారు? పేపర్స్ లెయిడ్ ఆన్ టేబుల్ అన్నారు; పాలసీ స్టేట్‌మెంట్లు అన్నారు· ఏదయితే ఆయన ప్రవేశపెట్టారో, శాసనసభ టేబుల్ మీద పెట్టారో, దానిని అమలుపరుస్తారా లేదా అనే అనుమానం ప్రతివారికీ కలుగుతోందని మనవిచేస్తున్నాను·

5·30 సా· ఇంకొక విషయం కూడా మనవిచేస్తున్నాను· ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన ప్రజల వద్దకు పాలన అన్నారు· శ్రమ దానం అన్నారు· ఉదయం 8 గంటలకు పొలికాప్టర్ ఎక్కి శ్రీకాకుళం వెళ్లిపోతారు· అక్కడ వారి కోసం స్పెషల్ బస్సు రెడీగా వుంటుంది· తిరిగి సాయంకాలం స్పెషల్‌గా బాబు వస్తారు· ఈ విధంగా చాలా కాలాన్ని వెచ్చించి ఆయన డిల్లాలు తిరిగారు· మంచిదే· ఈ యొక్క కాలాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని మనవిచేస్తున్నాను· ఎంఎల్ఏలు అందరూ ఎప్పుడు మంత్రివర్గాన్ని ఎక్స్‌పాండ్ చేస్తాడా, ఎప్పుడు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు యిస్తాడా అని ఎదురు చూస్తున్నారు· చాలా చతురత కలిగినవాడు చంద్రబాబునాయుడు అనే మాట మనవి చేస్తున్నాను· చంద్రబాబునాయుడు అసెంబ్లీలో ఉన్నప్పుడే కొంతమంది సభ్యులు గబగబా లేచి మాట్లాడతారు· వారంతా మంత్రిపదవుల కోసం తాపత్రయపడుతున్నట్లుగా కనబడుతుంది· ఏది ఏమైనప్పటికీ చంద్రబాబునాయుడు కూడా తెలివిగలవాడు· రాజకీయ చతురతతో రాజకీయం నడుపుకొని, తనకు వ్యతిరేకత లేకుండా రాజ్యాంగం నడిపించగల రాజకీయ చతురత వున్న మనిషి· ప్రజలకు సంబంధించినంతవరకు అంతటి చతురత పనికి రాదని మనవిచేస్తున్నాను·

మొన్న ఉగాదినాడు పంచాంగం చెప్పారు నాగభూషణశర్మగారు· అప్పుడు అక్కడ దేవేందర్‌గౌడ్ కూడా వున్నారు· ఆర్థిక మంత్రిగారు లేరు· 'ఈ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది· రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది· పంటలు బాగా పండుతాయి· రాష్ట్రాలకు కేంద్రానికి సయోధ్య వుంటుంది· అని వారు చెప్పారు· వారు అలా అంటూనే 'కేంద్రాన్ని పాలించే వ్యక్తి ఎటువంటి వాడో తెలుసా? ఆలోచనాపరుడు, బుద్ధివంతుడు అయినవాడు భారతదేశం అనే రాజ్యాన్ని పరిపాలిస్తాడు' అని చెప్పిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి· వారు అన్న దాని మీద చెబుతున్నాను· వివరణ యిస్తాను· అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ రాబోయే ప్రధానమంత్రి బుద్ధివంతుడు, ఆలోచనాపరుడు, మేధావి అనే విధంగా చెప్పారు· వారు తెలుసుకోవలసిన విషయం ఒకటి వుంది· పార్లమెంట్ ఎన్నికలు జరుగుతే భావి భారత ప్రధానిగా అఖండ దేశభక్తుడు, మేధావంతుడు అయిన శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి అవుతారు· పి·వి· నరసింహారావుగారు వివరి కాంగ్రెస్ ప్రధానమంత్రి అనే విషయం తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- వాజ్‌పాయిగారు తెలివిగల మంచివారు కావచ్చు· వారు వచ్చినా సంతోషమే, మేము కారనలేదు· ప్రజలే నిర్ణయిస్తారు· రాష్ట్రానికి సంబంధించి నంతవరకు కొన్ని లక్షణాలు గలిగిన వ్యక్తి పరిపాలిస్తాడనీ వారు చెప్పారు· అటువంటి వ్యక్తి ఎవరు అంటే ఎక్కువ మాట్లాడడు· మరి చంద్రబాబునాయుడుగారు గంటల తరబడి మాట్లాడుతున్నారు· ఉపన్యాసాలు చెబుతున్నారు· అసెంబ్లీలో మంత్రులకు అవకాశం లేకుండా, వారే ఎక్కువగా ఉపన్యాసాలు చెబుతున్నారు· అందువల్ల కొంచెం ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను· ద్వేషభావంతో చెప్పడం లేదు· పంచాంగం మొత్తం వారికి వర్తిస్తుందనేది కాదు· యిన్‌ఫర్మేషన్ మినిస్టర్‌గారు కూడా పంచాంగ శ్రవణంలో వున్నారు· పంచాంగాన్ని బట్టి చూస్తే అంతా బాగా జరుగుతుంది· రాష్ట్రం బాగుంటుంది· అపోజీషన్ లీడర్స్ రెస్పా తీసుకోవాలి అని ముఖ్యమంత్రిగారు అన్నారు కనుక చెప్పవలసి వచ్చింది· లేకపోతే చెప్పవలసిన అవసరం లేదు· ఏదిఏమైనప్పటికే ఒక్క మాట మనవి చేస్తున్నాను· మీ అందరికీ తెలుసు· ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధిపతి యన్·టి· రామారావు నాయకత్వంలో అత్యంత మెజారిటీ, అనుకొని మెజారిటీ, 1994లో రాష్ట్రంలో వచ్చింది· ఇది చరిత్రల ఒక పుటల వ్రాయవలసిన విషయం· 1983లో 170 సీట్లు రాగా, 1994లో 219 సీట్లు వచ్చాయి· మా వల్ల ఏమీ తప్పు జరిగిందో, ఎందువల్ల ఓడిపోయామో, ఇప్పుడు చర్చించవలసిన పనిలేదు· యన్·టి· రామారావు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీ యిచ్చి గెలిపించారు· యన్·టి· రామారావుగారు రిటెన్ మ్యానిఫెస్టో చెప్పాలేదు· అయ్యా, ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి పన్నులు చేయము· రూ· 50 కి హార్స్ పవర్ కరెంట్ రైతులకు యిస్తాము· సంపూర్ణ మద్యపాన నిషేధం, రెండు రూపాయలకే కిలో బియ్యం యిస్తామని, ఈ నాలుగు పాయింట్స్ చెప్పారు· ఈ సందర్భంగా ఒక మాట మనవిచేస్తున్నాను· 1994 డిసెంబర్ 12 తేదీన అధికారంలోకి వచ్చారు· ఇప్పటి ఫైనాన్స్ మినిస్టర్ అప్పుడు కమర్షియల్ ట్యాక్సెస్ మినిస్టర్‌గా వున్నారు· 1995 జనవరి 1వ తేదీ కానుకగా రూ· 185 కోట్ల సామాన్య ప్రజలు వాడుకునే వస్తువుల పైన సర్‌ఛార్జ్‌గా, సేల్స్ ట్యాక్స్ పెట్టారు· కాస్తో, కూస్తో కాదని మనవిచేస్తున్నాను· తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు యిచ్చిన కానుకలను చదివి వినిపిస్తాను· కొంచెం ఓపిగ్గా వినండి· షుగర్‌కేన్ పర్‌ఛేజ్ ట్యాక్స్ వేశారు· చనిపోయిన ముఖ్యమంత్రిగారు రూ· 22 నుండి రూ· 90 లకు పెంచారు· చంద్రబాబునాయుడుగారు రాగానే రాయితీ యిచ్చి దాన్ని తగ్గించారు· బ్రహ్మాండమైన ఆదాయం సంపాదించాలనే వుద్దేశంతో అర్బన్ వేకెంట్ ల్యాండ్స్ పైన బెటర్‌మెంట్ ట్యాక్స్ వేశారు· మోటర్ వెహికిల్ ట్యాక్స్ 1995-96 బడ్జెట్‌లో రూ· 113 కోట్లు వేశారు· స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రూ· 83 కోట్ల రూపాయలు, సేల్స్ ట్యాక్స్ రేషనలైజేషన్ పేరుతో బడ్జెట్ ఎస్టిమేషన్ రూ· 2,800 కోట్లు వున్న దాన్ని, 1995-96 సంవత్సరంలో రూ· 3,600 కోట్లు సేల్స్ ట్యాక్స్ వస్తుందని బడ్జెటులో పెట్టారు· రూ· 800 కోట్లు రేషనలైజేషన్ పేరుతో పెంచడం కోసం ఆలోచించారు· అంత రాలేదనే మాట మాకు· మీకు కూడా తెలుసు· రైతులు పొలం కొల్పుకోవాలంటే, వాడ్డు క్రింద రాళ్లు పాతుకోవాలంటే పన్ను కట్టాలనే పేరుతో సర్వే అండ్ సెటిల్‌మెంట్ క్రింద రూ· 30 కోట్లు పన్ను వేశారు· సిటీ కేబుల్ వారు మన శాసనసభ కార్యక్రమాలు మాపుతున్నారు·

దాని మీద కూడా పన్ను వేయకుండా వదిలిపెట్టము అని అంటున్నారు· ఎగ్రికల్చర్ మార్కెట్ సెస్ అన్ షుగర్‌కేన్ ఒక్క టన్నుకు ఒక్క రూపాయి వేయడం జరిగింది·

5·40 సా· ఆర్·టి·సి· ఛార్జీలు వీపరీతంగా పెంచివడేశారు· ఎలక్ట్రిసిటీ సర్‌ఛార్జ్ రేట్లు పెంచేశారు· కన్జంప్షన్ ఛార్జీలు పెంచేశారు· ఆఖరికి బలహీన, పేద వర్గాలు కూడ మీటర్లు పెట్టుకోలేని విధంగా మీటర్ ఛార్జీలను 450 రూ·ల నుండి 1000 రూ·లు పెంచేశారు· మా ప్రభుత్వం మాత్రం హరిజన, గిరిజనవాడల్లో ఎలిక్ట్రిసిటీ మోటార్లు ఉండాలనే ఉద్దేశ్యం ఏనాడు ఛార్జీలు వసూలు చేయలేదు· అందరూ మీటరు ఛార్జీలు కట్టుకోవాలనే ఉద్దేశ్యంతో మేము ఏనాడు అంత పెంచలేదు· ఈ రాష్ట్రంలో ఎవరినీ బాధపెట్టకుండా, ఎవరినీ తట్టకుండా, కోట్లాది రూపాయల ఆదాయం పెంచుతామని ఆనాడు ఎన్·టి· రామారావు చెప్పాడు· అయితే తరువాత ఎన్ని వందల, కోట్లాది రూపాయల పన్నులు వేశాడో తెలియదు· దానికి సమాధానం చెప్పాలి· తరువాత ఈ రాష్ట్ర పరిపాలనను చంద్రబాబునాయుడు చేపట్టాడు ··· సరే వారి అంతర్గత రాజకీయాలతో నాకు సంబంధం లేదు··· ఆనాడు మా ఏక్నెక నాయకుడు ఎన్·టి· రామారావే అని చెప్పిన వారందరు కూడ, తరువాత ఆయన (ఎన్·టి·ఆర్·) అప్రజాస్వామికంగా ఉన్నాడు, ఆయన పద్ధతి ప్రకారం నడుచుకోవడం లేదు, కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల ఆయన్ని తొలగించామనే చెప్పుకొంటున్నారు· తొలగించుకోండి మాకేమీ అభ్యంతరం లేదు· దాన్ని గురించి ప్రజలే తెలియజెపుతారు· చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర ప్రజానీకాన్ని మంచి జరుగుతుందా, ఎన్·టి·ఆర్· ఆశయాలు నేరవేరుతాయా అంటే ··· దటీజ్ ఏ డిఫరెంట్ ఇస్యూ· ఏమి జరుగుతుందో వారే తెలుసుకోవాలి· ప్రజలు నిర్ణయిస్తారు· దానిని గురించి నేను ఎక్కువగా వివరాల్లోకి పోదలచుకోలేదు·

చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలోని 23 జిల్లాల్లోనూ తిరిగి ఉంటాడు· ఏ జిల్లాను వదిలిపెట్టి వుండదు· మంచిదే ఫీఫ్,మినిస్టర్ అన్నవాడు తిరగవలసిందే ప్రజల సమస్యలు తెలుసుకోవలసిందే· ఆ విధంగా తిరిగేటప్పుడు ఆయన అనేక వేల, కోట్ల రూ·లు పిలువగల పథకాలకు ఫౌండేషన్ స్టోన్స్ వేయడం, వాగ్దానాలు చేయడం జరుగుతున్నది· ఈయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఏయే జిల్లాల్లో ఎన్నెన్ని శంకుస్థాపనలు చేశారు, ఏయే వాగ్దానాలు చేశారు అన్న దాని మీద ఒక శ్వేతపత్రం పెట్టండి· దాని వల్ల ప్రజలకు తెలుస్తుంది· అదే మాదిరిగా ఎన్నో పాలసీలు అనౌన్స్ చేస్తున్నారు· వుమెన్ పాలసీ అంటూ 150 కోట్ల రూ·లు, యూత్ పాలసీ అంటూ ఇంకొక 50 కోట్ల రూ·లు, ఒక్కొక్క పాలసీ అంటూ కొన్ని కోట్ల రూ·లు ఈ విధంగా ఎన్నో పాలసీలు అన్నౌన్స్ చేయడం జరుగుతున్నది· ఈయన ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఒక సేట్‌మెంట్ ఇస్తున్నది· వీటి అన్నింటికి కావలసిన డబ్బు ఏదయ్యా అంటే ఖాళీ అంటున్నారు· రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉందో ఆలోచించుకోండి· ఎలక్ట్రిసిటీ ఛార్జీలకు సంబంధించినంత వరకు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను· ఎలక్ట్రిసిటీ ఛార్జీలు కనుక రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోతే రాష్ట్రానికి పవర్ డిస్‌కనెక్ట్ చేసే పరిస్థితి వచ్చింది·

1956 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, మార్చి నెలలో సిబ్బందికి జీతాలు తప్ప, వేటికి చెల్లింపులు చేయవద్దని చెప్పే దుస్థితి రాలేదు. ఇటువంటి దుర్గతి మన రాష్ట్రానికి ఎప్పుడూ పట్టలేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. దానికి చంద్రబాబునాయుడు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

1995-96 సంవత్సరంలో అనాడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఈ చంద్రబాబునాయుడు ప్లాన్ అలోకేషన్ విషయంలో ఏమి చెప్పాడో మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉందని కూడ మనవిచేస్తున్నాను.

> "ప్రస్తుత సంవత్సరపు సవరించిన ప్రణాళికా పెట్టుబడి 2170 కోట్ల రూ.లు కాగా 1995-96 వార్షిక ప్రణాళికా పెట్టుబడి అంతకంటే 45.6 శాతం ఎక్కువగా అంటే 3159 కోట్ల రూ.లకు పెంచడానికి ప్రణాళికా సంఘం అంగీకరించింది."

అని చెప్పారు. ప్రణాళికా సంఘం అంగీకరించిందో లేదో తెలియదు కాని ఆ విషయం తరువాత చూద్దాం. వార్షిక ప్రణాళిక పెట్టుబడి ఎంత శాతం పెంచారంటే, మన రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా పెంచారు. అయితే తరువాత ఆ 3159 కోట్ల రూ.ల వార్షిక ప్రణాళిక తిరిగి 2650, 2700 కోట్ల రూ.లకు దిగి వచ్చింది. ఈ 2700 కోట్ల రూ.ల పెట్టుబడి గురించి నిన్న, మొన్న బ్రహ్మాండమైన చర్చ జరిగింది పెండింగ్ ప్రాజెక్టుల సందర్భంగా.

అధ్యక్షా, ఒకసారి 1995-96 బడ్జెట్ ప్రసంగంలో ఏమి చెప్పారో జ్ఞాపకం తెచ్చుకోవాలి. ఎందుకంటే ఈ సంవత్సరం ఇంకా వార్షిక ప్రణాళిక గురించి కేంద్ర ప్రణాళిక సంఘంతోనూ మన ఫైనాన్స్ మినిస్టర్‌తోనూ చర్చ జరగలేదు కాబట్టి, పోయిన సంవత్సరం యొక్క 2700 కోట్ల రూ.ల పెట్టుబడిని దృష్టిలో పెట్టుకొని పర్సెంటేజ్ ఆఫ్ అలొకేషన్స్ గురించి చర్చించుదాం.

సేద్యపు నీటి రంగానికి 1995-96 సంవత్సరంలో ఎప్పుడూ లేనంతగా 1240 కోట్ల రూ.లు కేటాయించామని చెప్పారు.

కాని ఫండ్ ఫ్లో కెనాల్‌కు 94-95లో 42 శాతం కేటాయిస్తే, అది 95-96 సం.నికి 39.25 శాతానికి, ఈ సంవత్సరం 27.25 శాతానికి తగ్గిస్తూ, రివైజ్డ్ ఎస్టిమేట్‌లో చూపించారు. ఇప్పుడేమో 24 శాతం వరకు కుదించారు. 1240 కోట్ల రూ.లు చూపించి ఎంత డబ్బు ఖర్చు పెట్టారో మీరే చెప్పాలి. వాటి అన్నిటి గురించి నేను వదిలి వినిపిస్తాను.

> "ఇంతకు ముందు చేపట్టిన పథకాలను త్వరగా పూర్తి చేయడంతోబాటు, కొత్త పథకాలు కూడ చేపట్టే విధానానికి మేము ప్రాధాన్యతనిస్తున్నాం. ఈ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని తెలుగుగంగ ప్రాజెక్టుకు 200 కోట్ల రూ.లు . . "

200 కోట్ల రూ.లు అని లాస్ట్ ఇయర్ చెప్పారు. అందులో ఎంత ఖర్చు పెట్టారో చెప్పండి. మీరు మాకు ఈ సంవత్సరం ఇచ్చిన బడ్జెట్ పుస్తకాల్లో తెలుగుగంగకు సంబంధించి ఎక్కడా కనపడలేదు.

ఇకపోతే ఎస్.ఆర్.బి.సి. ప్రాజెక్టు. పాపం ఆ రాయలసీమ జిల్లాల్లో ఎప్పుడే ఉండే దుర్భిక్ష నివారణకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టుకు లాస్ట్ ఇయర్ 115 కోట్ల రూ లు కేటాయించారు. దాంట్లో ఎంత ఖర్చు పెట్టారు అనే ప్రశ్న అడుగుతున్నాను. అదే విధంగా ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టు విషయానికి వస్తే ... పాపం దాని గురించి రాఘువ రెడ్డిగారే చెప్పాలి. కరువు జిల్లా అయిన నల్గొండకు ప్రాణాధారమైన ఈ ప్రాజెక్టుకు పోయిన సంవత్సరం 100 కోట్ల రూ.లు కేటాయించారు. దాంట్లో ఎంత ఖర్చు పెట్టారో రాఘవరెడ్డిగారే సమాధానం చెప్పాలి. ఎందుకంటే నేను చెపితే కాంగ్రెస్ వాళ్లు చెప్పారని అంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 10 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు పెట్టారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- జూరాల ప్రాజెక్టుకు గత సంవత్సరం 40 కోట్ల రూ.లు కేటాయించమని చెప్పారు. మరి జూరాల ప్రాజెక్టు విషయం ఏమైందీ? ఎంత ఖర్చు పెట్టారో నాకు అర్థం కాలేదు.

గాలేరు-నగరి విషయానికి వస్తే, మీకు తెలుసు మొట్టమొదట ఈ ప్రాజెక్టుకు పేరు పెట్టి, పరిశీలించిన వాడు కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు. అయన ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశాడే అనుకొందాం. ఆ శంకుస్థాపన తరువాత మళ్లీ చంద్రబాబునాయుడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించాడు. డబ్బులు పెట్టలేదు. అటు తరువాత, గాలేరు-నగరి ప్రాజెక్టులోని భాగమే అయిన గండికోట రిజర్వాయరుకు శంకుస్థాపన చేశారు. అట్నుగే మొన్న వాండ్రీ-నీవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాడు. ఈ వాండ్రీ-నీవా ప్రాజెక్టుకు గత సంవత్సరం 25 కోట్ల రూ.లు కేటాయించారు. ఎంత ఖర్చు పెట్టారు? పులిచింతల ప్రాజెక్టుకు 25 కోట్ల రూ.లు కేటాయించారు. దానికి ఎంత ఖర్చు పెట్టారు? భారతదేశ చరిత్రలోనే ఇంతవరకు ఏ రాష్ట్రం కేటాయించని విధంగా సేద్యపు నీటి రంగానికి 1240 కోట్ల రూ.లు కేటాయించామని చెప్పుకొంటున్న ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టిందీ ఎంత అంటే కేవలం 748 కోట్ల రూ.లు మాత్రమే. అందులో 400 కోట్ల రూ.లు సిబ్బంది జీత భత్యాలకే సరిపోయింది. రూ. 1240 కోట్లు ఖర్చు పెట్టామని, చరిత్రలో ఇరిగేషను కోసం 5.50 | యింత ఖర్చు పెట్టిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పారు. కేవలం సా. | రూ. 300 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ. 1240 కోట్లు అని చెప్పుకునే పరిస్థితి వుంది. ఈ సంవత్సరం కూడా ఎంత ఖర్చు చేస్తున్నారో ఆలోచిస్తే కర్నూలు కడప మోడర్నయిజేషను చూద్దాం. దీనికి విజయభాస్కరరెడ్డిగారు రూ. 1557 కోట్లు మంజూరు చేసి రూ. 600 కోట్లు విడుదల చేస్తే అన్యాయంగా, అక్రమంగా, క్రమశిక్షణారాహిత్యంగా నిర్లక్ష్యంగా గత ప్రభుత్వం చేయడం వల్ల ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఈ స్థితికి

వచ్చిందన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. కె.సి. కెనాల్‌కు మోడర్నయిజేషనుకు రూ.25 కోట్లు సప్లిమెంటరీ డిమాండ్సులో అడిగితే రూ. 3 కోట్లు రిలీజు చేస్తే ఎందుకు ఖర్చుపెట్టారని అన్నారు. తుంగభద్రా లోలెవెల్ కెనాల్ బెటర్‌మెంటుకు రిపేర్సుకు రూ.20 కోట్లు వేసుకు అన్నారు. సప్లిమెంటరీ డిమాండ్సులో చూపారు. But it was not even shown in the Budget. So far as supplementary demands are concerned you can spend the amount and you can place it before the House for the approval మేము ఖర్చుపెడితే కాదన్నారు. సర్కులర్ చదివి వినిపిస్తాను. ఏ పరిస్థితులలో చేశామో చెబుతాను. డియర్‌నెస్ ఎలౌన్సు రూ. 70 కోట్లు. విజయభాస్కరరెడ్డిగారు యిస్తే అనవసరమైన ఖర్చన్నారు. సి.ఎమ్.ఎ. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము కొత్తగా పట్టాం. ఎంప్లాయిమెంటు ఎస్యూరెన్సు లేనిచోట్ల ఎంప్లాయిమెంటు గ్యారంటీస్కీముకు రూ. 90 కోట్లు ఎలాట్‌మెంటు చేసి రూ. 27 కోట్లు ఖర్చు చేశాం.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- ఈ స్కీము పెట్టి, అయినప్పటికీ ఎంప్లాయిమెంటు గ్యారంటీ యివ్వలేమని అన్నారు సార్. ఇది గ్రామాలలో 'హేవక్' క్రియేట్ చేసింది.

Sri Gade Venkata Reddy:- I am not going to yield on this issue. I remember very well. You can go through the proceedings of the House. He praised the scheme like anything and blamed this Telugudesam Government for removing this "Employment Guarantee Scheme" in the last budget session. జె.ఆర్.వైకి 25 కోట్లు ఖర్చు చేస్తే తప్పన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలకు రూ. 5 కోట్లు ఖర్చు చేస్తే వేసుకు అన్నారు. కోఆపరేటివ్ ఇంట్రస్టు సబ్సిడీ రూ. 35 కోట్లు పే చేయాలని అభిప్రాయంగా పెట్టుకున్నాం. హౌసింగ్‌లో 2 లక్షల యిళ్లకు అదనంగా రూ. 60 కోట్లు ఖర్చు చేస్తే పనికిరాదన్నారు. మునిసిపల్ రోడ్లకు రూ. 10 కోట్లు మేము రిలీజు చేస్తే మంచి కార్యక్రమం కాదన్నారు. సుంకేసుల కోసం రూ. 11 కోట్లు కేటాయించి, రూ. 5.60 కోట్లు ఖర్చు చేస్తే కాదన్నారు. కె.సి. కెనాల్‌కు రూ. 20 కోట్లు కేటాయించి రూ. 3.60 కోట్లు ఖర్చు చేస్తే మంచిది కాదన్నారు. ఎస్ఆర్ఎస్పి కి రూ. 23.76 కోట్లకు అడ్జస్టిస్క్రిప్టివ్ ఆర్డరు యిచ్చి రూ. 5 కోట్లు ఖర్చు చేస్తే మంచిది కాదన్నారు. టి.బి.పెచ్.ఎల్.సి.కి రూ. 20 కోట్లు కేటాయించి రూ. 3.84 కోట్లు ఖర్చు చేస్తే కాదన్నారు. ఎందుకు మనవిచేస్తున్నానంటే పోయినసారి బడ్జెటు, ఈసారి బడ్జెటు బేరీజు వేయాలని మనవిచేస్తున్నాను. ఒక విషయానికి అశోక్‌గజపతిరాజుగారైనా అభినందించాలి. మద్యపాన నిషేధానికి రూ. 1300 కోట్లు బర్సు పెడుతున్నామని, సబ్సిడీ బియ్యానికి రూ. 1250 కోట్లు ఖర్చుపెడుతున్నామని అన్నారు. రూ. 200 కోట్లు అదనంగా ఖర్చుపెడుతున్నామని ఈ ప్రభుత్వం పోయిన బడ్జెటు ప్రసంగంలో చెప్పాము. ఈ బడ్జెటు ప్రసంగంలో పేజీ 5 లో పేర్కొన్నట్లు, "Admittedly, the rise subsidy scheme and total prohibition policy have had a heavy impact

on State finances. In shifting from partial to full prohibition we sacrificed excise revenue of the order of Rs. 600.00 crores and sales tax of the order of Rs. 300.00 crores." Atleast we were getting some income at the time of the new Government came into the picture because there was a partial prohibition at that time. కంప్లీట్ ప్రొహిబిషనుకు నష్టపోయిన ఎమౌంటు రూ· 600 కోట్లు అని మనవిచేస్తున్నాను· సేల్సుటాక్సు రూ· 300 కోట్లు వచ్చింది· బియ్యం రూ· 3·50 నుంచి రూ· 2·00 కు తగ్గించారు· 20 కేజీల నుంచి 25 కేజీలకు పెంచారు· అడిషనల్ లయబిలిటీ ఎంత? సబ్సిడీ బియ్యం యివ్వకపోతే మేము ఒప్పుకుంటాం అదనంగా రూ· 600 కోట్లు అని అశోకగజపతిరాజుగారు ఒప్పుకున్నారు· కేంద్రప్రభుత్వం నాన్-కోఆపరేటివ్‌గా వుందని చెబుతూ ఎలక్సన్సుకు పోతున్నారు· ముఖ్యమంత్రిగారికి, ఫైనాన్సు మినిస్టరుగారికి చెబుతున్నాను· కేంద్రప్రభుత్వం దుష్టబుద్ధితో చేస్తే కిలో రెండురూపాయల బియ్యం పథకం విజయవంతం ఏ విధంగా అవుతుంది? రిజర్వుబ్యాంకు క్రెడిట్ మీద ఆధారంగా చేసుకుని చేస్తున్నారు· బియ్యం సబ్సిడీ పథకం అంతా· నేను మనవిచేసేది, కేంద్రప్రభుత్వ ప్రజాభ్యుదయ కార్యక్రమాలు కొన్ని పద్ధతులపై ఆధార పడివుంటాయి· కొన్ని వారి చేతులలో వుంటాయి· కొన్ని వుండవు· అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌ను దృష్టిలో వుంచుకుని అడగాలి తప్ప ఏది పడితే అది కాదు· మనం అడిగింది యివ్వకపోతే అలా వ్యవహరించకూడదు· 150 లేఖలు వ్రాశామనీ ముఖ్యమంత్రిగారన్నారు· 4 వేల కోట్ల రూపాయలు కావాలంటారు· లేకపోతే 400 కోట్లు కావాలంటారు· అది రాలేదని, కేంద్రం డిస్క్రిమినేషను అవలంభిస్తోందని అంటే ఎట్లా? రాజ్యాంగాన్ని బట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోవాలి· ఆర్డరు వేసుకుని, ఉపన్యాసాలు యిచ్చి, తీర్మానాలు చేస్తే కాదు· ఒక పద్ధతి వుంది· దానిని ఆధారంగా చేసుకుని ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా సరే వ్యవహరించాలి· కోరికలు కోరుతాము· ఇవ్వలేదంటారు· దాదాపు రూ· 918 కోట్లు స్కాంగ్రెస్ రిలీఫ్ క్రింద నష్టం వచ్చిందన్నారు· రివైస్డ్ ఎస్టిమేట్ రూ· 588 కోట్లు అడిగామంటున్నారు· ఇవ్వాలంటున్నారు·

6·00 సా· ఈ విధంగా ఈ రాష్ట్రంలో జరుగుతోందని చెబుతున్నాను· వచ్చే 5 సంవత్సరాలలో మన రాష్ట్రానికి 10వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చే డబ్బు రూ· 18 వేల 81 కోట్ల రూపాయలు· మన రాష్ట్రానికి ఆర్థిక శాఖ వారి ఫైనాన్స్ కమీషన్ ద్వారా వస్తుందనే విషయం మనవిచేస్తున్నాను· అంతేకానీ కేవలం రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం కాక నిజాలు కూడా తెలుసుకోవాలి· ఇన్‌కం ట్యాక్స్ 5,313 కోట్లు మన రాష్ట్రానికి కలక్ట్ చేస్తున్నారు· బేసిక్ ఎక్సయిజ్ డ్యూటీస్ 9,292 కోట్ల 43 లక్షలు ఇస్తున్నారు· ఎడిషనల్ ఎక్సయిజ్‌గా 1562 కోట్ల 90 లక్షలు ఇస్తున్నారు· ర్వెల్వే పేపర్స్ మీద 155 కోట్ల 50 లక్షలు ఈ విధంగా 16,326 కోట్ల రూపాయలు వస్తున్నది· ఇక నాన్ ప్లాన్ రెవిన్యూ డెఫిసిట్ విషయం చెప్పాలి· ర్వెన్స్ గురించి, ప్రొహిబిషన్ గురించి మన ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పారు· ఏమీ ఇవ్వలేదు కేంద్రప్రభుత్వం అనే పద్ధతిలో వారు చెప్పడం జరిగింది· They have shown them as revenue deficits. చెప్పండి మనకు

652 కోట్ల రూపాయలు బియ్యం సబ్సిడీ పేరుతో గానీ, ప్రొహిబిషన్ పేరుతోగానీ కొందుతున్నాము. We do not call it as a subsidy that is given for the rice or the lose of revenue due to imposition of prohibition. But still they were shown as revenue deficit. రాష్ట్రానికి రెవిన్యూ ఎడిషనల్‌గా ఉంది కాబట్టి కొంత గ్రాంటు వస్తోంది. ఇది రెవిన్యూ డెఫిసిట్ పేరుతో రాష్ట్రానికి వచ్చే డబ్బు అని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఇక కప్ గ్రేడేషన్ గ్రాంట్లు. అంటే రాష్ట్రంలో పోలీసు బలగాన్ని ఏ విధంగా పెంచుకోవాలి? పోలీసుస్టేషన్లు కట్టాలి, స్కూలు బిల్డింగులు కట్టాలి, కోర్టులు కట్టాలి అనేదానిపై అప్‌గ్రేడేషన్ గ్రాంట్లు ఉంటాయి. ఈ గ్రాంటు రూపంగా 10వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా మన రాష్ట్రానికి వచ్చే పేరు 88 కోట్ల 87 లక్షల 63 వేలు. ఇదీ కాక 'Remote area special problems facing the state' that was the scheme initiated by Sri (Dr.) Chenna Reddy, the then Chief Minister. కేంద్రప్రభుత్వానికి సంబంధించి 65 కోట్లు రిమోట్ కంట్రోల్ స్పెషల్ గ్రాంటుగా రావడం జరుగుతోంది. ఎందుకు చెబుతున్నాను అంటే, కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి గ్రాంటు ఇవ్వడంలేదు. వివక్షత చూపిస్తోంది, కేంద్రంలో మాస్తే ప్రధానమంత్రి తెలుగుదేశం ముద్దుబిడ్డ అని చెబుతున్నారు కానీ ఇది ఏ విధమయిన పద్ధతి? ముఖ్యమంత్రిగారు మనకు రావలసిన షేర్ అడగాలి. అవసరం అయితే పోట్లాడాలి. మన ముఖ్యమంత్రిగారు చాలా చిన్న వయసులో ముఖ్యమంత్రి అయినారు. కాబట్టి నేను పెద్దవాడిగా వారికి సలహా చెప్పేది ఏమిటంటే, ప్రొవొకేషన్ సెట్‌మెంట్లు .... He must rise up to the occasion. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించి కాంగ్రెస్ వుండవచ్చు. బి.ఎఫ్ ఉండవచ్చు, నేషనల్ ఫ్రంట్ ఉండవచ్చు. ఎవరయినా వారితో సత్సంబంధాలు వుండాలి. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన రోజులలో కాస్త బాగానే వున్నారు. రాష్ట్రాన్ని బాగుపరుస్తారు, ఒక పద్ధతి ప్రకారం తెస్తారు, కేంద్రం నుండి గ్రాంట్లు తెస్తారు, పేదప్రజలు బాగుపడతారు అని ఆశించాము. ఈయన ఏమి చేసినా మనకు రావలసిన షేర్లు అక్కడి నుండి తప్పకుండా ఇస్తారు. దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు.

రామారావుగారు చనిపోయిన తరువాత నేషనల్‌ఫ్రంట్‌లో ఎవరు భాగస్వామి కావాలనే తగాదా వచ్చింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎవరు ఎక్కువ మాట్లాడుతారో వారికి ప్రాధాన్యత వస్తుందని అనుకున్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడి, వాళ్లకు కష్టం లేకుండా వాళ్ల సపోర్ట్ తీసుకొని రేపు గెలవాలని వీరు ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. దీనికి కారణం ఉంది. ఇప్పుడు విద్యాసాగరరావుగారు కూడా అన్ని విషయాలలో సపోర్టు చేస్తున్నారు గానీ రెసొనెన్స్ రావడం లేదు. రాజకీయంగా నేను ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదు. కమ్యూనిస్ట్ పార్టీ సపోర్ట్ ఉంది. అందరూ కూడా ఆంధ్రదేశంలో మీ కాంగ్రెస్‌పార్టీకి ప్రజల మీద ప్రేమ లేదు. మాది ప్రజాభిమానం కల పార్టీ అని మమ్ములను ఎత్తిపొడుస్తున్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు. ఎవరు మంచి ఎవరు చెడు అనేది చూస్తున్నారు. దాని గురించి మనం ఆలోచించాల్సిన అవసరం

లేదని మనవిచేస్తున్నాను· ఈ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు ఈ విధంగా సి·డబ్ల్యు·ఎస్ క్లియరెన్స్ ఇవ్వలేదు, కేంద్రప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వలేదు అని ప్రజలను మోసం చేసి మాట్లాడవలసిన అవసరం లేదు· ఇవ్వకపోతే ప్రాజెక్టులు ఫౌండేషన్ వేసుకుంటూ పోతారా? చేయండి· మంచిదే· తెలుగుగంగ విషయంలో రామారావుగారు మీరు ఇస్తే ఇచ్చారు, పోతే పోయారు నేను క్లియరెన్స్ తెచ్చుకుంటాను He said that he will go ahead with the constuction of projects. మీరు సెప్టెంబరులో ముఖ్యమంత్రి అయ్యారు· అప్పుడు ముఖ్యమంత్రి అయితే ఈ ప్రాజెక్టుల శంకుస్థాపన గత 15, 20 రోజుల లోపలే వేశారు అంటే ప్రజలు అర్థం చేసుకుంటారు· మేము చెప్పాల్సిన అవసరం లేదు· ఏదో లాభం పొందాలనే ఆలోచనతో చేస్తున్నారు· రేపు ఇవ్వకపోతే మీ పరిస్థితి ఎమిటి? ఇంకా 4 సంవత్సరాలు మీరు వుండే పరిస్థితి లేదు· మళ్ళీ ఎలక్షన్లకు పోతున్నాము·

5·10 స్లో· ముఖ్యమంత్రిగారు గవర్నరు ప్రసంగం మీద ఉపన్యాసం ఇచ్చారు· మేము కూడా చెప్పవలసింది ఉంది కాబ్టి మాకు కూడా చెప్పుకోవలసిన అవకాశం ఇవ్వాలి· ఈ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న సంగతులు, ఏ విధంగా – ఉన్న విషయాలను మభ్య పరచి ముఖ్యమంత్రిగారు చెబుతున్నారో చెప్పవలసిన బాధ్యత మా పైన ఉంది, చెప్పేది వినండి, మాకు టైమ్ ఇవ్వండని అడుగుతున్నాను· One Lakh tonnes of essential commodities for public distribution రిలీఫ్స్ పేరిట – స్పెషల్ రిలీఫ్‌కు, ఇతరత్రా రిలీఫ్‌లకు ఇచ్చిన మొత్తాలను మీకు గుర్తు చేస్తున్నాను· Relaxation on purchase of moisture paddy, 5,000 Kilo Litres of Kerosene, 2·5 కోట్ల రూపాయలు రోడ్డు రిపేర్స్, రూ· 69·00 లక్షలు ఫ్లైమ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్, 21·00 కోట్ల రూ·లు కెలామిటీ రిలీఫ్ ఫండ్ 4వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద ఇచ్చిన విషయాలను గుర్తు చేస్తున్నాను· మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఈ కెలామిటీ రిలీఫ్ ఫండ్‌ను 4 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇస్తారు· ఇప్పుడు లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రిలీజ్ చేశారని మీకు మనవిచేస్తున్నాను· ఈ సందర్భంగా ఒకటి గుర్తు చేసుకోవాలి· రూ· 525·00 కోట్లు అడిగాను, వారు బీపం ఇచ్చినట్లు రూ· 20·00 కోట్లు ప్లాన్ అసిస్టెన్స్ ఇచ్చారని వారు చెబుతున్నారు· మీరు ఎంత ఖర్చు పెట్టారని అడుగుతున్నాను· దానికి ఒక సిస్టమ్ ఉంది· మీరు ఖర్చు పెట్టాలి, క్లెయిమ్ చేయాలి, వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టులు అయినా, రిలీఫ్ అయినా, నేను అంటున్నాను, మనం క్లెయిమ్ చేయవలసిన అవసరం ఉంది· దాని ఖర్చు పెట్టి క్లెయిమ్ చేయాలి· ముఖ్యమంత్రి చతురుడు కాబట్టి ఇస్తే ఉత్తరాలు వ్రాశారు· అవి ప్రింట్ మీడియా ఫోర్స్ లేడర్స్‌కు ఇచ్చారు· ఈ మంత్రికి ఇవి వ్రాసాను, ఆ మంత్రికి అవి వ్రాశాను· కాని ఇవ్వలేదని చెబుతున్నారు· ఈ పద్ధతి బాగోదు· ఈ రకంగా రిలీఫ్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే పథకాలు అనేకం ఉన్నాయి· గ్రాంటులు అనేకం ఉన్నాయి· ఐ·ఆర్·వై· గ్రాంట్లు, ఎంప్లాయిమెంట్ అస్యూరెన్సు గ్రాంట్స్ ఉన్నాయి, జె·ఆర్·వై· గ్రాంట్లు, ఐ·ఆర్·డి·పి· గ్రాంట్లు ఉన్నాయి· ఇవే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లు అని మనవిచేస్తున్నాను· ఇంకొకటి కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది· సిన్న ముఖ్యమంత్రిగారు తెలిసి చెప్పారో,

తెలియక చెప్పారో నాకు తెలియదు కాని, మన రాష్ట్రంలో 'విడో' లకు, అగ్రికల్చర్ లేబర్‌కు పెన్షన్ ఇచ్చే పథకాలు ఉన్నాయి. రూ. 35/- ఇస్తూ ఉండేవారు. ఇక్కడ ఒక మాట చెప్పాలి. కేంద్రప్రభుత్వం వారు 1995-96 బడ్జెట్‌లో రూరల్ డెవలప్‌మెంటుకు చాలా కార్యక్రమాలను ప్రవేశపెట్టారని మనవిచేస్తున్నాను. ఆ సందర్భంగానే 'ఓల్డ్ ఏజ్ పెన్షన్' క్రింద రూ. 75/- ఇస్తామని వారు మనవిచేస్తున్నారు. ఇది 15.8.95 నాటి నుంచి అములులోకి వచ్చింది. వీరు దానిని మేము పెంచామని అంటున్నారు. ఏ డబ్బు పెంచారని అడుగుతున్నాను. కేంద్రప్రభుత్వం ఇచ్చిన రూ. 75.00 పెన్షన్ స్కీమును పట్టుకుని వీరు రూ. 35/- నుంచి రూ. 75/- వరకు పెంచామని అంటున్నారు. ఇది ఎంతవరకు సత్యం? దీనిపై ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ రకంగా ప్రజలను తప్పు దోవ పట్టించే పద్ధతి మంచిది కాదు. కేంద్రప్రభుత్వం రూ. 75.00 ఇస్తే, నేను రూ. 75.00 వరకు పెంచాననే వాదన - ఈ పద్ధతి ఏమిటో చెప్పవలసిన అవసరం ఉంది. అదియునుగాక గర్భిణీ స్త్రీలకు పెన్షన్. కేంద్రప్రభుత్వం కూడా గర్భిణీ స్త్రీలకు పెన్షన్ ఇవ్వాలని ఆలోచించింది. మీరు అంతా కన్‌సాలిడేట్ చేసి వాళ్లకు రూ. 900/- వస్తుంటే రూ. 500/- ఇస్తామని జి.ఓ. ఇస్యూ చేశారు. ఈ పథకాలన్నీ కూడా ...

(బెల్)

అధ్యక్షా, వారు బడ్జెట్ లోనో, గవర్నరు ప్రసంగం లోపల చెప్పారు. మమ్మల్ని చెప్ప నివ్వండి. ఇది జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం. This is a programme initiated by the Government of India. దీని క్రింద ఏమి ఉన్నాయో తెలుసుకోవాలి. మన రాష్ట్రంలో 15.8.95 నాటి నుండి జాతీయ సామాజిక కార్యక్రమాలు అమలులో వున్నవి. ఇందులో భాగంగా వృద్ధాప్య పెన్షన్, కుటుంబ ప్రయోజన పథకం, ప్రసూతి ప్రయోజన పథకం వంటివి వున్నాయి. వృద్ధాప్య పెన్షన్ పథకం క్రింద 60 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇస్తారు. వారు నిరాధారులై ఉండాలి. ఏమీ అవకాశం లేకుండా, తినడానికి తిండి కూడా లేని పరిస్థితుల్లో ఉండాలి. వారికి రూ. 75/- ఇస్తామని అన్నారు. మరి ముఖ్యమంత్రిగారు రూ. 35/- నుంచి రూ. 75/- వరకు పెంచి పారేశామని అంటున్నారు. ఇది ఏమి పద్ధతి? అశోక గజపతిరాజుగారు అబద్దాలు చెప్పరు. కాబట్టి వారు దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

కుటుంబ ప్రయోజన పథకం విషయానికొస్తే దారిద్ర్యం అనుభవిస్తున్న కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతే, రూ. 5,000/- ఇవ్వాలని అన్నారు. అదే యాక్సిడెంట్‌లో చనిపోతే రూ. 10,000/- అని అన్నారు. ఇది కూడా కేంద్ర ప్రభుత్వ పథకమే. అలాగే ప్రసూతి ప్రయోజన పథకమని ఇంకొక పథకముంది. ఇలా చాలా పథకాలున్నాయి. మా పథకాల పేర్లు చెప్పారని నేను చెప్పను కాని వాటిని మిస్-యూజ్ చేస్తున్నారు. ఆ రకంగా రావలసిన డబ్బు దస్కం మేమే ఇస్తున్నామని చెబుతున్నారు. కాని ఇది పద్ధతి కాదు.

భారతదేశంలో ప్రవేశపెట్టబడిన మిడ్ డే మీల్స్ స్కీమ్. ఇది కూడా బ్రహ్మాండమైన స్కీము. నిజంగా కేంద్రప్రభుత్వం అశేష ప్రజానీకానికి, ముఖ్యంగా బడుగువర్గాల వారికి,

బలహీనవర్గాల వారికి సేవ చేసేందుకు, వారిని ఉద్ధరించేందుకు ఉద్దేశించబడిన మంచి కార్యక్రమం· కేంద్ర ప్రభుత్వం పి·వి· నరసింహారావుగారి నాయకత్వంలో ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తున్నదనే విషయాన్ని మీకు మనవిచేస్తున్నాను·

తరువాత, ఈ దేశంలో సంక్షేమ పథకాలు పెట్టి, సబ్సిడీ ఇస్తేనే ఈ దారిద్ర్యం పోతుంది, లేకపోతే దారిద్ర్యం పోదు అనే పద్ధతి మంచిది కాదు· మన ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు· ఈ రాష్ట్రంలో దారిద్ర్య నిర్మూలన కొరకు మేము పెట్టిన కిలో రూ 2·00 బియ్యం పథకం, సంపూర్ణ మద్యనిషేధం ఈ రెండు పథకాలతోటి ఈ రాష్ట్రంలో దారిద్ర్యం ఎంతో రూపు మాపుతాము అంటే అంగీకరించేవాడిని కాదు నేను· కిలో రూ· 2·00 బియ్యం ఒక కుటుంబానికి నెలకు 25 కే·జీ·లు ఇస్తే, ఆ కుటుంబానికి అవి ఎన్ని రోజులు వస్తాయి? ఈనాడు మార్కెట్‌లో ఉన్న ధర ఏమిటి? ఇంకా తక్కువ పడిన బియ్యం బయట మార్కెట్‌లో కొనుక్కొగలిగే కెపాసిటీ కావాలి· ఆ కెపాసిటీ పెంచడానికి ఏమి చర్యలు తీసుకున్నారు ఈ రాష్ట్రంలో అని నేను అడుగుతున్నాను·

భారతదేశంలో కోటి ఉద్యోగాలు ఇస్తామని అన్నారు, ఎక్కడ ఉన్నాయని ఇందాక మిత్రులు అన్నారు· కోటి ఉద్యోగాలంటే గవర్నమెంటు ఉద్యోగాలు కాదు· ఎవర్నైతే తిండి లేక, ఉపాధి లేక, పని లేక, సంపాదన లేక ఉన్న వారికి ఈ ఎంప్లాయిమెంటు అస్యూరెన్సు రిటేఫ్ పేరుతో, ఐ·ఆర్·వై· పేరుతో ఉపాధి కల్పించడమే ఈ పథకం· రాజీవ్‌గాంధీగారు కానీ, ఇందిరాగాంధీగారు కాని, లేక పి·వి· నరసింహారావుగారు కాని కోటి గవర్నమెంటు ఉద్యోగాలు ఇస్తామని పంచవర్ష ప్రణాళికలలో ఎక్కడా చెప్పలేదనే మాట మనవి చేస్తున్నాను· అందుచేత ఈ సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకోవాలనే మాట మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

ఈనాడు వార్షిక ప్రణాళికకు సంబంధించినంత వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధాలు ఏ విధంగా ఉండాలనే పాయింట్ మీద మాట్లాడారు· మంచి సంబంధాలు కలిగి ఉండాలనే మాట మనవిచేస్తున్నాను·

ప్లాన్ అవుట్‌లే క్రింద అంకెలు బాగా చూపిస్తున్నారు, ఇంప్లిమెంటేషన్‌కు వచ్చే సరికి ఏమీ లేదు· అది కూడా మన ఫైనాన్స్ మినిస్టర్‌గారు స్టడీ చేయాలని మనవి చేస్తున్నాను· 6వ పంచవర్ష ప్రణాళికా కాలంలో, 1983, 1984, 85లో మీరు అధికారంలో ఉన్నారు 7వ పంచవర్ష ప్రణాళికా కాలం అంతా మీరే అధికారంలో ఉన్నారు· అసలు ప్లాన్ కాలిక్యులేషన్స్ ఎంత, యాక్యువల్స్ ఎంత? వెరిఫై చేసుకోండి· పోయిన సంవత్సరం అధికారంలోకి వచ్చారు· అధికారంలోకి వచ్చి, ప్లాన్ అవుట్‌లేలో ఏ పద్దు క్రింద ఎంత ఖర్చు పెట్టాలనేది చెప్పే ప్రయత్నం చేశారు· కాని యాక్యువల్స్ దగ్గరకు వచ్చేసరిగి ఉన్నమాట చెప్పలేదు· అందువల్ల ఊరికే డాంబికాలు పలికి, చేయలేకపోతే మంచిది కాదని మీకు మనవిచేస్తున్నాను·

తరువాత హౌసింగ్ ప్రాబ్లమ్: ఈ రాష్ట్రంలో హౌసింగ్ స్కీమ్‌ను ఎవరు ప్రవేశ పెట్టారు, ఎవరు ప్రవేశపెట్టలేదు, ఎవరు ఎన్ని ఇళ్ళు కట్టారు – తెలుగుదేశం ఎన్ని ఇళ్ళు కట్టింది, కాంగ్రెసు ప్రభుత్వం ఎన్ని ఇళ్ళు కట్టింది అనేది Let us not go into that. That is good for statistics purpose. It is meant for down-trodden classes and weaker-sections of the society. It is a welcome measure for all the people. ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ కూడా, కాంగ్రెస్ కాని, తెలుగుదేశం కాని, ఈ గృహనిర్మాణ కార్యక్రమాలు బాగా పద్ధతిలో చేయాలని, బాగా జరగాలని ఆశించేవారిలో నేనూ ఒకడిని. కాన్సిస్టెన్సీ డవలప్‌మెంట్ ఫండ్ పథకాన్ని ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 50.00 లక్షలలో, రూ. 25.00 లక్షలు గృహ నిర్మాణానికి, మిగిలిన రూ. 25.00 లక్షలు నియోజకవర్గంలో శాసనసభ్యుని యొక్క అంగీకారంతో ఇతర అవసరాలు తీర్చడానికి ఖర్చు చేయాలని నిర్దేశించారు. ఈ శాసనసభలో ఉన్న అన్ని పార్టీలవారూ కూడా ఈ కార్యక్రమం మంచిదేనని చెప్పారు.

6.20 సా. | గృహ నిర్మాణానికి సంబంధించి రూ. 25 లక్షలు అని మనవిచేస్తున్నాను అనాడు ఒక్కొక్క శాసనసభ్యుడికి 666 ఇళ్ళు ఇవ్వడం జరిగింది.

Sri P. Ashok Gajapathi Raju:- I submit to the Hon'ble Member. I was the Representative in the Opposition then.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అశోక గజపతిగారికి తెలిసే ఉండాలి. వారు పొరపాటు ఎందుకు పడుతున్నారో తెలియదు. There are two types of Housing schemes ఆర్.పి.హెచ్. ఇచ్చారు. అది వేరు. అందువల్ల బాగా తెలుసుకోవాలి. 666 ఇళ్ళు ఇష్టం వచ్చినట్లు శాసనసభ్యుడు అడగవచ్చు. తక్కిన 300 ఇళ్ళు యాభై శాతం రాజకీయంగా ఉపయోగించారు. కొన్ని చోట్ల 30 శాతం కూడా తరువాత శాసనసభ్యులకు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను తమరూ సభ్యులమే. 666 మాత్రమే ఇచ్చారు. మీగతా 300 మేము అరచి గీ పెట్టినా ఒక్కటీ మాకు ఇవ్వలేదు. మేము శాసన సభ్యులుగా ఉండగానే అది మరచిపోయాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ సంవత్సరం ఈ కొత్త ముఖ్యమంత్రి 15.9.95న జీ.వోని ప్రకటించారు. దానిలో రూ. 10,000/-లు గ్రాంట్ అని అన్నాము. ఇంతకు ముందు సబ్సిడీ కన్నా ప్రస్తుతం సబ్సిడీ పెంచలేదు కాని అప్పు పెంచేశారు ఇదే చంద్రబాబు నాయుడు తెలివి. ఇక ఎ.సి.డి.పికి సంబంధించి చెప్పదలచాను. దీని క్రింద రూ. 20 లక్షలు ఒక్కొక్క శాసనసభ్యుడికి రూ. 12,000/- అంటే 20,00,000÷12,000 చేస్తే 170 వస్తుంది. అంటే 170 ఇళ్ళన్నమాట. దీనికి శాసనసభ్యులు బ్రహ్మాండంగా చెప్పటమ్

కొట్టారు· నేను తమ ద్వారా మనవిచేసేదేమంటే గత ప్రభుత్వం 666 ఇళ్లు ఇచ్చింది, ఏ ప్రభుత్వం 170 ఇళ్లు ఇచ్చిందని గమనించాలని కోరుతున్నాను· రాష్ట్ర బడ్జట్ 1995-96లో 50,000 ఇళ్లు ఆర్·పి·హెచ్· ప్రోగ్రాం ప్రకారం with the provision made in 1995-96 for about Rs. 95.00 crores. తరువాత ఈ ముఖ్యమంత్రి గారు వచ్చారు· అడిషనల్ ఆర్·పి·హెచ్· ఇచ్చారు· అంటే ఒక లక్ష ఇళ్లు· సెంట్‌మెంట్ అంతా ఉంది· కాపాలంటే చదివి వినిపిస్తాను· అడిషనల్ ఆర్·పి·హెచ్· ఒక లక్ష, రెగ్యులర్ ఆర్·పి·హెచ్· ఒక లక్ష యాభైవేలు, ఐ·ఏ·వై క్రింద డెభ్భై వేలు, మొత్తం 2,74,000 ఇళ్లు అని శాసనసభలో ప్రవేశపెట్టారు· దీనికి సంబంధించి జీ·వో·ని 19·9·95న విడుదల చేశారు· రెండవది హౌజ్ సైట్స్ పాలసీ గురించి· ముఖ్యమంత్రి కొత్తగా ఎప్పుడూ చరిత్రలో లేనివిధంగా ఇది నేను ప్రవేశపెడుతున్నానని బలహీన, హరిజన వర్గాల వారికి స్థలాలు అక్వైర్ చేయవలసి వస్తే అది కలెక్టర్ల ద్వారా డెలిగేట్ చేయడం జరుగుతుందని అన్నారు· ఇది ఎప్పుడు జరిగిందో మనవిచేస్తాను· చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేసింది కాదు· అంతకన్నా ముందే· 1994, మే నెల 2,3,4 తేదీలలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది· అప్పుడున్న ప్రభుత్వం 14·7·94లో ఈ ఉత్తర్వును జారీ చేయడం జరిగిందా? కాదా అని అడుగుతున్నాను· 14·7·94న విడుదల చేసి ఉత్తర్వులోని కండీషన్స్ ఈ ఉత్తర్వులోనూ పెట్టి మా ఉత్తర్వు ఇది, మా కార్యక్రమం ఇది అని, నేను చేసిన కార్యక్రమం కన్నా మించిన కార్యక్రమం లేదని, మేమే మంచి కార్యక్రమాలు చేశామని వారు అంటున్నారు· ఒక మహిళ విషయానికి సంబంధించి చెబుతాను· చౌకదర దుకాణాలను ఇవ్వడం జరిగింది· మేము 14·3·93న మహిళలకు ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఇవ్వాల్సిందిగా ఉత్తర్వు జారీ చేశాము· వీరు అదే చెప్పారు· నేను తమ ద్వారా చంద్రబాబునాయుడుగారికి తెలియజేసుకుంటున్నాను· ఇది వరకటి కార్యక్రమం ఇది, ఆ పథకాన్ని మెరుగుపరచి ఈ విధంగా నిర్వహిస్తున్నాను అని బలహీనవర్గాలను దృష్టిలో పెట్టుకొని చెప్పమనండి· కాని ఇదివరకూ ఏమీ చేయలేదు, నేను చేస్తున్నాను అని చెప్పటం సబబు కాదు· చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి· ముఖ్యంగా టీపర్స్ రిక్రూట్‌మెంట్ గురించి చెప్పదలచాను· ఎందుకు అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేక పోయిందనేది చెప్పకపోవడం తప్పు· ఇది 1993-94 వరకూ హైకోర్టులో పెండింగ్‌లో ఉండినది· అందుకే మేము ఏమీ చేయలేకపోయాము· అది అయిపోయిన తరువాత వ్రాత పరీక్షలు నిర్వహించాము, ఇంటర్వ్యూలు నిర్వహించాము, కంప్యూటర్స్‌లో పేర్లన్నీ ఉండిపోయాయి· తరువాత దురదృష్టం ఏమంటే మేము ఓడిపోయాము, వీరికి అదృష్టం బాగుండి ఉత్తర్వును జారీ చేశారు· ఆ విధంగా జరిగింది· ఎలక్షన్స్ టైమ్ అనౌన్స్ అయిన తరువాత ఎవరూ ఏమీ చేయకూడదు కదా? Inspite of Supreme Court's finding, from the date of notification,..... that is a different issue which I don't want to go into in detail. పంచాయితీరాజ్ ఎలక్షన్స్ జరిగాయి ఏది ఏదయినా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి తిరుగులేని మెజారిటీ లభించింది· 219 సీట్లు గెలిచారు· 100 రోజులలో తిరిగి మళ్లీ ఎలక్షన్స్ జరిగాయి· మెజారిటీ వచ్చిందని వారు గొప్పతనం చెప్పుకోవడం కాదు· ప్రజల భావాన్ని అర్థం చేసుకోవాలి· ఇది నేను అనే మాట కాదు· పంచాయితీరాజ్ ఎలక్షన్స్ జరిపారు· లీస్టులన్నీ తారుమారు చేశారు· పది

రూపాయలివ్వి కొనడం జరిగింది. ఆ విషయాలన్నీ చెప్పనక్కర లేదు. సర్పంచులు వచ్చి ఆరేడు నెలలు అయ్యింది. వారికి చెక్ పవర్ ఇవ్వలేదు. చెక్ పవర్ లేదని ఏమీ చేయలేని పరిస్థితిలో ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దానికి ముఖ్యమంత్రిగారే మమ్మల్తునక. ఇక కరువు ప్రాంతాల గురించి చెప్పదలచాను. వారు ఏమి చేస్తారో, నాకు తెలియదు కాని నేను మా జిల్లాకు సంబంధించి చెప్పదలచాను. ముఖ్యముగా రెవిన్యూ, ఫైనాన్స్ మినిస్టర్స్ వినాలని మనవిచేస్తున్నాను.

6.30 స్రా. 46 మండలాలను డ్రాట్ ఎఫెక్టెడ్ మండలాలుగా మొదట జి.ఓ. జారీ చేయడం జరిగింది. కానీ మొన్న 5వ తేదీ నాడు ముఖ్యమంత్రిగారు వెలిగొండ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేయడానికి వచ్చేసిన సందర్భంలో శ్రీ కొడే శివప్రసాద్‌గారు, గొట్టిపాటి హనుమంతరావుగారు, తదితరుల మంతా కలిసి తీర్మానం చేసి మొత్తం మండలాలను కరువు ప్రాంతములుగా ప్రకటించమని రిప్రజంట్ చేశాము. కాగా, ముఖ్యమంత్రిగారు 52 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తామని చెప్పడం జరిగింది. కానీ ముఖ్యమంత్రిగారు హైదరాబాద్ వచ్చి కేవలం 42 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించారు. మాకు చాలా చిత్రమనిపించింది. ఈ ప్రభుత్వం యొక్క పరిస్థితి ఏమిటి? ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటకు విలువ ఏది. ఏదో కుర్రవాడు ముఖ్యమంత్రి అయినాడు చెప్పింది చేస్తాడని అనుకొన్నాము. ఏదైనా మాట్లాడినప్పుడు ఒక స్టాండర్డ్ ప్రకారం మాట్లాడి, మాట నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కానీయండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అగ్రికల్చరల్ ఫ్రెసెస్‌కి సంబంధించినంతవరకు 1993-94వ సంవత్సరానికి గాను మార్క్‌ఫెడ్‌కి 30 వేల బేల్స్ ఎక్స్‌పోర్ట్ ఆర్డర్ ఇచ్చారు. ఎక్స్‌పోర్ట్ ఆర్డర్స్ ఇస్తే నష్టం వస్తుందని నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ గతంలో లాభం పొందారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం లక్ష బేల్స్ వరకు మార్క్ ఫెడ్ వారికి ఇవ్వేసింది. దానికి 60 కోట్ల రూపాయలు ఖర్చు కావాలి. వీరు కేవలం 2000 బేల్స్ మాత్రమే కొన్నారని చెపుతున్నాను. దీనినీ బట్టి ఎంత ప్రేమ రైతులపట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందో తెలుస్తోంది. ఇక మిర్చి విషయానికి వస్తే 1993-94వ సంవత్సరాలలో ధరలు పడిపోతే కేంద్ర ప్రభుత్వం, మార్క్‌ఫెడ్ కలిసి మొత్తం కొనుగోలు చేయగా 20 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. 10 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం, 10 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పెట్టుకొంది అని మనవిచేస్తున్నాను. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నష్టం వస్తే భరిస్తామనీ, రైతాంగం దగ్గర కొనుగోలు చేస్తామని చెప్పడం లేదు. ఈ మిర్చికి సంబంధించినంత వరకు గవర్నమెంటు ఆఫ్ ఇండియాలో శ్రీ మోహన కందాగారు సెక్రెటరీగా ఉన్నారు నేను ఢిల్లీ వెళ్ళి మాట్లాడాను. They have already indicated to the State Government. Are you prepared to bear the loss as was done in the year, 1994? That shows your sympathy and love towards agriculturists. టొబాకోకి సంబంధించినంత

వరకు రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సింది ఏమీ లేదు· టొబాకో బోర్డు వారు కొనాలి· భారత దేశంలో వారిదే గుత్తాధిపత్యం· ఈ రోజు ఐ·టి·సి· వారు ఏమీ చేస్తున్నారంటే they will not purchase tobacco directly from the ryots and small holders. అందుకని ప్రధానమంత్రిగారితో చెప్పాను వారికి కావాల్సిన రిక్వయిర్ మెంట్ ఏదైతే ఉందో పబ్లిక్‌గా కొంచెమ్మైనా కొనండని· అప్పుడే ఈ పొగాకు సమస్య పరిష్కారమౌతుందని చెప్పడం జరిగింది· ఈ ఓట్‌ఆన్ అకౌంట్ పై ప్రాస్థావించిన అన్ని అంశాల గురించి శ్రీ అశోకగజపతిరాజుగారు తప్పక స్టడీ చేయండి· ఈ శాసనసభను గత నాలుగ్నెదు రోజులుగా ప్రచార సభగా ఉపయోగించుకొన్నారని చెపుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ సిపెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్ష మహాశయా, ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటుకి సమయాభావం కారణంగా సుదీర్ఘ చర్చలు, సవివరమ్మైన చర్చలు సాధ్యపడక పోవడం ఇబ్బందికరమ్మైన పరిస్థితే· ఈ రోజే పాస్ చేయాలనుకొంటున్నాము· అందు గురించి మౌలికమ్మైన అంశాలు, విధానపరమ్మైన అంశాలు మాత్రమే ప్రభుత్వ దృష్టికి తేసుకు రావాలనుకొంటున్నాను· పరిత్ర చాలా శర వేగముతో మారుతోంది· యావత్ ప్రపంచములో మారుతోంది· ఉహించని పరిణామాలు ప్రతి నాలుగ్నెదు సంవత్సరాలకు సంభవిస్తున్నాయి· ఈ దేశ ప్రజలు చైతన్యవంతులు కావడం వల్ల, తాము అనుభవిస్తున్న ఆర్థిక, సాంఘిక సమస్యలను సమాయాన్ని దృష్టిలో పెట్టుకొని సకాలంలో సర్దిన రాజకీయ నిర్ణయాలు చేపట్టి వాటిని పరిష్కరించుకొందామన్న పద్ధతులలో ప్రయాణము చేస్తున్నారన్న విషయం మనందరకు అర్థమౌతోంది· ఆ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఇంత పెద్ద మెజారిటీతో గెలవడం, మిత్రపక్షాలు గెలవడం, శ్రీ ఎన్·టి· రామారావుగారు అధికారంలోకి రావడం, ఆ తరువాత దురదృష్టకర పరిణామాలతో తెలుగుదేశం పార్టీ చీలిక రావడం, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా అధికారం హస్తగతం చేసుకొని పరిపాలిస్తూ ఉండడం జరిగింది· ఈ పరిణామాలన్నీ ఈ రాష్ట్ర ప్రజల యొక్క చైతన్య పూర్వకమ్మైన, ఆర్థిక సాంఘిక మార్పుల గురించి సాగే ఉద్యమంలో పోరాటంలో భాగంగానే అని మేము భావిస్తున్నాము· వీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరి అధికారము శాశ్వతము కాదనీ, శాశ్వతమనే దృష్టితో ప్రజల సమస్యలను మర్చిపోయినట్లయితే అతి త్వరలో మళ్ళీ ప్రజలు సమాధానం చెప్పే పరిస్థితి వస్తుంది· కాబట్టి ప్రజాస్వామ్యం యొక్క అంతర్లీనంగా ఉన్న అభ్యుదయ భావాలు, త్వేవమ్మైన మార్పుల గురించి సాగే పోరాటాన్ని, మనం చేసిన వాగ్దానాలను త్వరగా అమలుపరచి విజయం సాధించి ప్రజా జీవితాన్ని బాగు చేసే ప్రక్రియలో మనమంతా క్రింది నుంచి పై వరకు భాగస్వాములమ్మైతే చేసిన వాగ్దానాలను అమలుపరచినవారం అవుతాము· ఈ దేశం యొక్క అభ్యదయాన్ని సాధించగలుగుతాము· ఇంచాక శ్రీ గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ, యువకుడు, యువకుడు అని ముఖ్యమంత్రిగార్ని సంభోధించారు· నిజంగానే ఆయన యువకుడు· ఎవరెంత చేసినప్పటికీ, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారు, జాతీయోద్యమంలో పాల్గొన్నవారు, వారి కోవకు చెందిన వారు వారందరినీ మూస్తూ ఉంటే ఇటీవల కాలంలో కొంత గందరగోళము పడవలసి వచ్చింది· ఏమిటి ఈ జాతీయోద్యమ స్ఫూర్తి పోయి, దేశ ప్రజల కోరికలు పూర్తిగా మరచి పోయి గందరగోళ రాజకీయాలకు దారి తేస్తున్నాయా? ఏ పార్టీ వారు అన్న దానికి,

చర్చలోకి వోను. ఈ అయోమయ స్థితి నుండి ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని, బాగుచేసే పరిస్థితి ఎట్లా? అనుకొంటూ ఉంటే ఈ యువకుడు అనబడేటటువంటి చంద్రబాబునాయుడు అనేకానేక సమస్యల పట్ల స్పందన కలిగి, ప్రజా జీవితంలో సన్నిహిత సంబంధం కలిగి ఒక కార్యకర్తగా రేయింబవళ్లు శ్రమించి ఈ రాష్ట్రాన్ని బాగుచేద్దాం, సమస్యలు పరిష్కరిద్దాం మన్న సదుద్దేశ్యంతో కృషి చేస్తున్నాడు. దానికి నేను చాలా స్పష్టంగా నా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

6.40 | ఆయన పట్టుదలతో, ఈ పోరాటంలో దీక్షతో శాసనసభ్యుల సహకారాన్ని సా. | పొందుతూ సమస్యల పరిష్కారానికి పాటుపడాలనే వారు. ప్రజాస్వామ్యానికీ మించింది లేదు. ఎవరు ఎంత పెద్దవారనుకున్నా ప్రజాస్వామ్యం ముందు తక్కువగానే వుంటారు. ఈ విషయాన్ని ఎప్పుడెప్పుడైతే గమనిస్తామో, మారుతున్న విధానాలకనుగుణంగా మనం ప్రవర్తిస్తామో అప్పుడు ప్రజాస్వామ్యం మనవి తప్పకుండా మన్నిస్తుంది. మన్ననలను యిస్తుంది. మార్గదర్శకత్వం చూపుతుంది. మనకు వెలుతురునిస్తుంది. అప్పుడు మనం తప్పకుండా జీవితంలో విజయం పొందగలుగుతాము. కనుక ఈ విషయాలను గమనించి చంద్రబాబునాయుడుగారు వారి ప్రభుత్వాన్ని బాధ్యతతో, ఉత్సాహంతో ఉత్సాహంతో నడుపవలసిందిగా కోరుతున్నాను. ఇది నేను ఆయనను సమర్థించడం కాదు. చక్కగా ఆయన తన ప్రభుత్వ రథాన్ని నడపాలని కోరుతున్నాను. యావత్భారత దేశ ఆర్థిక స్థితినీ, ప్రపంచ ఆర్థిక స్థితిగతులను చూస్తే వెనుకబడి వుంది. అయితే ప్రపంచంలో వున్న మేధావులతో పోల్చి చూసిననట్లయితే మనకున్న మేధావులు ఎక్కువగా వున్నారు, భారత దేశం 3వ స్థానంలో వుంది. శాస్త్రికారులు, మేధావులు ఎక్కువగా వున్నారు, భారతదేశం 3వ స్థానంలో వుంది. శాస్త్రికారులు, మేధావులు ఎక్కువగా వున్నా ప్రస్తుత ఆర్థిక వ్యవహారాలలో ప్రపంచంలో 6వ దేశంగా వుంది. కానీ పేదరికంలో చూస్తే వివరి నుంచి 3వ దేశంగా మన దేశం వుంది. ప్రపంచంలో మొత్తం 160 దేశాలుంటే అందులో భారతదేశం క్రింద నుంచి 3వ దేశం. బ్రెజిల్, చైనా, పాకిస్తాన్‌ల కన్నా మన దేశం పేదరికంలో వెనుక బడే వుంది. వివరకు బంగ్లాదేశ్‌కన్నా కూడా. కనుక జనాభా, భూమి, మేధావులు, ఎకనామిక్ యాక్టివిటీ వున్నంత మాత్రాన మనం శ్రీమంతులం కాదు. 1995-96 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 90 కోట్లు వున్నప్పుడు, అందులో 10 కోట్ల మంది అప్పర్ మిడిల్ క్లాస్, భూస్వాములు, పెట్టుబడిదారులు వున్నారు. దాదాపు 75 కోట్లు అంతకంటే తక్కువలోనూ, వ్యవసాయ కార్మికులు, రైతాంగం, చేతివృత్తుల వారు వున్నారు. అంతా భోజనం చేయగలగడం అన్నది పేదరికం లేకపోవడం కాదు. జీవితానికి యింకా అనేకావసరాలున్నాయి. విద్య, వైద్యం, ఆరోగ్యం, గృహం ముఖ్యావసరాలు. వీటన్నిటికీ ఆర్థిక వనరులు ఎంతో అవసరం. ఇందుకోసం ఎవరి బ్రతుకు వారు బ్రతకడం కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆర్థిక పునరుజ్జీవనం కోసం అవసరమైన వనరుల సమీకరణ, కార్యక్రమాల రూపకల్పన, అందుకు అవసరమైన ప్రజాశక్తిని ఆకర్షించడం జరగాలి. ఆ విధంగా రాష్ట్రాభివృద్ధిని సాధించాలి. ప్రభుత్వం అంటే మంత్రులు, శాసనసభ్యుల చేతులలో వుండేది కాదు. అధికారుల చేతికి ప్రభుత్వాన్ని

అప్పు చెప్పి, బ్యూరోక్రాటిక్స్‌లా కాలక్షేపం చేశాం. 48 సంవత్సరాలుగా అలా సాగింది. కనుక అప్రజాస్వామికంగా మారిన ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించలేదు. పేదరికాన్ని నిర్మూలించలేకపోయింది. కనుక ఈ విషయాలను గమనించి ఆర్థిక వనరుల సేకరణచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి వాటిని సద్వినియోగం చేయాల్సి వుంది.

వ్యవసాయ రంగంలోనూ, కుటీర పరిశ్రమలు, భారీ పరిశ్రమలు అన్ని రంగాల లోనూ వేగంగా, అనివేగంగా ముందకు పోయే ఆలోచనలు చేసి సాధించగలిగే శాసన సభ్యుల మంత్రివర్గం, ప్రతిపక్షాలూ కావాలి. వీరంతా కల్సి ఏకోన్ముఖంగా కృషి చేయాలి.

ఇక బడ్జెటు సంగతి చూసినట్లయితే, మన రాష్ట్రం యొక్క ఆదాయం 14,349.19 లక్షల రూపాయలు వుంది. డెట్స్ గానీ, రెవిన్యూ రెసిప్ట్సుగానీ డిపాజిట్స్ గానీ మొత్తం ఖర్చు 14,349.19 లక్షల రూపాయల రెవిన్యూ, అయితే యిందులో 12,266.50 లక్షల రూపాయలు పెట్టుబడి ఖాతా మీద ఖర్చు, ఆ తరువాత లోన్స్ అడ్వాన్సులు 11,420.35 లక్షల రూపాయలు అంటే ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా వుంది. లాంఛనంగా ఈ సంవత్సరం 5 లక్షల రూపాయలు సర్‌ప్లస్ వుంది. లెక్క మ్నెనస్‌తో, అంటే బ్యాలెన్స్ మ్నెనస్ 158.70 లక్షల 82 వేల రూపాయలు. ఈ సంవత్సరాంతానికి 158,65,79 వేల రూపాయలతో యిది అంతం అవుతున్నది. ఇంకా డెఫిసిట్ బడ్జెట్ అలాగే వుంది. ఒక విధంగా యిది అంకెల గారడీ. గత సంవత్సరం ఎంత మ్నెనస్‌లో వున్నామో, ఈ సంవత్సరం అంతంలో కూడా అంతే మ్నెనస్‌లో ఉండేలా ఏదో అలా ఎడ్జస్ట్ చేశారు. ఇంకా డీటేల్డ్ బడ్జెటు కేంద్రంనుంచి వచ్చే ఆదాయం, మన ఆదాయం యింకా పూర్తి కాలేదు. అయితే యిది ఏదో బడ్జెటు వుండటంతప్ప సంతృప్తికరంగా ఏమీలేదు. ప్రస్తుతం రెవిన్యూ డెఫిసిట్ 302 కోట్ల 29 లక్షల 95 వేల రూపాయలు. దీనిని గురించి మనం చర్చించాము. మామూలుగా రెవిన్యూ ఆదాయంలో ఖర్చు పోను మిగులు వుండాలి. అప్పుడే ప్యాకెట్స్‌లకు, పరిశ్రమలకు ఖర్చు చేయగలుగుతాము. అభివృద్ధి కార్యక్రమాలకు, సేద్య, వైద్యం ఆరోగ్యాలకు ఖర్చు పెట్టగలుగుతాము. ఆదాయాన్ని మించిన ఖర్చు, ఆదాయాన్ని జమచేయడానికే సరిపోతున్నది. ఈ విధంగానే కాంగ్రెసు ప్రభుత్వం 5 ఏళ్ళ పాలనలోనూ, శ్రీ ఎన్.టి.ఆర్. పాలనలోనూ వరుసగా వస్తున్నది. మనం ముందుకు పోవడం లేదు. రెడిన్యూ డెఫిసిట్ లేకుండా సర్‌ప్లస్‌లో వుంటే, అదీ ఏ 500 కోట్లో, 1000, 2000 కోట్ల రూపాయలు ఎక్కువ వున్నట్లయితే వాటిని ఆకర్షించేందుకు అనేక పెట్టుబడి ఖాతాలనుంచి డబ్బు వస్తుంది. అనేకమంది ఋణాల్ను కూడా యిస్తారు. కేంద్రం యిస్తుంది. అలా మన ఆదాయాన్ని పెంచుకోవచ్చు. సమస్య వుండదు. ప్రస్తుతం వున్న దానితో ఏదో బండి నడుస్తోంది. సమస్యలు అలాగే వుంటాయి. ఈ విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా నేను మనవిచేస్తున్నాను.

6.50 సా. ఈ ఎక్సపెండిచర్‌లో 12,266.50 లక్షల రూపాయలు రెవిన్యూ ఖాతా ఖర్చు అవుతూవుంటే మన బడ్జెటు దయనీయ స్థితిలో ఉంది. రెవిన్యూ ఖాతా అంటే ఖర్చు పెట్టవచ్చు దానివల్ల పునరుత్పత్తి కాదు. టీచర్లు వంటి వారి జీతాలకు ఉపయోగం పెట్టవచ్చు దానివల్ల పునరుత్పత్తి కాదు. టీచర్లు వంటి వారి జీతాలకు ఉపయోగంగా ఉంటుంది; కాని పెట్టుబడి ఖాతాకు పునరుత్పత్తి కాదు. 12,266.50 లక్షల రూపాయలు రెవిన్యూ ఖాతా మీద ఖర్చు పెడుతూఉంటే కేవలం 940.24 కోట్ల రూపాయలు మాత్రమే కొత్తగా పెట్టుబడి ఖాతా మీద ఖర్చుపెడుతున్నాము. ఎన్ని రెట్లు అంటే పెట్టుబడి ఖాతా ఖర్చుకి, రెవిన్యూ ఖాతాకి 10 రెట్లు తేడా ఉన్నది. పెట్టుబడి అభివృద్ధి తేడాలు. ఇంతా తేడా ఉండడమా? పాశ్చాత్యదేశాల చరిత్ర, వివరికి చైనా చరిత్ర మాస్ట్రాన్నాము. అది ప్రత్యేక స్వాతంత్ర్యం పొందిన దేశం. పెట్టుబడి ఖాతా మీద ఖర్చు, రెవిన్యూ మీద అంటే ఎట్టి పరిస్థితిలో సగానికి మించే ఉంటుంది. సగం కంటే మింపే 70, 75 శాతం ఇవాళ పెట్టుబడి ఖాతా మనం రాష్ట్రంలో రెవిన్యూ ఖాతా కంటే 110 పంటు 112 వంతుకు వచ్చేసింది. ఇది దయనీయమైన పరిస్థితి. కార్యక్రమాలు చేస్తూపోవాలి ఏ రాజకీయ కార్యక్రమాన్ని ముందు పెట్టుకోలేము. రాజకీయాల గురించి చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడుగారు శంఖుస్థాపనలు చేస్తున్నారని చెప్పుకోవచ్చు. ఎవరికి అధికారం వస్తే వారు ఉన్న పరిస్థితులలో పరిమితమైన ఆర్థిక పరిస్థితులలో చేయగల్గిన కార్యక్రమాల చొరవతో చేస్తారు. తరువాత ఎకనమిక్ ఎడ్జస్ట్‌మెంటు అయిపోతుంది. ఎవరు శంఖుస్థాపనలు చేసినా ఫైనాన్సు మాత్రం దేనిలెక్క దానికే పెడతారు. దీనికి వచ్చేటప్పటికి మళ్ళీ సున్నాకు సున్నా, మళ్ళీకు మళ్ళీ; క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లేదు కాబట్టి ఇంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీలులేదు అంటారు. ఈ పరిస్థితిని మనం మార్చుకోకతప్పదు. దీనిని మనం దృష్టిలోపెట్టుకోవాలి. ఇవాళ చంద్రబాబునాయుడు శంఖుస్థాపనలు గురించి మా మిత్రులు వెంకటరెడ్డిగారు చెప్పారు అన్నీ లెక్కపెడితే 711 కోట్ల రూపాయలు చిన్న మొత్తమే కాదు పెద్ద మొత్తమే; కాని ఇవి అన్నీ ఏదో కొత్తగా పూహించిన ప్రాజెక్టుల కొరకు కాదు అన్నీ ఉన్న ప్రాజక్టులే. యూత్ స్కీమ్, మాన్‌పవర్ వెల్ఫేర్ స్కీం, రూరల్ రోడ్స్, అడిషనల్ హౌసెస్ అన్నారు 46 కోట్లు, ఫ్లడ్ ఓవర్సుకు 36 కోట్లు రూపాయలు, పులిచింతలకు 25 కోట్ల రూపాయలు, ఎస్.ఆర్.ఎస్.టి.కి 25 కోట్ల రూపాయలు, గాలేరు నగరి, ప్రాజెక్టు, గండికోట రిజర్వాయర్ ప్రాజెక్టుకు 50 కోట్ల రూపాయలు, హంద్రీ నీవాకు 40 కోట్ల రూపాయలు పెట్టారు శంఖుస్థాపన చేశారు. నిజంగా ఖర్చు పెడతారా? ఖర్చు పెట్టడానికి 25 కోట్ల రూపాయలు సరిపోతుందా? ఈ 25 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టులు వస్తాయా? ఈ 25 కోట్ల రూపాయలు చొప్పున లెక్కవేస్తే ఈ ప్రాజెక్టులకు 1000, 1200, 1600 కోట్ల రూపాయలు కావాలి ప్రతి సంవత్సరం 10, 15, 20 శాతం ఇన్‌ఫ్లేషన్ పెరుగుతుంది. చంద్రబాబునాయుడుగారు శంకుస్థాపనలు చేసి మిమ్మలను, మమ్మలను సంతోషపెట్టి 40, 50 కోట్ల రూపాయలు కేటాయించారని సంతోషంగా చెప్పుకొంటున్నాము. 100 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే ఎన్ని సంవత్సరాలు అయినా ఈ ప్రాజెక్టులు పూర్తికావు; కావని ఈ సత్యం అయనకు తెలుసు. దీనికొరకు మనం అంతా సమిష్టిగా లేకపోతే ముందు అడుగువేసి 25, 35, 55 కోట్లు కాదు

ఎంత కోట్లు, వెయ్యి కోట్లు రూపాయలు ఎక్కడనుంచి అయినా సంపాదించి ఏమైనాచేసి ఈ ప్రాజెక్టులు పూర్తిచేస్తే సంతోషం ఉంటే తప్పు వీటికి పరిష్కారం కాదు· అందుకొరకే ఇవాళ ఇవి అన్నీ ప్రత్యేకించి మనం గమనించాలని మనవిచేస్తున్నాను· ఇవాళ స్టేట్ ప్లాన్ అవుట్‌లే 2724·80 లక్షలు ఇందులో కూడా రెవిన్యూ ఖాతా బడ్జెట్ మొత్తం పోతుంది కేవలం 940 కోట్లు రూపాయలు మాత్రమే కాపిటల్ ఖాతా క్రింద ఖర్చు పెడుతున్నాము· ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఈ రాష్ట్ర బడ్జెట్‌లో వనరులను పెంచుకోవలసిన అవసరం ఉన్నది· గత సంవత్సరం చంద్రబాబునాయుడుగారు ప్లానింగ్ కమీషనర్‌గా ఉన్నారు· ఒకటి జ్ఞాపకం చేస్తున్నాను· కేంద్ర ప్రభుత్వం 750 కోట్ల రూపాయలు ఇచ్చింది, వచ్చిందని చిప్పి వెంకటరెడ్డిగారు చెప్పారు· మీరు పొరపడుతున్నారు· 750 కోట్ల రూపాయలు 10వ ప్లానాన్ను కమీషన్ వారు ఇచ్చింది· ప్రభుత్వ ఖాతా క్రిందకు రాదు ఏదో కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నది సవరించుకోండి అర్థంచేసుకోండి అని చెబితే అది ఏమీ లేదు అని చెప్పి పెద్ద వారు చిన్న వారు ఇద్దరూ మరీ మరీ చెప్పారు· చెవులారా వినాము కళ్లారా చూశాము అన్నారు· తరువాత 6 నెలల లోపలే అది బయటపడింది· తమరు అధ్యక్షులుగా ఉన్నారు· ఈ ఆర్థిక సమస్యలు చాలా క్లిష్టమైనవి కఠోరమైన సత్యాలు గారడి చేసి మార్చజాలము· తప్పకుండా ఎదిరించక తప్పదు అధిజరగదు· ప్లాన్ కుదించాము ఇప్పుడు పెద్ద ఇబ్బందిలో పడ్డాము అనుకొంటున్నాము· ఏమీ లేదని నావరకు నేను అనుకొన్నాను· మీరు అనుకొన్నది వచ్చింది అంటున్నారు· వచ్చింది అనుకొన్నది పోయింది అంతేకాని· మన పేదరికం అట్లాగే ఉంది· మన పెట్టుబడి ఖాతా అట్లాగే ఉంది· రెవిన్యూ ఖాతా వచ్చేది అట్లాగే ఉంది· వూహించినది వచ్చింది మళ్లీ పోయింది అనుకొంటున్నాము తప్ప కొత్త విషయం ఏమీ కాదు· ఏమైనప్పటికి ఇలాంటివి జరుగుతూ ఉంటాయి· అంతర్జాతీయ అనుభవంతో చెబుతున్నాను· మన్మోహన్‌సింగ్‌గారు రోజు చెబుతున్నారు, మనం చెబుతున్నాము· ఎన ఆర్థిక ఖాతా కోరుతుంది ఏమిటంటే వనరులు యొక్క సమీకరణ లేకపోతే అడిషనల్ రిసోర్సెస్ లేకపోతే ఇంకా రాష్ట్రాభివృద్ధి జరగదు· మన మందరం చర్చిస్తాము చాలా ముఖ్యమైన విషయాలు· మన రాష్ట్రంలో సేల్స్ ట్యాక్స్ ప్రధానమైన ఆదాయం· 5,249 కోట్ల రూపాయలు పెట్టుబడి ఈ సంవత్సరం బడ్జెట్‌లో 2,100 కోట్ల రూపాయలు అదనంగా వనరులు సమీకరిస్తామని చెప్పారు· మీరు 2 వేల కోట్ల రూపాయలు సేల్స్ ట్యాక్స్ అదనంగా వసూలు చేయవచ్చు· చేసే ఆస్కారం ఉంది· వ్యాపారస్థులు ఉన్నారు· పన్నులు ఎగవేత విపరీతంగా సాగుతూ ఉంది· దానికి ఏ సిస్టమ్స్ పూరుస్తారో, లేకపోతే పగడ్బందీగా వసూలుచేస్తారో ఏదైనా చేయండి· ప్రభుత్వం మీద సేల్స్ ట్యాక్స్ పద్దులో తప్పనిసరిగా ఆదాయాన్ని పెంచుకోవచ్చు· మీరు 2,100 కోట్ల రూపాయలు పెంచుతామని ప్లాన్ వేశారు· ఇప్పటి ఆదాయానికి సంబంధించి 1995–96 లో 4,187 కోట్ల రూపాయలు సంపాదించే ఆస్కారం ఉందనీ చెబుతున్నారు· 935 కోట్ల రూపాయలు అదనంగా సంపాదించే అవకాశం ఉందని చెప్పారు· నాకు ఏమీ అభ్యంతరం లేదు చాలా చక్కని ఆలోచన అని మనవిచేస్తున్నాను· దాదాపు వెయ్యి, రెండు వేల కోట్ల రూపాయలు సేల్స్ ట్యాక్స్‌లో అదనపు ఆదాయం సంపాదించేటటువంటి ధనం అక్కడ ఉంది· నేను ఇక్కడ మాట్లాడుతూ ఉంటే సేల్స్ ట్యాక్స్ వాళ్లమీదకి ప్రభుత్వాన్ని ఉసిగొల్పుతున్నారు·

అంటే అర్థం లేదు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే ఈ రాష్ట్రాభివృద్ధి కావాలంటే ప్రాథమిక సౌకర్యాలు ప్రజలకు పూర్తి కావాలంటే ప్రధానమైన వనరు సేల్సుట్యాక్స్ అంటే. సేల్సు ట్యాక్స్ ఆఫీసరు వెళ్ళగానే వ్యాపారస్థులు మీ ఎసస్‌మెంటు ఎంత అంటే, ఏ ఎసెస్‌మెంటు సర్, మీరు ఎంత వేసుకొంటారో వేసుకోండి అదనంగా వేసేది మాత్రం ప్రభుత్వానికి ఎందుకు ఇస్తారు; ప్రభుత్వానికి ఒకవంతు, ఇస్తే ఒకవంతు తమరు భోజనం చేయండి. ఒక వంతు మాకు మిగల్చండి, ఈ విధంగా ప్రాక్టీస్ నడుస్తుంది; ఇది అందరు వ్యాపారస్థులు చేస్తున్నారని కాదు పెద్ద పెద్ద వాళ్ళు చేస్తున్నారు, ఎవరైనా వర్తకుడు చేయకపోతే మన అధికారులు వెళ్ళి బుద్ధి జ్ఞానం వాళ్ళకి నేర్పుతున్నారు. కాబట్టి ఇంకా 4, 5 వేల కోట్ల రూపాయలు సేల్సు ట్యాక్సు వచ్చే అవకాశం వుంది. కనీసం మీరు 938 కోట్లు రూపాయలు సేకరిస్తామంటున్నారు; దీనిని రెట్టింపు చేయండి చేయడానికి ప్రయత్నం చేయండి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది యంత్రాంగాన్ని స్ట్రీమ్‌లైన్ చేయండి; మరో మార్గం లేదు; సేల్సు ట్యాక్స్ వదిలి పెట్టిన తరువాత, వనరులు వదలి పెట్టిన తరువాత ఎవరి మీద పన్నులు వేస్తారు? పేద వాళ్ళ మీద పన్నులు వేస్తారా? సేల్సు టాక్సుకొరకు తప్పనిసరిగా ప్రయత్నం చేయండి అవసరమైన వ్యవస్థాపూర్వకమైన మార్పులుకూడా చేయండి అని చెప్పి మనవిచేస్తున్నాను. ఈ సేల్సు ట్యాక్స్‌లో పెద్ద పొరపాట్లు ఏమి జరుగుతున్నాయి అంటే, ఎగ్జమ్షన్సులో లిమిట్ లేదు. బాగా విపరీతంగా అమలుపరచడం, ఇంకా అనేకమందికి ఎగ్జమ్ప్షన్సు ఇస్తున్నారు కొంతమందికి లేవీ వేసి 7:00 అక్కరలేదని చెపుతున్నారు, కొంతమంది మీద తక్కువ వేస్తున్నారు. రేట్ ఆఫ్ రా. టాక్సెస్ స్లాబ్ ప్రకారం ఫిక్స్ చేయవలసి వస్తే తక్కువ వేస్తున్నారు. టర్నోవర్ తక్కువగా చూపిస్తున్నారు; పెనాల్టీస్ వేయడం లేదు; లెక్కలకు పోవడములో జమలు, ఖర్చులలో తపు చేస్తున్నారు, అన్నీ తప్పులే; ఇవన్నీ కొన్ని మన కంపోట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రకటించిన ఆడిట్ రిపోర్టులు బయట పెట్టే కొన్ని పద్ధతులు ఇవి ఇవన్నీ మనము ఎందుకు స్ట్రీమ్‌లైన్ చేయకూడదు? ఇవన్నీ చేస్తే అదనపు ఆదాయం వస్తుంది. నేను నూటిగా మనవిచేస్తున్నాను. సేల్స్‌టాక్స్ పెద్ద పద్దును మీరు పెంచండి, తప్పకుండా మన రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని మనవిచేస్తున్నాను. మిగతా పద్దులు మీరు పెంచితే అంతా కలిస్తే – రూ. 2 వేల కోట్లు అన్నారు, నేను చెప్పిన దాని ప్రకారం రూ 3 వేల కోట్లు చేసే అవకాశం ఉంది. ప్రత్యేకించి ఆలోచించాలని కోరుతున్నాను తరువాత మీకు తెలుసు. సెంటర్ – స్టేట్స్ షేరింగ్ టాక్సెస్. 1995-96 ఎస్టిమేట్‌లో రూ 750.13 కోట్లు, తరువాత 1995-96 లో రూ. 952.80 కోట్లు, 1996-97 లో రూ. 1066 కోట్లు అంచనా వేస్తున్నారు. అందులో ఏమీ పొరపాటు లేదు. ఇంతకంటె మించి వచ్చే అవకాశం ఉంది; వారి ప్రపోర్షన్‌ను బట్టి వారి లెక్క ప్రకారం చేశారు. కాని ఇక్కడ మనవిచేస్తున్నాను స్టేట్స్-సెంటర్ యొక్క రిలేషన్స్‌ను, ముఖ్యంగా ఆర్థిక రిలేషన్స్‌లో అనేక రిలేషన్స్ ఉన్నాయి. నీటివనరుల సమస్యలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం యొక్క అడ్మినిస్ట్రేషన్ ఉంది. డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చాలా ఉన్నాయి. కాని ఆర్థిక వనరుల విషయములో మనది ఫెడరల్ రాజ్యాంగము. ఫెడరల్ రాజ్యాంగములో యూనిటరీ సద్ధతి, రెండూ ఉన్నాయి; కాని, దురదృష్టవశాత్తు మన రాష్ట్రాలలో ఉన్న అభిప్రాయ బేధాల వల్ల

సెంటరే సర్వంసహాధికారాలు కేంద్రీకరించుకోవడంవల్ల యూనిటరీ అస్పెక్ట్ అనేది ప్రధానంగా పైకి వచ్చేసింది. ఫెడరల్ అస్పెక్ట్ మరుగున పడిపోతూ ఉంది. రాష్ట్రాలకు అధికారాలు కావాలి, రాష్ట్రాలకు పనరులు కావాలి, రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి కావాలి. అధికారాలు నిర్ణయించే విషయములో రాష్ట్రాలకు అధికారాలు ఎక్కువగా ఉండాలి అనేటటువంటి ఫెడరల్ భావంలో ఉన్నటువంటి ప్రత్యేకతను ఈ 45 సంవత్సరాలనుంచి పూర్తిగా కుదించడం జరిగింది. ఫెడరల్ అనేది లాంఛనప్రాయం అయిపోయింది. యూనిటరీ ప్రభుత్వం అనేది సెంట్రల్ పాయింట్ అయిపోయింది. అయితే భారత దేశములో అన్ని రాష్ట్రాలు అనుభవిస్తూ ఉన్నాయి. మన రాష్ట్రమే కాదు. అన్ని రాష్ట్రాలు గుర్తిస్తున్నాయి. దీనిని వెంటనే సంస్కరించాలని ఏనాడో సర్కారియా కమీషన్ పెడితే సర్కారియా కమిషన్ స్పష్టమైన రిపోర్టు ఇస్తే 10, 12 ఏళ్ల నుంచి దానిని మూలకి పడేసి, ఇప్పటికి కూడా దాని అతీగతీ లేకుండా, సర్కారియా కమీషన్ రిపోర్టు రాగానే ఏమి ఉంది, దానిలో ఉన్నటువంటి అంశాల పైన వేరువేరు ఓట్లు చేయాలి, అవసరం అయితే రాజ్యాంగ సవరణ చేయాలి, వేని రాష్ట్రాలకు అధికారం కేటాయించాలి. అధ్యక్షా, ఈనాడు మనము కేంద్రమునుంచి తీసికొనే టటువంటి రూ. 700 కోట్లు, రూ. 800 కోట్లు, మీగతావి అన్నీ అప్పులే. ప్లాన్‌కి ఇచ్చేటటువంటి రూ. 2 వేల కోట్లు, రూ. 1500 కోట్లు ఇస్తున్నారే అది అంతా అప్పే. అందులో 75 శాతం అప్పే. మళ్లీ మనకు కొంత గ్యారంట్ పోతే మనమంతా మళ్లీ వడ్డీలతో సహా తిరిగి చెల్లించవలసిందే. కాబట్టి, మనకు వచ్చే షేర్ ఇన్ టాక్సెస్ అది చాలా పరిమితముగా ఉంది. ఈవేళ రూ. 1200 కోట్లు, రూ. 1300 కోట్లు, రూ. 1400 కోట్లు బడ్జెట్‌లో దాని పాత్ర ఈ టాక్సెస్‌లో మనకు రావలసిన రియల్ బాధ్యత రూ. 2 వేల కోట్లకు మించి లేదు. సర్కారియా కమీషన్ రిపోర్టు ఆలోచిస్తే – రాష్ట్రాలకు కేంద్రము నుంచి ఇచ్చేటటువంటివి ఈవేళ 26 శాతం మాత్రమే, మన రాష్ట్రాలకు వస్తుంది. 75 శాతం సెంట్రల్ రెవిన్యూలో సెంట్రల్ పన్నులలోంచే రాష్ట్రాలకు పంపిణీ చేస్తున్నారు. సర్కారియా కమీషన్ రిపోర్టు ప్రకారం ఈ ఆదాయం 26 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని ఉంది. 50 శాతం అనేకనేక పన్నులలోంచి మనకు వస్తే, ఇన్‌కమ్‌టాక్స్, సెంట్రల్ ఎక్సయిజ్ డ్యూటీ, అనేక డ్యూటీస్‌లోంచి వస్తే మన రాష్ట్ర ఆదాయం అమాంతముగా రూ. 2 వేల కోట్లు పెరుగుతుంది. మరి మన పన్నుల సమీకృతం ద్వారా వెయ్యి కోట్లు లేక రెండు వేల కోట్లు, మనము కష్టపడితే కేంద్రము నుంచి వచ్చే రెండు వేల కోట్లు కాకుండా మరొక రెండు వేల కోట్లు, మూడు వేల కోట్లు వస్తే మన ఆర్థిక, రెవిన్యూ ఇన్‌కమ్‌లో నాలుగైదు వేల కోట్లు మార్పు వస్తే, సెంటర్ డబ్బు ఇచ్చినట్లయితే ఇంకొక పది వేల కోట్ల పనరులు సంపాదించుకోవచ్చు. అనేక పద్ధతులు ఉన్నాయి, ప్రపంచమే మారుతుంది. అందుకొరకు సర్కారియా కమీషన్ రిపోర్టును ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా అమలుపరచాలి. సరే, ఇప్పుడు పార్లమెంటు అయిపోయింది, కొత్త పార్లమెంటు రాబోతూ ఉంది. కొత్త పార్లమెంటు తరువాత వచ్చే కొత్త ప్రభుత్వం, ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా ఈ దేశం యొక్క మౌలికమైన సమస్య, ప్రధానమైన సమస్య, రాష్ట్రాలు-కేంద్రం సంబంధాలలో మార్పు రావలసినది, ముఖ్యంగా ఆర్థిక వనరుల సమీకరణలో, సమీకృతములో ఎక్కువ వాటా ఇచ్చే సమస్య, 26 శాతం నుంచి 50 శాతానికి

పెంచవలసిన సమస్య, ఇది ఏ మాత్రం విస్మరించడానికి వీలులేదు. అప్పుడు మన ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది కాబట్టి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఈ సిద్ధాంతాన్ని, ఈ సూత్రాన్ని గుర్తెరిగి అమలుపరిచే పార్టీలు అధికారానికి వస్తాయని, వారే దీనిని గమనించి అమలుపరుస్తారనే విశ్వాసం వెలిబుచ్చక తప్పదు. కాబట్టి, కేంద్ర-రాష్ట్రాల సంబంధాలలో ఈ మార్పు వచ్చిన నాడు ఈ దేశములో రాష్ట్రాలకు ప్రాజక్టుల విషయములో కాని, అనేకనేక విషయాలలో స్వతంత్ర అధికారం ఉంటుంది. రెండవది, అప్పులు సమీకరించడం అంటే – అమ్మ పెట్టా పెట్టదు అడుక్కు తినానివ్వదని చెప్పినట్లుగా ఈ కేంద్రీకృతమైన పద్ధతి ఉంది. అందుకే ఈ కేంద్రము. అన్నిటిని అడ్డుకొని పరిమితము చేయడానికి, హోర్డ్రాన్లాన్ని చంపివేయడానికి అప్పు తేసుకుంటే, విదేశాలనుంచి అప్పు తీసుకుంటే మన దగ్గరకు వచ్చేది 75 శాతం, 25 శాతం కేంద్రము వారు పుచ్చుకుంటారు. 75 శాతం అనేకనేక పెరవీలు చేస్తే, అనేక ప్రయత్నాలుచేస్తే, కష్టపడితే ఇస్తున్నారు. మొదలు అనుమతి ఇవ్వరు. నా కళ్లతోచూశాను. విదేశీ అప్పులు ఇచ్చేవారు వస్తే మనదేశంయొక్క బ్యూరోక్రాట్స్ కొంతమంది, కేంద్రప్రభుత్వంవారుకూడా చెపుతున్నారు. అయ్యా ఈ దేశానికి ఎందుకువచ్చారు మీరు, మీ అప్పులు తీసుకుని ఉపయోగించే ప్రభుత్వాలు కావు ఇవి. వడ్డీ సంగతి దేవుడెరుగు అసలు కూడా ఇవ్వరు అని మన నాయకులు, మన ఆర్థిక ముఖ్యులు నిరుత్సాహపరిచే వారు ఉన్నారు. ఇంక దేశం బాగుపడే సమస్య ఏమిటి? నాయకత్వానికి పట్టింపు లేదు, బ్యూరోక్రాటిక్స్‌కి అసలు అవసరమే లేదు. ఎట్లాగ నడుస్తోంది ఈ ప్రభుత్వ అంటే ఆశ్చర్యముగా ఉంది. వారు కాదనగా, వీరు కాదనగా దయతో వాడు, వీడు డబ్బులు ఇస్తే, పన్నులు ఇస్తే అలా జరుగుతూ ఉంది తప్ప నిజంగా ఈ ఉన్న పరిస్థితులలో కూడా వనరులను సమీకరించి పకడ్బందీగా నడిపిస్తాము, పట్టుదలతో పని చేస్తే చాలా మార్పులు వస్తాయి. అందుకని నేను మనవిచేశాను మొదటిలోనే. ఈ ప్రభుత్వం, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఉన్న పరిస్థితులలో సాధ్యమైనంత సమీకరణ చేసి కేంద్రముతో పోరాడి ప్రజల సహకారం తీసుకొని, పన్నుల ఎగవేత వారితో పోరాడి బ్యూరోక్రసీని కదలించి, పరిస్థితులను కదలించి, ఇంత పాడావిడి చేస్తే తప్పనిసరిగా ఉన్న పరిస్థితులలోనే అనేకనేక మార్పులు సాధించుకోవచ్చు.

వరుసగా ప్రణాళికలో పెట్టిన వివరాలు, ముఖ్యమంత్రిగారు ప్రకటించినవి రూ. 711 కోట్లు కావచ్చు కాని రూ. 2,724.80 కోట్లు ఏన్యుయల్ ప్లాన్ ఉంది. ప్లాన్‌లో కొంత వేరే ఖాతాకు ఖర్చు అవుతుంది. కాని నేను మనవిచేసినట్లుగా రూ. 600 కోట్లు ఇరిగేషన్‌కు, రూ. 950 కోట్లు పవర్‌కు, రూ. 115 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు, రూ. 350 కోట్లు రూరల్ డెవలప్‌మెంట్‌కు, రూ. 145 కోట్లు ఎడ్యుకేషన్‌కి – ఏమిటి ఎడ్యుకేషన్‌కి రూ. 145 కోట్లా? టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి రూ. 14 కోట్లు, చెప్పుకుంటే సిగ్గుపోతుంది. మొత్తం రూ. 159 కోట్లు, ఏ మూలకి సరిపోతుంది? టీచర్స్‌ని పెడతారా? ఇప్పటికే టీచర్స్ లేరని గొడవ సాగుతోంది. అసలు ఎడ్యుకేషన్ ఏడ్పినట్లు ఉంది. విద్యా విధానములో ఏనాడు మార్పు రాలేదు. ఈ వ్యవస్థ డబ్బుతో కూడినటువంటి మార్పులకొరకు పోరాడవలసిన అవసరం ఉంది కాని అనేకనేక విషయాలలో డబ్బుతో ప్రధానముగా నిమిత్తం లేనటువంటి

ఉన్నాయి. ఇప్పుడు ఉన్నటువంటి ఈ బూజుపట్టిన వ్యవస్థను మార్చనట్లయితే మన యొక్క గౌరవం పెగరడమే కాదు మన రాష్ట్రం యొక్క ఆదాయాలు కూడా పెరుగుతాయి. దానితో విద్య, విజ్ఞానం పెరుగుతుంది, పోరాడి సాధించే శక్తి పెరుగుతుంది. ఈ పనికి మాలిన మొకాలే విద్యా విధానాన్ని కేంద్రము మార్చకపోతే, రాష్ట్రం మార్చకపోతే, ఏ ప్రభుత్వానికి పట్టకుంటే 10 ఏళ్లు, 12 ఏళ్లు మీరు ఖర్చుపెట్టి, ఒక్కొక్క విద్యార్థి మీద రూ. 10 వేలు రూ. 50 వేలు ఖర్చుపెట్టి వారందరిని దేనికి తయారుచేస్తున్నారు అంటే తల్లిదండ్రులను తిట్టడానికి, ఉపాధ్యాయులను తిట్టడానికి. నేను విద్యార్థులను నిరశించడం కొరకు, కండెమ్ చేయడం కొరకు కాదు. విద్యలో ఉన్నటువంటి మహత్తు అటువంటిది, ఎవరినీ ఆకర్షించడం లేదు. తల్లిదండ్రులకు భారమైపోతున్నారు, సమాజానికి భారమైపోతున్నారు. ప్రభుత్వాలకు మరీ భారమైపోతున్నారు. ఇంకా ఏముంది, 7:10 అంతా సర్వనాశనమైపోయిందని యువత అరాచకత్వానికి దిగజారే పరిస్థితి వచ్చింది. రా. 12 ఏళ్లు ట్రెయినింగ్ ఇస్తే తనకాళ్ల మీద తాను నిలబడి రోజుకు వంద రూపాయలో, యాభై రూపాయలో సంపాదించుకొని తనకాళ్ల మీద తాను నిలబడే విధంగా మనుషుల్ని తయారుచేయాలి; టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను పెంచాలి. మనం వ్యవసాయ టెక్నాలజీని పెట్టం లేమా? ఈ దేశంలో వ్యవసాయం పెద్ద పరిశ్రమ కాదా? యువకుల్ని ఆకర్షించడానికి వ్యవసాయంకన్నా ఇంకేమైనా పెద్ద పరిశ్రమ ఉందా? యువకులంతా గ్రామాలలోనే పుట్టారు, అక్కడే పెరిగారు. వాస్తవ జీవితంలో మనకు ఎదురవుతున్న సమస్యల్ని, మన అవసరాలనూ అర్థం చేసుకోకుండా, మనకు అవసరమయ్యే రంగాలలో యువతకు ట్రెయినింగ్ ఇవ్వకుండా, వారికి స్వయంఉపాధి కల్పించకుండా, వ్యవసాయాధార పరిశ్రమలు ఏర్పాటుచేయకుండా, వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా అభివృద్ధి చేయకుండా, వ్యవసాయోత్పత్తులను పెంచకుండా పున్నంతవరకూ ఈ దేశం బాగుపడదని నేను శిలాక్షరంగా చెపుతున్నాను. దేశంలో పరిశ్రమలు ఏర్పాటుచేయాలే తప్ప వ్యవసాయంతో ఏమీ లాభంలేదని వెనుకటికి మేమూ అనుకొనేవాళ్లం. అయితే ఇప్పుడు దేశంలోని పరిశ్రమలో సాంకేతిక నైపుణ్యం పెరిగిన తరువాత, సైన్స్ అండ్ టెక్నాలజీ వచ్చిన తరువాత అనేక మంది చేయవలసిన పనిని కొందరితోనే చేయించగలుగుతున్నారు. ఉదాహరణకు బొంబాయిలో 25 వేల మంది పనిచేసే సెంచరీ మిల్స్‌లో ఈనాడు 250 మందే పనిచేస్తున్నారు, మిగతావారంతా తిరిగి గ్రామాలమీద పడ్డారు, ఇదీ ఈనాటి పరిస్థితి. ఇది ఎవరి తప్పూ కాదు, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందింది కాబట్టి పారిశ్రామిక రంగంలో లక్షల మందిని, కోట్ల మందిని ఇమిడ్చుకొనే సమస్య లేదు. ఇక మిగిలింది గ్రామీణ సమస్య, వ్యవసాయం కూడా ఒక పరిశ్రమే. అందువల్ల గ్రామాలపై దృష్టిని కేంద్రీకరించి గ్రామీణ జీవితాన్ని పునరుజ్జీవింపచేయడానికి, పట్టణ వాసులను గ్రామాలవైపు ఆకర్షించడానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఇదివరకు మనం ఏ గ్రామాలలో వున్నామో, తిరిగి మున్ముందు అదే గ్రామాలలో ప్రజానీకం ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో స్వయం కృషిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగించేలా చేయాలంటే, గ్రామాల్ని బాగుచేయాలంటే వ్యవసాయ టెక్నాలజీని మార్చాలి. అందుకు విద్యా విధానంలో కూడా మార్పు రావాలి. ఇది కేంద్రం, రాష్ట్రాలకు సంబంధించిన ఉమ్మడి సబ్జక్ట్ అంటారు. కేంద్రం ఏమిటి? రాష్ట్రం

ఏమిటని అడుగుతున్నాను· రాష్ట్రంలోని పరిస్థితి చూస్తే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నా, తిరిగి ఇప్పుడు మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఇంత సామానోపేతంగా మిలిటెంట్‌గా ఆలోచించే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు వున్నప్పుడు వారు మార్పు తేవాలని తలచుకొంటే అడ్డుకొనేవారు ఎవరని ప్రశ్నిస్తున్నాను· వ్యవసాయరంగంలో నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టి వ్యవసాయాధార పరిశ్రమలను అభివృద్ధిచేసి తద్వారా గ్రామాలను అభివృద్ధిచేసే దృష్టితో విద్యలో మార్పులు రావాలి· నేను అనేక చోట్ల చూశాను, నా నియోజకవర్గంలో కూడా వృత్తి విద్య అభివృద్ధి పేరిట వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టారు· అంతే అందుకు కొనుగోలు చేసిన పరికరాలు మూలపడి ఉన్నాయి, క్లాస్ రూమ్స్ లేవు, వృత్తి విద్యను అభ్యసించిన వారే లేరు· అందువల్ల నేను మనవిచేసేది వృత్తివిద్యా కోర్సుల్ని సక్రమంగా నడిపే ప్రయత్నం చేయాలి· అందువల్ల నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఈ ఎన్నికలు అయిన తరువాత విద్యా విధానంలో యుద్ధ ప్రాతిపదికపై ఆమూలాగ్రమైన సంస్కరణలను తేవాలి· సామ్రాజ్యవాద, దోపిడీ వర్గాల, ఫ్యూడల్ విధానాలకు సంబంధించిన అంశాలను చెప్పే పుస్తకాలు మనకు అవసరం లేదు, అలాంటి పుస్తకాలను పారేవేసి వృత్తి విద్యకు అవసరమయ్యే కోర్సుల్ని ప్రవేశపెట్టేందుకు యుద్ధ ప్రాతిపదికపై విద్యారంగంలో మార్పులు తీసుకురండి· మనందరం కలిసి పనిచేసే ఈ రాష్ట్రంలో అసాధ్యమైంది ఏమీ ఉండదు· విద్య కంకరెంట్ సబ్జక్ట్ అయినప్పటికీ విద్యారంగంలో మార్పులకు కేంద్ర సుముఖంగా లేకపోతే మనమంతా స్పందించక తప్పదు· విద్యారంగంలో మార్పులకు వందలకోట్లు, వేల కోట్లు అవసరం లేదు, ఉన్న డబ్బునే సద్వినియోగం చేసి మార్పులు తీసుకురావచ్చు· మీరు కొన్ని ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేయడమే కాదు, కొన్ని చోట్ల కొన్ని పనులకు శంకుస్థాపన చేయడమే కాదు, అసలు విద్యా విధానాన్నే మార్చడానికి మీరు శంకుస్థాపన చేయండి· ఈనాటి విద్యావిధానంలో మన బ్యూరోక్రసీని గురించి, ప్రభుత్వ పరిపాలనా విధానం గురించి ఎంత తక్కువ చెపితే అంత మంచిది· పరిపాలనారంగంలోకి కొత్తగా ప్రవేశిస్తున్న యువతపై నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది· రోజురోజుకూ పరిపాలనలో యువతరం వస్తోంది, మంచి ఐ.ఎ.ఎస్· ఆఫీసర్స్ వచ్చారు· ఐ.ఎ.ఎస్· ఆఫీసర్లలో అత్యధికులు అత్యంత ఉత్సాహంతో మార్పుకొరకు పాటుపడేవారు ఉన్నారు· నిజం చెప్పాలంటే వారి శక్తిని ఉపయోగించుకొనే సామర్థ్యం మనకు లేదు· ఏది ఏమైనప్పటికీ బ్యూరోక్రసీ బ్యూరోక్రసీగానే ఉంది క్రింద· గ్రామస్థాయి మొదలు సెక్రెటేరియట్ వరకూ అదేరకమైన పరిస్థితి ఉంది· నేను జనరల్‌గానే చెపుతున్నాను తప్ప నాకు ఎవరిపైని వ్యక్తిగతంగా వ్యతిరేకత లేదు· ఎవరినో కొద్దిమందిని విమర్శిస్తున్నానని అనుకోకండి· ఈ రాష్ట్రంలో ప్రజలకు సేవ చేసి, ప్రజల సమస్యల్ని పరిశీలించి, నిర్ణయాలు తీసుకొని అమలుపరిచి సమాజానికీ, ప్రభుత్వానికి జవాబుదారీగా ఉన్నవారు ఎంతమంది అని అడుగుతున్నాను· ప్రతి ఫైలు మీదా తిష్ఠవేసుకొని కూర్చుంటున్నారు· సంబంధిత వ్యక్తులు వచ్చి ముడుపులు చెల్లించుకొంటే తప్ప ఫైళ్లు కదలవు· 6 సంవత్సరాలకో, 7 సంవత్సరాలకో ఫైల్స్ ఒక్కొక్క అడుగు ముందుకు నడుస్తున్నాయి· 5 ఏళ్లు, 10 ఏళ్లు, 20 ఏళ్లుగా ఫైల్స్

సడుస్తూనే ఉన్నాయి తప్ప పరిష్కారాలు లేవు· ఈ వాతావరణంలోనే 'ప్రజల వద్దకు పాలన' కార్యక్రమం వల్ల నూతన ఉత్తేజం వచ్చింది· అయితే ప్రజల వద్దకు పాలన కార్యక్రమం గ్రామస్థాయిలోనే కాదు, మండలస్థాయిలోనే కాదు· జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతున్నాను· అంతేకాదు, రాష్ట్రంలో అనేక కార్పొరేషన్స్ కూడా ఉన్నాయి కదా, వాటికి సంబంధించినంతవరకూ ఈ కార్యక్రమం ఎందుకు చేపట్టలేదు? అవి ప్రజలకు సంబంధించినవి కావా? ఆ అధికారులకు ప్రజలకు జవాబుదారీ అయ్యే బాధ్యతలేదా అని ప్రశ్నిస్తున్నాను· కార్పొరేషన్లపై మంత్రులు ఉన్నారు, ముఖ్యమంత్రి వున్నారు, అలాంటప్పుడు అధికారులను అంకుశంతో పొడిచినట్టు పొడిస్తే తప్ప బ్యూరోక్రసీలో మార్పు రాదు· బ్యూరోక్రసీలో మార్పు రానంతవరకూ మీరు ఎన్ని నిర్ణయాలు చేసినా అమల్లోకి రావు· ఈ సందర్భంగా నేను ఒక చిన్న విమర్శ కూడా చేయదలచుకొన్నాను· చంద్రబాబునాయుడుగారు ఇప్పటివరకు 5, 6 సార్లు కలక్టర్ల మీటింగ్స్‌ను ఏర్పాటు చేశారు· కలక్టర్స్‌పై ఎకౌంటబిలిటీ పెడుతున్నారు, రేషన్ కార్డ్స్ అంటున్నారు, శ్రమదానం అంటున్నారు, ఇలా అనేక కార్యక్రమాలను చెపట్టి వాటికి కలక్టర్లను జవాబుదారీ వేస్తున్నారు· ఆ మేరకు మంచిదే· అయితే ఆ కలక్టర్లకు ఇప్పటికే అనేకానేక బాధ్యతలు ఉన్నాయి· ఒకసారి మా కరీంనగర్ జిల్లా కలక్టరును అడిగాను, అది ఏమ్మెంది, ఇది ఏమ్మెంది అని అడిగితే అన్నీ అయిపోయాయంటారు· స్వామి తప్పిపోతున్నాడు· ఆ పని ఏమయిందని అడిగితే అంతా చేసేశాను అని పాజిటివ్‌గా చెప్పడం తప్ప నెగెటివ్‌గా చెప్పలేడు కదా, కనీసం అనుమానాస్పదంగా అయినా మాట్లాడడం లేదు· చేద్దామండీ, చూద్దామండీ అని కూడా అనడం లేదు, ముఖ్యమంత్రి అంటే జంకుతో సర్, అంతా చేసేశాను అని అంటున్నారు· ఇలా ఎందుకు జరుగుతోందంటే ముఖ్యమంత్రి పరుగెత్తమంటున్నాడు, పొడుస్తున్నాడు ముల్లుకర్రతో, అలాంటప్పుడు అయిపోయింది, అయిపోయింది అని జవాబు చెపుతున్నారే తప్ప ఏమిటి అయిపోయింది? ఫలానా పని కాలేదండీ, మీరు అయిందని అంటున్నారని మనం అంటే అట్లాగా సార్, ఇప్పుడే ఆర్డర్ వేస్తానంటున్నారు· ఈ రకంగా గంతులువేసి గాభరా పడ్డితే సమస్యలు పరిష్కారం కావని మనవిచేస్తున్నాను· కనీసం ఫైల్‌ను చదివి సమస్యను అర్థం చేసుకోవాలి కదా? మంచి చెడ్డల గురించి చర్చించాలి కదా? ఒక నిర్ణయానికి రావాలి కదా? అలాంటి వారు లేరు కాబట్టే బ్యూరోక్రసీ మీద ఆధారపడి ప్రజల వద్దకు పాలనవంటి కార్యక్రమాలు అనేకానేకం చేపట్టినా అధికారుల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని చంద్రబాబునాయుడుగారు అనుకొంటే అది భ్రమే· ఆ భ్రమ ఉండకూడదు, ఆ భ్రమ వుంటే అది పొరపాటేనని మనవి చేస్తున్నాను· ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన సర్పంచులు ఉన్నారు, మండలాధ్యక్షులు ఉన్నారు, జడ్·పి·వి· అధ్యక్షులు ఉన్నారు, జడ్·పి·టి·సి· సభ్యులు ఉన్నారు· మనం ఊహించని విధంగా గతంలో ఎన్నడూలేని విధంగా ఎన్నుకోబడిన యువకుల సైన్యం కొత్తగావచ్చింది· కొత్త రక్తం వచ్చింది, వారిలో బి·సి·, ఎస్·సి·, ఎస్·టి·లు ఉన్నారు, ఇదివరకు ఎన్నడూ అధికారాన్ని చవిచూడని వారు ఉన్నారు· అయితే ప్రజల వద్దకు పాలన సందర్భంగా గ్రామాలకు అధికారులతో వచ్చి అధికారులతో కార్యక్రమాలు చేయిస్తుంటే, కలక్టర్లు, తదితర అధికారుల ద్వారా కార్యక్రమాలు

చేయిస్తుంటే అధికారుల ద్వారా రాజ్యాధికారం చెలాయిస్తున్నారన్న భావన కొత్తగా అధికారంలోకి వచ్చిన యువతరంలో కలుగుతోంది. వారిలో ఈ రకమైన దురభిప్రాయం కలగడం వాస్తవమేనని మనవిచేస్తున్నాను. ఇది పోవాలంటే మండల వ్యవస్థ, పంచాయతీ వ్యవస్థ, జిల్లా పరిషత్ వ్యవస్థ – ఇందులో గెలిచిన వారి యొక్క అవస్థలను తెలుసుకొని, వారి సమస్యల్ని అర్థం చేసుకొని వారిని విశ్వాసంలోకి తీసుకోండి. ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో, ఈ ప్రజాస్వామ్య మహా యజ్ఞంలో నిజమైన భాగీదారు వారు. వారు కృషి చేస్తారు. వారి వల్లనే ఈ దేశం బాగుపడుతుంది. ఇదివరలో వున్న వ్యవస్థకూ, ఇప్పుడు వున్న వ్యవస్థకూ ఎంత తేడా ఉందో మీకు తెలియనది కాదు. ఇదివరకు పంచాయతీ మెంబర్స్ మండలంలో ఉండేవారు మండలాధ్యక్షులంతా జిల్లా పరిషత్‌లో ఉండేవారు. పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు పరస్పర సంబంధమేయుండేవి. ఎక్కడ ఏం డబ్బు ఖర్చుపెట్టినా అందరూ అర్థం చేసుకొనేవారు. కాని ఇప్పుడు ఏమైంది? రాజ్యాంగ 73, 74 సవరణల ఫలితంగా గ్రామ పంచాయతీలు వేరు, మండల పరిషత్తులు వేరు. అయితే మన రాష్ట్రంలో చట్టం చేసినప్పుడు ఒకదానితో ఒకటి ముడిపెట్టాం. మన రాష్ట్రంలో చట్టం చేసినప్పుడు సర్పంచులను మండల పరిషత్‌లలో గౌరవంగా కూర్చోబెట్టే అవకాశాన్ని కల్పించాం. అట్లాగే మండలాధ్యక్షులు జిల్లా ప్రజాపరిషత్‌లలో గెస్ట్ ఆర్టిస్టులుగా కూర్చుంటున్నారు. అయితే కూర్చునే దగ్గర తగాదా వచ్చింది, ఎవరు ముందు కూర్చోవాలి, ఎవరు వెనకు కూర్చోవాలి అనే విషయంలో తగాదా వచ్చింది. నేను శాసన సభ్యుడిగా మండల సమావేశానికి వెడితే ఆ మండలంలోని సర్పంచులంతా ముందర కూర్చుని మండల టి.సి. మెంబర్స్ వెనక్కి కూర్చున్నారు, మేము మండల టి.సి. మెంబర్స్‌ను మమ్మల్ని వెనక్కి కూర్చోబెట్టి ఈ సర్పంచులంతా ముందర కూర్చుంటారా అని వారు గొడవచేశారు. తరువాత అందరికీ సర్దిచెప్పి సర్పంచులను వేడుకొని వెనక్కి కూర్చోబెట్టి టి.సి. మెంబర్స్‌ను ముందర కూర్చోబెడితే అక్కడ ఒక పెద్ద విప్లవం వచ్చింది.

7.20 రా. అందుకొరకు మూడు స్వతంత్ర సంస్థలు అయ్యాయి. మూడిటికి బడ్జెట్ వేరే కేటాయించారు. నిధులు వేరు, విధులు వేరు. ఒక్కనాడైనా చెప్పారా? నిన్నగాక మొన్న మహా ఘనత వహించిన ఏ మంత్రిగారి ఆలోచనో సెక్రటేరియట్ నుంచి ఒక ఆలోచనా ప్రక్రియను మండల స్థాయి, జడ్.పి. వరకు వర్క్‌షాప్స్ పెట్టమన్నారు. టి.వో. వచ్చింది. కలక్టర్ వెంటనే ఆర్డర్సు వర్క్‌షాప్ అని. నా మీద 6 వర్క్‌షాపుల బరువుపడింది ఎం.ఎల్.ఏ. ప్రారంభించాలని ఉంది. మండలానికి రండి సార్ వర్క్‌షాప్ ఉంది. ఎం.ఎల్.ఏ, ప్రారంభించాలని ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి ఆర్డర్ వచ్చింది. సి.ఎస్. దగ్గర నుంచి ఆర్డర్ వచ్చింది. ఎం.ఎల్.ఏ లకు అర్థం కావడం లేదు. ఎందుకు ఈ వర్క్‌షాపులు? ఏముంది వర్క్‌షాపులో? ప్యాంఫ్లెట్ ఇచ్చారు. వర్క్‌షాపులో చర్చించిన తరువాత వచ్చిన నిర్ణయాలు, ఏమి నిర్ణయాలు? సర్పంచులు, మండల టి.సి.లు, జడ్.పి.టి.సి.లు వీళ్ళు చర్చించినే విధులు ఏమిటి; నా విధులు ఏమిటి అని విడి విడిగా వ్రాసి కలక్టర్‌కు చెప్పాలట. ఒక ట్రెయినింగు లేదు. కొత్త చట్టం గురించి ఒక పుస్తకం ఇవ్వలేదు. మండలానికి ఒక పంచాయతీ యాక్ట్ కావాలంటే జి.ఓ.ఎ కట్ట రాలే, తెలుగు తర్జుమా కాపీలు రాలేదు, విధులు ఏమిటో తెలియదు. నిధులు ఏమిటో తెలియదు,

చూస్తున్నారు· బజారున పడి సర్పంచులు పోరాడి, పోరాడి హక్కు సంపాదించుకుని పోయారు· మండల టి·సి· లు వచ్చి ఎంతోమంది దెబ్బలు తిన్నారు· వారు కూడా పోరాడుతున్నారు· నా దగ్గరకు వచ్చినప్పుడు నేను మనవి చేశాను, అయ్యా మీకు పరిశుభ్రమైన అధికారాలున్నాయి· మండలం స్వతంత్ర సంస్థ· ప్రభుత్వం నుంచి కడతారు· మీకు తెలియదు· అప్పుడు తెలియదు· 73 ఎమెండుమెంటు ప్రకారం వేరే ఫైనాన్స్ కమీషన్ ఉంది· కమీషన్ పెట్టారు· మనం బడ్జెటు అప్పచెప్పాలి· వారికి· రు·1500 కోట్లయినా మండలాలకు, పంచాయతీలకు వారు పంచి పెట్టాలి· నేను ప్రయత్నం చేశాను· ఏమయినా జరిగిందేమో మరి ముఖ్యమంత్రి గారి ఆర్డర్ లేదు· పంచాయతీ రాజ్ మంత్రి గారి ఆర్డర్ లేదు· కలక్టరుకు తెలియదు· వాతావరణం వేరు· ఇక్కడ నుంచి సూటిగా కేంద్రీకృతమైన పరిపాలన నడవదు· కమాండిజం నడవదు· ఆర్డర్సు వేస్తే అమలు పరచే రోజు కాదు· ప్రజలు స్వజనాత్మకంగా హృదయంలో నుంచి పుట్టుకు వచ్చినప్పుడు ప్రేమాభిమానాలు చూరగొన్నప్పుడు కార్యక్రమాలు జరుగుతాయి తప్ప అధికారుల మీద ఎంత వత్తిడి వేసినా, అధికారులు ఎంత మీటింగులు పెట్టినా, మినిట్స్ రానిని సమస్య పరిష్కారం కాదు· పెద్ద లోటు ఉంది· ఇది గుర్తించలేదా ప్రభుత్వం? ఇప్పుడు ఇక్కడ పంచాయతీరాజ్ మంత్రి గారు లేరు· ముఖ్యమంత్రి గారు లేరు· అయినప్పటికీ గౌరవ మంత్రి గారు ఈ సమస్యను వారి దృష్టికి తెచ్చి వచ్చే నెల నుంచి ఈ గ్యాప్‌ను తొలగించాలి· మొత్తం అన్ని రకాల ట్రైనింగు పెట్టండి· పంచాయతీ చట్టాన్ని మండల పరిధిలో అర్థం చేయించండి· చట్ట నిధులను విధులను సాకల్యంగా అర్థం చేయించిన తరువాత చర్చలు పెట్టండి· సెమినార్ అంటే ఏమిటి? వర్కుషాప్ అంటే అనుభవాల సమీకరణ అనుభవం లేకపోతే సమీకరణ ఎక్కడ? అనుభవం ఏమీ లేదు· అందుకొరకు పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు పరచాలి తప్ప బ్యూరోక్రసీ మీద ఆధారపడి సంపాదిస్తామంటే అది ఎక్కడా ప్రపంచంలో సాధ్యపడలేదు· ఇక్కడా పడదు· భారత దేశంలో ఉన్న నూతన ఆలోచనలు అంతా వ్యక్తపరిస్తే కూడా ఏ సరిస్థితుల్లో ఉపయోగం కాదు· ఈ మార్పు ప్రభుత్వం చేయాలి· దాని కొరకు పూను కోవాలని ప్రత్యేకించి మనవి చేస్తున్నాను·

అధ్యక్షా, ఇవ్వాళ చాలా మౌలికమైన మార్పులు, ఆలోచనలు రావాలి· అనేకసార్లు చెప్పినా కాని ఇవ్వాళ ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాను· నేను చేప్పే మాట వినే వాళ్లు ఉన్నారు· అర్థం చేసుకునే వారు ఉన్నారు· అమలు పరచే వారున్నారు, అన్న విశ్వాసంతో చున్నవి చేస్తున్నాను- రాజకీయ అవసరాల కొరకు ఒప్పుకుంటే ఒప్పుకోవచ్చు· అమలు పరచకపోతే తాత్కాలం చేయవచ్చు కాని మీరు అనుత్పాదకమైన ఖర్చులు తగ్గించుకోకపోతే లాభం లేదు· పన్నులు పెంచమన్నారు· చెల్లించేవాళ్లు, భరించగలిగే వాళ్ల మీద పన్నులు వేసి వసూలు చేయండి· రాష్ట్ర ఆదాయం రెండు వేల కోట్లకు పెంచండి· అనుత్పాదకమైన ఖర్చులు తగ్గించండి· మనకు టి·ఎ·లు·డి·ఎ·లు జీపులలో, కార్లలో తిరిగేవి అనేకం ఉన్నాయి కేంద్రం, రాష్ట్రం అనేకసార్లు చెబుతున్నా తగ్గవు· ఇవ్వాళ

లెక్కలు చెప్పమంటే చెబుతాను. బడ్జెట్‌లో అనుత్పాదక ఖర్చులు పెరుగుతున్నాయి. 5 శాతం, 10 శాతం పెరుగుతున్నాయి. ఎందుకు పెరుగుతున్నాయి? ధరలు పెరుగుతున్నాయి. డీజెల్, పెట్రోలు ధరలు పెరిగాయి. కార్లు పెరిగాయి. స్పేర్ పార్ట్స్ పెరిగాయి. జీత భత్యాలు పెరిగాయి. ఖర్చులు పెరుగుతున్నాయి ఎన్నో అనుత్పాదకమైన ఖర్చులు ఇప్పటికే మన రాష్ట్రంలో పెడుతున్నాము. ఇప్పటికే మన రాష్ట్రంలో 2, 3 శాతం కంటే ఎక్కువ ఉండకూడదు. వారు అనుకుంటున్నారు 30 శాతం దాకా ఉంటే తప్పు కాదు అంటున్నారు. 3, 4 శాతం కంటే ఎట్టి పరిస్థితుల్లో ఎక్కువ ఉండకూడదు. అదీ మన మొత్తం ఖర్చులో. అందుకొరకు అనుత్పాదక ఖర్చును తగ్గించుకోవాలి. జీత భత్యాలు పెగిగాయని చెప్పడానికి భయపడడం లేదు. ఇవ్వాళ రాష్ట్ర బడ్జెట్‌లో సుమారు 50, 55 శాతం ఉద్యోగుల కొరకు పోయింది. ఉద్యోగులు చేస్తున్నారు. సంఘ సేవ, సమాజ సేవ ఉపాధ్యాయులు కాని, డాక్టర్లు కాని అధికారులు కాని వృథా అనడం లేదు. కాని అనుత్పాదకమైన ఖర్చులు పెంచడం వల్ల చాలా నష్టం వస్తుంది. అందుకో సేవ్ చేయండి. దాదాపు సగం జీతభత్యాలకు పెడుతున్నారు తప్పకుండా 1000 కోట్లు సేవ్ చేసే ప్రయత్నం చేయండి. ఎన్నెన్నో ఖర్చులున్నాయో, చూడండి, పరిశీలించండి. వాని పైన కమీషన్ వేయండి. ఎంక్వయిరీ చేయండి. తప్పకుండా ఈ అనుత్పాదకమైన ఖర్చు తగ్గించాలి.

మూడవ పెద్ద అంశం. సబ్సిడీలు తగ్గించండి. నేను మా పార్టీ తరపున మాట్లాడుతున్నాను. మేము కమ్యూనిస్టులం. పేద ప్రజలకి సేవ చేసే పార్టీ కమ్యూనిస్టు పార్టీ. ఎట్టి పరిస్థితిలో పేదరికం తొలగించే ప్రయత్నాలో ఈ ప్రక్రియకు అంకితమైన వాళ్లం కాబట్టి మాకు ఏమీ భయం లేదు. [illegible] పెద్ద వాళ్లకి కేటాయించిన డబ్బు ధనవంతులు తింటున్నారు. మింగేస్తున్నారు. తినండి తినండి. తినండి. తింటున్నాయి ఎవరికొరకయితే సబ్సిడీ ఎరుపులు పెట్టారో, ఎవరికొరకయితే విద్యుచ్ఛక్తి సబ్సిడీ పెట్టారో ఈ సబ్సిడీలలో 60 శాతం, 60 శాతం మించి అస్థి కలవాళ్లు శక్తి గల వాళ్లు, భూమి కలవాళ్లు, అనేక ఎండల క్వింటాళ్ల బియ్యం అమ్ముకునే వాళ్లు వేగికి సబ్సిడీ దొరకుతోంది. లెక్కలు చూస్తే మనకు ఎన్నికలలో ఓట్లు రావని అనుకోవచ్చు. ఎన్నికల సంగతి దేవుడెరుగు. ఈ అసెంబ్లీ పరిస్థితి బాగు పడాలంటే నిజంగా టార్గెట్ చేయండి. ఎవరెవరు ఎట్లా ఉన్నారో ఎంక్వయిరీ చేయండి. వాస్తవ జగత్తులో అన్ని రాసి పెట్టేటి లేదు. అడిగే ప్రక్రియ ఉంటున్నారు. మీరు మండలానికి చెప్పండి. లేకపోతే సర్వంచ్‌కి చెప్పండి లేక మీ ఎమ్మార్వోకి చెప్పండి. 3 లక్షలకు సబ్సిడీ బియ్యం ఇస్తున్నాము. మరొకటి ఇస్తున్నాము. చేతనో అవసరమైన వేదలకు ఇచ్చి మీగతా డబ్బు ఎంత చేస్తే అంత డబ్బు మీ గ్రామం మీద వేసి పెడతామని అవసరం అయితే ఎడుపు ఇస్తామని చెప్పండి. వారంతట వారే ముందుకు వస్తారు. అందుకొరకు వృథా ఖర్చులలో సబ్సిడీ భాగం ఉంది. ఇది అవసరమైన వారికి అనేక వందల కోట్లు పెంచాలి. ఇవ్వాళ అనేక వేల, లక్షల కార్డులు ఇస్తున్నారు అనవసరంగా విద్యుచ్ఛక్తి పోందే వారి మీద. ఎరువులు పొందే వారి మీద నియంత్రణ లేకపోతే మన రాష్ట్రానికి, దేశానికి నష్టం తప్పదు. కష్టం తప్పదు. ఆర్థిక విషయంలో కాబట్టి చెప్పక తప్పదు. మరొక విషయం కాదు. బడ్జెట్ అంటే ఇవన్నీ చేయకుండా అన్ని ఖర్చులు

పెట్టుకుంటే ఎవరి నొమ్ము వారు తింటూ ఉంటే ఈ వ్యయం నడవదు· నష్ట జాతకం తప్ప లాభం ఉండదు· అందుకొరకు నేను మనవి చేసేది ఫాస్టర్ రేటాఫ్ గ్రోత్ కావాలంటే మన రాష్ట్రాభివృద్ధి బాగా పెరగాలంటే ఇప్పుడు మహా కష్టం· సంవత్సరానికి 50 వేల కోట్ల గ్యాస్ డామెస్టిక్ ప్రోడక్షన్ ఉంది· గత సంవత్సరానికి ఇప్పటికి 9 శాతం పెరిగింది· ఇది 12 శాతం పెరగాలి· వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలి· ఆహార ధాన్యాల ఉత్పత్తులు పెరగాలి· పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తులు పెరగాలి· నూనె గింజల ఉత్పత్తి పెరగాలి· 7·30 అనవసరంగా దిగుమతి చేసుకుని ఖర్చులు పెంచుకోకూడదు· ఇవన్నీ కావాలంటే రేట్ రా· ఆఫ్ గ్రోత్ బాగా పెరగాలి· పరిశ్రమలు వ్యవసాయం బాగా విస్తరించాలి· ఆహార ధాన్యాల ఉత్పత్తిని గమనించండి· 5 సంవత్సరాల నుంచీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వున్నది· ఆహారోత్పత్తి నిలచి పోవడమా, ముందడుగు వేయకూడదా, నీళ్లు లేవని నన్ను ఎందుకు అంటారు అని భూమి తల్లి అంటుంది· భూమి తల్లి ఆనకట్ట నీరు ఎందుకు లేదు అంటుంది· ఇలా ఒక దానితో ఒకటి ముడిపడి వున్నది· అందుకొరకే వ్యవసాయాభి వృద్ధి కావాలి ఇరిగేషన్ ప్రాజెక్టులు కావాలి· మైనర్ ఇరిగేషన్ కావాలి· వీటికి ఎదురు పెట్టడానికి రాష్ట్రానికి నిధులు కావాలి· అప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది· వ్యవసాయోత్పత్తి పెరగాలంటే నీటి వనరులు బాగా అభివృద్ధి కావాలి· ఇంకో పరిణామం ప్రభాతకిరణం కనబడుతున్నది· ఆర్థిక డెవలప్‌మెంట్స్ పట్టిక చూస్తే రైతుల సంఖ్య తగ్గుతూ వున్నది· పెద్ద రైతులు సన్నకారు, చిన్నకారు రైతులుగా మారిపోయారు· ఇప్పుడు సన్నకారు, చిన్నకారు రైతులు కూడా వ్యవసాయకూలీలుగా మారిపోతున్నారు· వ్యవసాయంచేసే వారిసంఖ్య తగ్గింది· గిట్టుబాటు కాకపోవడంవలన ఇందాక చర్చించినట్లు అనేక సమస్యలు ఉన్నాయి· గిట్టుబాటు ధర గురించి వ్యవసాయంగురించి, వాటిలోని నష్టకష్టాలనుగురించి చర్చించడానికి సమయంలేదు· ఆ కారణంవలన వ్యవసాయంమూలకు పడింది· రైతాంగం దివాళా తీసిపోతున్నారు· రిక్షాలు తొక్కుతూవున్నారు· ఇంకా ఏదో వృత్తులు చేసుకుంటున్నారు· వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారు· వ్యవసాయ కూలీల గురించి చర్చించే వారికి టీతం ఇచ్చే వారు లేరు· బత్తెం ఇచ్చే వారు లేరు· గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడిపోతున్నది· కాబట్టి పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించాలి· కేంద్ర ప్రభుత్వం ఇలా చేసిందని ఇందాకే మనవిచేశారు· సంతోషమే ఇప్పుడు ప్రభుత్వం గర్భవతులెన స్త్రీలకు రు· 75 లు పెన్షన్ ఇస్తున్నది· గర్భవతులకు రు· 50 లు ఇవ్వవమ్మ, మరొకరికి రు·50 లు ఇవ్వవమ్మ· ఇదేనా సంక్షేమ అంటే? నేను నా స్వంత కాళ్ల మీద నిలబడే హక్కు నాకు లేదా? నా రెండు ఎకరాల భూమిని, మూడు ఎకరాల భూమిని చదును చేసుకొని, నీరు పెట్టుకొని, పంటలు పండించుకొని, నా కొడుకులు, బిడ్డలను చదివించుకొని, నా మిగులుతో నా ఆరోగ్యాన్ని, విద్యను సంపాదించుకునే స్వతంత్రమైన శక్తిని నాలో లేకుండా చేసి, నన్ను పేద వాడిగా వుంచి, నాకు ఏమయినా సబ్సిడీ ఇస్తారా? నాకు ఏమయినా సౌకర్యాలు కల్పిస్తారా? సబ్సిడీ బియ్యమే ఇస్తారా? ఈ పద్ధతి పేదరికం నిర్మూలనతో రెండు ముఖాల దారిగా, మౌలికంగా వారి యొక్క ఉత్పత్తి మీద వారు ఆధారపడాలి, వారి శ్రమ మీద వారు ఆధార పడాలి· రెండవ విధంగా పేదరికాన్ని తొలగించే సమస్యల విషయంలో సహకరించాలి· ఈ పద్ధతిలో కూడా మౌలిక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి· చేపట్టడానికి ఇక ఆలస్యం లేదు· ప్రతి సంవత్సరం మమ్ములను

ప్రశ్నిస్తూ వున్నది – ప్రజల యొక్క సహకారం రావాలంటే సమస్యలు పరిష్కారం కావాలి. ప్రజల హృదయాలలో సంతృప్తి రావాలి. అది రావాలంటే మార్పులు చేయాలి. సాంఘిక ఆలోచనలో మార్పు రావాలి. వారి ఆర్థిక ఆలోచనలో మార్పు రావాలి. అవి అమలుపరచాలి. దానికి అడ్డు వచ్చే బ్యూరోక్రాట్స్ కానీ, పొలిటికల్ పార్టీలు కానీ వస్తే గట్టిగా ఎదిరించి, సాధించాలి తప్ప వాటిని క్షమించి, ప్రక్కకు పెట్టి తాత్కాలికమైన, అపత్కాలమైన నిర్ణయాలతో, ప్రచారంతో ముందుకు పోవడం మంచిది కాదు. వనరుల సమీకరణ చాలా అవసరమని నేను ఇందాకె మనవిచేశాను. వనరుల గురించి ఈ పరిస్థితులలో కేంద్రంనుంచి రు.2000 కోట్లో లేక రు. 3000 కోట్లో, రాష్ట్రం స్వయంగా రు. 2000 కోట్లో, లేక రు.300 కోట్లో ఇలా మొత్తం రు. 5000 కోట్లు, లేక రు. 6000 వేల కోట్లో మనం పెంచుకునే అవకాశం వున్నది. దానితో బాటుగా రు. 25 కోట్లో, లేక రు. 30 కోట్లో శంఖుస్థాపనలతో ఇది అయ్యేది కాదు. అసలు దిక్కు లేని కాడికి, ప్రాజెక్టుల గురించి అడగని వాటికి శంకు స్థాపనలు చేశారు. కానీ సంవత్సరం లోపలనే వీటికి వనరులు ఇచ్చి రూపకల్పన చేసి ఆ ప్రజలకు విశ్వాసం కల్పించి వచ్చే నాలుగు సంవత్సరాలలో లేక అయిదు సంవత్సరాలలో ఈ రు. 1500 కోట్లు విలువచేసే ప్రాజెక్టు అవుతుందనే విశ్వాసం కల్పిస్తే తప్పనిసరిగా దేశం బాగుపడుతుంది. లేకపోతే లేదు. నాకు చాలా విచారం వేసింది. నా చిరకాల మిత్రులు, స్నేహితులు, అనుభవజ్ఞులు, కొంత మంది ఈ పక్షంలో వున్న మిత్రులు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది ఏమిటంటే డబ్బులు లేని శంకు స్థాపనలు, డబ్బులు లేని ప్రాజెక్టులు రోజుకు వేల కోట్లు, వందల కోట్లు వాగ్దానాలు చేస్తున్నాము. ఇదంతా ఎన్నికల కొరకని బహిరంగంగా అన్నారు. కానీ ప్రపంచంలో ఈనాడు ఎంత డబ్బు కావలసివస్తే అంత డబ్బు తెచ్చుకునే అవకాశం వున్నది. నా దగ్గరకు స్వయంగా ఒక పార్టీ వారు వచ్చారు. జర్మనీ నుంచి ప్రత్యేకించి వచ్చి, ఏదో పరిచయాలు వుండే నాతో సంబంధం కలుపుకుని చంద్రబాబు నాయుడుగారిని కలుస్తామని చెప్పారు. మేము పవర్ ప్రాజెక్టు కడతాము, 40 శాతం గ్రాంటు ఇస్తామని అన్నారు. 60 శాతం డబ్బుకు వడ్డీ నాలుగున్నర, అయిదు రూపాయలతో వడ్డీ ఇచ్చి 30 సంవత్సరాలలో తీసుకుంటామని అన్నారు. అయితే వాళ్లు ఒక షరతు పెట్టారు. అయ్యా ఎవరికి అయితే కరెంట్ ఇస్తారో వాళ్ల దగ్గర బిల్లు వసూలు చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం బాగా కరెంట్ ఇస్తున్నదట, వారి దగ్గర నుంచి ఒక్క పైసా కూడా వసూలు చేయడం లేదట. అందులో మార్పు రావాలి. పోనీ సన్నకారు. చిన్నకారు వున్నారంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. పూర్తిగా డ్రాట్‌పోన్డ్ ఏరియాలో మాకు అభ్యంతరం లేదు కానీ 10 ఎకరాలు, లేదా 20 ఎకరాలు వ్యవసాయం చేసుకునే బ్రతికే వారు వున్నారే వాళ్ల మీద పన్ను వేయరు అంటే మేము తెల్లముఖం వేశాము. పార్లమెంట్ ఎన్నికలు కానీయండి, చూద్దామని ముఖ్యమంత్రిగారు అన్నారు. 'ఉరికించే పశువులను కాసుకుంటున్నాం' మరి తెల్లవారుతుందో, పొద్దుగూకుతుందో చెప్పలేము, ఏది ఏమయినప్పటికి ఆర్థిక వనరుల విషయంలో కఠోర సత్యాలు కప్పిపుచ్చితే దాగేవి కాదు. నిప్పు లాంటి సత్యాలు. వారు ఎంత ఆలస్యం చేస్తే అంత ఎక్కువగా దెబ్బతిస్తాయి.

సమస్యలను అర్థం చేసుకొని పరిష్కారం చేయకపోతే ఈ రాష్ట్రం బాగుపడదు· గండికోట ప్రాజెక్టు శంఖు స్థాపనకు నేను వెళ్లలేదు· రెండు వేల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడతామని ఒక అమెరికన్ కాస్ట్ కంపెనీ వారు వస్తే అనవసరంగా కరపత్రాలు వేసి ప్రచారం చేస్తున్నారు· నేను మాట్లాడేది తప్పా? విర్శించే అవకాశమే లేదా? ఎప్పుడు, ఎలా డబ్బు ఇస్తారు? వాళ్ల షరతులు ఏమిటి? మన షరతులు ఏమిటి అనేది చర్చిద్దాము· ఎస్·ఆర్·ఐ· వాళ్లు వస్తున్నారు ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు వేల, కోట్ల రూపాయల డబ్బు మూలుగుతున్నది డబ్బు బ్యాంకులలో నిద్రపోతే బాగుండదనే తత్వం వ్యాపారస్తులది· కాన్ఫరాం చెప్పారు· అయ్యా 13 బిలియన్ డాలర్లు ఈ సంవత్సరం అప్పు యివ్వాలని మా బ్యాంకు నిర్ణయించింది· అందుకు మొన్నటి నవంబర్, డిసెంబర్ వరకు 11 బిలియన్ డాలర్లు ఇచ్చివేశాము, ఇంకో 2 బిలియన్ డాలర్లు యివ్వవలసి వున్నది· పుచ్చుకునే వాళ్లు వున్నారన్నారు· బ్యాగులు పట్టుకుని వున్నారన్నారు· ఢిల్లీకి వస్తే ఆంధ్రాలో వున్నారు, వాళ్లకు కరెంటు లేదు ఒకసారి కలవండి అని వాళ్లు ఉత్తరం వ్రాసి పంపించారు· అంధ్రాలో మన ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు వాళ్లకు నాలుగు రోజులు, భోజనాలు పెట్టి, వాళ్లను కూర్చోబెట్టి అన్ని ప్లాంటాలు తిప్పి ఇంటికి పంపించారు· అందుకొరకు వీదేశీ డబ్బు ఇచ్చే నారు వాళ్ల స్వార్థపరంతో ఇస్తే మన దేశం యొక్క అంతర్గత వ్యవహారంలో జోక్యం చేసుకొని రాజకీయ దురుద్దేశంతో వస్తే వడ్డించే అవసరం లేదు· ఇవాళ అంతర్జాతీయ, వాణిజ్య, వ్యాపారాలు కలసి పోవడం వల్ల వడ్డీ కొరకు వస్తున్నారు· అంతేకాదు వడ్డీకి ఇస్తామనీ వస్తున్నారు, అభివృద్ధి చేస్తామని వస్తున్నారు· ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు· అందులో మంచి వారు ఎందరో, చెడ్డవారు ఎందరో మనమే ఎన్నుకుందాము· నూతన ప్రపంచంలో మన రాష్ట్రానికి ప్రతి సంవత్సరం ఒక రు· 10 వేల కోట్లో, లేక రు· 5 వేల కోట్లో పోనీ రు·3 వేల కోట్లో అప్పు సంపాదించుకోవడం ఎట్టి పరిస్థితులలోను సమస్య కానే కాదు· అందుకే నాకు ఎలాంటి భయం లేదు· ఎక్కడకు 7·40 వెళ్లినా, ఎవ్వరు ఏమి చెప్పినా సూటిగా బెబుతున్నాను· అసలు వారికి ఆ మనస్సే సా· వుంటే మార్గం వున్నది· మనస్సు లేకుంటే దిగులుపడి పోతావా లేక ఓల్డ్ ట్రెడీషనల్ ఔట్ లుక్ వున్నది· అదేమిటంటే బడ్జెట్, బడ్జెట్, బడ్జెట్, ఒక్క పైసా ఖర్చు పెట్టడానికి వీలు లేదు· కాబట్టి కూర్చోవాలి· కూర్చుని ఏమి చేయాలి· అడ్వాన్స్‌గా అయ్యేది లేదు· అందుకొరకు బడ్జెట్‌లో నూతన ఆలోచన వస్తే, ఈ పెట్టుబడిని సమీకరించే మార్గాన్ని ఆలోచిస్తే వనరులు బాగా పెంచుకుంటే తప్పనిసరిగా మన స్వావలంబన, ప్రతిపత్తికి భంగం లేకుండా వుండే పద్ధతులలో తీసుకోవచ్చు· అలాంటి వోటులో ప్రపంచం వున్నది· తప్పకుండా మన ప్రాజెక్టులు పూర్తి అవుతాయి· అభివృద్ధి సాధ్యం అవుతుంది· ఆ అభివృద్ధి కొరకు పాటు పడాలి తప్ప మనం ఏదో నిస్పృహతో, నిరాశతో రాజకీయ కార్యణ్యాలతో నువ్వు రాజ్యం చేయలేవంటే నువ్వు రాజ్యం చేయలేవని సమయం వృధా చేయడం కాదు· నేను హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను· ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శంగా చేద్దాము· తోటి కాంగ్రెస్ సభ్యులు వున్నారు· ప్రతిపక్షంలో వున్న వాళ్లం మేము వున్నాము· అధికారపక్షం బలంగా వున్నది· అందరం కలసి రాష్ట్ర అభివృద్ధిని రాజకీయం చేయకుండా రాష్ట్రం యొక్క అభివృద్ధిని ఒక బ్లూ ప్రింట్‌గా చేసుకుందాము· వచ్చే అయిదు

సంవత్సరాలలో పారిశ్రామిక, వ్యవసాయ, వాణిజ్య రంగాలలో ఏమేమి అభివృద్ధి చేయవలయునో, అవసరం అయితే ఒక కన్సల్టెంట్ కమిటీని ప్రభుత్వం తరపున వేయండి. అన్ని రాజకీయ పార్టీలను కూర్చోబెట్టండి. పార్టీ నాయకులను కూర్చోబెట్టండి. ఒక రోజు కాదు, 15 రోజులు చర్చించమనండి. రెండు, మూడు నెలలకు ఒకసారి చర్చించమనండి. ఈ రాష్ట్రి అభివృద్ధి కొరకు ఒక ప్రణాళికను వేయమనండి. చానికొరకు రాజకీయం చేయకుండా చేదోడు వాదోడుగా వుండి అవసరం అయిన త్యాగం చేసి, అవసరం అయితే కేంద్రంతో పోరాడి ఒప్పించి, మెప్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాము అనే పద్ధతులలో మనం ఏకాభిప్రాయానికి వద్దాము. పి.వి. నరసింహారావుగారు చెప్పిన కాన్‌సెన్సస్ ఢిల్లీలో ఏమి జరిగిందో కానీ మన రాష్ట్రంలో కాన్‌సెన్సెస్‌తో, బందులతో సగం సమయం వృధా అయింది. నేను చర్చలకు పోను. వాళ్లను రెచ్చగొట్టే వుద్దేశ్యం నాకు లేదు. అటు కావచ్చు, ఇటు కావచ్చు చర్చలకు ఎంతో విలువైన సమయం, ఒక నిమిషానికి ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నామో ఆలోచించాలి. వృధా ఖర్చు వద్దు. నిధులు సేకరించాలి, పొదుపు చేయాలని మరొకసారి చెబుతున్నాను. నాది కంఠశోష కాకూడదు. హృదయపూర్వకమైన ఆవేదనను అర్థం చేసుకోండి. ఒక నిమిషం బంగారం లాంటిది. కొన్ని వందలకోట్ల బంగారం లాంటిది అనవసరంగా చెడగొట్టి చర్చలలోకి లాగినా వృధా చర్చ అవుతుంది. అనవసరంగా చర్చలు అనవసరంగా గలభాలు, వాకౌట్లు, లేకపోతే ఇంకో విధంగా స్పీకర్‌గారి దగ్గర గొడవ, ఈ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి పొందుదామని అనుకున్న మరో పక్క ఈనాడు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులలో, మన ప్రజల హృదయాలలో వున్న అభివృద్ధి, ఆకాంక్ష నేపథ్యంలో మన వెఖరి, మాంధాతల కాలం నాటి వెఖరి, అభివృద్ధి నిరోధకమైన వెఖరి, అభివృద్ధి దాయకమైనది కాదు. విమర్శ వద్దని కాదు. పోరాటం వద్దని కాదు. రెచ్చ కూడా అపుదాము. మోటార్లు అపుదాము. ఎప్పటికప్పుడు సందర్భోచితంగా, సమయానుకూలంగా మన నిత్య ఉద్యమానికి, అభివృద్ధికి ఇవి ప్రధాన సమస్యలు కావు. అనేక సమస్యలు వున్నాయి. సమయం లేదు. అడ్మినిస్ట్రేషన్‌లో ముఖ్యంగా పోలీసు : డిపార్ట్‌మెంట్ గురించి అనేకసార్లు చర్చించాము. పోలీసు వారు ఏమీ అంటారంటే మమ్మల్ను అకౌంటబుల్ చేయకండి. మేము ఎవరికీ జవాబుదారీ కాదు. వారి మంత్రిగారికి జవాబుదారీ కాకూడదా? మండలానికి జవాబుదారీ కాకుడదా? సబ్‌ఇన్‌స్పెక్టర్ కానీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కానీ, ఎస్.పి. కానీ పరిషత్‌కు జవాబుదారీ కాదా? శాసన సభకు జవాబుదారీ కాదా? ఎవరికి మీరు జవాబుదారీ అంటే ఎవరికీ జవాబుదారీ కాదు. మేము చెప్పేది అందరు పినాల్సిందే అనే సిద్ధాంతం నడుస్తున్నది. డెమక్రసీ వచ్చింది. అనేక అనుభవాలు వచ్చాయి. పోలీసు డిపార్ట్‌మెంట్‌ను, వారిలో ప్రజా సేవ భావం జవాబుదారీయొక్క అభిప్రాయం కలిగించకపోతే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడలేము. శాంతి భద్రతలను కాపాడాలంటే ఎస్.పి., డి.ఎస్.పి. ట్రాన్స్‌ఫర్ల ద్వారా కానే కాదు. నేను అనేది వారి హృదయపరివర్తనలో మార్పు రావాలి. వస్తుందంటారా? అది అసంభవం, అసంభవం అనే విప్లవకారులు చాలా మంది వున్నారు. పోలీసు వాళ్లలో హృదయపరివర్తన రాకపోతే, బ్యూరోక్రాట్స్‌లో హృదయపరివర్తన రాకపోతే ఈ దేశంలో మార్పు అనేది రానే రాదు. ఎన్ని పరిస్థితులు వచ్చినప్పటికి పోలీసు

డిపార్ట్‌మెంట్‌లో హృదయపరివర్తన రావాలి. హింసను ఆరికట్టడంలో, సంఘ వ్యతిరేక శక్తులను అణచడంలోను కృషి చేస్తున్నాం అన్నారు. చేయడం లేదని చెప్పడం లేదు కాని 25 శాతం చక్కని కృషి చేస్తే 75 శాతం తుచ్ఛమైన పని చేస్తున్నారు. అన్యాయంగా, అక్రమంగా అమాయకులను కొడుతున్నారు తిడుతున్నారు. డబ్బులు సంపాదిస్తున్నారు. కేసులు పెడుతున్నారు. అది ఒక వృత్తి అయిపోయింది. ఇది డెమక్రాటిక్ దేశంలో పనికి రాదు ఉదాహరణ చెప్పాలంటే దుండిగల్ భూముల విషయంలో పోలీసు అధికారి (ఆయన పేరు చెప్పకూడదు) ఉద్యోగంలో వున్నాడు. రైతులు చిరకాలంగా దున్నుకునే భూములను ఆక్రమించుకున్నాడు. ఆయన పోలీసు వాడు కాబట్టి తన ఏరియాలో వున్న కోర్టు ఆర్డర్లు హైకోర్టు ఆర్డర్లు, రెవిన్యూ ఆర్డర్లు ఎన్ని వున్నప్పటికి వాటిని తొక్కి పెట్టి సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను బాగా వాడుకుని రైతులను కొట్టి కేసులు పెట్టి, వాళ్ల మోటార్లు పగులగొట్టి, బోర్‌వెల్స్ కూలగొట్టి, వెన్నుర్లు అన్నీ తెంపి పారేసిన బలమైన అధికారి ఇది ప్రజాస్వామ్యమా? నేను విరల్‌రెడ్డి గారు యతిరాజారావుగారి అధ్యక్షతన ఏర్పడిన హౌస్ కమిటీ తరపున వెళ్లి కళ్లారా చూసాము. ఈ విధంగా పోలీసు వాళ్లు చేస్తూ వుంటే మేము నిశ్చేష్టులమై కూర్చున్నాము సమాధానం చెప్పే శక్తి లేకపోతే వాళ్లకు జవాబుదారీ లేకపోతే ఆ కారణంగా నెను ఈప్రభుత్వాన్ని ఖండించకూడదా? నిందించకూడదా? అసమర్థులని వెలెత్తి చూపకూడదా? చెప్పిన తరువాత కూడా పరిష్కారం చేయకపోతే ప్రభుత్వం ఏమి చెస్తుందని సవాలు చెయకూడదా? ఆ పోలీసు అధికారిని మార్చి వేస్తామని ఘంటాపథంగా చెప్పలేరా? చెప్పాము. అయితే వాతావరణం, కాలమాన పరిస్థితి మారింది. వారు చెయగలుగుతారు. మేము, వారు కలసి ఈ దుర్మార్గం ఎదిరించగలుగుతామని చెబుతున్నాను. అలాగే ఇలాంటి కేసులు ఎన్నో వున్నాయి. మియాపూర్‌లోని పేదవాళ్ల మధ్య తరగతి వాళ్లభూములు కొనుక్కుని 600 మంది ఇళ్లు కట్టుకుంటామంటే అక్కడ ఇదే పరిస్థితి పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ అని అక్రమణ చేసుకుని అధికార బలంతో, దర్పంతో వాళ్ల నోరు మూయించి రాజ్యం చెలాయిస్తున్నారు. రసూల్‌పురంలో 71వ సర్వే నెంబర్‌లో 28 గుంటల భూమిని పోలీసు అధికారులు వాళ్లదని చెబుతున్నారు. ఉదాహరణకు రెండు, మూడు చెప్పాను:- ఇలాంటివి వందలు వున్నాయి. పోలీసు అధికారులు భూస్వాములకు, దళారులకు, బ్రోకర్లకు, ల్యాండ్ గ్రాబర్స్‌కు, రియల్ ఎస్టేట్ బిజినెస్ వాళ్లకు ఉపయోగపడుతున్నారు వాళ్లతో లాలూచీపడుతున్నారు. డబ్బులు

తీసుకుంటున్నారు. ప్లాట్లు తీసుకుంటూ వున్నారు. పేద వాళ్ల నోటిలో మట్టి కొడుతున్నారు. మరి ఇవి చేయాలంటే మేము తప్ప ఇంకెవరు చేయలేరు. ఇందుకు సంబంధించిన అధికారులకు ధైర్యం రాదు. ప్రజాస్వామ్యం వారి బాధ్యత కాదా జవాబుదారి వుండలేరా? ఈ బాధలు చాలా వున్నాయి. అందుకొరకు చక్కని సిద్ధాంతాలు చెప్పి శాసన సభలో కూర్చుని మాట్లాడేదీ కాదు. ప్రజల నిత్య జీవితంలో, నిజజీవితంలో మార్పులు కనబడాలి. వారు శభాష్ అనాలి తప్ప, ఎవరో శభాష్ అంటే రాజ్యం వచ్చేది కాదు. అందుకొరకు ఈ పోలీసు వ్యవస్థలో చాలా మార్పులు, రావాలి. పోలీసులలో మరి, రావాలి. ఇన్ని మార్పుల కొరకు డబ్బులు అక్కరలేదు. శంకుస్థాపనలు అక్కరలేదు. మనసులలో సంతృప్తి కావాలి. సంకల్ప స్థాపన కావాలి. సంఖ్యా బలం కావాలి. ప్రజల సహకారం కావాలి. అన్ని పక్షాలను ఐక్యత పరచాలి. అప్పుడే ఈ రాష్ట్రంలో అనేక, అనేక మార్పులు తెవచ్చు. నిజమైన సమసమాజం వైపు, నిజమైన ప్రజాస్వామ్యం వైపు, ప్రజల ఆకాంక్షలను ఒక డైరక్షన్‌లో త్రిప్పవచ్చు. ఆ కృషికి ప్రభుత్వం పాటుపడాలి. అలా అలా ప్రభుత్వం ఎన్నిసార్లు పాట్లు పడితే ప్రభుత్వం వెనుక, ప్రభుత్వం ముందు వుండి పోరాడతామని చెబుతున్నాము. ఎక్కడయినా, ఏమయినా లోపాలు జరిగితే చెప్పాను. వినకపోతే విధిలేక మా పాత ఆయుధాలను వెలికి తియవలసి వస్తుంది. ఆయుధధారులం మేము. ఈ ఆయుధాలు ఉపయోగించాల్సిన అవసరం వస్తే తప్పకుండా పోరాడుతాం. విమర్శిస్తాము. కోసం వచ్చినా, తాపం వచ్చినా ప్రజల కొరకు పాటుపడక తప్పదని ఒక హెచ్చరికగా మిత్రులకు సలహా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య అల్లూరు:- గౌరవనీయులైన అధ్యక్షా, మహాశయా 1996-97వ సంవత్సరమునకు ఓట్ అన్ ఎకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఒక కిష్టమైన సందర్భంలో ఈ బడ్జెట్ ప్రతిపాదన జరుగుతున్నది. గత 5 సంవత్సరాలుగా కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన నూతన ఆర్థిక విధానాలు చాలా మంచివని వాటిని ప్రజల

వద్దకు తీసుకువోతామని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపరిచింది. మేము విమర్శించాము. కాని ఈ సంవత్సరం ఆ నూతన ఆర్థిక విధానాల బోలికి పోలేదు. కనీసం పొగడకుండా వదిలిపెట్టినందుకు మన రాష్ట్ర ఆర్థిక మంత్రిని నేను అభినందిస్తున్నాను. మొట్టమొదట గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ రోజు మన రాష్ట్రం వేరుగా లేదు. గౌరవనీయులు సోదర శాసన సభ్యులు శ్రీ గాదె వెంకటరెడ్డిగారు ఒక స్నేడె చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రజలకు గత రెండు సంవత్సరాలుగా పెంచిన సౌకర్యాలను గురించి చెప్పారు. కానీ దానికి రెండవ మార్గము వున్నది. ఆ మార్గాన్ని వారు అర్థం చేసుకుని చెప్పితే బాగుండేది. గత 5 సంవత్సరాలుగా చక్కగా ఎత్తి వేసిన నూతన ఆర్థిక విధానాల పర్యవసానమే ఈ రోజు భారత దేశంలోని, ఆంధ్ర దేశంలోని మధ్యతరగతి ప్రజానీకం పడే బాధలకు, ఈ పెరిగిన ధరల పర్యవసానమే ప్రధాన కారణం అని చెబుతున్నాను. ఈ రైతుల పరిస్థితి ఏమిటి? 7.50 రైతుల పరిస్థితి దిగజారడానికి కారణం ఎరువుల ధరల పెరుగుదల ట్రాక్టర్స్ ధరల పెరుగుదల, బాడుగుల ధరల పెరుగుదల, ఆఖరికి విద్యుచ్ఛక్తి ధరలు పెంచవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. దినకంతటికీ కారణం రూపాయి విలువ తగ్గిన కారణంగా ధరలు పెరిగిపోయాయి. మందులు, గుడ్డల ధరలు పెగిపోయాయి. వాటివల్ల వచ్చే ఇబ్బందులకు ఎవరు బాధ్యత వహించాలి? దానిని ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం అర్థం చేసుకోవలసిన అవసరం ఏంతైనా ఉన్నదని మనం గుర్తుపెట్టుకోవాలి. రెండు రూ.లకు కిలో బియ్యం ఇవ్వచ్చు. లేకపోతే గట్టి ఇళ్లు కట్టి ఇవ్వవచ్చు. అయితే అవి పెరిగే ధరల పర్యవసానానికి ఎంతవరకు సహకరిస్తాయి? అందుకనే నేను చెప్పేది ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ప్రజలు పడే బాధలన్ని మీరు నెత్తిన వెసుకోవలసిన అవసరం లేదు. అందుకనే వారికి స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. అందుకని ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం అనుసరించేటటు వంటి ధరల విధానాన్ని గాని, సబ్సిడిల కోత విధానాన్ని గాన్ని సూచన ఆర్థిక విధానాల పర్యవసానంగా రైతాంగం మీద, కష్ట జీవుల మీద పడే భారం గాని, వాటితో పోరాడే కంటె ప్రజల వద్దకు మీరు వెళ్లాలి. అది చేయకపోతే మీరు ప్రజల హృదయాలను చూరగొనలేరు. కాబట్టి ప్రజలకు నచ్చచెప్పాలి. లేకపోతే మీరు ప్రజల ముందు ద్వాయిలుగా నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని, కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించే ఈ నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం

కఠినమైన వైఖరి తీసుకోవాలి. దానికి వ్యతిరేకంగా పోరాడే దానికి ముందు రావాలి. ఇచ్చిన రానున్నయితే. ఒక రకంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పర్యవసానం చెప్పనప్పుడు, ప్రజల్ని తప్పు దారి పట్టించే ఎవరికైనా ఎంతోమంది మార్గాలు తెలుసుకోవాలనే ఆలోచన ఉండదు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒక్కటే ఎందుకు వదిలిపెట్టిందో అని నేను ప్రశ్నిస్తున్నాను. అది ఒకవేళ రాజకీయ ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వానికి పెట్టే ఖర్చులు అనివార్యం ఉన్నాయి ప్రాజెక్టుల ఖర్చు పెరిగిపోతున్నాయి. సిమెంట్, ఇనుము ధరలు పెరుగుతూపోవడం ఎల్లా ప్రాజెక్టుల ఖర్చు పెరగడం లేదా ఏమన్నా ఉపయోగుస్తుల ఖాతాలు ఎందుకు ఇవ్వాలి? నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి. పర్యవసానంగా జీతాలు పెంచవలసిన అవసరం లేదా ఉంది. అయితే ఇవన్నీ ఎవరి విధానాలు? రాష్ట్ర ప్రభుత్వం విధానాలా? కాదు. వాస్తవ విషయాన్ని స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. అట్లా చెప్పకపోయినట్లయితే మన భారత దేశ ప్రజాస్వామ్యం, ఏ విధంగా ఆంధ్ర దేశ జనాన్ని మనం ఎప్పుడూ పట్టించుకోవడం లేదని అవుతాం. అప్పుడు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుందని మీకు సవినయంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఒక్కసారి ఆలోచించుకుంటే 1980-81 సంవత్సరంలో స్థిర ధరల ప్రకారం కానీ, ప్రస్తుత ధరలు తీసుకొన్నట్టయితే, మన రాష్ట్ర తలసరి ఆదాయం పడిపోయింది. మన ఆర్థిక దేశం యొక్క దొంగలెక్కలో పెరుగుదల, వస్తూత్పత్తి తగ్గిపోయింది ఇనిస్టిట్యూషన్ 12, 13 శాతం చొప్పున రంగంలోకెల్లా ఉంది కాబట్టి ధరలు పెరిగాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి చెప్పారు. అదంతా వాస్తవం ఒప్పుకొన్నాడు 1980-81 స్థిర ధరల ప్రకారం మనం డబ్బు విలువను లెక్కించి చూసుకొన్నట్టయితే మన రాష్ట్రం వెనుకడుగు వేసింది. ఆర్థికంగా పురోగమించ లేదు. తిరోగమించింది. ఈ విషయం గురించి సీరియస్‌గా ఆలోచించాలి ఎందుకని తిరోగమించింది? పారిశ్రామికోత్పత్తి 9 శాతానికి పడిపోయింది. అన్ని కూడా తీసుకొంటే 3 3 శాతం పెరిగింది అని చెప్పి లెక్కలు ఇస్తున్నారు. జనరల్‌గా పారిశ్రామికోత్పత్తి 9-5 శాతానికి పడిపోయిన తరువాత, రాష్ట్రంలో సరుకులు ఏ విధంగా చలామణి అవుతాయి దాని మీద వచ్చే పన్నులు రాష్ట్ర బడ్జెట్‌కు ఏ మేరకు చేరుతాయి అనే విషయం ఆలోచించాలి. ఇది చాలా సీరియస్ విషయం. దీనిని ఆర్థిక మంత్రిగారు నోట్ చేసుకోవాలి.

సాగు నీరు విషయానికి వస్తే, గత మూడేళ్లలో 10 లక్షల ఎకరాలు సాగు లేకుండా పోయింది· దీనికి బాధ్యులెవరు? దీనికి బాధ్యత రాష్ట్రప్రభుత్వమే వహించాలి· ఈ విషయం కూడా సీరియస్‌గా ఆలోచించాలి· ఇందాక మిత్రులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు, మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 115 లక్షల టన్నులకే నిలిచిపోయిందని· ఎందుకు నిలిచిపోయింది? మన కంటె ఎంతో ఎనుకబడి ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ రోజు మనల్ని దాటిపోయి 124 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఏ విధంగా పండించ గలుగుతున్నది? తమిళనాడు ప్రభుత్వం మన రాష్ట్రం కంటె ఎందుకు ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నది? ఎక్కడ ఉంది ఈ బలహీనత? 10 లక్షల ఎకరాలు సాగు నీరు గల భూమిలో సేద్యం కాకుండా ఉన్నదంటే, అది చాలా ఆలోచించదగ్గ విషయం. సీరియస్‌గా అటెన్షన్ డ్రా చేసి మనం ఆలోచించవలసిన అంశం ఇది· దీనికి కారణం వర్షాలు తగ్గాయనా? కాదని నేను చెపుతున్నాను·

ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో మైనర్ ఇరిగేషన్ క్రింద ఉన్న చెరువులు సరిగా ఉన్నాయా? లేనే లేవు· వర్షాలు వచ్చే వరకు చెరువులు కట్టలు తెగవు· వర్షా కాలం వచ్చేసరికి చెరువులకు గండ్లు పడటం, తెగిపోవడం జరుగుతున్నది· రాష్ట్రంలో మొత్తం పరిస్థితి ఇదే· నిండిన చెరువు కట్ట తెగితే, ఆ చెరువు క్రింద ఉన్న ఆయకట్టులో పంటలు ఎట్లా పండుతాయి? నల్గొండ జిల్లాలో నాకు తెలిసినంత వరకు 150 చెరువులు తెగిపోయాయి· వీటికి మూడేళ్ల నుండి రిపేర్లు చేయించలేదు మా జిల్లాలో 300 చెరువులు మూడేళ్ల నుండి తెగి ఉంటే, ఇంతవరకు గండ్లు పూడ్చలేదు· రీబండ్స్ వేసుకొన్న రైతులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదు· ఇదీ ప్రభుత్వం యొక్క పరిస్థితి· తెగిన చెరువులను రిపేర్ చేయించకుండా· కురిసిన వర్షాన్ని చెరువుల్లో నిలుపుకోకుండా, ఈ రాష్ట్రంలో ఏ రకంగా వస్తూత్పత్తి పెంచుతారో ఆలోచించమని కోరుతున్నాను· కేవలం పెద్ద ప్రాజెక్టుల ద్వారానే మనం వ్యవసాయం అంతా అభివృద్ధి చేసుకోగల్గుతామని అనుకోవడం చాల పొరపాటు· మైనర్ ఇరిగేషన్ పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ చేసింది· ఈ అశ్రద్ధకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది·

మన రాష్ట్రంలో రెండు రకాల చెరువులున్నాయి· పంచాయితీరాజ్ చెరువులు, పి·డబ్ల్యూ·డి· చెరువులు అని మన రాష్ట్రంలో ఉన్నాయి· అవన్నీ గొలుసుకట్టుగా ఉంటాయి· ఒక చెరువు కొంచు ఇంకొక చెరువుకు నీటివనరుగా ఉంటుంది· పంచాయితీరాజ్ చెరువులకు, పి·డబ్ల్యూ·డి· చెరువులకు ఏ మాత్రం పొంతన లేదు· పంచాయితీరాజ్ చెరువులు తెగితే, దాని క్రింద ఉన్న పి·డబ్ల్యూ·డి· చెరువు మీద పడుతుంది, అదే విధంగా పి·డబ్ల్యూ·డి· చెరువు తెగితే పంచాయితీరాజ్ చెరువు మీద పడుతుంది· ఆ విధంగా గొలుసుకట్టుగా ఉన్న మొత్తం చెరువులన్నీ తెగిపోతాయి· ఈ విధంగా రెండు రకాల చెరువుల నిర్వహణ వల్ల మొత్తం చెరువుల వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారిపోతున్నది· మా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగుచేస్తారు· అయితే ఈ చెరువులు సరిగా లేని కారణాన, అర్ధ వర్షాల కారణాన, మూడు లక్షల ఎకరాల్లో మాత్రమే ప్రస్తుతం·

సాగు చేస్తున్నారు. దీనికి కారణం వర్షం ఒకటే కాదు. చెరువులు బాగా లేకపోవడమే. పోనీ ప్యాజెక్టులు కట్టిన చోట కాలువలు ఉన్నాయా అంటే అదీ లేదు. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ కానివ్వండి. లెఫ్ట్ కెనాల్ కానివ్వండి, కొన వరకూ ఉన్న పొలాలకు మీరు నీరు ఇవ్వగల్గుతున్నారా? మొదట్లో ప్యాజెక్టు క్రింద ఉన్న ఆయకట్టుకు కొన వరకు నీళ్లు ఇస్తామని కాబువలు త్రవ్వారు. కాని అవి కొన వరకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. పర్యవసానంగా నాగార్జునసాగర్ ప్యాజెక్టు క్రింద నిర్దేశించిన 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు గాను ఇప్పుడు 12 లక్షల ఎకరాలు మాత్రమే సాగవుతున్నది. దీనిని సరిదిద్దడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొంటున్నదా? ఇక రాష్ట్రంలో స్థూలంగా రాష్ట్ర 8.00 ప్రభుత్వ పరిశ్రమలు. కొన్ని వేల కోట్లు ఖర్చు పెట్టిన మన దగ్గరలోని రా. పరిశ్రమలు ఈరోజు సరైన నిర్వహణ లేక వున్నాయి. వాటిని లాభాలు సంపాదించే దిశగా, s కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా చేసే ఆర్థిక వనరులను పెంచుకునే ఉద్దేశ్యం రాష్ట్రప్రభుత్వానికి వుందా? సుబ్రహ్మణ్యం అనే ఆయన యిపి కార్మికులకు, ప్రజలకు వ్యతిరేకమని మూసివేయాలని అన్నాడు కూడా. ఇట్లా అయితే తెచ్చిన అప్పులు ఎట్లా తీరుస్తారు? ఉపాధి ఎట్లా కల్పిస్తారు? రిపబ్లిక్‌ఫోర్జ్ కంపెనీ, ఆచ్యెన్ కంపెనీ, మాడిల్గాలో సిరామిక్ ఫ్యాక్టరీ. ఇవన్నీ ఒకప్పుడు లాభాలు తెచ్చాయి. వీటిని మోడర్నయిజు చేయాలి. ఇలా చేస్తే ఉపాధికార్మికులకు దొరుకుతుంది. రాష్ట్రప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కాని తన అధ్వర్యంలో వున్న పరిశ్రమలను చక్కగా నడిపించే ఆలోచన లేకుండా అలా వదలివేసి, అప్పులు తీర్చలేక, వేలాదిమంది కార్మికులు ఉపాధికోల్పోయే పరిస్థితికి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం దెబ్బ తినే స్థితికి వచ్చింది. ఈ విధానం మార్చుకోవాలి.

ఇక రాష్ట్రంలో రైతులకు తమ పెట్టుబడికి తగిన వనరు ఎంతవరకూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది? మొత్తం రూ.16 వేల కోట్లు కమర్షియల్ బ్యాంకులు, కోఆపరేటివ్ బ్యాంకులు అప్పులు యిస్తున్నాయి. కాని రైతాంగానికి నికరంగా వచ్చేది రూ.3 వేల కోట్లు మించదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్పత్తి పెంపుదలకు ప్రధానకారణమైన వ్యవసాయరంగానికి యిచ్చే రూ 2 వేల 500 కోట్లలో చేరేది రూ 300 కోట్లు మించదు. రూ 5 కి రూ. 10 కి వడ్డీలు తెచ్చి రైతులు పెట్టుబడులు పెడుతున్నారు. రైతు ఈనాడు దోపిడీకి గురవుతున్నాడు. రైతులకు సరసమైన రేట్లకు వడ్డీకి ప్రభుత్వం ఎందుకు యిప్పించలేదు.

ఇక ధరల సమస్య. వెంకటరెడ్డి గారు చెప్పారు, కేంద్రప్రభుత్వం వల్ల ధరలు పెరుగుతున్నాయంటే, రైతులను ఆదుకోడానికి రాష్ట్రప్రభుత్వం చేయాల్సింది చేయాలిగా. కాటన్ యింపోర్ట్ పాలసీ లాంటి యొక్క పత్తికి లొంగి రైతులు మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. కేంద్రప్రభుత్వం దీనిని అదుపులో పెట్టే పరిస్థితి లేదు. రైతులు దివాళా తీస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి వీరిని బయటపడేలా చేయాలి. వచ్చే సంవత్సరమైనా రైతులను ఆదుకుని బఫర్‌స్టాక్ నిర్మించేందుకు, జాగ్రత్త చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుంది.

ఈ రోజు నీటిపారుదల పెంపుదల అంటున్నారు· 2000వ సంవత్సరానికి బచావత్ అవార్డు ప్రకారం మనం ఉపయోగించుకునే నీటిని తర్వాత చర్చలలో అడిగే అవకాశం వుంటుంది· హంద్రీనీవా, గాలేరునగరి, పుండికోట, వెలిగోడు రిజర్వాయరు, టీమాపథకం అన్నీ కూడా ఎప్పుడో చేసి వుండాల్సింది· 5 లేక 10 సంవత్సరాల క్రితమే చేసివుండాల్సింది· కాలం మ్రుధా చేశాం· దీనికి ఎవరు కారణం అని నిందించాల్సిన అవసరం లేదు· ఇంకా 4 సంవత్సరాలుంది· ఎవరు పూర్తి చేస్తారు? పాతికో యాభయ్యో కోట్లు కేటాయించినంత మాత్రం చేత పూర్తి అయిపోతాయా? కేంద్రప్రభుత్వం పరిశీలను యిచ్చినా యివ్వకపోయినా ఎవరు, యిష్టం వచ్చి ప్రజల సొమ్ము తీసుకోవాలి· వీటికి కేంద్రప్రభుత్వం అనుమతి యివ్వాలి· తీసుకున్నాం అంటే ఏం చేస్తాడు కేంద్రప్రభుత్వం? ప్రజలకు చెబుతాం, 4 ఎళ్లు మాత్రమే వుండి, పూర్తి చేయాలని· లేకపోతే వర్షాధార భూములు కరువుతో కుమిలిపోవాల్సివస్తుంది ప్రజలకు చెబుతాము· కేంద్రప్రభుత్వం తన వైఖరి మార్చుకుని పరిశీలను యిస్తుంది· మామూలుగా సంప్రదాయ పద్ధతుల్లో ఆర్థికశాఖమంత్రి గారు గొప్పగా చెప్పారు· కాని ప్రయారిటీస్ ఆ బడ్జెటులో లేవు· లక్ష్యాలు లేవు· సంకల్పం లేదు ఆ బడ్జెటులో· ఆంధ్రప్రభలను నమ్మి అప్పులు తీసుకోడానికి ప్రజల వద్దకు పోండి ఖచ్చితంగా కేంద్రప్రభుత్వం శాంక్షను యిచ్చితీరుతుంది· ఆ రకంగా పూర్తి చేస్తాం·

(అధ్యక్షత వహించిన డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన ప్రభాకరరావు స్థానంలో వున్నారు)·

మద్యపానం నిషేధించేక రాష్ట్ర ఖజానాకు రూ· 1200 కోట్లు నష్టం వచ్చిందని అన్నారు· అది కరెక్టు కాదు· నాలా డబ్బు జనం వద్ద మూట కట్టి లేదు· మీరు 10 శాతం సేల్స్‌టాక్సు వసూలు చేస్తున్నారు· ఖచ్చితంగా ఆ 10 శాతం పెరుగుతుంది· మద్యపాననిషేధం కారణంగా వినరులు తగ్గిపోయాయని చెప్పడం సరికాదు· ప్రత్యామ్నాయంగా తెలియకుండానే పెరుగుతుంది· స్ట్రెమ్‌లైన్ చేసి లీకేజెస్ అరికట్టి చేస్తే రెండు వేల కోట్లు మూపాయలు వస్తాయి·

ఈ రోజు ఆంధ్ర దేశంలో కాంట్రాక్టర్ సిష్టం ఒకటి వుంది· ఇది ఏమిటి? దీని పర్యవసానం ఏమిటి? సభ ముందు పబుతున్నాను· కాంట్రాక్టరు సిష్టంను ఎబాలిస్ చేయాలని నేను కోరుతున్నాను· సుమారు 4 వేల కోట్ల రూపాయలు ప్రజా పనులకు పెట్టిస్తున్నాము· పబుతులో ఎంతవరకూ సద్వినియోగం అవుతోంది? కాంట్రాక్టర్సు, ఆఫీసర్సు, పలుమంది కలిగిన రాజకీయనాయకులు, అధికారంలో వున్నళ్లు ఇలా వీరు ఏ దామాషాలో పంచుకుంటున్నారో లెక్కలు వేయండి· కేంద్రం ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ చెప్పినట్లు 40 శాతం మాత్రమే పనులు జరుగుతాయి· మిగతా రూ·60 శాతం ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది; రూ·4 వేల కోట్లలో రూ·1600 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు· మిగతాడబ్బు దుర్వినియోగం అవుతోంది· దీనిని అరికట్టే కృతనిచ్చయం

ప్రభుత్వానికి లేదా? ఆంధ్రదేశంలో కనస్ట్రక్షను కార్పొరేషను వుంది. అది ఎల్లమందు తిన్న పందికొక్కు మాదిరిగా వుండేలా పెట్టారు. దానిని పునరుజ్జీవింపచేయండి. వేలాదిమంది ఇంజనీర్సు వున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో కడతారు. క్వాలిటీ మెయిన్‌టెయిన్ అవుతుంది ప్రతిసంవత్సరం రెండు వేల కోట్లు ఆదా అవుతుంది. ఎస్టిమేట్ రూ. 15 వేలకోట్లు చేసేదానికి రూ. 5 వేల కోట్లతో ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. ఎందుకు కట్టలేరు? ప్రకాశం బ్యారేజీ కట్టారు. నాగార్జునసాగరు డ్యాం కట్టారు. ప్రభుత్వ డిపార్టుమెంట్సు 8-10 చేసిన మోడల్సు చాలా గట్టిగా మన్నికగా ఉన్నాయి. కంట్రాక్టర్సు కట్టే ఇంటి కంటే రూ. కూడా చాలా బాగున్నాయ్. వేరు శాశ్వతంగా నిలబడి పోయేటట్టువంటిదిగా ఉన్నాయి. ఎందుకనీ మేము చెబుతున్నాము. మీరు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను బిగుర్చింప చేయండి. పునర్నిర్మింప చేయండి. నీరుద్యోగులైన ఇంజనీర్ల చేత పని చేయించి డబ్బును సద్వినియోగం చేయండి. 4 సంవత్సరాలలో ఇప్పుడు మీరు పెట్టే డబ్బుతోనే చాలావరకు ప్రాజెక్టులు పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు రోడ్లకు కంకరవేస్తున్నారా? తారు వేస్తున్నారా? కిరసనాయిలు కలిపి, రబ్బరు వేస్తున్నారు, వాన కురిస్తేపోతుంది. 50 శాతం కంకర కూడా వేయడం లేదు. టీర్డింగ్సులో సిమెంటు వేస్తున్నారా? చెరువుల కట్టలకు మట్టి వేస్తున్నారా? ప్రాజెక్టులు, కాలువలు కట్టారు, స్టాండర్డుని ప్రకారం కడుతున్నారా? ఆ రంకగా కట్టినందువల్లే కొసలకు నీరు పారడంలేదు చెరువులకు నీరు వచ్చినా కట్టలు తెగకుండా ఉంటున్నాయి. వాన కురిస్తే మటుకు పోతున్నాయి. అందుకని ఈ సిష్టమ్‌ను ఎబాలిష్ చేయండి. ఎబాలిష్ చేసి కనష్ట్రక్షన్ కార్పొరేషన్ ద్వారా చేయమని మేము కోరుతున్నాము. మన కనక దుర్గ వారిధి ఉత్తరప్రదేశ్ కనష్ట్రక్షన్ కార్పొరేషన్ చేత కట్టబడింది. అది కూడా ప్రభుత్వ సంస్థ ఇక్కడకు వచ్చి ఆ ప్రాజెక్టును కట్టారు. మనం సిగ్గు పడాలి. మనం మన ఆంధ్రదేశంలో కట్టుకోలేమా, కట్టుకోగలము. ఈ రోజు కనష్ట్రక్షన్ కార్పొరేషన్ ద్వారా ఈ ప్రాజెక్టు పనులను చేపట్టినట్లయితే ఖచ్చితంగా పూర్తి చేయగల్గుతారు. ప్రజలను దాంట్లో భాగస్వాములను చేయడానికి అవకాశం ఉంటుంది. కాంట్రాక్టర్సు తినివోతున్నారు, లంచగొండితనం ఎక్కువ అయినది. ప్రజలు దూరంగా ఉంటున్నారు. ప్రజలు భాగస్వాములు అయితే వారు పాల్గొనేటటువంటి అవకాశం కనబడుతుంది. కాబట్టి ఈ కనష్ట్రక్షన్ కార్పొరేషన్ ద్వారా ప్రజా పనులను సద్వినియోగం చేసి మీరు బోలెడు డబ్బును 4వేల కోట్ల రూపాయలతో రెట్టింపు చేయగల్గుతారు. ఆ రకంగా డబ్బు చాలా ఆదా అవుతుంది. ప్రజా పనులు చేయగల్గుతారు. మీరు ఆ రకంగా చేయమని కోరుతున్నాను. మీరు విదేశీ కంపెనీలను చాలా సంతోషంగా ఆహ్వానిస్తున్నారు. ఈ విదేశీ కంపెనీలు వచ్చి ఒక్క ప్రాజెక్టు కట్టి లేకపోతే రెండు ప్రాజెక్టులు కట్టినా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉండే విద్యుచ్ఛక్తి పంపిణీ వ్యవస్థ, విద్యుచ్ఛక్తి బోర్డు ఆర్థిక వ్యవస్థ పటాపంచల్నె కూలిపోతుంది. మొత్తం అధిక భారం పడుతుంది. వాళ్లు పెట్టే పెట్టుబడి ఎక్కువే, లాభాలు కూడా ఎక్కువే మనం కట్టే ఇవ్వవలసిన రేటు చాలా ఎక్కువ. మనం పంపకం చేయాల్సి వచ్చేటప్పటికి యూనిట్‌కి 4-60 పైసలు పడుతుంది. మనకు 2-20 పైసలు పడుతుంది. వైజాగ్‌కి విద్యుచ్ఛక్తి కలిపితే 1-30 పైసలకు మనం చేస్తున్నాము. అటువంటిది 4-60 పైసలకు వాళ్ల దగ్గర కొని పంపిణీచేస్తే ఈ ఆర్థిక భారం అంతా విద్యుచ్ఛక్తి బోర్డు మోయవలసి ఉంటుంది. విదేశీ కంపెనీలను తీసుకొచ్చి

విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లయితే ఖచ్చితంగా మన విద్యుచ్ఛక్తి బోర్డు దివాళాకు దారితీస్తుంది· ఇది ఎన్‌రాన్ అనుభవంలో చెబుతున్నాము· విద్యుచ్ఛక్తి బోర్డును ముంచి వేయదలుచుకొంటే విదేశీ కంపెనీలను తీసుకురండి· విద్యుచ్ఛక్తి బోర్డును బాగు చేయదలచుకొంటే వాళ్లను రానీయకండి మీరు పవర్ కార్పొరేషన్ నిధులు, మన రాష్ట్ర ప్రభుత్వం నిధులు, పబ్లిక్ డిబెంచర్లు ఈ మూడింటిని కలిపి ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయలతో 500 మెగావాట్లు, 600 మెగావాట్లు ధర్మల్ స్టేషన్లు నిర్మించడానికి అవకాశం ఉంది ఈ స్థితిని ఆలోచించాలి· మురుగూ మురుగూ పోయి దీపాన్ని ముద్దు పెట్టుకొంటే ఏగతి పడుతుందో విదేశీ మల్టీ నేషనల్ కంపెనీలను పవర్ సెక్టారులో ప్రోత్సహిస్తే అలాగే మునిగిపోవడానికి అవకాశం ఉంటుంది· మన బోర్డు కూడా మునిగిపోతుంది· ఈ విషయాన్ని మేము పార్టీపరంగా చెబుతున్నాము· ఒక విషయాన్ని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను· పోతేపోతయ్యా రివోర్టు ప్రకారం 3 శాతం కాకపోతే 5 శాతం ఓన్లీ రిటర్న్ మీరు క్యాలుక్లేట్ చేసుకొని వనరులు పెంచుకోండి ఏమీ అభ్యంతరం లేదు· ఎక్కడైనా డీప్ బోరు ఉంటే తప్ప సింగిల్ ఫేజ్ కరెంటు ఇవ్వినట్లయితే 15 శాతం విద్యుచ్ఛక్తి సేవ్ అవుతుంది· దాదాపు 1000 మెగావాట్లు విద్యుచ్ఛక్తి సేవ్ అవుతుంది· పెట్టాల్సిన పెట్టుబడి 600 కోట్ల రూపాయలు పెట్టినట్లయితే వెయ్యి మెగావాట్లు పవర్ సేవ్ అవుతుంది దీని గురించి ఎందుకు ఆలోచించరని నేను అడుగుతున్నాను· వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి చేయాలంటే 4 వేల కోట్ల రూపాయలు కావాలి· దానిని చేస్తే పవర్ కట్ నుంచి బయట పడడానికి అవకాశం ఏర్పడుతుంది· కాబట్టి ఈ రకంగా కొన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసి ఉంటుంది· ముఖ్యమైన విషయం మద్యనిషేధాన్ని అమలు జరిపారు దొంగసారా వెల్లువలివిడిగా వస్తుంది· ఇతర రాష్ట్రాల నుంచి వస్తుంది· ఈ రాష్ట్రంలో కూడా కాచి బ్లాకులో అమ్ముతున్నారు మద్యనిషేధం అనేది రామారావుగారు కాని, ఈ ప్రభుత్వం కాని ప్రజలకు ఇచ్చిన వరం కాదు అని నేను చెబుతున్నాను· ఆంధ్ర దేశంలో మహిళలు పోరాడి సారాయి వద్దు, మా ఊరికి వద్దు, మా జిల్లాకు వద్దు ఒక మహిళా శక్తిగా పెంపొందిన కార్యక్రమంగా మద్యనిషేధాన్ని చేపట్టారు· ఈ రోజు ప్రజలను సమీకరించి పోరాడి ముఖ్యంగా మహిళాశక్తి ముందుకు తీసుకొచ్చి తమ బిడ్డలకు భర్తలకు నచ్చచెప్పి త్యాగనీయకుండా చేశారు· దానివలన మద్యనిషేధం జయప్రదం అయినది కాని ఈ రోజు కొంత మంది దురాశాపరులు దొంగ సారాయి కాచి త్యాగడానికి ప్రోత్సహించి, అక్రమంగా లాభార్జనకు చూస్తున్నారు· ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కాని, ఎం·ఎల్ ఎలు కాని దొంగసారాయిని ప్రోత్సహించ కూడదు· కేసులు తీసుకొంటే సహకరించ కూడదు· ఒక సంకల్పంతో ఎం·ఎల్·ఎ·ల చేత మద్యనిషేధానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించి మద్యనిషేధ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనే విధంగా ఏకోన్ముఖంగా కృషి చేయాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను· ఆంధ్ర దేశంలో 50 లక్ష ల మంది నిరుద్యోగులు ఉన్నారు· 7 కోట్ల 30 లక్ష ల జనాభాలో చదువుకొని పనిచేగలిగే ఉద్యోగులు ఒక ప్రక్క భవిష్యత్తు మీద ఆశపెట్టుకొని వాళ్ల ఆశలు అడియాశలు కాగా 50 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు· ఎంప్లాయిమెంటు ఎక్సేంజ్‌లలో ఉన్నారు· ఎంప్లాయిమెంటు మీద నిరాశ కల్గిందని నిస్పృహతో బయట ఉన్నారు· డెల్టా

ఎరియాల్లో వ్యవసాయ కార్మికులకు 120 రోజులు పని ఉంటుంది. మెట్ట ప్రాంతాల్లో 70, 80 రోజులు మాత్రమే పని ఉంటుంది. వాళ్ళు అందరూ వలసపోయి జీవించేటటువంటి పరిస్థితిలో ఉన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులకు మీ ప్రభుత్వం చూపించిన కార్యక్రమం ఏమిటి? ఆర్థిక శాఖ మంత్రి వచ్చే 4 సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి వస్తుంది అన్నారు. విదేశాల నుంచి వచ్చే లక్ష కోట్ల రూపాయల పెట్టుబడిలో ఎంత మందికి ఉద్యోగాలు వస్తాయి? ఇందాక రాజేశ్వరరావుగారు చెప్పినట్టు ఎంతమందికో రావు. ఎన్రాన్ కంపెనీ 35౦౦ కోట్ల రూపాయలు మహారాష్ట్రలో పెట్టుబడి పెట్టి 2వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తే అక్కడ కేవలం ఉద్యోగాలు దొరికేది 300 మందికే. అది కూడా ఫారెన్ ఎక్స్పర్ట్సుకే ఉంటుంది.

8.20 మనకు దొరికే ఉద్యోగాలు ఎటువంటివంటే – వారి ఇళ్ళు శుభ్రం చేయడం, వారి రా. | బూట్లను పాలిష్ చేయడం, వారికి అన్నం వడ్డించడం, వారు తిన్న ప్లేట్లు కడగడం ఇటువంటి ఉద్యోగాలే మనకు దొరుకుతాయి. మీరు లక్షలకోట్ల రూపాయలు 4 ఏళ్ళలో పెట్టుబడి పెతామని అంటున్నారు. ఈ లక్షలకోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఎంతమందికి ఉద్యోగాలు ఇప్పిస్తారని ప్రశ్నిస్తున్నాను. ఈ లక్షలకోట్ల రూపాయల పెట్టుబడితో మీరు ఉత్పత్తి పెంచవచ్చు, సరుకులు మార్కెట్లోకి బాగా రావచ్చు, కాని ఈ దేశం పేద దేశం అయిపోతుంది. అమెరికా వారు తమ దేశంలో పెట్టుబడి పెడితే 7 శాతం కంటె డివిడెండు రాదు. ఇదే ఇండియాలో పెట్టుబడి పెడితే 16 శాతం డివిడెండు తీసుకుంటారు. ప్లేగా వారి దేశంలో పన్ను రాయితీ తీసుకుంటారు, మన దేశంలో మన ప్రజలను దోపిడీ చేసి పన్నులను ఎగవేసి నిరుద్యోగులను చేయడానికి మనం అవకాశం వారికి కల్పిస్తున్నాము. ఈ 50 లక్షల మందికి ఉద్యోగాలు చూపించవలసిన బాధ్యత గవర్నమెంటు మీద ఉంది.

అందువల్ల మీరు ఇండస్ట్రియల్ పాలసీలో చూపించింది – భూమి ఇస్తాం, నీరు ఇస్తాం, ఎలక్ట్రిసిటీ ఇస్తాం గవర్నమెంటు క్యాపిటలిస్టులతో ఫ్రెండ్లీ రిలేషన్స్ మెయిన్టెయిన్ చేస్తామని చెప్పింది వినడానికి బాగా ఉంటుంది. ఈ 50 లక్షల మంది నిరుద్యోగులకు ఏమి చూపిస్తారని అంటున్నాను. మీరు వారికి ఏమీ చూపించలేకపోతే, వారి దారి వారే వెతుక్కుంటారు. ఈ అసెంబ్లీ ఈ ప్రభుత్వమూ అప్పుడు ఇట్లా ఉంటాయని నేను అనుకోను. అందవల్ల ఏ ప్రభుత్వమ్మెనా అసలు ఉత్పత్తి జరిగేలా చూడాలి. ప్రజలందరికీ తిండి పెట్టాలి. మీరు రు. 2.00 లకు కిలో బియ్యం ఇస్తున్నారు. బాగుంది. ఒక నీరుద్యోగికి ఆ బియ్యం కొనుక్కోవడానికి రు. 2.00 ఎక్కడివి? ఎక్కడ నుంచి వస్తుంది? మీరు ఉద్యోగం చూపించరు. వారు ఆత్మహత్య చేసుకుని పనిపోవాలి.

ఈ రోజు చేనేత కార్మికుల పరిస్థితి ఏమిటి? ఎక్కడో జరీ నేసుకునేవారు, సిల్కు నేసుకునేవారి గురించి కాదు నేను చెప్పేది. భారత దేశానికి విదేశాలలో పేరు తెచ్చిన చేనేత కార్మికులు చాలా మంది ఈనాడు ఆత్మ హత్యలకు పాల్పడడం, రాళ్ళు మోయడం, వంటి పనికి, రిక్షాలు లాగడానికి పోవడం వంటి పరిస్థితులు ఉన్నాయి. వారిని గట్టెక్కించ లేకుండా ఉంది ప్రభుత్వం.

అందుకని మానవ వనరులను సరిగా పెంచి పోషించుకుని, వారికి పని చేయడానికి అవకాశం కల్పించే పరిస్థితులను తీసుకురానట్లయితే ఏ రకంగానూ ప్రభుత్వం ఆర్థికంగా దేశాన్ని ముందుకు తీసుకుపోలేదు. మానవ శ్రమలోంచి విలువ ఉత్పత్తి అవుతుంది. శ్రమ చేయలేకుండా ఈ 50 లక్షల మంది నిరుద్యోగులుగా కూర్చున్నపుడు, వారి శ్రమ వృథా అయిపోతుంది. వాల్యూ ప్రొడ్యూస్ కారు. వాల్యూ ప్రొడ్యూస్ కానపుడు వారికి తిండి ఎట్లా వస్తుంది, వారు బ్రతికేది ఎట్లా? ఆంధ్ర దేశం ఎట్లా ముందుకు పోతుంది? దీనికి ఒక పరిష్కారం ఆలోచించాలి.

వీరు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడిలో పెట్టే పరిశ్రమల వల్ల ఇది వరకు ఉండే సన్న చిన్న కుటీర పరిశ్రమలు గుర్తు స్థాయిలో ఉండే పరిశ్రమలు దివాళా తీస్తాయి. దీనికి జేర్డ్ బాధిత వర్గాలనే ఉంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగం చూపించాలి. అందుబాటు ఎవరో పరిశీలించకుండా గొట్టిన్‌గా ఎడ్డీ పెట్టడం అనేది ఏ మాత్రం బాగాలేదు. ఈ బయటున్న సమస్యలన్నీ రాజకీయ సమస్యలని వీరు అనుకోకండి. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ఉంది. అది అణగారి ఉంది. కొద్ది రోజులలో అయినా అది బయటకు వచ్చే అవకాశం ఉంది. వస్తుంది కూడా. ఎవరైనా కమ్యూనిస్టులు కార్యక్రమం పెట్టుకుండా ఓట్లు అడిగే పరిస్థితి లేదు. మీ కార్యకర్తలందరూ కమ్యూనిస్టులు చెప్పినట్లే నిబాతున్నారని అనుకోవద్దు. కొంత కాలం ఓట్లు వేయవచ్చు మీ బుట్టలో ఉండే సంక్షేమ పథకాలతో ఓట్లు మాగ్నాలు ఆఖరుకు ముదుగుబోయే పరిస్థితి వస్తుందనే విషయాన్ని మీరు గుర్తించడం మంచిది.

డి-ఫారెస్ట్ 40 లక్షల, 50 లక్షల ఎకరాలు పంచుతామని అన్నారు. ఈ బడ్జెట్‌లో దానికి కేటాయించిన కేటాయింపే లేదు. మీరు ఎందుకు కేటాయించ లేదని అడుగుతున్నాను. దానికి ఒక రు. 10-15 కోట్లు కేటాయించి, 40, 50 లక్షల ఎకరాలు పంపకం చేసి, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించినట్లయితే, వ్యవసాయోత్పత్తి పెరుగుతుంది, దాదాపు 15 లక్షల మందికి ఉద్యోగ కల్పన చేసినట్లవుతుంది. ఈ విధంగా ఎందుకు చెయ్యరని అడుగుతున్నాను. రొటీన్ బడ్జెట్ వల్ల ఆంధ్ర దేశం యొక్క సమస్యలు పరిష్కారం కావు. కొత్త పద్ధతులు రావాలి. కొత్త పుంతలు తొక్కాలి. మనం ఎకనమిక్ క్రైసిస్‌లో ఉన్నాము. మన బడ్జెట్‌లో 30 శాతం అప్పులు, వడ్డీలు కట్టడానికే సరిపోతుంది. ఈ రోజు మనం వనరులకు అప్పుల మీదే ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. మేము ఈ రోజు చేసే సమస్యలు మౌలిక సమస్యలు. మీకు ఈ రోజు అది పట్టకపోవచ్చు. 4 ఏళ్ళ తరువాత లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో పెట్రోశుద్ధిశ్రమలను అనుమతించిన దానికి పర్యవసానం ఈ రోజు మళ్లీ పరిశీలించి మేము చెప్పింది వాస్తవమా లేక ఆర్థిక మంత్రి గుర్తించని విషయం వాస్తవమో అనేది తేల్చుకోవాలి.

ఈ రోజు చాలా కీలకమైనది. కొన్ని నిర్ణయాలను ఖచ్చితంగా తీసుకోవాలి. ఆంధ్ర దేశంలో నిర్ణయాలను అమలు జరిపే సంకల్పం ఉండాలి. అలా చేయగలిగితేనే ఈ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రజలలో నిలబడగలుగుతుంది. ప్రజలకు ఉండే

ఆశలను నెరవేర్చగలుగుతుంది· తిరిగి ప్రజల మన్ననలను పొందగలుగుతుంది· మేము బాధ్యతతో ఈ సమస్యలను చెప్పగలుగుతున్నాము· మా కార్యక్రమం అసెంబ్లీకే పరిమితం కాదు· బయట కూడా చెబుతాం· ఈ కార్యక్రమం ముందుకు తీసుకుపోతాము· ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని అదరిస్తారని ఆశిస్తున్నాము· మేము ఇచ్చిన సూచనలు తీసుకుని, ఆర్థిక మంత్రి దక్షతతో కూడిన కఠినమైన నిర్ణయాలు తీసుకునే సంకల్పంతో అమలుపరచాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఒక్క రోజులోనే పూర్తి చేయాలని, అశోక్ గజపతి రాజు గారి సుదీర్ఘమైన ప్రసంగంలోని ఇంతమంది ప్రతిపక్షనాయకులు, సభ్యులందరూ ఒక రోజులేనే తమ తమ అభిప్రాయాలను ఒక్క రోజులోనే వ్యక్తపరచాలనే తొందరపాటు నిర్ణయం కేవలం ఓట్లు గురించేనని నేను అనుకొంటున్నాను·

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 48 సంవత్సరాలు అయిపోయినా, మనం ఎన్ని పంచవర్ష ప్రణాళికలు పూర్తి చేసుకున్నా, ఎన్ని బడ్జెట్‌లను ప్రవేశపెడుతున్నప్పటికీ కూడా మన దేశం పేదరికంలోనే ఉంది· మన రాష్ట్రం కూడా పేదరికంలోనే మగ్గిపోతున్నది· ఈనాడు మన రాష్ట్ర బడ్జెట్‌ను చాలా కుదింపుతోనే తీసుకురావడం జరిగింది· ఈ కుదింపువల్ల లోటు బడ్జెటు లోటుగానే కనిపిస్తున్నది· రు· 2,725 కోట్ల బడ్జెట్‌ను రు· 168·66 కోట్ల లోటుతో ప్రవేశపెట్టడం జరిగింది· అట్టడుగున ఉన్న వర్గాలను ఉన్నత స్థానాలకు తీసుకుపోవలసిన అవసరం ఉంది· ఎన్నికలలో ఎన్నో వాగ్దానాలు చేస్తూ ఉంటారు· గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కిలో రు· 2·00 బియ్యం పథకం, మద్యనిషేధం పథకాలు· ఎన్·టి·రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ తిరిగి చంద్రబాబు నాయుడు గారు అదే తెలుగుదేశంలో ముఖ్యమంత్రి కావడం, ఆయన ప్రజలవద్దకు పాలన, శ్రమదానం అనే ఈ 2 నినాదాలతో ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నిస్తుండడం అందరికే తెలిసిందే· రు· 2·00 లకే కిలో బియ్యం పథకం· సంపూర్ణ మద్యపాన నిషేధం ఎన్·టి·రామారావు గారి నినాదాలు కాగా ప్రజల వద్దకు పాలన, శ్రమదానం నినాదాలు మన ముఖ్యమంత్రిగారివి· ఈనాడు ప్రజల 8·30 వద్దకుపాలన మూలంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా అనేది మనము రా· గమనించాలి· రాష్ట్ర అభివృద్ధి గురించి ఇంతవరకూ ఎందరో పెద్దలు చెప్పారు· మనం అన్ని వర్గాలవారిని సమానంగా తీసుకుపోవడానికి చూస్తున్నాము· ముఖ్యంగా మహిళల రిజర్వేషన్‌లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము నిన్నటివరకూ 30 శాతం రిజర్వేషన్ ఉన్నది 33·33 శాతంగా తీసుకున్నాను వుంటే అప్పుడే వారి పట్ల ఉండే శ్రద్ధ కనబడుతోంది· ఈనాడు మహిళలు పురుషులలో సగ భాగం ఉన్నారు· ఈ సందర్భంలో నేను ఒక విషయాన్ని మనవిచేయదలచాను· లింగ నిర్ధారణ పరీక్ష జరిపి అడపిల్లఅని తెలిస్తే

వెంటనే గర్భస్రావం చేయించుకుంటున్నారు. మగ పిల్లవాడని తెలిస్తే సంతోషిస్తున్నారు. ఈ విధంగా ఆడపిల్లలను పొట్టన పెట్టుకునే అధికారం వారికి ఎవరు ఇచ్చారు? కాబట్టి ఈ విషయమై ఒక సమగ్రమయిన చట్టాన్ని తీసుకువస్తారా? మహిళల గురించి మాట్లాడే ప్రభుత్వం మహిళా రిజర్వేషన్‌ను పెంచే ప్రభుత్వం ఈ లింగ నిర్ధారణ పరీక్ష చేసే పద్ధతిని రద్దు చేయమని కోరుతున్నాను. అప్పుడే మహిళలకు కొంత చేయూత, గౌరవాన్ని ఇచ్చినవారవుతారు

సుదీర్ఘమయిన బడ్జెట్‌లో అశోక గజపతి రాజు అన్నీ వివరంగా తెలిపారు, కాని చేనేత పరిశ్రమను, చేనేత వారిని పూర్తిగా విస్మరించినట్లు కనబడుతోంది. ఎందుకు విస్మరించారో తెలియుడం లేదు. ఒకవైపు ప్రతి పండించే రైతుల వద్ద కేంద్రం కొనుగోలు చేయకుండా ఉంది. ఎగుమతి చేసిన దానిని రద్దు చేస్తోంది. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విదేశాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడున్న పారిశ్రామికులకు నిలువ చేసుకోడానికి అలా చేశారనేది ఒక భాగం. ఈ విషయంలో ప్రభుత్వం ఏమీ మాట్లాడలేదు. ఒకప్పుడు రు 3,000/-లు క్వింటాలు అమ్మే ప్రతి ఈనాడు దాదాపు రు. 1600/- కు అమ్ముడు పోయే పరిస్థితి ఉంది. ఇప్పుడు కొన్ని గ్రామాలలో లక్షల టన్నుల ప్రతి నిలువ ఉంది. ఎంత మందో అప్పులపాలయినారు. అప్పులకు గురయి ఆకలిబాధతో చనిపోయిన సంఘటనలు మన రాష్ట్రంలో పత్రికలలో కూడా వచ్చాయి. రైతుల దగ్గర ఉన్న ప్రతిని కొనుగోలు చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని పత్తిడి చేయాలి. ఆ విధంగా పత్తిడి తేసుకువచ్చి ప్రతినే కొనుగోలు చేస్తే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి నా సూచన. ఈనాడు రైతు దేశానికి వెన్నెముక వంటి వాడు. రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఈనాడు రైతుతో అమ్మడానికి పోతే అడవి, కొనడానికి పోతే కొరివి అన్నట్లు ఉంది. రైతు బలవంతుడు కానిదే మన దేశం బలోపేతం కాదు. మనం శక్తివంతం కాము. రైతు బలహీనుడయితే మనం బలహీనులం అవుతాము దరిద్రంలో ఉంటాము. ఏ విధంగా శక్తివంతులం అవుతాము?

ఒక పెండింగ్ ప్రాజెక్టుల విషయానికివస్తే, ఇప్పటివరకూ తీర్మానం చేసుకున్నాము. బచావత్ అవార్డు ప్రకారం రెండువేల సంవత్సరం లోపల మనకు కేటాయించిన నీటిని సక్రమంగా వాడుకోలేకపోతున్నాము. ఏదో మొక్కుబడిగా కొంత కేటాయిస్తే ప్రాజెక్టులు ఏవిధంగా పూర్తి అవుతాయి? ఈ విషయానికి సంబంధించి ఒక్కటే ఉదాహరణ ఇవ్వదలచాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించేటప్పుడు అంటే రూపకల్పన చేసినప్పుడు రు. 100 కోట్లు అని అనుకొన్నారు. ఈనాడు రు. 1,000/- కోట్లు 30 సంవత్సరాలకు ఖర్చుపెట్టినా అన్ని కాలువలు పూర్తి చేసుకోలేకపోయాము. అటువంటి పరిస్థితి ఈనాడు మనం ఎదుర్కొంటున్నాము. శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల విషయంలో ఆనాడు ఉన్న చిత్తశుద్ధి, దీక్ష ఈనాడు లేదు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మన జంట నగరాలకు నీరు ఇవ్వకుండా మద్యానికే నీరు ఇస్తామని తెలుగుగంగ పేరుతో రు. 1,000 కోట్లు పెన్న ఖర్చు పెట్టినా మద్యానికి నీరు ఇవ్వలేదు. ఆ మార్చ్, ఈ మార్చ్ అనే అంటారు.

తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా కృష్ణా నీరా, గోదావరి నీరా అని అనేది కాదు. 1983 నుండి ఏ విధంగా మభ్యపెడుతున్నారనేది చూస్తున్నాము. ఈనాడు 1,040 కోట్లతో ఈ ప్రాజెక్టు తయారు చేస్తే, కృష్ణానీటిని నాగార్జునసాగర్ ద్వారా, రు.640 కోట్ల రూపాయలకి అనుమతి ఇచ్చినప్పటికి గతంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేయడం, అంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం 1989లో శంకుస్థాపన చేయడం ఈ విధంగా జరిగింది. పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పారు. ఈనాడు ప్రపంచ బ్యాంకంగా కోటి రూపాయలు ఆర్థిక సహాయాన్ని చేయడానికి ముందుకు వస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలను కేంద్రంలోని వారికి ఫోన్ చేయించిన్నసే సలహా ఈ ప్రభుత్వానికి వచ్చిందా? చంద్రబాబు ఒక్కడుగాడు ఎన్ఠిఆర్ ఒక్కడు నేడు ఆరవేతిలో స్వర్గం చూపుతారని అంటున్నారు.

నేను ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, ఈ జంటనగర ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి 1983 నుండి ఇప్పటి వరకూ 13 సంవత్సరాలు అయినప్పటికి ఈ సమస్యను ఎందుకు తీర్చలేక పోతున్నారు? తెలుగుగంగ నుండి మద్రాసుకు నీరు అందించాలనే ప్రాముఖ్యత ఉంది. కాని హైదరాబాదు సిటీకి అందించాలని విషయంలో ఎందుకు ప్రాముఖ్యత కనపరచడం లేదు అని అడుగుతున్నాను. అశోక గజపతిరాజుగారు గంటన్నర సుదీర్ఘ ప్రసంగంలో ఈ విషయానికి ప్రాముఖ్యత ఇవ్వలేదు. అసలు జంటనగరాలకు నీరు ఇస్తామనే విషయం ఎక్కడా చెప్పకపోవడం శోచనీయం.

(అంతరాయం)

ఇప్పటికయినా కృష్ణా నీటిని నాగార్జునసాగర్ నుండి తరలించడానికి 1996-97 బడ్జెట్‌లో రు.100 కోట్లయినా కేటాయించమని తమ ద్వారా కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా కూడా కరువుకాటకాలతో ఉంది. అక్కడి వారంతా ఏ విధంగా గురవుతున్నారో మాస్తున్నాము. ఇతర జిల్లాలకు అక్కడి వారు వలసపోయి పని చేయడానికి తయారు అవుతున్నారు. అది గమనిస్తున్నాము. అది అరికట్టాలె. జూరాల, భీమాప్రాజెక్టులు పూర్తి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, శ్రీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి 8.40 అయినప్పటి నుంచి మైనారిటీల విషయంలో చాలా శ్రద్ధ చూపిస్తున్నారు. అంత శ్రద్ధ రా. ఎందుకని అడుగుతున్నాను. ముస్లింలు అంటే భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకం కాదు. హిందూ, ముస్లింల సమైక్యత కొనసాగించే పార్టీ. శ్రీ అటల్ బిహారి వాజ్‌పై విదేశాంగ మంత్రిగా ఉన్నప్పుడు దేశ విదేశాల వారు ఆనాడు కొనియాడారు. ఈ రోజు ముస్లిం దేశాల వారు అయనే ప్రధాని కావాలని ఆశిస్తున్నారు. మేము ఉర్దూ భాషకి వ్యతిరేకం కాదు. ముఖ్యమంత్రుల సమావేశంలో 60 శాతం ఉర్దూ మాట్లాడే వారు ఉంటే ఆ వాతావరణంలో రెండవ భాషగా ఉర్దూని ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. కాని మన దగ్గర ఈ జిల్లాలలో

30 శాతం కంటే ఎక్కువగా ఉర్దూ మాట్లాడే వారే లేరు· 60 శాతం ఉర్దూ మాట్లాడే వారు లేకపోయినా రెండవ భాషగా ఉర్దూని ప్రవేశపెట్టడం కేవలం ఓట్ల కక్కుర్తికే అని తెలియజేస్తున్నాను· ఏ జిల్లాలో 30 శాతం కంటే ముస్లింలు ఎక్కువగా ఉన్నారని అడుగుతున్నాను· కోర్టు ఉత్తర్వులను తూ·చ· తప్పకుండా పాటిస్తామని చెప్పుకొనే ఈ ప్రభుత్వం, జేబాబాగ్ ల్యాండ్ విషయంలో, ఆ భూమి వారిజనుల కమ్యునిటీ పర్పస్‌కి ఉన్నదని మసీదు కట్టవద్దని హైకోర్టు స్పష్టముగా తెలియజేసినప్పటికే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు· మసీదులో 10, 15 మంది ప్రార్థనలు జరుపుకొంటూ వుంటే దాడాపు వెయ్యి మంది పోలీసులు కాపలా కాస్తూ కోర్టుని ధిక్కరిస్తున్నారు· ఈ భూమి దళితులకు చెందాలని కోర్టు ఆర్డర్స్ ఉన్నాయి· కాబట్టి ఆ ఆదేశాలను ముఖ్యమంత్రిగారు పాటించాలని కోరుతున్నాను·

ఎస్·సి·లు మాల, మాదిగ అనే రెండు తెగలుగా విభజింపబడినారు· ఈనాడు మాదిగ ఉద్యమం రాష్ట్రంలో నడుస్తున్నది· కాబట్టి రిజర్వేషన్ల విషయంలో వీరిని ఊడా ఎ·బి·సి·డి· గ్రూపులుగా విభజించి వారికి లాభం చేయాలస్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను· ఆ రకమైన గుర్తింపుకి మాదిగలు ముఖ్యమంత్రి గార్ని కోరడం జరిగింది· కాబట్టి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను·

హైదరాబాద్‌లోని పాత పట్టణం అభివృద్ధికి కూలీ కుతుబ్‌షా · డెవలప్‌మెంట్ అథారిటీ వారికి సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు విడుదల చేయాలని మనవి చేస్తున్నాను· ప్రస్తుతం అందజేస్తున్న నాలుగున్నర కోట్ల రూపాయలు ఎందుకూ సరి పోవడం లేదు· 1981వ సంవత్సరంలో స్వర్గీయ శ్రీ టి· అంజయ్య గారు కూలీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ · అథారిటీని స్థాపించారు· దీనికి 1981 నుంచి 1996 వరకు కేటాయించిన మొత్తం నిధులు కేవలం 50 కోట్ల రూపాయలు కావడంతో అభివృద్ధి పనులు ఆశించిన రీతిలో జరగ లేదు· కావున సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయమని విజప్తి చేస్తున్నాను· ఈ డబ్బుతో రోడ్లు, వెడల్పు చేసే కార్యక్రమాలు, కమ్యునిటీ హాల్స్, స్కూల్ బిల్డింగ్‌లు అన్ని రంగాలలో అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని చెపుతున్నాను· ముఖ్య మంత్రిగారు తప్పక ఇస్తారని ఆశిస్తున్నాను·

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి రోజు రోజుకు క్షీణిస్తోంది· మత కలహాలు జరుగుతున్నాయి· హైదరాబాద్ నగరంలో జె·కె·ఎల్·ఎఫ్·, పాకిస్థానీ మిలిటెంట్లు చాలా స్థావరాలు పెంచుకొంటున్నారు· ఆర్·డి·ఎక్స్ వంటి శక్తివంతమైన బాంబులను సమకూర్చుకొంటున్నారు· ఇలా సంఘ విద్రోహులను, దేశద్రోహులను కొంత మందిని టాడా క్రింద అరెస్టు చేసినా కేసులను ప్రభుత్వం ఎందుకు తీసివేసిందో నాకు అర్థము కావడం లేదు· రాబోయే ఎన్నికలలో ఎం·ఐ·ఎం·,ఎం·బి·టి·లతో దోస్తి చేయడానికి చేయూత ఇవ్వడానికి ప్రయత్నం చేస్తోందని అనుకొంటున్నాను· కొందరు పాత పట్టణాన్ని

పాకిస్తాన్‌గా చేస్తామని బెదిరిస్తున్నారు. పాత పట్టణంలో హిందువులకు రక్షణ కల్పించలేక పోతున్నారు. తప్పుడు కేసులు బనాయించి ఇరికిస్తున్నారు. రజాకార్ మనోవృత్తిలో కొంత మంది పోలీసులు ప్రవర్తిస్తున్నారు. ఒక ఉదాహరణ చెపుతాను. భారతదేశం, పాకిస్థాన్ దేశంపై క్రికెట్‌లో విజయం సాధించగా కొందరు సంతోషముతో టపాకాయలు కాల్చారు. అయితే పోలీసులు వారిపై కేసులు పెట్టారు. శ్రీలంక వారు గెలిస్తే, కొంత మంది పాకిస్థాన్ ఏజంట్లుగా ఉన్న వారు, సంతోషంతో టపాకాయలు కాలిస్తే వారిని పోలీసులు అరెస్ట్ చేయలేదు. భారత జాతీయ పతాకాన్ని అవమాన పరిచే వారు. దేశానికి ద్రోహం తలపెట్టే వ్యక్తులు రోజురోజుకు పెరుగుతున్నారు. వారిని ఏరివేయాలి. పోలీసులు పకడ్బందీగా చేయాలని కోరుతున్నాను. అడిషనల్ ఎస్.పి. శ్రీ కృష్ణప్రసాద్ లాంటి వ్యక్తిని జె.కె.ఎల్.ఎఫ్. వారు పొట్టన పెట్టుకొన్నారు. అలాగే వెంకటేశ్వరరావుని కూడా పొట్టన పెట్టుకొన్నారు. నేడు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయి. వీటిని అరికట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- ఈ సభలో మతసామరస్యానికి భంగం వాటిల్లే పదాలు దొర్లినాయి. వాటిని మాట్లాడవచ్చా? వాటిని రికార్డ్‌ను నుంచి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామస్వామి:- పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారు పక్షపాత వైఖరి అవలంభించారు కాబట్టి మీ దృష్టికి తీసుకురావడం జరిగింది.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chair person, through you I wish to put before the Hon'ble Members, one point Every Member talks according to his understanding, of a problem. It is a fact that India is sovereign. It is united and the State of Andhra Pradesh is a part of India. We are very much strong. There is no question of even a quarter inch of land which is now in Andhra Pradesh getting acceded by any power anywhere in the Universe. Kindly leave it. Let the Hon'ble Member talk in the way which they like.

8.50 రా. శ్రీ ఎన్.రాఘురాం:- అధ్యక్షా, శ్రీ అశోక గజపతి రాజుగారు ఈ సభకు బడ్జెట్టును సమర్పించారు. ఈ బడ్జెట్టుపై కొందరు మాట్లాడారు. ఇందులో లక్ష్యాలూ అవీ స్పష్టంగా చెప్పలేదని అన్నారు. కానీ నా ఉద్దేశ్యం ప్రకారం ఈ ప్రభుత్వం తన ఆశయాలనూ, లక్ష్యములను యిందులో స్పష్టంగా తెలిపింది. 1995-96లో వున్న పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సరళీకరణ పేరిట నూతన సంస్కరణలు చేపట్టింది.

అనాడు యిక్కడ బడ్జెటు సమావేశంలో అవిషయమ్మె మాట్లాడితే పెద్దలను విమర్శించడం తగదనీ, భావ్యంకాదనీ భావించడం జరిగింది· అప్పుడు ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్·టి·రామారావుగారు, ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు గారు వున్నారు· ఈ రోజు ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబు గారు ఓటాన్‌ఆకౌంట్ బడ్జెటును ప్రవేశ పెడతూ, సమాజంలో వున్న పేద, బలహీన వర్గాల వారిని దృష్టిలో పెట్టుకుని బడ్జెటు రూపకల్పన జరిగింది 1947 నుంచి1996 వరకూ 5 దశాబ్దాల సుదీర్ఘకాలం· ఇంతకాలంగా ఈ సమాజంలోని పేదరికం యింకా తొలగించలేకపోయాము· దానిని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు దారిద్ర్య నిర్మూలనా లక్ష్యంగా ఈ ప్రభుత్వం ఈరోజు దాదాపు కోటి కుటుంబాలకు కిలో రెండు రూపాయల బియ్యం పథకం అమలు జరుపుతోంది· అలాగే సంపూర్ణ మద్యపాన నిషేధం విధించడం ద్వారా కూడా పేదలలోని బలహీనతను తొలగించి, వారంతా అభివృద్ధి సాధించే విధంగా చర్యలు చేపట్టింది· సంపూర్ణ మద్యపానం ద్వారా తగ్గిన ఆదాయాన్ని యితర కార్యక్రమాల ద్వారా సాధించేందుకు ప్రయత్నిస్తున్నది· ఈనాడు ప్రజలలో పేద, బలహీన వర్గాల వారు తమ కొనుగోలు శక్తిని పెంచుకున్నారు· అందుకుకారణం వారిలోని మద్యపాన దురలవాటు మాన్పించబడడమే·

1992లో విజయవాడ సమీపంలో జరిగిన ఒక ప్రారంభోత్సవ కార్యక్రమంలో మన ప్రధాన మంత్రిమాట్లాడడం జరిగింది· ఆనాడాయన ప్రజలనుద్దేశించి చెపుతూ, ప్రజలు తాము స్వయంపోషకత్వం సాధించాలంటే తమలోని దురలవాట్లను మానుకోవాల్సి వుంటుందనీ, అభివృద్ధిని సాధించాలంటే కేంద్రమే సహాయం చేయాలన్న పంథాను మార్చుకుని స్వయం పోష కత్వాన్ని అయా రాష్ట్ర ప్రభుత్వములు సాధించే ప్రయత్నాలు సాగించాలన్నారు· అందునిమిత్తం ఈ నూతన సరళీకరణ ప్రయత్నాలని తెలిపారు· పేదరికం నిర్మూలన తప్పనిసరిగా ప్రతి ప్రభుత్వం సాధించాలన్నారు· మరి ఈనాడు ఈ ప్రభుత్వం కూడా బడ్జెటును ప్రవేశపెట్టింది· ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వల్ల సుమారు 1500 కోట్ల రూపాయల ఆర్థిక భారం పడుతున్నది· నిజంగా యిది అభివృద్ధి కరమ్మైన విధానం· ఈ విషయాలను మనం స్పష్టంగా చర్చించాలి· ఆలోచించాలి· కేంద్ర ప్రభుత్వం మన విధానాలను సరిగా అర్థం చేసుకుని, మహాత్మాగాంధీగారి ఆశయమ్మైన మద్యపానం నిషేధించడం ద్వారా మనం సాధించిన ప్రగతిని అభినందించాలనీ, అవసరమ్మైన పెట్టుబడిని భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలనీ తమ ద్వారా మనవి చేస్తున్నాను· పెద్దలు కొందరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కావాలి, కేవలం విమర్శలు వుండరాదన్నారు· మనకు రాజ్యాంగం వుంది, అది నిర్దేశించిన పద్ధతులు వున్నాయి· మన రాజ్యాంగంలో ఎక్కడికక్కడ ఫెడరల్ రాజ్యాంగాన్నూ, కేంద్రంతో వున్నప్పుడు యూనిటరీగాన్నూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నిర్దేశించడం జరిగింది· అయితే ఈ విషయాలలో మనం స్పష్టంగా ఆలోచించి ప్రభుత్వాలను నడుపుకోవలసిన తరుణం యిది· ఇప్పటికే అనేక రకాలుగా ప్రజాస్వామ్యం ప్రయోగించబడుతున్నది· మనకు ఎన్ని విధాల అవరోధాలున్నా, ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే సరియైన నాయకత్వం వుండాలి· మన రాష్ట్రంలో సరియైన నాయకత్వం ఏర్పడింది· మన రాష్ట్ర ప్రజలకు చక్కటి ఆలోచనా సరళి వుంది· వారు తమ రాష్ట్ర అభివృద్ధిని సక్రమంగా నడుపుకునే విధంగా ప్రభుత్వాలను

ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ వాస్తవాలను మనం గమనించాలి. ఈ తరుణంలో మన ప్రధాన మంత్రిగారు గుంటూరులో ఒక ప్రకటన చేశారు. అది పత్రికలలో వచ్చింది. ఎవరు ఏమి చేయగలరు? మేము రాష్ట్రానికి రావలసిన దానిని ఆపితే; యిక్కడున్న ప్రభుత్వం ఏమీ చేయలేదన్నట్లుగా మాట్లాడారని. ఏ ప్రభుత్వానికి దానికి, రాష్ట్ర కేంద్ర అని నిర్దేశించబడివున్నాయి. టాక్స్ రూపేణా వసూలు అయ్యే దానిలో నెలనెలా జమ కావలసిన దానిలో కొంత ఆలశ్యం జరిగినమాట వాస్తవం. అంతే తప్ప కేవలం ఆయన ఆపితే పరిస్థితులు మారడం వంటిద్ది ఏమీ లేదు. కనుక ఈ విషయం ఆయన ఆలోచించవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

9.00 రా. ఈ రోజు చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ప్రజల వద్దకు పాలన, శ్రమదానం అనే కార్యక్రమాలు మన రాష్ట్రంలో చేస్తున్నాము. గత 6 నెలల కాలంలో ఈ ప్రజల వద్దకు పాలన చాలా ఉత్సాహంగా చేపట్టిన విషయం వాస్తవం. అనేక సంవత్సరాలుగా ఈ ప్రజాసామ్య వ్యవస్థలో ప్రజల ముంగిట పాలన తీసుకు వెళ్లాలి అనే మాట వింటునే ఉన్నాము. ఈ రోజున చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మాత్రమే మనం చూస్తున్నాము. ఈ రోజున విదేశీ లెవెల్లో ప్రజలను మనం ఎర్త్ అనుకొంటే ప్రభాత్వాన్ని హెవెన్ అన్నట్లయితే ఎర్త్ అండ్ హెవెన్‌ను మూవ్ చేయడానికి చందుగ్రు అయినట్టి చంద్రబాబునాయుడు గారు చేస్తున్న ఆ ప్రయత్నం సఫలీకృతం కావడం కూడా మనం చూస్తున్నాము. ప్రజల ముంగిటికి ప్రభుత్వాన్ని తీసుకువెళ్లి అయన ఉత్సాహంతో పనిచేస్తూ ఉంటే దాని యొక్క ఫలితాలు కనపడుతున్నటువంటి పరిస్థితిని కూడా మనం చూస్తున్నాము. అతి సమీప భవిష్యత్తులో ఈ యొక్క ప్రజల వద్దకు పరిపాలన ద్వారా లభించేటటువంటి సమాచారం ఏదైతే ఉన్నదో, లేకపోతే ఇక్కడ ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులు ఏవి అయితే ఉన్నాయో వాటి అన్నిటిని కూడా ప్రభుత్వం రాబోయేటటువంటి కాలంలో దానికి ఒక సమగ్రమైన రూపకల్పన చేయడానికి ఉపయోగపడుతుంది అనే వాస్తవాన్ని కూడా మనం చూస్తున్నాము. ఇన్నాళ్లు ప్రజల యొక్క కోర్కెలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగానే ఉన్నాయి. గ్రామాల్లో సమస్యలు ఏమైతే ఉన్నాయో అవి అన్నీ కూడా అతిత్వరలో నెరవేరగల ప్రభావాన్ని మనం చూస్తున్నాము. శ్రమదానం కార్యక్రమంలో సమగ్రాభివృద్ధికి ప్రజలను భాగస్వామ్యం చేసి, అర్థవంతమైనటువంటి ఫలితం కల్పించాలనే దాని మీద చర్చ జరుగుతుంది. శ్రమదానం కార్యక్రమాన్ని ఈ చంద్రబాబునాయుడుగారు చెపట్టారు. దీనికి చాలా రకాలుగా అవహేళనలు మనం చూస్తున్నాము. శ్రమదానం అనేటటువంటి కార్యక్రమంలో ఆంధ్రదేశంలో అన్ని గ్రామాల్లో లక్షాధి పనులు జరిగేటటువంటి పరిస్థితి మనం చూస్తున్నాము. నేడ్యపు నీరు అవసరాన్ని సాగు నీటిని అందించడం కోసం ఇవాళ శాసన సభలో మనం మాట్లాడుకోవడం జరిగింది. దాదాపు 17 ప్యాకెజ్‌లు ఈ రోజు కేంద్ర ప్రభుత్వ పరిశీలనతో ఉన్నాయి. వాటికి క్లియరెన్సు ఇవ్వమని దశాబ్దకాలం నుంచి అడుగుతూ ఉంటే ఈ నాటికి క్లియరెన్సు రాని పరిస్థితి ఉంది. మొన్నటికి మొన్న 5 ప్యాకెజ్‌లకు క్లియరెన్సు ఇచ్చామని పత్రికలలో ప్రకటన వచ్చింది కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దానియొక్క అర్థంను ఈ రోజువరకు

అందలేదు ఈ రోజున 4 కోట్ల 13 లక్షల ఎకరాల సెద్యయోగ్యమైన భూమి ఉంటే అందులో దాదాపు 2 కోట్ల 92 లక్షల ఎకరాలు సాగు అవుతూ ఉంది. ఇందులో ఒక కోటి 20 లక్షల ఎకరాలకు స్థిరమైన నమ్మకమైన ఎస్యూర్డ్ వాటర్ ఉంటే ఇంకా దాదాపు ఒక కోటి 70 లక్షల ఎకరాలకు నీటి యొక్క వనరులు కల్పించే అవకాశం ఉంది. ఈ 17 ప్రాజెక్టులకు కిందరెన్సు రావాలి. బచావత్ ట్రిబునల్ అవారు ప్రకారం రెండు వేల సంవత్సరాల వరకు మనకు చాలా రకాల ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి ఈ లోపలనే ఆ మేరకు నదీ జలాలను వినియోగించుకొని మనం లాభం పొందాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఉద్యమంగా మలచి చేసినట్లయితే తప్పఫలితం ఉండదు అనేది ఇన్నేళ్లుగా మనకు కనిపిస్తున్నటువంటి వాస్తవం. ఇందాకనే మనం ఈ హౌస్‌లో అల్మట్టిడ్యామ్ గురించి మాట్లాడు కున్నాము మనం ఒక తీర్మానం కూడా చేయడం జరిగింది తీర్మానం సరిపోతుందా లేకపోతే ఇంకా దానిని మళ్లీ ఏకంగా ప్రజల ముంగిటకు తీసుకొని వెళ్లి దాని ప్రభావాన్ని కల్పించేటటువంటి అవసరం ఉందా అనే ఆలోచన చేయవలసిన అవసరం ఉందా అని నేను అనుకొంటున్నాను. ఈ రోజు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత దాపురించడానికి ఈ నాటి పరిస్థితి కారణం కాదు. గత ప్రభుత్వాల నుంచి వస్తూనే ఉన్నటువంటి సమస్య, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక నెల 15 రోజులలో రాష్ట్రంలో చాలా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఏర్పడింది చంద్రబాబునాయుడుగారు ప్రతిరోజు కూడా పొద్దున్నే ఈ యొక్క సమస్య పట్ల ఏమైనా సరే దీనిని స్పెషల్‌గా చేయాలని ఈ రాష్ట్రంలో విద్యుత్ కొరత తీర్చలని ప్రయత్నిస్తున్నారు ఇది ఇప్పటికిప్పుడు జనరేట్ చేయలేము కాని ప్రజలకు ఉపయోగకరమైనటువంటి రీతిలో దీనిని ఆయా ప్రాంతాలకు సంబంధించి టైమింగ్సు ఏర్పాటు చేయడంలో కానియండి, అగ్రికల్చరల్ కనక్షన్సుకు కాని, అగ్రికల్చరికు పవర్‌ను 9 గంటల పాటు నిరాఘాటంగా రైతులకు అందించాలని విశేషమైన శ్రద్ధ తీసుకొని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులకు రైతులకు ఈ విద్యుచ్ఛక్తి బోర్డు సంతోషకరమైనటువంటి పరిస్థితిని స్పష్టించడం జరిగింది. అంతే కాకుండా ఈ యొక్క మినీ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ఇతరత్రా కూడా రాబోయే డిసెంబరు నాటికి రెండు వేల మెగావాట్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇది ఏమైనా సరే హర్షించతగినటువంటి విషయం. రోడ్ల నిర్మాణం మనం చూస్తున్నాము. హైదరాబాదులో కానీయండి గ్రామీణ రహదారులు కానీయండి, జిల్లా రహదారులు కానీయండి మనం చూస్తూ ఉంటే అంతటా ట్రాఫిక్ పెరిగిపోయింది. నిజానికి హైదరాబాదు విజయవాడ రోడ్డు చూస్తూ ఉంటే మనకు అనిపిస్తూ ఉంటుంది ట్రాఫిక్ అనేది ఎంతో విపరీతంగా పెరిగిపోయి. రోజుకి 10 కిలోమీటర్లకు ఒక యాక్సిడెంటు జరుగుతోంది రెండు, మూడు లారీలు ఒకేసారి ధ్వంసం అయిపోతున్నాయి ప్రాణాలు ఎన్నో బలి అయిపోతున్నాయి. అటువంటి పరిస్థితిని మనం చూస్తున్నాము. ఈ రోడ్లు సరిగా లేకపోవడానికి కారణం ఆలోచించమని కోరుతున్నాను. నేషనల్ హైవే కాని ఇతర జిల్లాలలోని ప్రధాన రహదారులు అన్నీ కూడా ఒకే విధంగా ఉన్నాయి ఏదైనా కాని మన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి దాదాపు 1300 కోట్ల రూపాయలు తీసుకురావడానికి

చెప్పున్నటువంటి కృషి కనపడుతున్నది· దీని మీద ప్రభుత్వం ఇంకా విశేషమైనటువంటి శ్రద్ధ కనిపించాల్సిన అవసరం ఉన్నది· ఈ హైదరాబాదు ట్రాఫిక్ భయంకరంగా పెరిగిపోతావున్నది· ఇటీవలన ముఖ్యమంత్రిగారు 14 ఫ్లైయిఓవర్ బ్రిడ్జిలకు శంకుస్థాపన చేయడం మనం మాశాము· దాదాపు 136 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అతి త్వరలో [illegible] పూర్తి చేయవలసిన అవసరం ఉంది· లేకపోతే హైదరాబాదులో ఉన్న ట్రాఫిక్ సమస్య ఇంకా ముందు ముందు భయంకరం అయిపోయి జనజీవాడులు బ్రతకడం దుర్భరం అయ్యే పరిస్థితి కనపడుతున్నది· అందుకోసం ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను· ప్రజా పంపిణీ విధానాన్ని పటిష్ట పరుచుట [illegible] దాదాపు 20 లక్షల రేషన్ కార్డులు ప్రజలకు [illegible] ప్రజలకు అందచేయడం జరిగింది· ఇటీవల ప్రజల ఇబ్బందులు మాంచి కార్యక్రమంగా గత 10 సంవత్సరాలలో ఎన్నడూలేనటువంటి రీతిగా ఈ రోజు 20 లక్షల మెట్రిక్ టన్నులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందచేయడం జరిగింది· అంతేకాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలనేటటువంటి ఉద్దేశ్యంతోనే ఆహార సలహా సంఘాలను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఏర్పాటు చేయడం జరిగింది· ఇందులో మహిళలు, పేద బలహీన వర్గాల వారికి చోటు కల్పించి వారి అధ్వర్యంలో ఈ యొక్క పంపిణీ సక్రమంగా చేయడానికి ప్రయత్నం జరుగుతావున్నది· అంతే కాకుండా మహిళకు సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ లక్ష్యం ఈ రాష్ట్రంలో ఈ పార్టీ అవిర్భవించిన తరువాత మాత్రమే మహిళా సంక్షేమం అనేటటువంటి పదానికి అర్థం మనకు కనిపిస్తోంది· భారతదేశంలో గత 17 సంవత్సరాల పాటు ఒక మహిళ రాజ్యం ఏలింది· ఏ రోజు ఏనాడు కూడా ఈ మహిళల పట్ల మహిళా సంక్షేమం పట్ల ఆలోచించలేదు తెలుగుదేశం వారు వచ్చిన తరువాత 9·10 ఆలోచించిందనేది మనకు తెలిసినటువంటి [illegible] పార్టీపరంగా ఎన్ టి·రామారావు గతములో మరి రా· తదితరాలుగా వెనుకబడి ఉన్నటువంటి మహిళలకు ఈ సమాజములో సగానికి పైగా ఉన్నటువంటి మహిళలకు ఆత్మగౌరవం కల్పించారు· వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలి· ఆత్మగౌరవం కలగాలి అంటే ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండాలి అనేటటువంటి ఉద్దేశంతోటి ఆ రోజునే ఈ హిందూ వారసత్వ పట్టాన్ని సవరించి కుటుంబములో పురుషులతో పాటుగా సమానమైన అని హక్కును కల్పించడానికి ఆ రోజున విశేషమైనటువంటి కృషి జరపడం మనము మాశాము· అట్లాగే ఈ రోజున నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మహిళలకు ప్రతి దానిలో రిజర్వేషన్ సౌకర్యం కలిగిస్తూ ముప్పయిమూడు ఒకటి బై మూడు శాతం రిజర్వేషన్ విద్యా సంస్థలలో ఉద్యోగాలలో కల్పించడం అలాగే ఇతరత్రా అనేకమైనటువంటి వాటిల్లో అలిండియా సర్వీసెస్‌లో కల్పించబడాలి అనేటటువంటి దానిని అయన వెలిబుచ్చడం జరిగింది· అలాగే ఆర్ టి·సి బస్సులలో 40 శాతం సీట్లను మహిళలకే ప్రత్యేకిస్తూ ఉత్తరువులు కూడా జారీ చేయడం జరిగింది· మరి ఇన్ని రకాలుగా మహిళాభ్యుదయానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉండనేది ఈ బడ్జెట్ ద్వారా మనకు తెలుస్తున్నటువంటి విషయం· అట్లాగే యువజన సంక్షేమం· యువకులకు గతములో కూడా ప్రభుత్వం అనేక రకాలుగా అశలు చూపింది కాని ఎక్కడ కూడా ఫలితం కనపడలేదు

అనేటటువంటి పరిస్థితి మనకు తెలుసు. కానీ ఈరోజున చాదాపు రు.150 కోట్లు వెచ్చించి ఈ బడ్జెట్‌లో ఈ యువజన విధానాన్ని ప్రయోజనాత్మకంగా, విజయవంతముగా అమలు పరిచేటందుకు వీలుగా రేపు బడ్జెట్‌లో ప్రవేశపెట్టి చేయాలని తెలియజేస్తున్నారు. అట్లాగే సాంఘిక సంక్షేమం. నేడు బలహీన వర్గాల వారికి ఇది చాలా ఇంపార్టెంట్. ఈ సమాజముతో వేద బలహీన వర్గాల వారి యొక్క పరిస్థితి మనకు తెలిసినటువంటిదే. వీరి పరిస్థితిని మెరుగుగా కేంద్రీకృత ప్రధాన జీవన స్రవంతిలో చేర్చడం అనేది బలహీనవర్గాల వారి సంక్షేమమనే ఈ బడ్జెట్‌లో పేర్కొనడం జరిగింది. ఆ యొక్క ప్రయత్నముతో భాగంగా మరి ఈ వర్గమందు వేద బలహీన వర్గాల వారి సంక్షేమం అనే దానికి ఒక కొత్త అర్థాన్ని చెప్పవలసినటువంటి వాస్తవ దృష్టితో ఉంది. ఇప్పటివరకు వారు హరిజనులుగా పిలువబడుతూ ఉన్నారు. మరి స్వాతంత్ర్య జాతీయ ఉద్యమం కాలం నుంచి అనాడు ఉన్నటువంటి పరిస్థితులు ఏమో కానీ ఆ రోజున ఉన్నటువంటి ఈ సమాజముతో పోల్చి ఉన్నటువంటి ఇంకే రకాల్నెనటువంటి అగ్రవర్ణాల వారు, కులీనులు వారి యొక్క అలోచనా విధానానికి అనుగుణంగా ఈ హరిజన పదాన్ని స్పష్టించి అప్పటివరకు ఉన్నటువంటి దళితులకు హరిజనులని తగిలించి వారిలో ఆత్మగౌరవాన్ని కించపరిచేటటువంటి పరిస్థితిని ఆ రోజున స్పష్టించారు. ఈ రోజు ప్రభుత్వం ఈ సమస్య లోపలికి వెళ్లి మౌలికమ్మైనటువంటి ఆలోచనలోటి వారి దళితులుగా పేర్కొంటూ వారి సంక్షేమాన్ని మాడడానికి ప్రయత్నం చేస్తూ ఉంది. ఈ సంవత్సరం వేద బలహీన వర్గాల వారికి దాదాపు అయిదు లక్షల ఇళ్లనస్థలాలను పంపిణీ చెయాలనే సంకల్పించడం జరిగింది అంతేకాకుండా దాదాపు ఇటీవలనే మీరు చూశాయి, ఇప్పుడు జరుగుతూ ఉన్నది. ఈ బేక్‌లాగ్ పోస్టులు ఏవయితే ఉన్నాయో 13 వేల బేక్‌లాగ్ పోస్టులు ఎస్.సి., ఎస్.టి లని ఫిలప్ చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే ఉత్తరువులు జారీ చేసింది. అది జరుగుతున్నటు వంటిది మనము చూస్తూ ఉన్నాము అట్లాగే అనేకమ్మైనటువంటి ఎస్.సి.ఎస్.టి. రిజర్వేషన్స్ని అమలును ఖచ్చితముగా చేయడం కోసం ఒక చట్టాన్ని కూడ తీసుకువస్తుంది అనేది దినిలో తెలియజెస్తూ ఉన్నారు. శాశ్వత ప్రాతిపదికన్నె కుల ధృవీకరణ పత్రాలను అందచేయడానికి ప్రయత్నిస్తోంది. అట్లాగే వెనుకబడిన తరగతుల సంక్షేమం మీరు ఈ రోజు చూసినట్లయితే తెలుగు దేశం పార్టీ అవిర్భావం తరువాత మాత్రమే ఈ భారత దేశము మొత్తములో కూడా ఆంధ్ర దేశములో అభివృద్ధికి నిర్ణక్ష్యం చేయబడినటువంటి ఈ వెనుకబడిన తరగతుల సంక్షేమం అనేటటువంటి విషయం ముందుకు వచ్చినటువంటి సంగతి మీకు తెలుసు. ఎన్.టి.రామారావు గారు ఆ రోజున సమాజములో వెనుకబడిన తరగతులు దాదాపు 50 శాతం వున్నారు. వీరందరికి ఈ సమాజములో ఉన్నత స్థానాన్ని కల్పించాలని రాజకీయపరమ్మైన రిజర్వేషన్స్, ఇతరత్రా అనేక రకాల్నెనటువంటివి వారి సంక్షేమానికి ఉపయోగపడేటటువంటి అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. వారి కోసం ఈ సంక్షేమ హాస్టల్స్‌ని రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చడం, అట్లాగే ప్రతి బిల్లాలో వెనుకబడిన తరగతుల బాలికల కోసం ఒక జూనియర్ కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయడం, మరి కోచింగ్ సెంటర్స్‌ను నెలకొల్పడం అనేది ఈ ప్రభుత్వ

విధానముగా ఈ రోజున చెప్పడం జరుగుతూ ఉన్నది. అంతేకాకుండా రు.50 కోట్ల ఖర్చుతో చిన్న సన్నకారు రైతకులకు 10 వేల సేద్యపు బావులను త్రవ్వించాలని ప్రభుత్వం నిర్ణయించింది అనేది మరి నిన్న కూడా ముఖ్యమంత్రిగారు ఈ అసెంబ్లీలో తెలియజేయడం మనం మాశాము. అట్లాగే ఈ రోజున వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందనేది స్పష్టముగా చెప్పడం జరిగింది దీనిలో అంచెత నేను తెలియచేస్తూ ఇక అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం. గత ప్రభుత్వాలు ఏవీ కూడా అల్పసంఖ్యాక వర్గాల పట్ల మొసలి కన్నీరు కార్చడమే వాని ప్రాక్టికల్‌గా ఇంతవరకు మాపించబడలేదు అన్న వాస్తవం మనకు తెలుసు. కాని ఈ ప్రభుత్వం [illegible] ముఖ్యమంత్రి అయిన తరువాత అల్పసంఖ్యాక వర్గాల కోసం గృహనిర్మాణం, ఇన్ని ఏళ్ళుగా వారికి ప్రత్యేకమైన కోటా లేదు. కాని, ఈ బడ్జెట్ వర్గాల కార్యక్రమములో దాదాపు 10 శాతం ఇళ్లను ఈ ముస్లిమ్‌లు, ఇతర మైనారిటీల కోసం కేటాయించడం జరిగింది. అట్లాగే 750 ఉర్దూ ఉపాధ్యాయ ఖాళీలను పెట్ట చేశారు. రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో మసీదులు, ఇతర వక్ఫ్ సంస్థల మరమ్మత్తుల కోసం ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అట్లాగే వివిధ జిల్లాలలో ఉర్దూ భవనాలు, షాదీఖానాలు నిర్మించడం కోసం నిధులు ఏర్పాటు చేశారు. హజ్ హౌస్ నిర్మాణ ప్రయత్నాలు హైదరాబాదులో ప్రారంభం అయ్యాయి. అంతేకాకుండా పాతనగరం అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి కోసం రు.3 కోట్ల కేటాయించడం జరిగింది. ఇన్ని రకాలుగా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వం [illegible] శ్రద్ధ ఎంతయినా గమనించతగినదని తెలియజేస్తున్నాను. ఈ రోజున ఇంకా అనేక రకాలుగా ఈ ప్రభుత్వం విద్యాపరంగా అందరికీ ప్రాథమిక సౌకర్యంగా అందించవలసి అనేది సార్వత్రిక ఎన్నికల ద్వారా కంటె కూడా ఉమ్మడి నిగ్నంధ విద్యా విధానం వలన ప్రజలకు మరింత అధికారం చేకూరాలనేటటువంటి భావన నిజంగా ఇది ఆలోచించదగిన విషయం ఈ రోజున విద్య ఉంటేనే అధికారం ఉన్నటువంటి పరిస్థితి మనకు కనపడుతూ ఉంది. కేవలం ఎన్నికల ద్వారా వస్తే ఎన్నికలలో అనేక రకాలైనటువంటి పరిస్థితులు ఉంటాయి. కాని మనిషికి విద్య ఉంటే అధికారం దానంతట అదే లభిస్తుంది. అధికారం ద్వారా లను యొక్క అభివృద్ధిని అతనికి అతనే చేసుకోగలడు అనే భావం ఇందులో ఇమిడి ఉన్నది అందుకే దీనిలో ప్రభుత్వం కూడా మరొకటి ఆలోచించాలి. ఈ ఉన్నత విద్య, ప్రాథమిక విద్య విషయాలలో ఈ ప్రాథమిక విద్య పట్ల, స్కూల్ ఎడ్యుకేషన్ పట్ల ప్రభుత్వం ఇంకా శ్రద్ధ కనపరచాలని నేను ఈ సందర్భముగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అట్లాగే ఈ వైద్యం, ఆరోగ్యం. ప్రపంచ బ్యాంకు సహాయముతో వైద్య విధాన పరిషత్తు అధీనములో ఉన్నటువంటి సెకండరీ స్థాయి ఆసుపత్రులను మెరుగుపరచడానికి ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టారని తెలియజేస్తున్నారు. అట్లాగే మరొక విషయం ఆలోచించాలి. ఇప్పటికి చూసినట్లయితే రాష్ట్రములోని అనేక ప్రాంతాలలో డాక్టర్స్ కొరత మిక్కుటంగా ఉంది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో 4 పిహెచ్‌సిలు ఉంటే 10 మంది డాక్టర్స్ ఉండవలసి ఉంటే ఇప్పటికి ఇద్దరు డాక్టర్స్ మాత్రమే ఉన్నారు. ఈ డాక్టర్స్ రిక్రూట్‌మెంట్‌ను అతి సత్వరం పూర్తి చేయవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో

పేదలు వైద్య సౌకర్యాలు లేక బాధపడుతున్నారు· ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఉంది అనేది ఈ సందర్భముగా నేను తెలియజేస్తున్నాను· గృహనిర్మాణం క్రింద నాలుగు లక్షల ఇళ్లను నిర్మించాలని సంకల్పించడం జరిగింది· అది ఈ రోజుకు చాలా గ్రామాలలో వేగంగా ఈ కార్యక్రమం పుంజుకుంటూ ఉంది· అది ప్రత్యక్షముగా కనపడుతున్న వాస్తవం· అయితే ఈ సంవత్సరం కూడా 4 లక్షల ఇళ్లు నిర్మాంచాలని సంకల్పించడం జరిగింది· ఇది ఎంతయినా హర్షించదగిన విషయం· ఇక గ్రామీణ నీటి సరఫరా పథకాలు· ఈ రాష్ట్రములో ఇన్ని నాళ్లుగా, స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు కయినా కూడా మనిషికి కావలసినటువంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనలో ప్రభుత్వాలు వెనుకబడి ఉండడం అనేది ఎంతయినా దురదృష్టకరమైనటువంటి విషయం ఈ గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని, అట్లాగే ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న గ్రామాలలో దానిని ఏర్పాటు చేయడం ఇంకా వేగంగా జరగాలి· మనము పథకాలు అయితే అమలుచేస్తున్నాము కాని వాటిని మెయింటెయిన్ చేసేటటువంటి పరిస్థితి మనకు కనపడడం లేదు· పంచాయతీలలో, అట్లాగే 9 20 జిల్లాలో మూడు, నాలుగు గ్రామాలకు కలిపివున్నటువంటి ఈ నీటి సరఫరా పథకాలు రా· మెయింటెయిన్ చేయలేక మూలపడిన పరిస్థితిని మనం చూస్తున్నాం· దీనికి ఒక సమగ్రమైన ఆలోచన చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ ఏది ఏమైనా ఈ రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాబోయే సంవత్సరంలో అనేక రకాలైన కార్యక్రమాలకు రూపకల్పన చేయడం కోసం లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎం· కోదండ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు అశోకగజపతి రాజుగారు ఆర్థిక శాఖను చేపట్టిన తరువాత ఒక సందర్భంలో ఒక మాట అన్నారు· అదేమిటంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వాలు సెక్రెటేరియట్‌లో కూర్చున్న అధికారులు తయారుచేసిన బడ్జెట్‌లా కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజలకు మంచి చేకూర్చడానికి మేము ప్రజల బడ్జెట్‌ను ప్రవేశపెడతామనే మాట చెపుతూ "ప్రజల వద్దకు పాలన" కార్యక్రమం ఇందులో ఒక భాగమే. అందువల్లే మేము ప్రతి మాసంలో ఒక వారం రోజుల పాటు మేము ప్రజల వద్దకు పోతున్నాం, ప్రజల అవసరాలను తెలుసుకొని 1996-97 సంవత్సరానికి ఆ విధమైన బడ్జెట్‌ను ప్రవేశపెడతామని మంత్రిగారు అన్న మాట నాకు గుర్తుకు వస్తున్నది· అశోక్ గజపతిరాజుగారు గంటన్నరసేపు చేసిన సుదీర్ఘమైన తమ బడ్జెట్ ప్రసంగంలో అనేక విషయాలు చెప్పడం జరిగిందని మీత్రులు మాకు చెప్పడం జరిగింది ఎందుకంటే మేము ఆ రోజు సభలో లేము· అయితే వారు ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పడమే తప్ప ప్రజల అవసరాలకు అనుగుణంగా సిద్ధులు కేటాయించినట్లు ఇందులో ఎక్కడా లేదు· వారు కూడా సెక్రెటేరియట్‌లో ఎవరో అధికారులు తయారుచేసిన బడ్జెట్ ప్రసంగాన్ని శాసన సభలో చదివారు తప్పిస్తే వారి భావన ఎక్కడా ప్రస్ఫుటం కాలేదు·

అధ్యక్షా, ఇందులో వారే అన్నారు, ప్రజల వద్దకు పాలన విషయంలో చాలా గొప్పగా, ఇందులో అంకెలను కూడా జనపరివి వారు చెప్పడం జరిగింది. 1996 ఫిబ్రవరి మాసాంతంవరకు ప్రజల వద్దకు పాలన కార్యక్రమం క్రింద 58,767 నివాస ప్రాంతాలలో 456 కోట్ల రూపాయలు ఖర్చుకాగల 68,329 పనులు మంజూరు కాగా వీటిలో 48,786 పనులను చేపట్టారు, 16086 పనులను పూర్తి చెయడం కూడా జరిగింది, కాగా 1,26,120 అర్థికేతర సామాజిక సమస్యలు, ఇబ్బందులను పరిశీలించి వాటిలో ఎక్కువ వరకు ప్రజలకు సంతృప్తి కలిగే విధంగా పరిష్కరించడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. ఇక వివిధ వ్యక్తుల నుంచి 42,79,126 విజ్ఞప్తులను స్వీకరించగా వాటిలో 28,58,203 ఇబ్బందులను పరిష్కరించడం జరిగిందని కూడా ప్రసంగంలో పేర్కొనడం జరిగింది. అధ్యక్షా, ఈ అంకెలు చూస్తే ఇంకా కోట్ల వరకు పోలేదు, లక్షలవరకే పరిమితమయ్యాయి. నిజంగా ప్రజల వద్దకు పాలన కార్యక్రమం మంచిదే. కాని దీనికి గాను ముఖ్యమంత్రిగారి దగ్గరనుంచి మంత్రులు, అధికారులవరకూ ఈ మూడు మాసాలుగా హెలికాప్టర్ దగ్గరనుంచి, హ్యాటిక్ బస్సుల దగ్గరనుంచి అనేక వాహనాలను ఉపయోగించారే, వాటికి పెట్రోలు కొరకు ఎంత డబ్బు ఖర్చయిందో ఆ వివరాలు కూడా ఇచ్చివుంటే మేము ఎంతో సంతోషించేవారం ప్రజల వద్దకుపాలన కార్యక్రమాన్ని మేము వ్యతిరేకించడం లేదు. ప్రజల వద్దకు పరిపాలన కార్యక్రమం సందర్భంగా ప్రజలకు మంచి జరుగుతుందని మేము ఆశించాం, అలా కోరుకున్నాం కూడా. ప్రజల వద్దకు పాలన సందర్భంగా ముఖ్యమంత్రిగారు గానీ, సంబంధిత మంత్రులుగానీ అయా ప్రాంతాలకు శాసన సభ్యులు, సర్పంచులు, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో వెళ్ళినప్పుడు ఏమైనా పనులు సక్రమంగా జరిగితే సంతోషపడేవాళ్ళం. కాని అందుకు భిన్నంగా జరిగిందని మాకు అనుమానం వచ్చింది, అది అనుమానం కాదు, వాస్తవం. ఈ కార్యక్రమాలకు మీ ప్రసంగంలో మొందు పరచిన విధంగా కాకుండా అంతకంటే అధిక మొత్తంలో డబ్బు ఖర్చయినట్టు మా దగ్గర సమాచారం ఉంది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగాయి. అనాడు రాజ్యాంగంలో తెచ్చిన సవరణను అనుసరించి ఈ శాసన సభలో మనం చర్చించి ఒక బిల్లును రూపొందించడం జరిగింది. ప్రజలకు అధికారం ఇవ్వాలని చట్టాన్ని తేవడం జరిగింది. ఘన ప్రియతమ నాయకులు కీర్తిశేషులు రాజీవ్‌గాంధీ గారు "పవర్ టు ది పీపుల్" అని చెప్పి తద్వారా ఇచ్చిన అధికారాన్ని సక్రమంగా మీరు ఉపయోగించి వుంటే బాగుండేది. అంటే స్థానిక సంస్థలకు ఎన్నుకోబడిన వారికి ఈ కార్యక్రమంలో తగిన ప్రాతినిధ్యం ఇచ్చి వుంటే బాగుండేది. కాని మీరు వారిని కంచపరిచే విధంగా, వారి అధికారాలను కాలరాచే విధంగా నోడల్ ఆఫీసర్‌ను పెట్టి వారిపై పెత్తనం చెలాయించడాన్ని మేమంతా మొదటినుంచే వ్యతిరేకించడం జరుగుతోంది. బహుశా మా మాదిరిగానే అధికారంలో వున్న కొంతమంది శాసన సభ్యులు కూడా దీనిని వ్యతిరేకించడం జరిగింది. అందువల్ల మీరు ప్రజల వద్దకు పాలన కార్యక్రమం గురించి గొప్పగా చెప్పుకొంటున్నారే తప్ప ప్రజల అవసరాలను గుర్తెరిగి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మీరు చెపుతున్న దానిలో వాస్తవం లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఫైనాన్స్ మినిస్టరుగారు

